నమస్తే తెలంగాణ
హైదరాబాద్

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 15°

శనివారం 6, జనవరి 2018 ntnews.com nthyd.com పేజీలు : 20


సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, ఆర్.కృష్ణయ్య, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్

7 నుంచి నమస్తే తెలంగాణ ముగ్గుల పోటీలు 20

జూన్ కల్లా..

ఎల్‌బీనగర్ మెట్రో

- అభివృద్ధిలో దూసుకుపోతున్న నగరం
- దివ్యాంగుల కోసం సెన్సర్ పార్కు ప్రారంభం
- ఏడు రిజర్వాయర్లు, ఇండోర్‌స్టేడియం షురూ
- 31 వేలకోట్లతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం
- మూసీసుందరీకరణకు త్వరలో టెండర్లు
- ప్రకటించిన మంత్రి కేటీఆర్

సెంటర్ స్ప్రెడ్‌లో..

అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతూ హైదరాబాద్ మిగతా నగరాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం దేశంలోనే ప్రప్రమథంగా మలక్‌పేటలో దివ్యాంగుల కోసం నిర్మించిన జాతీయ సెన్సర్ పార్క్‌ను ప్రారంభించారు. అనంతరం మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సిరిపురం కాలనీలో నిర్మించిన ఇండోర్ స్టేడియంతో పాటు రూ.325 కోట్లతో నిర్మించిన ఏడు రిజర్వాయర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే అనేక చోట్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ కానుకగా జూన్ 2 నుంచి ఎల్‌బీనగర్ నుంచి మెట్రో పరుగులు పెట్టిస్తామన్నారు. రూ. 31 వేల కోట్లతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపుతామని, మూసీ సుందరీకరణకు త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వివరించారు.

– సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

అధికారుల నిర్లక్ష్యం.. పైప్‌లైన్ పనుల్లో జాప్యం

❍ కొత్త సంవత్సరంలో నల్లా నీళ్లు ఇవ్వాలన్న మంత్రి ఆదేశాలు బేఖాతరు ❍ సమస్యలు పరిష్కరించాలంటున్న స్థానికులు





దేవరకొండబస్తీలో వరదనీటివద్ద నిలిచిపోయిన మంచినీటి పైప్‌లైన్ పనులు

బంజారాహిల్స్(నమస్తే తెలంగాణ): వేంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని దోభీఘాట్ బస్తీలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.87లక్షల వ్యయంతో కొత్తగా పైప్‌లైన్ పనులు చేపట్టారు.ఇప్పటిదాకా ట్యాంకర్లపై మాత్రమే ఆధారపడ్డ బస్తీలోని జేఎన్‌ఆర్‌ఎమ్‌ఎమ్ ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాలని తలపెట్టారు. దీనికోసం అక్టోబర్ నెలాఖరులో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. నెలరోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ చెప్పడంతో జనవరి ఒకటో తేదీన నల్లా నీళ్లు ఇస్తామని మం త్రి తలసాని శంకుస్థాపన సమయంలో ప్రకటించారు. దీని కి అవసరమైన రోడ్డు కటింగ్ పర్మిషన్లు,ఇతర అడ్డంకులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో డిసెంబర్ 31లోగా పనులు పూర్తిచేయాలని మంత్రి తలసానితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు వాటర్‌వర్క్స్ అధికారులను ఆదేశించారు.

గడువు ముగిసినా నత్తనడకన పనులు..

వాటర్‌వర్క్స్ అధికారుల మాటలు నమ్మి జనవరి ఒకటిన నల్లా నీళ్లు ఇస్తామని చెప్పిన మంత్రికి ఇబ్బందులు కలిగించేలా పనులు నత్తనడకన సాగుతున్నాయి. దోభీఘాట్ బస్తీ నుంచి దేవరకొండ బస్తీదాకా మాత్రమే ఇప్పటిదాకా పైప్ లైన్ పనులు పూర్తయ్యాయి. దేవరకొండ బస్తీ నుంచి సుఖ్ దేవ్‌నగర్ ప్రధాన రోడ్డుదాకా పనులు పూర్తికావాల్సి ఉంది. ఈ పనులను పూర్తిచేయాలంటే మరో పదిరోజులకు పైగానే పట్టే అవకాశం స్పష్టంగా కనబడుతోంది.

వరదనీటి కాలువవద్ద వారంరోజులుగా..

మంచినీటి పైప్‌లైన్‌ను దేవరకొండబస్తీలో ఉన్న వరదనీటి కాలువను దాటించాల్సి ఉంటుంది.నిజాం కాలంనాటి ఈ నాలాకు రెండువైపులా పెద్ద గ్రానైట్ రాళ్లతో గోడ ఉంది. దాన్ని పగలగొట్టి నాలాకు అడ్డుగా శ్లాబ్‌ను అనుకుని పైపు లైన్ వేయాల్సి ఉంది.అయితే అసలే ఇరుకైన నాలాకు అడ్డుగా మంచినీటి పైపులైన్ వేస్తే వర్షాకాలంలో వరదనీటి ప్రవాహానికి అడ్డుకట్ట పడుతుందని. చెత్తాచెదారం వాటర్ పైప్ లైన్‌కు అడ్డుపడి బస్తీ మొత్తం ముంపుకు గురవుతుందని స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వారం రోజులుగా పనులు నిలిచిపోయాయి. బస్తీవాసుల అభ్యంతరాలను పరిశీలించి పైప్‌లైన్‌ను పక్కనుంచి మార్చాల్సిన అధికారులు ఆ విషయంపై శ్రద్ధ పెట్టకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. మంచినీటి పైపులైన్ ఏర్పాటుకు తాము వ్యతిరేకంకాదని, నాలాకు అడ్డుగా తక్కువ ఎత్తులో పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించాలని స్థానిక వార్డు కమిటీ సభ్యుడు షాహెద్ ఖాన్ కోరారు.ఈసమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత వాటర్‌వర్క్స్ అధికారులదే అని స్థానికులు అంటున్నారు. మొత్తానికి ఈసమస్యను త్వరగా పూర్తిచేసి దోభీఘాట్ బస్తీకి నల్లానీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు



బంజారాహిల్స్ రోడ్ నెం 1లోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. ఇటీవల ముగిసిన వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ నర్సింహులు,మేనేజర్ రామిరెడ్డి, ఆలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు కే.విజయ్‌కుమార్, సీహెచ్. శ్రీనివాస్‌గౌడ్, ప్రేమ్ వైరాల్, శ్రీనివాస్‌యాదవ్, ఎక్స్ ఆఫిషియో సభ్యుడు పవన్ తదితరుల సమక్షంలో లెక్కించారు.హుండీ ద్వారా రూ.3,74,302 నగదు స్వామివారికి సమకూరింది. -(బంజారాహిల్స్)



డివిజన్‌లోని మారుతీనగర్‌లో చెడిపోయిన చేతి పంపును కార్పొరేటర్ పి. విజయా రెడ్డి చొరవతో శుక్రవారం మరమ్మతులు చేశారు. కొంత కాలంగా పుష్కలంగా భుగర్భ జలాలు ఉన్నా బోరు నిరుపయోగంగా పడి ఉంది. దీంతో స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. -(ఖైరతాబాద్)



మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంజూరు చేసిన 4కుట్టు మిషన్లను వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి శుక్రవారం లబ్ధిదారులకు అందించారు. బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని గౌరీశంకర్‌కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు వీటిని పంపిణీ చేశారు. -(బంజారాహిల్స్)



వేంకటేశ్వరకాలనీ డివిజన్‌లోని దేవరకొండ బస్తీని అనుకుని ఉన్న పంచవటి కాలనీలోని జీహెచ్‌ఎంసీ పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు ఉపయోగపడే ఆట వస్తువులను అందుబాటులోకి తీసుకువచ్చారు. రూ.90వేల విలువైన పరికరాలను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, స్థానిక నాయకులు షాహెద్‌ఖాన్, జయలక్ష్మి, సయ్యద్ ముజ్జు తదితరులు పాల్గొన్నారు. -(బంజారాహిల్స్,నమస్తే తెలంగాణ)

యువకుడు అదృశ్యం



సయ్యద్ ఖాలిద్

బంజారాహిల్స్,జనవరి5(నమస్తేతెలంగాణ): అనుమానాస్పద స్థితిలో యువకుడు అదృశ్యమైన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పాతబస్తీకి చెందిన సయ్యద్ ఖాలీద్(24)డిగ్రీ చదివి ఖాళీగా ఉంటున్నాడు. దాంతో యూసుఫ్‌గూడ సమీపంలోని రహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటున్న పిన్ని వాళ్ల వద్దకు వచ్చి ఏదైనా పనిచేసుకోవాలని కుటుంబ సభ్యులు చెప్పారు. దాంతో డిసెంబర్ 9న ఖాలిద్ రహ్మత్‌నగర్‌కు వచ్చాడు. బాబాయ్ మహ్మద్ జాఫర్ స్థానికంగా కూరగాయల దుకాణం నిర్వహిస్తుంటాడు. ఏదైనా పనిచూసుకునేదాకా కూరగాయల వ్యాపారం చేయాలని జాఫర్ చెప్పారు.దానికి ఒప్పుకున్న ఖాలిద్ మరుసటి రోజు తెల్లవారుజామునే ఇంట్లోంచి వెళ్లిపోయాడు. అప్పటినుంచి నగరంలోని అన్ని ప్రాంతాల్లో గాలించినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టా రు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ శంకర్ కోరారు.

సంక్షేమ పథకాలతోనే టీఆర్‌ఎస్‌లోకి వలసలు

బంజారాహిల్స్, జనవరి 5(నమస్తే తెలంగాణ): పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల ప్రయోజనాలను అర్థం చేసుకున్న వారంతా టీఆర్‌ఎస్ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని ఖైరతాబాద్ నియోజకవర్గం టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అన్నారు. వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లోని సింగాడకుంట బస్తీకి చెందిన పలువురు యువకులు టీఆర్‌ఎస్‌లో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పిన మన్నె గోవర్ధన్‌రెడ్డి మాట్లాడు తూ..కల్యాణలక్ష్మి,షాదీముబారక్,రేషన్ బియ్యం కోటా పెంపు, పింఛన్లు తదితర కార్యక్రమాల వల్ల నిజమైన పేదలంతా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఈ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుండడంతో టీఆర్‌ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. పార్టీలో చేరిన వారిలో రహీం, ముదస్సిర్, మోహిసిన్‌తో పాటు టీఆర్‌ఎస్ నాయకులు జావేద్, నవీద్ తదితరులు పాల్గొన్నారు.



టీఆర్‌ఎస్‌లో చేరిన వారికి స్వాగతం పలుకుతున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి

ఇబ్రహీం చెరువు పరిరక్షణకు కోసం నేడు కైట్ ఫెస్టివల్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ఆట ఆనందం కోసమే.. అభివృద్ధి కోసం కూడా.. ఇబ్రహీం చెరువు పరిరక్షణకు పాటు పడుతున్న ఓ సంస్థ నగరంలో శనివారం మూడు చోట్ల కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నది. వ్యర్థాలతో పూడుకుపోయిన చెరువు బాగుకోసం వారు ప్రయత్నిస్తున్నారు. 'ఇబ్రహీం కైట్ ఫెస్టివల్' పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని శనివారం ఉదయం 8.45గం.కు ఇబ్రహీం బాగ్ లోని ఇబ్రహీం లేక్‌లో ఈ కైట్ ఫెస్టివల్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రారంభించనున్నారు. ఎంజీ పార్క్ అల్కాపూర్ టౌన్ షిప్, ఫ్లోటిల్లా అపార్ట్‌మెంట్స్, ఇబ్రహీంబాగ్ లేక్‌బండ్‌లో కైట్ ఫెస్టివల్‌ని నిర్వహించనున్నట్లు 'నెక్నాంపూర్ లేక్స్ రిస్టోరేషన్ అండ్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ సొసైటీ' ప్రతినిధులు తెలిపారు.

ఆపద వస్తే అర్ధరాత్రయినా..

అందుబాటులో ఉంటాం



నేషనల్ ప్రేయర్‌డేలో హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి

సిటీబ్యూరో/కంటోన్మెంట్, నమస్తే తెలంగాణ: క్రైస్తవులను ఆదుకునేందుకు సర్వదా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని, ఆపద వస్తే అర్ధరాత్రయినా అందుబాటులో ఉంటామని రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అభిప్రాయపడ్డారు. క్రైస్తవులు ధైర్యంగా ప్రార్థనలు చేసుకోవచ్చని, వారిపై దాడులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నేషనల్ ప్రేయర్‌డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికా క్రైస్తవ మత బోధకురాలు అనీ గ్రహం, మల్కాజిగిరి ఎంపీ సీహెచ్ మల్లారెడ్డితో పాటు, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, సాయన్న, గజ్జెల నాగేశ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత స్వచ్ఛభారత్, బంగారు తెలంగాణకు మద్ధతుగా సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ.. అప్పుడప్పుడు కొద్ది మంది మతకలహాలు సృష్టిస్తున్నారని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు. క్రైస్తవుల శాంతికాముకులని, ప్రజాసేవలో గణనీయమైన సేవ చేస్తున్నారని, సేవలో ఉండే క్రైస్తవులను ఇబ్బంది పెడితే చూస్తు ఊరుకోమని నాయిని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇది సెక్యులర్ దేశమని, క్రైస్తవులందరూ ఐక్యంగా ఉండాలని నాయిని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ అంటే మసనులో స్వచ్ఛత ఉండాలని, అందరం కలిసికట్టుగా స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ హైదరాబాద్ కోసం పాటుపడదామన్నారు. మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ..భారతదేశంలో తెలంగాణ సెక్యులర్ రాష్ట్రంగా ప్రపంచాన్ని ఆకర్షిస్తోందన్నారు. క్రైస్తవులపై దాడులు జరిగితే సహించమని సీఎం స్వయంగా చెప్పారని, అన్య మతాలపై దాడులు జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుదన్నారు. తెలంగాణ ప్రభుత్వం చర్చిల మరమ్మతులకు విరివిగా నిధులు కేటాయిస్తోందన్నారు.

ఇండియా అంటే చాలా ఇష్టం..

తనకు ఇండియా అంతే అత్యంత ఇష్టమని, ఇప్పటి వరకు ఐదు సార్లు వచ్చానని అమెరికా క్రైస్తవ మత బోధకురాలు అనీ గ్రహం అన్నారు. నాతో పాటు తన తండ్రి బిల్లి గ్రహంకు సైతం ఇండియా అంటే చాలా ఇష్టమన్నారు. భారతదేశంతో పాటు, తెలంగాణ దేవుడి ఆశీర్వాదం అవసరమని, అందుకే ప్రార్థించడానికే తాను హైదరాబాద్‌కు వచ్చానన్నారు.

రేపు జగన్నాథ రథ యాత్ర

ఖైరతాబాద్: ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణా కాన్షియస్‌నెస్ (ఇస్కాన్) కూకట్‌పల్లి ఆధ్వర్యంలో ఈ నెల 7న శ్రీ జగన్నాథ రథ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ మహాశృంగదాస స్వామి తెలిపారు. మధ్యాహ్నం 1.25గంటలకు నిజామ్‌పేట క్రాస్‌రోడ్స్ వద్ద ఉన్న భ్రమరాంభ మల్లి కార్జున్ కేంద్రం నుంచి ఈ యాత్ర ప్రారంభ మవుతుందని, జేఎన్‌టీయు, హౌజింగ్ బోర్డు, వివేకానందనగర్ మీదుగా మెట్రో మార్వెల్ గార్డెన్స్‌కు సాం 6.30గంటలకు చేరుకుంటుందన్నారు.



మంత్రి హరీశ్‌రావును శుక్రవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన జలమండలి గుర్తింపు కార్మిక సంఘం నేతలు సురేశ్‌బాబు, భూమయ్య, ఎల్లమయ్య తదితరులు .

ఓట్ల పునర్‌పరిశీలన సర్వే పూర్తి

20న తుది జాబితా విడుదల

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఓట్ల పునర్‌పరిశీలనకు చేపట్టిన ఇంటింటి సర్వే శుక్రవారం పూర్తైంది. డేటాను కోడీకరించి ఈనెల 15కల్లా జాబితాను సిద్ధంచేస్తారు. దీనికి ఎన్నికల సం ఘం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే 20న తుదిజాబితా విడుదలచేస్తారు. ఇటీవల విడుదలచేసిన ఓటర్ల జాబితాలో గ్రేటర్ పరిధిలో 2115857ఓట్లను తొలగించిన విషయం విధితమే. ఇందులో హైదరాబాద్‌లోని 15అసెంబ్లీ స్థానాల పరిధిలో 787931ఓట్లు ఉండగా, మేడ్చల్‌లో 787622ఓట్లు, రంగారెడ్డిలో 540304 ఓట్లు ఉన్నాయి. అయితే ఓటర్ల జాబితా సవరణకోసం నిర్వహించిన ఇంటింటి సర్వేలో భారీగా అవకతవకలు వెలుగుచూసినట్లు ఆరోపణలు వెల్లువెత్తడం, పెద్ద సంఖ్యలో ఓట్లు గల్లంతుకావడంతో కేంద్ర ఎన్నికల సంఘం తొలగించిన ఓట్లను పునర్‌పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో అధికారులు తొలగించిన ఓట్ల పునర్‌పరిశీలనకోసం గత డిసెంబర్ 19న మరోసారి ఇంటింటి సర్వే చేపట్టారు. అది ఈనెల ఐదవ తేదీన ముగిసింది. సర్వే సందర్భంగా సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల వివరాలు, సంతకాలు, వారి ఫోన్ నెంబర్లను సేకరించారు. ఈ సందర్భంగా దాదాపు పదిశాతంవరకూ తొలగించిన ఓట్లు మళ్లీ జాబితాలో చేర్చినట్లు సమాచారం. సర్వే సందర్భంగా సేకరించిన వివరాలతో ఈనెల 15వ తేదీకల్లా జాబితాను రూపొందించి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిస్తారు. కేంద్ర ఎన్నికల కమిషన్ దీనికి అనుమతిస్తే రాష్ట్ర ఎన్నికల కమిషన్ తుదిజాబితా విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తుంది.

అభివృద్ధితో ముందడుగు

■ పాతబస్తీలో డీసీపీ పద్మజ బృందం పర్యటన ■ పోలీసుల పనితీరుపై అభినందనల వెల్లువ



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీలు పద్మజ, సత్యనారాయణ

చార్మినార్:ఒకప్పుడు ప్రపంచంలో ఏ బాంబులు పేలినా... నగరంలో పెద్ద నేరం జరిగినా అందరి చూపు పాతబస్తీ వైపే... ఆ ఘటనల తాలుకు మూలాలు ఇక్కడివేన్న భావన అందరిలోనూ మెదిలేది. ఆ చరిత్ర గతం... మరి ఇప్పుడు నేర రహిత సమాజం వైపు అడుగులేస్తూ అభివృద్ధి చెందు తున్న ప్రాంతంగా గుర్తింపు... కొంతకాలంలోనే ఊహకం దని ఎంతమార్పు? ఎలా సాధించారనే విషయాలను చర్చించుకుంటూ కొన్ని ప్రాంతాల అధికారులను సైతం నివ్వెర పరుస్తున్నాయి. శుక్రవారం పాతబస్తీలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో శంషాబాద్ డీసీపీ పద్మజా ఆధ్వర్యం లోని సభ్యుల బృందం పర్యటించింది. దక్షిణ మండల డీసీపీ కార్యాలయంలో డీసీపీ సత్యనారాయణ శంషాబాద్ డీసీపీ పద్మజ బృందానికి పవర్ ప్రజెంటేషన్ ద్వారా పాతబస్తీలో నేరల నివారణ కోసం తీసుకున్న చర్యలను తెలియజేశారు. కమ్యూనిటీ పోలీసింగ్‌తోపాటు ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలకు ఏ విధంగా చేరువైంది. నేరాల అదుపునకు ప్రజలు అందిస్తున్న సహకారంతోపాటు తరుచూ నిర్వహించే ఆపరేషన్ ఛబుత్ర, కార్డెన్ సెర్చ్ ఆప రేషన్ల ద్వారా నేరస్తుల కదలికలను గుర్తిస్తున్న విధానంపై శంషాబాద్ డీసీపీ పద్మజ సభ్యులకు తెలియజేశారు. అనం తరం శంషాబాద్ డీసీపీ పద్మజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం అందిస్తున్న సహకా రంతో నేరాల అదుపునకు ప్రత్యేకంగా చేస్తున్న కృషి అభి నందనీయమన్నారు. డీసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం పాతనగరంలో 40వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దక్షిణ మండల అదనపు డీసీపీ గౌస్ మోహినుద్దీన్, ఏసీపీలు అంజయ్య, ఫయాజ్ అహ్మద్, ఆనంద్‌లతోపాటు పలు వురు ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు

జూబ్లీహిల్స్ దోపిడీ ముఠా కోసం వేట

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లో పట్టపగలే దారిదోపిడీకి పాల్పడ్డ ముఠా కోసం పోలీసులు ముమ్మురంగా గాలింపు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం 10లో ఓ వ్యక్తివద్దనుంచి కత్తి చూపించి బైక్ లాక్కెళ్లిన సంఘటనలో పరారీలో ఉన్న ముగ్గురు దుండగులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ ఉద్యోగాలిప్పిస్తామంటూ బురిడీ

దోమలగూడ: ప్రభుత్వ వైద్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నలు గురు వ్యక్తులను మోసం చేసిన ఇద్దరిపై చిక్కడపల్లి పీఎస్ కేసు నమోదైంది. చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు సమీపంలో నివ సించే లిలిన్ పీటర్ స్నేహితుడు శ్రీనివాస్ రెండేళ్ల కిందట రామోజీ ఫిలిం సిటీ వద్ద నాగరాజు, సరోజిని దేవి అనే ఇద్దరిని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పి స్తారంటూ పీటర్‌కు పరిచయం చేశాడు.అయితే నాగరాజు, సరోజిని దేవి చెప్పిన మాయమాటలు నమ్మిన లిలిన్ అతనితో పాటు ఆయన మిత్రులు ముఖేష్, మునీపాల్, ప్రవీణ్‌తో కలిసి నలుగురి ఉద్యోగాలు కోసం నాగ రాజు, సరోజిని దేవికి నాలుగు లక్ష రూపాయలను ఇచ్చారు. అనంతరం కొద్ది రోజుల తరువాత సరోజిని దేవి నలుగురికి ఉద్యోగాలు వచ్చా యంటూ నకిలీ ధ్రువీకరణపత్రాలు సృష్టించి వారితో ఓ కాగితంపై సంత కాలు తీసుకున్నారు. ఇదంతా నమ్మిన నలుగురు బాధితులు ఉద్యోగంలో ఎప్పుడు చేరాలో తెలుసుకునేందుకు నాగరాజు, సరోజిని దేవిని సంప్ర దించేందుకు ప్రయత్నించగా, వారిద్దరు వీరి నుంచి తప్పించుకుని తిరు గుతున్నారు.రెండేళ్ల తరువాత తాము మోసపోయామని నిర్ధారణకు వచ్చిన బాధితులు శుక్రవారం చిక్కడపల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నాగ రాజు, సరోజిని దేవి పై 420, 406 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

కమీషన్‌పై డ్రగ్స్‌ను విక్రయించేందుకు యత్నం..

ముఠా సభ్యుల అరెస్టు

ఐదు కిలోల ఓపియం స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు

మారేడ్‌పల్లి:ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట ప్రాంతానికి చెందిన మహ్మద్ మసూద్ అహ్మద్ అలియాస్ సీఎం (39), కొద్ది కాలం కిందట జీవ నోపాధి కోసం నగరానికి వచ్చి టౌలీచౌకిలో నివాసం ఉంటూ...రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా, కారు డ్రైవర్‌గా పని చేస్తూంటాడు. టోలిచౌకి బాబా హోటల్ ప్రాంతానికి చెందిన ఆరిఫ్‌ఖాన్ (25) వృత్తి రీత్యా కారు డ్రైవర్‌గా, కారు సీజింగ్ వర్క్ చేస్తుంటాడు. అదే ప్రాంతానికి చెందిన షేక్ తాజ్ (33) ఏసీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. రాజేంద్రనగర్‌కు చెందిన సయ్యద్ హసీమ్ హుస్సేన్ ఇమ్రాన్ (42) కారు డ్రైవర్‌గా పని చేస్తు న్నాడు. వీరందరూ ఒక ముఠాగా ఏర్పడి నగ రంలో అవసరమైన వారికి ఓపియం డ్రగ్స్ (నల్ల మందు)ను సరఫరా చేసి సొమ్ము చేసుకోవాలని పథకం వేశారు. ఇందులో భాగంగా కర్నూల్ జిల్లాకు చెందిన సత్యనాథ్ వర్ధన్ అలియాస్ సత్యంను ఆ ముఠా సభ్యులు ఆశ్రయించారు. గత రెండు నెలల క్రితం సత్యం వద్ద నుంచి మహ్మద్ మసూద్ అహ్మద్ 5 కేజీల నల్ల మందు (ఓ పియం) డ్రగ్స్‌ను తీసుకున్నాడు. తన స్నేహితు డైన ఆరిఫ్ ఖాన్‌కు తన వద్ద ఉన్న నల్ల మందును నగరంలో వినియోగదారులకు విక్ర యించాలని ఇందుకు 50 వేల రూపాయలు ఇస్తానని చెప్పాడు. సయ్యద్ హసీమ్ హుస్సేన్ ఇమ్రాన్‌కు 20 వేల కమీషన్ ఇస్తే కొనుగోలు దారులను తీసు కొని వస్తానని చెప్పడంతో ఇందుకు మహ్మద్ మసూద్ అహ్మద్ అంగీకరించాడు. సమాచారం అందుకున్న వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కారులో ఉన్న నిందితులతో పాటు నల్ల మందును అదుపులోకి తీసుకొని విచారించారు. ఓపియం డ్రగ్స్ (నల్ల మందు) నుంచి హెరాయిన్ కూడ తయారు చేయారు చేయవచ్చని, ఎక్కువగా రాజస్థాన్ వాసులు కొనుగోలు చేస్తుంటారని డీసీపీ వెల్లడించారు. తదుపరి విచారణ కోసం నిందితులను గోల్కొండ పోలీసు స్టేషన్‌కు అప్ప గించనున్నట్లు డీసీపీ వెల్లడించారు.

రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తి కోసం గాలింపు


వృద్ధురాలి మృతికి కారణమైన యువకుడు (సీసీ చిత్రం)

బంజారాహిల్స్: డిసెంబర్ 21న బంజారాహిల్స్ రోడ్ నెం 14లోని క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన స్వరాజ్యలక్ష్మి(59) రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. రెండురోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందిన స్వరాజ్యలక్ష్మి మృతి చెందింది. ఈ సంఘటనపై మృతురాలి కొడుకు శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న బంజారాహిల్స్ పోలీసులు ప్రమాదానికి కారణమైన వ్యక్తికోసం గాలింపు చేపట్టారు. ఘటనా స్థలంలో సీసీ ఫుటేజీని సేకరించారు. ఈ ఘటనకు కారణమైన వ్యక్తిని గుర్తించేందుకు సీసీ ఫుటేజీని అన్ని పీఎస్‌లకు పంపించిన పోలీసులు ముమ్మరంగా యత్నిస్తున్నారు. నిందితుడి ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని బంజారాహిల్స్ ఎస్‌ఐ రామిరెడ్డి కోరారు.

కారు అద్దాలు పగుల గొట్టి.. రూ. 5 లక్షలు తస్కరణ

హైదర్‌నగర్: నిజాంపేట రోడ్డులోని పాలంపల్లి విల్లాస్‌లో నివాసముండే రామసుబ్బారెడ్డి ల్యాప్ ట్యాప్ బ్యాగులో రూ. 5 లక్షలతో తన కారులో జేఎన్‌టీయూ రోడ్‌లోని తన మిత్రుడు వెంకట సుబ్బారాజురెడ్డి కలిసేందుకు వెళ్లారు. కారును జేఎన్‌టీయూ ప్రధాన రహదారి వద్ద ఐసీఐసీఐ వద్ద పార్క్ చేశారు. కొంత సమయం తరువాత అక్కడికి చేరుకున్న రామసుబ్బారెడ్డి కారు అద్దం పగుల గొట్టి ఉంది. కారులో డబ్బులతో సహా ల్యాప్ ట్యాప్ బ్యాగ్ చోరీకి గురైనట్లు గుర్తించారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కుశాల్కర్ తెలిపారు.

లిఫ్టు గుంతలో పడి వృద్ధుడు మృతి

ఖైరతాబాద్: అత్తాపూర్‌కు చెందిన రతన్‌చంద్ (73) శుక్రవారం సాయంత్రం ఖైరతాబాద్ మార్కెట్‌లో శివలాల్ లక్ష్మీ చంద్ జువెల్లర్స్‌లో షాపింగ్ కోసం వచ్చాడు. నగలు చూసే క్రమంలో షాపు మొదటి అంతస్తు వెళ్లి తిరిగి వచ్చేందుకు లిఫ్టు బటన్ నొక్కాడు. ఫస్ట్ ఫ్లోర్‌కు వచ్చిన లిఫ్టు తలుపులు తెరిచిన వెంటనే అది పైకి వెళ్లిపోయింది. రెప్పపాటులో అందులో కాలు పెట్టగా కింద పడిపోయాడు. తీవ్రగాయాలపాలైన అతన్ని షాపు సిబ్బంది హుటాహుటిన సోమాజిగూడలోని యశోద దవఖానాకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. సైఫాబాద్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ పేరుతో మోసం..యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్: ప్రేమ పేరుతో యువతిని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ రామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..కరీంనగర్ జిల్లాకు చెందిన ఉండాడి రవీందర్(21) బంజారా హిల్స్ రోడ్ నెం 10లోని గౌరీశంకర్ కాలనీలో నివాసం ఉంటూ ఓ ఆస్ప త్రిలో హౌజ్‌కీపింగ్‌లో పనిచేస్తున్నాడు. చిత్తూరు జిల్లాకు చెందిన యువతి (20) కూడా అదే ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ హాస్టల్‌లో ఉంటున్నది. రెండేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. పెళ్లిచేసుకుంటానని నమ్మిం చడంతో శారీరకంగా ఒక్కటయ్యారు. ఇదిలా ఉండగా యువతిని పెళ్లి చేసు కోవడం ఇష్టం లేదంటూ రవీందర్ మరో పెళ్లికి సిద్ధపడ్డాడు. ఈ విషయం తెలుసుకుని నిలదీయడంతో ముఖం చాటేశాడు. దాంతో తనను మోసం చేసిన రవీందర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు బంజా రాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి నిందితుడు రవీందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కాగా ప్రేమ పేరుతో తనను మోసం చేసిన రవీందర్ ఇంటి వద్ద బాధిత యువతి సుజాత బంధువులతో కలిసి ఆందోళనకు దిగింది. తనను రవీందర్ పెళ్లి చేసుకునే వరకు ఆందోళన చేస్తానని స్పష్టం చేసింది.

'గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి'



సమావేశంలో మాట్లాడుతూ రమేశ్

హిమాయత్‌నగర్: అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్న గజల్ శ్రీనివా స్‌ను కఠినంగా శిక్షించి, సామాజి కంగా బహిష్కరించాలని కళా సంస్థలు, కళాకారులు, రచయితలు, కవులు పిలుపు నిచ్చారు.శుక్రవారం హైదర్‌గూడ లోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఆనందహరి సాంస్కృతిక సంస్థ రాష్ట్ర కన్వీనర్,కళా రత్న మల్లం రమేశ్, కళాసంస్థలు , సామాజికవేత్తలతో కలిసి ఆయన మాట్లా డారు. అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతూ కళారంగాన్ని అపహాస్యం చేసే విధంగా గజల్ శ్రీనివాస్ వ్యవహరించాడన్నీ,ఓ మహిళను లైంగిక వేధింపు లకు గురిచేయడమే కాక ఎలాంటి పశ్చాత్తం లేకుండా కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనిని సమగ్రంగా విచారిస్తే మరి కొంత మంది బాధితులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.సీనియర్ రంగస్థల నటిమణులు చల్ల సరోజినిదేశి, ఆనం దలక్ష్మి,నాయకులు రామడుగు వసంతి, పి.మోహన్‌కుమార్‌గాంధీ, సాయన్న,రాంబాబు, బాలస్వామి, సాయిబాబాతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కళాకారులు పాల్గొన్నారు.

పని మనిషిగా చేరి..ఇండ్లలో చోరీ

నిందితురాలి అరెస్టు..బంగారు ఆభరణాలు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న ఆభరణాలు చూపిస్తున్న డీసీపీ సుమతి

మారేడ్‌పల్లి:పని మనిషిగా చేరి.. దొంగతనానికి పాల్పడే ఓ మహిళను కార్ఖానా పోలీసు లు అరెస్టు చేసి రిమాండ్‌కు తర లించారు. నిందితురాలి వద్ద నుంచి 25 లక్షల రూపాయల విలువ చేసే 3/4 కేజీల గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో డీసీపీ బి. సుమతి కేసుకు సంబంధించి వివరాలు వెల్లడిం చారు. తమిళనాడు రాష్ట్రం అన్నా యేనగర్, వెంగికల్ ప్రాంతానికి చెందిన శాం తి అలియాస్, లక్ష్మి అలియాస్, పార్వతి అలియాస్ రాణి, అలియాస్ జ్యోతి, అలియాస్ సుమిత్ర (41) ఇండ్లలో పని చేస్తా నంటూ ఇంటి యజమానులను నమ్మిస్తూ..మారు పేర్లతో పనిలో చేరిన తరువాత రెండు మూడు రోజుల అనంతరం ఇప్పుడే వస్తా నని చెప్పి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలను తస్కరిస్తుంది. కొంతకాలం నుంచి ఇలాగే పలు ఇండ్లలో పని చేస్తున్నట్లు నటిస్తూ...అనంతరం దొంగ తనాలకు పాల్పడుతూ...తప్పించుకొని తిరుగుతుంది. ఇండ్లలో చోరీ చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగి బంధువుల్లా నటిస్తూ.. ఆ రోజు రాత్రి అక్కడే నిద్రించిన అనంతరం తిరిగి తమ స్వగ్రామానికి వెళ్లిపోతుంది. కార్ఖానా పోలీసు స్టేషన్‌లో రెండు, బోయిన్‌పల్లిలో ఐదు, రాంగోపాల్‌పేటలో 3, హుమాయున్‌నగర్ లో 1, మా రేడ్‌పల్లిలో 1, పంజ గుట్ట పోలీసు స్టేషన్లలో 2 కేసులు నిందితురాలిపై నమోదయ్యాయి. కార్ఖానా ప్రాంతంలో నివాసమంటున్న ఎస్. సురేష్ అనే వ్యక్తి ఇంట్లో 2017 నవంబర్‌లో పనిలో చేరింది. ఇంటి యజమాని సురేష్ బయటికి వెళ్లిన తరు వాత నవంబర్ 16న ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలి తలదిండును ముఖంపై అదిమి పెట్టి ఆమె మెడలో ఉన్న ఐదు తులాల మంగళ సూత్రాన్ని తీసుకెళ్లింది. కేసు నమోదు చేసుకున్న కార్ఖానా పోలీసులు శుక్రవారం హుమాయున్‌నగ ర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బస్టాండ్ వద్ద నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మీడియా సమావేశంలో మహంకాళి ఏసీపీ వినోద్‌కుమార్, కార్ఖానా డీఐ రవి, క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

What is dimensional analysis?



Long Answer Questions

Continue from Dec 24th Senior inter

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) BOHR'S POSTULATES: -

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{my^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., mvr = $\frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ ------- ⍰

According to 2[nd] postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\, V = \frac{NH}{2\pi MR}$ ---- ⍰

After solving equations r= $\frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{Z}$ ----------- ⍰

→ For hydrogen atom z = 1, radius of the 1[st] orbit
$r_1 = 0.529 \times 10^{-10}$ m ≙ $0.53\, A^o$

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of n[th] orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{Z}\, A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in n[th] orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2} \cdot \frac{Z^2}{n^2}$ ---------- ⍰ $\therefore K_n \alpha \frac{Z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------ ⍰

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2n^2}$ in the n[th] orbit En = $\frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....⍰

Above equation can be simplified as $En = -13.6\,\frac{z^2}{n^2}\,ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E . : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) NUCLEAR REACTOR: - A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -**
The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant:** -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:
i) To generate electric power
ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) Radio – Activity: - It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -
The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -
→ Let N be the number of radioactive atoms present at a time t & N_o is the initial no of radioactive nuclei
→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt}\,\alpha\, N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------ ⍰

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

$Log_e N = -\lambda t + C$, C – constant of integration


At time t = 0, N = N_o

We get $log_e N_o = e$

$log_e N = -\lambda t + log_e N_o$

$log_e N - log_e N_o = -\lambda t$

$log_e\left(\frac{N}{N_o}\right) = -\lambda t$ ∴ $N = N_o\, e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD Junior inter

1) What is Physics?
A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena
ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?
A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry
a) Acceleration due to gravity (b) law of gravitation
A) a) Acceleration due to gravity is symmetry
b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?
A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?
A) They are four fundamental forces in nature
1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?
A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?
A) Mainly they are three types of errors
1) Systematic errors
2) Random errors
3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?
A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".
Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?
A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?
A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis
Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?
A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity
[V] = [At^2] = [Bt] = [C]
[V] = [At^2] ⇒ LT^{-1}
LT^{-1} = [A].T^2 ⇒ [A] = LT^{-3}
So, unit of A is ms^{-3} similarly
And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following
a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8
A) a) 6729 contains four significant figures
b) 0.024 contains only two significant figures
c) 0.08240 contains four significant figures
d) 6.032 contains four significant figures
e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?
A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?
A) Given
Volume of sphere
(v) = $\frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v} \times 100 = 3\left(\frac{\Delta r}{r} \times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.
A) Given:-
$\frac{\Delta m}{m} \times 100 = 2\%$
$\frac{\Delta v}{v} \times 100 = 3\%$
But K.E = $\frac{1}{2}mv^2$
i.e, K.E $\alpha\, mv^2$
$\Rightarrow \frac{\Delta KE}{KE} \times 100$
$\Rightarrow \frac{\Delta m}{m} \times 100 + 2\frac{\Delta v}{v} \times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?
A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?
A) Average velocity is defined as the ratio of total displacement to the total time.
Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.
Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?
A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?
A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



$(v) = \frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$


4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?
A) Let the vector is $\bar{A}$
Vertical component of $\bar{A}$ = A sinθ
Horizontal component of $\bar{A}$ = A cosθ
When θ is the angle with x -axis
Given A sinθ = A cos θ
$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$
$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?
A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?
A) Given $|P| = 3\ |\bar{Q}| = 5, Q = 60^o$
Magnitude of resultant
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$
R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\cos 60}$
R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis
A) $\bar{A} = i + j$
If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?
A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$
$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$
Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$
= $\sqrt{36 + 64 + 576}$
= $\sqrt{676}$
= 26 units

6) Can vector of magnitude zero have non zero components?
A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,
If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is
$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?
A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?
A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$
Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$
Magnitude of their resultant,
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$
R = $\sqrt{7^2 + 24^2 + 2 \cdot 7 \cdot 24\cos 90^0}$

R = $\sqrt{625}$
R = 25 units

సమర్థులుగా పేరు తెచ్చుకోవాలి

పీసీసీఎఫ్ మనోరంజన్ బాంజా

పేట్‌బషీరాబాద్: విధుల్లో సమర్థులుగా పేరు తెచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పీసీసీఎఫ్ మనోరంజన్ బాంజా అన్నారు. గండిమైసమ్మ దుండిగల్ మండలం దూలపల్లిలోని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీలో మూడు నెలల పాటు శిక్షణ పొందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం అకాడమీ సమావేశ మందిరంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మనోరంజన్ బాంజా, పీసీసీఎఫ్ రఘువీర్, అకాడమీ డైరెక్టర్ కోట తిరుపతయ్యతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ప్రతిభ చూపిన వారికి బంగారు పతకాలను అందజేసి అభినందించారు. అనంతరం మనోరంజన్ బాంజా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు రావడానికి కారణం అటవీ సంపద తక్కువగా ఉండడమని, చెట్లను పెంచేలా ప్రజలను చైతన్యపర్చడంతో పాటు నాటిన మొక్కలను పరిరక్షించే ప్రథమ కర్తవ్యం అటవీ అధికారులదన్నారు. మొక్కలను పెంచడం వల్ల వైపరీత్యాలను అరికట్టడంతో పాటు పంటలు పండించేందుకు భూసారం పెరుగుతుందన్నారు. ఖాగజ్‌నగర్, చెన్నూరు, మంచిర్యాల, జన్నారం అడవుల్లో జంతువులకు అణువుగా మార్చేందుకు అడవిని పెంచాల్సిన అవసరముందన్నారు. సరిపడ అటవీ సందప, జల వనరులు లేకపోవడం వల్ల జంతువులు పక్క రాష్ట్రాలకు వలస వెళ్తున్నట్లు తెలిసిందన్నారు. విధి నిర్వహణలో మంచిని పెంచుకుని భవిష్యత్‌లో ఉన్నత పదవులను అధిరోహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అకాడమీ అధికారులతో పాటు శిక్షణ పొందిన 53 మంది ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.



బంగారు పతకాలు సాధించిన ఎఫ్ఎస్ఓలతో పీసీసీఎఫ్ మనోరజంజన్ బాంజా తదితరులు

ఉత్తమ సేవలందిస్తాం

బంగారు పతకాలు సాధించిన ఎఫ్ఎస్‌వోల మనోగతం

పేట్‌బషీరాబాద్: దూలపల్లిలోని టీఎస్ ఫారెస్ట్ అకాడమీలో గత మూడు నెలలుగా శిక్షణ పొందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు శుక్రవారం బయలుదేరారు. ముగింపు రోజున నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకల్లో పలు ఆసక్తికర అంశాలను వెల్లడించారు. ఎంతోకాలంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున దూలపల్లిలో అనేక అంశాలపై ఇచ్చిన శిక్షణను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. నేర్పిన ప్రతి విషయాన్ని ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో ఒక ఎఫ్ఎస్ఓ పది విభాగాల్లో ఆల్ రౌండ్ ప్రతిభ కనబర్చి 10 బంగారు పతకాలు, మరొకరు ఆరు, ఇంకొకరు 5 బంగారు పతకాలను సాధించారు. వీరిని ఫారెస్ట్ ఆఫీసర్లు, తోటి ఉద్యోగులు అభినందించారు. బంగారు పతకాలు సాధించిన వారు అభిప్రాయాలు 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్నారు. అవేమింటో వారి మాటల్లోనే..

హరిత తెలంగాణే నా లక్ష్యం...



ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన నేను కొన్ని విభాగాల్లో ప్రతిభ చూపినందుకు పదోన్నతిపై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అయ్యాను. ఆల్ రౌండ్ ప్రతిభతో పది బంగారు పతకాలు సాధించడం సంతోషంగా ఉంది. హరిత తెలంగాణ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తాను. **-సంధ్యారాణి, నిర్మల్ ఎఫ్ఎస్‌వో**

గర్వంగా ఉంది...



ఒక మహిళగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా పని చేయడం గొప్ప అనుభూతి. నేను తీసుకున్న శిక్షణలో ఆరు బంగారు పతకాలు సాధించినందుకు గర్వంగా ఉంది. భవిష్యత్‌లో మంచి అధికారిణిగా గుర్తింపు తెచ్చుకుని అటవీ సంపదను కాపాడేందుకు కృషి చేస్తా.

-సునీత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా

వణ్యప్రాణుల వృద్ధికి కృషి



నేను చేస్తున్న ఉద్యోగంలో ఏనాడు కూడా అశ్రద్ధ వహించను. దూలపల్లిలో ఇచ్చిన శిక్షణ జీవితాంతం మర్చిపోలేను. ఐదు బంగారు పతకాలు రావడం సంతోషకరం.

-రాజేశ్, ఆసిఫాబాద్ ఏరియా



కళా, సంస్కృతులను ప్రోత్సహించాలి

సిటీబ్యూరో:దేశ కళా, సంస్కృతులను ప్రపంచానికి చాటేందుకు మరింత బలోపేతం చేయాలని కొచ్చి బైనల్ ఫౌండేషన్ అధ్యక్షులు బోస్ కృష్ణమాచారి అన్నారు. ఇందుకు ప్రభుత్వాలు చొరవ చేయాలని సూచించారు. కృష్ణకృతి ఫెస్టివల్‌లో భాగంగా శుక్రవారం టీ హబ్‌లో నిర్వహించిన 'కల్చరల్ ఫైనాన్సింగ్' చర్చాకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ కళా, సంస్కృతుల వైభవాన్ని చాటిచెప్పేందుకు కొచ్చి బెన్నియల్ ఫెస్టివల్ కృషిచేస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థలు సహకరిస్తే దేశంలో కళారంగాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చని పార్టిషియన్ మ్యూజియం సీఈవో మల్లిక అహ్లూవాలియా అన్నారు.

గొంగడి ప్రదర్శన

బేగంపేట: డెక్కల గొర్రెల,మేకల పెంపకం దార్ల సంఘం,ఆహార సార్వభౌమత్వ సంఘటన్ సంయుక్త ఆధ్వర్యంలో బేగంపేట దారం షోరూంలో శనివారం రెండు రోజుల పాటు గొంగడి అమ్మకం ప్రదర్శన ఉంటుందని డెక్కల గొర్రెల,మేకల పెంపకం దార్ల సంఘం ప్రధాన కార్యదర్శి యాదగిరి, సభ్యురాలు నర్సమ్మ తెలిపారు. శుక్రవారం బేగంపేటలోని దారంలో వివరాలను వెల్లడించారు.

డీఆర్‌డీఎల్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రకాశ్ జైన్‌కు అమెరికన్ ఫెలోషిప్



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:ఏరో స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీలో విశేష కృషిచేస్తున్న డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్(డీఆర్‌డీఎల్) హైదరాబాద్ సైంటిస్ట్ డాక్టర్ ప్రకాశ్‌చంద్ జైన్‌కు అరుదైన గౌరవం లభించింది. అమెరికన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్(ఏఐఏఏ) అందచేసే అసోసియేట్ ఫెలోక్లాస్ 2018కు తన కృషిని గుర్తించి ఎంపిక చేశారు. గ్లోబల్ ఏరోస్పేస్ కమ్యూనిటీలో అత్యుత్తమ కృషి చేసినందుకుగాను 2018 సంవత్సరానికి భారత దేశం నుంచి ఎంపికయ్యారు. ఏరోనాటిక్ రంగంలో ఫెల్లోక్లాస్‌కు 2018లో భారతదేశం తరపున ఎంపికైన ఏకైక వ్యక్తిగా డాక్టర్ ప్రకాశ్ జైన్ రికార్డు సాధించారు. దీనికి సంబంధించిన వేడుక అమెరికాలోని ఫ్లోరిడాలో ఏర్పాటు చేశారు. ఏఐఏఏ ప్రపంచంలో అతి పెద్ద ఏరోస్పేస్ టెక్నాలజీ సంస్థగా గుర్తింపు పొందింది. 85 దేశాలలో ఏరోస్పేస్‌పై అంకితభావంతో పనిచేస్తున్న 30 వేల మంది సైంటిస్టులు, ఇంజినీర్లు, 95 కార్పొరేట్ కంపెనీ సభ్యులతో కలిసి పని చేస్తున్నది. డాక్టర్ ప్రశాశ్‌జైన్‌కు గౌరవం దక్కడంతో భారత ఏరోస్పేస్ రంగానికి ఎంతో తోడ్పాటు అందుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు. దైవ దర్శనం చేసుకోవటం కానీ, ఆధ్యాత్మిక క్షేత్రాల్ని సందర్శించటం కానీ చేస్తారు.

వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.

మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా ట్రాన్స్ఫర్ కొరకు ఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలంగా ఉంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.

సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణంగా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.

తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.

వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారాణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉంచండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.

మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.


కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులు కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★HMDA, YTDA @యాదాద్రికి వరంగల్ హైవేకి & Govt. Projectsకి దగ్గరలో Approved L.P.No.లో ఉన్న మా Gated Communityలో 100% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు & కాటేజస్, కట్టుకునే అవకాశం ప్రతిరోజు ఫ్రీ Site విజిట్ Closing ఆఫర్ 500/- గ॥ డిస్కౌంట్. Ph: 9703939007. NT-195418

★ఆదిభట్ల @ బొంగ్లూరు విశ్వేశ్వరయ్య Engg.కాలేజ్ ఎదురుగా HMDA LP.No.తో గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు 80% లోన్‌తో స్పాట్ రిజి॥ అన్ని Devp.తో Ph: 8885937555/8885837555. NT-195238

★యాదగిరిగుట్ట-త్వరలో మున్సిపాలిటీ కాబోతున్న యాదగిరిగుట్ట దేవస్థానానికి మరియు యాదగిరిగుట్ట ఔటర్‌రింగ్ రోడ్‌కి అత్యంత చేరువలో YTDA మరియు DTCP లే అవుట్‌లో అభివృద్ధి పరచిన ఓపెన్ ప్లాట్లు కలవు. రేట్లు పెరగక ముందే మీ చిన్నారుల భవిష్యత్‌కై సం॥: Ph: 9502170318-9948047653. NT-195237

★గృహ నిర్మాణానికి అనుకూలం 99 వేలకే. 100 చ॥గ॥ ప్లాటు Nr.ఎయిర్ పోర్ట్@షాద్‌నగర్ 50% కే.రిజి॥ & 50% వాయిదాలు ఆఫర్ 7 కష్టమర్లకు Ph: 9542967615 NT-195401

★యాదాద్రికి అతి చేరువలో DTCP మరియు YTDA అప్రూవల్‌తో గజం: 3200/- నుండి 7500/- ప్లాట్లు అమ్మబడును. EMI సదుపాయం కలదు. Ph: 9000078104/ 9848438104. NT-194968

★యాదాద్రి@వంగపల్లి నేషన్ హైవే ఫేసింగ్ DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు ప్లాట్లు కలవు. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. స్పాట్ రిజిస్ట్రేషన్. సం॥. Ph: 9515438614. NT-195071

★ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 69 వేలకే. Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ Nr.సువర్ణభూమి, 70% కే రిజి & మిగితా లోన్. Ph: 9542877779 NT-197004

★గండి మైసమ్మ-'X' రోడ్ వద్ద: ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్స్ LP No.46/HMDA/2017. చ॥గ॥ రూ॥ 13,700/- లకే. బ్యాంక్ లోన్ & స్పాట్ రిజి॥. Ph: 9951381533 NT-1746

★ఆదిభట్ల వరల్డ్‌క్లాస్ Amenities సాగర్‌హైవే ఫేసింగ్ 540 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & విల్లాలు బ్యాంకు లోన్‌తో లభించును. Cell: 8499909870 NT-195317

★భువనగిరి బైపాస్‌కి 1/2 km చేరువలో నీలగిరి థియేటర్ ప్రక్కన Prime లోకేషన్‌లో HMDA అప్రూవ్డ్ లే అవుట్ నందు బ్యాంక్ లోన్ సదుపాయంతో ప్లాట్లు. Ph: 9396882299/ 9177151699 NT-197016

★చౌటుప్పల్ హైవే NH9కి 1/2 కి.మీ. దూరంలో ఎర్రచందనం వెంచర్‌లో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ విత్ లీగల్ అగ్రిమెంట్. Ph: 8801576948 NT-195320

★కొల్లూరు భాష్యం వారి స్కూల్ & ఓపెన్ ప్లాట్స్ ఔటర్ రింగ్ రోడ్‌కి 1.5 Km 100' రోడ్ ఫేసింగ్, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్ LP No. 34 డెవలప్‌మెంట్స్, 15 Mnts డ్రైవ్ ఫ్రమ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9849588299. NT-194281

★యాదాద్రి: మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎర్రచందనం చెట్లు ఉన్న 55 ఎకరాల DTCP అప్రూవ్డ్ లే అవుట్‌లో మీ ప్లాట్ బుక్ చేసుకొని వారికి ఆర్థిక భరోస ఇవ్వండి సం॥: 9849851044 NT-195106

★బీబీ నగర్ @2.7లక్షలతో 20లక్షల ఆదాయం వచ్చే శ్రీగంధం & మలబార్ చెట్లతో Farm Plots కలవు. Ph: 9133332053 NT-1782

★Suchitra Circle, GHMC Approval Layout Corner Plots Avl, Bank Loan Avl, Near RTO Office & Dandamudi Enclave. Ph: 9490330068 NT-935

★కంపెనీ డైరెక్ట్ సేల్ బీబీనగర్ టౌన్‌కి HMDA అప్రూవల్‌తో 100 సిటీ బస్‌రోడ్ ఫేసింగ్ RRR ప్రక్కన AIMS, NIMS, CCMB, METRO రైల్వే స్టేషన్‌కి దగ్గర్లో Open ప్లాట్లు కలవు. EMI సౌ॥. Ph: 8985546549 NT-195325

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥. 4,80,000/- కే, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. లోన్స్ 8340806578 NT-195438

★షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt.Ltd. ఫోన్: 8185936389 NT-7071

★రాజేంద్రనగర్ రింగురోడ్ (హిమాయత్‌సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్టాండ్‌కు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ Plots కలవు. 100 గజాలు 1,50,000/- (EMI కలదు). స్పాట్ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, డైరెక్ట్ కంపెనీ ఆఫర్, Maathrubhoomi Housing Pvt Ltd. Ph: 8374445619 NT-7072

★SSR డెవలపర్స్ వారి యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ అన్ని డె॥ తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. స్పా॥రి॥. Ph: 9948033142, 8885731233. NT-194280

★శంషాబాద్‌కు దగ్గర 200 చ॥ గ॥ ప్లాటు 3,00,000 మాత్రమే "EMI, 30 X 7000" RTC BUS రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్. M.S.ఎస్టేట్. Ph: 9949695027 NT-7064

★Gated Commercial/ Residential DTCP Approved plots for sale @ Pharmacity Kadthal, RR District, For just Rs 4 Lack onwords. Ph: 8885577639/9032005658 NT-197076

★అతివేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్‌కు అతి సమీపంలో 150, 200 గజాల HMDA అప్రూవ్డ్ Plots కలవు. Ph: 9885 877 877 NT-195088

★ఆదిభట్ల, శ్రీమిత్ర, శ్రీ అంజలి, శ్రీశ్రీ, శ్రీ గృహ, చక్రధర, నాదర్‌గుల్, బెంగుళూరు, మన్నెగూడ, మంగళపల్లి, ప్లాట్లు భూములు అమ్మబడును, కొనబడును, SLN Realtors. Ph: 9949165733, NT-194272

★J.B. Serene City HMDA Ibrahimpatnam Gurunanak College 540 Acres L.P.No. 0045/17 on Sagar Highway facing 70% Bank Loan. Ph: 9949049185 NT-197007

★హయత్‌నగర్, రామోజీ ఫిల్మ్‌సిటీ. ORRకి దగ్గర కేవలం రూ॥. 4500/- లకే చ॥ గ॥ ఇప్పుడే ఇల్లు కట్టుకునే విధంగా అన్ని Dev.తో ఇండ్ల మధ్య ప్లాట్లు. Ph: 9010238222/ 9849364477 NT-197014

★ఆదిబట్ల, శ్రీశైలం హైవే, హైవే ఫేసింగ్ లేఅవుట్ ఆమనగల్ నందు HMDA DTCP Approved Plots LP.No.315 Pharma City RRR దగ్గరలో EMI సౌ॥. Ph: 9440515793. NT-197013

★హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, అ/మెట్, శక్తినగర్, శ్రీశక్తినగర్, సాగర్‌పంపు కల్వకుర్తి, జనచైతన్య గ్రీన్‌సిటీ గణేష్ మిలినియమ్ సిటీలో ప్లాట్లు కొనబడును. Ph: 9948172307/ 9390846522. NT-194962

LAND REQUIRED

★Required 2 to 6 Acres Land with in ORR Radial Roads through out City with 100/60 Ft Wide Road. Ph: 8074967620/ 9440807020 (No Brokers) NT-195328

LRS/DTCP ప్లాట్లు

★వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే ఆలేరు (యాదాద్రి) & కొలన్‌పాకలో DTCP, LRS అప్రూవ్డ్ లే అవుట్‌లో చ॥గ॥కి॥ 1150/- to 3000/-లకే ప్లాట్లు కలవు. డైరెక్ట్ కంపెనీ. Ph: 9866320230, 9182538594. NT-194141

రియల్ ఎస్టేట్

★JVS ప్యారడైజ్ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ కడ్తాల్ వద్ద, పోలీస్ స్టేషన్ దగ్గర, H/W ఫేసింగ్, అన్ని డెవలప్‌మెంట్స్‌తో అమ్మబడును. Ph: 7032314786. NT-180178

FARM LAND FOR SALE

★చిన్న పెట్టుబడితో ఫార్మ్‌ల్యాండ్ కొనండి. మలబార్ నీమ్‌చెట్టు + భూమి రేటు పెరుగుదల ద్వారా అధిక ఆదాయం పొందండి. ECIL -కీసర, యాదాద్రి రూట్, RRR చేరువలో గ॥ 1499/- మాత్రమే. Ph: 9533599599 NT-4659

FARM PLOTS FOR SALE

★WGL హైవే, బీబీనగర్ Rly స్టేషన్‌కు 1km & NIMSకు 2km, గ॥ 3499/-, క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, ఫుడ్ కోర్ట్స్, ఫ్రూట్ & టేక్ ప్లాంటేషన్ గే॥ కమ్యూ॥ వెంచర్. Ph: 8121222210. NT-194109

FLAT FOR SALE

★HI-Tech city, GHMC Approved, Ready to occupy 3BHK flats for sale in Kakatiya Hills, near Jubilee hills. Contact: 9848612224, 9966688227 NT-1806

★Pragati nagar HMDA approved 1BHK, 2BHK Flats for sale in Prasanti Golden hills close to JNTU Kukatpally Ph: 9494918881/ 9966688227 NT-1812

HMDA OPEN PLOTS

★బీబీనగర్, యాదాద్రి, ఆదిభట్ల, శ్రీశైలం హైవే, షాద్‌నగర్, మేడ్చల్ నందు Open Plots కలవు. Bank loan available investment plansకు అనుకూలమైన ప్రాంతాలు, Spot Registration కలదు. Ph: 9394772455. NT-197108

HOUSE FOR SALE/LEASE

★Deluxe Ind House/Lease. Badangpet clear title, car parking, N.face: 148 sq.yds, Green & peace area: Krishna water, R. Occupy, Low Price, Loan, G+1 permssion. Ph: 9241730949. NT-195110

HOUSE FOR SALE



★Indp 30L & Duplex Houses in HMDA on Hayathnagar H/W Gated Community. All Dev., Loans. B.Bheem-reddy. Ph: 9700974808/ 8885060741 NT-195105

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాటు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి. సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2గ్రా॥ బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రా॥ బంగారం పొందండి. ప్రతి రోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. ఫోన్: 9848948919. NT-194066

> **ప్రకటనదారులకు గమనిక**
> GST
> 01-07-2017 నుండి ప్రతి ప్రకటన పై GST (Goods and Service Tax) అదనం.

HOUSE FOR SALE

★HMDA@నారపల్లి, వరంగల్ హైవేను ఆనుకొని ORRలోపల, Infosysకి అతి దగ్గరలో ఉన్న మా Gated, Comuలో 100% బ్యాంకు లోన్‌తో ప్లాటు & ఇళ్ళుకొనే అవకాశం. 100% Sec, గ్యారంటీ వాస్తు. స్పాట్ రి॥ యాదగిరిగుట్టలో కూడా ప్లాట్స్ త్వరపడండి. Ph: 9703939007. NT-194058

★ఉప్పల్ మెట్రోస్టేషన్ దగ్గర్లో GHMC లేఅవుట్‌లో విల్లాస్, సోలార్, C.C. కెమెరాలతో, క్లబ్‌హౌస్ & స్విమ్మింగ్ పూల్, All Amenities, 80% లోన్. Ph: 9059976884, 9704999892. NT-194113

★నాగోల్ మెట్రోస్టేషన్ దగ్గరలో 200 FT. Main Roadకు, గే॥ కమ్యూనిటీ IND. Houses అతి తక్కువ ధరలో లభించును. Ph: 9030932391/ 9100695909 NT-194218

★శామీర్‌పేట (కరీంనగర్ హైవే) 23 Laks 140 గ॥ 2 BHK & Villas HMDA గే॥ క॥ ప్రధానమంత్రి సబ్సిడీ, 2.75 Laks, 80% బ్యాంక్ లోన్. Ph: 9030932391/ 9100695909. NT-191578

★మల్కాజ్‌గిరి, విమలాదేవి నగర్ డబుల్‌స్టోర్ బిల్డింగ్ 2900Sft 225 Sqy, SSS Hospital వెనుక 85లక్షలు సం॥: Ph: 9346667237 NT-194072

★Indp house for sale at Muncipal Colony (west), Parsigutta G+3 Floors, 3600 sft, Monthly Rental Income 30000/-@90L Cont: 9000477234/ 7503042525 NT-189829

★Independent Building 2BHK & 1BHK Car Parking, 244 Sq-yds, 10.years Old, Nagole, Jaipur Colony, Shivalayam. Ph: 7286973531. NT-197020

HMDA PLOT FOR SALE

★కొంగర కలాన్ HMDA పర్మిషన్ గే॥ క॥ వెంచర్, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్, RR Dist కలెక్టరేట్ ఆఫీస్, Indo-uk హాస్పిటల్, ఏరోస్పేస్, వండర్‌లా, T.C.S, C.T.S. VJA హైవే 1st టోల్‌గేట్ పంతంగి దగ్గర ఎర్రచందనం మొ॥ ప్లాట్లు. స్పాట్ రిజి॥. 8801321026. NT-176889

INDUSTRIAL LAND/SHEDS BUY-SALE-RENT

★Industrial Lands/Sheds Buy-Sale-Rent at Patancheru & Pashamailaram Cont : likitha Consultancy. 9908621324, visit : www.industrialproperties1974.com NT-194150

WANTED



★ICICI, HDFC, Bank DSAలలో డైరెక్ట్ రిక్రూట్ S/W కా॥సి॥ & 10th- P.G, M/F తెలుగు, టె॥కా॥, రి॥సెప్ట్, అకౌంట్స్, కౌన్సిలర్స్, డే॥ఎంట్రీ, కలెక్షన్, వెరిఫి॥, పిక్స్, టీమ్ లీడర్స్, సూ॥ వైజర్స్ (అన్ని ఏరియాలకు) Fresh/Exp., B.Tech/ డిప్లొమా, ITI అల్ ట్రేడ్స్. జీ. 16 to 32 వేలు. Cell : 9676880208, 9866687141. NT-195439

★HDFC బ్యాంక్ & ఏజెన్సీలకై M/F స్టాఫ్ Qly: 10th, ఇంటర్, డిగ్రీ, జీ. 18000/-Exp, DSNR, ECIL, ఉప్పల్ సి॥బాద్, మె॥పట్నం, హై॥సిటీ, బ॥హిల్స్, KPHB, పార్ట్/ ఫుల్ టైం, D/N షిఫ్ట్ Ph: 9000985573, 7893738342. NT- 197015

★డైరెక్ట్ జాబ్. ITI డిప్లొమా అల్ ట్రేడ్స్, 10th, ఇంటర్, డిగ్రీ, MBA (HR, Finance, Marketing) & డాటాఎంట్రీ, టె॥కాలర్స్, రి॥సెప్టస్, ఆ॥ బాయ్స్, కం॥ ఆప॥. Ph: 9398618816. NT-195034

★స్పాట్ జాయినింగ్. సాలరీ -18,000 అర్జెంట్‌గా ICICI, HDFC, SBI. బ్యాంకు ఏజెన్సీలలో తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, P/F టైమ్ అన్ని ఏరియాలు. Qual: 10 to PG. age 18 to 35. Ph: 9121030626 NT-197101

★అర్జెంటుగా HDFC, Axis Backend Process కై Ph: Banking కం.ఆపరేటర్స్, PO's కలెక్షన్ ఎగ్జి॥ M/F స్టాఫ్ కావలెను. Q: 10th - PG, B.Tech, MBA. All Areas జీ: 10-20K, 100Jobs. Ph: 7036578568 NT-195403

★Wanted Sales and Service Manager for Electric Vehicles Company through telangana, Cont: Mobile No: 9676384848. knoxinfratech@gmail.com NT-195335

★ఉద్యోగ అవకాశం, ప్రముఖ కంపెనీలో Job చేయుటకు యువకులు కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 12,000/- + ఇన్సెంటివ్స్ (నో టార్గెట్), Qualification: 10th/ఇంటర్/డిగ్రీ పాస్/ఫెయిల్, కన్సల్టెన్సీ కాదు, ఫ్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వబడును. Ph:7893393129 NT-7079

★స్త్రీ/పు॥లు సె॥గార్డ్స్ 8గం॥ 12వేలు, 12గం॥లు 10 to 18 వేలు, ASO జీ: 10 to 22 వేలు, హా॥ కీ॥ బాయ్స్, సూ॥వైజర్స్ రూం+మీల్స్ ఫ్రీ. All ఏరియాస్. PVR సర్వీసెస్. ఫోన్: 9989537007. NT-194989

మిగతా క్లాసిఫైడ్స్ 8వ పేజీలలో

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SVR మ్యారేజ్ బ్యూరో



★అన్ని కులాల వారికి 1వ 2వ లేట్ మ్యారేజెస్ 15 రోజులలో సంబంధం కుదిర్చే ఏకైక సంస్థ. Ph: 9848062522. NT-194062

మ్యారేజ్ బ్యూరో

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985 NT-195080


ALCOHOL



★ఆల్కహాల్, సిగరెట్ & గుట్క మాన్పించుటకు, బరువు తగ్గుటకు, సెక్స్ సమస్యలు, చర్మ & జుట్టు సమస్యలకు. శ్రీ దుర్గ ఆయుర్వేదిక్ హాస్పిటల్. Ph: 9494440166/ 55. NT-194955

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రోజుల్లో మాన్పించవచ్చు, సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666 NT-195331

ASTROLOGY



★ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144. NT-194238

★శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కోయ గురూజీ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్యాభర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తిపూజలు చేయబడును. సెల్ : 9704109196 NT-197109

★అదృష్టం తలుపుతట్టేకాలం కలిసివచ్చేవారే నన్ను కలుసుకుంటారు. పరిష్కారంలేని సమస్యలు ఉండవు. సరియైన టైంలో సరియైన వ్యక్తుల్ని పూర్తి నమ్మకంతో కలిసి వారిచ్చే పరిహారం పొందాలి. మీ జీవితం మీ నిర్ణయంపైనే ఉంటుంది. ముఖ్యమైన 50 వివరాలతో మీ జాతకం కేవలం 500/- రూ||లకే వ్రాసి ఇవ్వబడును. వారికి లైఫ్‌టైం ఫ్రీగా జాతకం చెప్పబడును. ఆర్థిక, ఆరోగ్య, వివాహ, దాంపత్య, విడాకులు, సంతాన, ఉద్యోగ, వ్యాపారం, చదువు, ఆస్తి, సినిమా, కోర్టు, విదేశీయానం వగైరా సమస్యలు పరిష్కరించబడును. 70 సం||ల వయస్సు 50 సం|| అనుభవం కలిగి జంటనగరాలలో 1999 నుండి సేవలందిస్తూ ''భవిష్యశాస్త్ర విశారద, జాతక గ్రహదోష నివారణ రత్న, ప్రజాదరణ జ్యోతిష్య సామ్రాట్'' బిరుదులు పొందిన కాకినాడ M.S.R. మూర్తి సిద్ధాంతి గారిని ఉ.9–సా 6వరకు సౌత్ ఎండ్‌పార్క్ కాలనీ, L.B. నగర్, ఫోన్ చేసి రండి. Ph: 9391060189/ 7799496998. NT-194959

ASTROLOGY

★SBI రిటైర్డ్ మేనేజర్, JVR శర్మగారి 17సం||ల సుప్రసిద్ధ (నెం.1) శ్రీ లలితాజ్యోతిష్యాలయం DSNRలో 600/- సభ్యత ఫీజుపై శతాబ్ది పంచాంగ పూర్తి వివరాల జాతకంతో వివాహం+ అన్ని సమస్యలకు జపాదిఖర్చు ల్లేని ఫ్రీ యంత్రశోక సూక్ష్మ సూచనలచే ఖచ్చిత కార్యసిద్ధికి తర్వాత కూడా ఫ్రీ సలహాలకు. Ph: 9246336914 NT-194987

బంగారు మైసమ్మ పూజారి

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మి నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622. NT-194235

జ్యోతిష్యం

★ఓం శివదుర్గ జ్యోతిష్యం. మీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధిపొంది వున్నారు అఘోర మరియు నాగ సాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11రోజులలో పరిష్కారం.శివంరోడ్. Ph: 9866177085. NT-197204

మగవారి సెక్స్ బలహీనతకు చికిత్స

★పెళ్ళి తరువాత స్త్రీ పురుషులు శృంగారం (సెక్స్)లో పాల్గొన్నప్పుడు స్త్రీ పురుషులు ఏ ఒక్కరిలో బలహీనత ఉన్న సుఖప్రాప్తి జరగదు. సెక్స్ బలహీనత/హస్త ప్రయోగం వల్ల జరిగే సెక్స్ బలహీనత/రతిలో పాల్గొనక ముందే వీర్యము బయటపడకుండ/వేశ్యల దగ్గరకు వెళ్ళినప్పుడు వచ్చే గనేరియా, సిఫిలిస్ వ్యాధులకు చికిత్స/సెక్స్‌లో పాల్గొన్నప్పుడు అంగం గట్టిపడకపోవడం/నిద్రలో వీర్యం పోవుట. గట్టియా బయ్ కీళ్ళనొప్పులకు మందు ఇవ్వబడును. మూసాపేట్ X రోడ్, సంప్ర. డా.సయ్యద్ అజీమోద్దీన్ 9849082749. NT-197082

సెక్స్ సమస్యలకు చికిత్స

★హస్త ప్రయోగంవల్ల వచ్చే బలహీనతకు, నిద్రలో వీర్యం పడిపోవడంవంటి సమస్యలకు సెక్స్‌లో బలహీనత ,వీర్యం త్వరగా పడిపోవడం, అంగం గట్టిపడకపోవడం, సెక్స్‌లో ఎక్కువసేపు పాల్గొనకపోడవం మరియు మగవారిలో శుక్రకణాలలేమి వలన సంతానం కలుగలేని వారికి శుక్రకణాల వృద్ధికి సంపూర్ణ వైద్యం మాదగ్గర తదితర సమస్యల కొరకు బేగంబజార్, చత్రి, సంప్ర|| డా|| ఎం.ఎం. అలీ, Time: 10.00AM to 2.00 PM, 4.00 PM to 8.00PM. సెల్: 8121104800. NT197083

ఆయుర్వేదం



★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988. NT-195428

SEX POWER FULL

★ఆదివాసీ ఆయుర్వేద వన మూలిక నవయవ్వన అద్భుత దివ్య ఔషధం రతిసంభోగంలో అతి శక్తికల్గించును, లింగం ధృడంగా వుండును. వీర్యం గట్టిపడి స్థంభించును, వయస్సుపైబడిన వారు సైతం వాడవచ్చును. Ph: 9030102200, 9989274075. NT-195124

షామా డెస్పెన్సరి

★పెళ్ళికిముందు పెళ్ళికి తరువాత మీకు రాత్రి కలలో మూత్రములో వీర్యం పోతుందా? మీరు తమ యొక్క హస్త ప్రయోగం చేత చిన్నదిగా, మెత్తగా అయిందా? స్త్రీని కలిసినచో వీర్యం త్వరగా పడిపోతుందా? బలహీనమై పోతున్నారా? భయపడనవసరం లేదు. ఎన్నో సంవత్సరాల అనుభవం గల హకీం దగ్గరకు ఈ రోజే వచ్చి చికిత్స చేయించుకోండి. మీ జీవితాన్ని ఆనందమయం చేసుకోండి. బి.పి., షుగర్‌కు మందులు ఇవ్వబడును. షమా డిస్పెన్సరి Govt. Regd No.: 1215 గౌలిగూడ చమన్ చౌరస్తా, హైదరాబాద్. 10 గం|| నుండి 1.00గం., 3.00గం నుండి 6.00గం. Cell: 9347997344. NT-197103

BOREWELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్ 4 1/2 -800 Fts, 6 1/2 -2000 Fts, రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్ సంప్ర: శ్రీనివాస్ రెడ్డి. ఫోన్: 9000193999/ 9000293999. NT-194961

★Hyderabad Borewells 4'1/2''-800 and 6' 1/2''-1800 fts Drilling, Flushing Cont: Ravinder Reddy. Ph: 9949952772/ 9491789772 NT-197017

PACKERS & MOVERS



★ Sri Sai Packers & Movers Local and all Over India Resonable Price Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9247033927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 64539391. NT-194130

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లో గాని, మార్వాడీ షాప్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్ర|| 9100329739. NT-194134

★మీ గోల్డ్ & సిల్వర్ పెరిగిన ధరకు కొనబడును. బ్యాంక్‌ల నుండి, తాకట్టు షాపుల నుండి మా డబ్బుతో విడిపించి కొనబడును. Ph: 8688972609. NT-194972

★మీ బంగారం తాకట్టు ఉన్నచో మా డబ్బుతో విడిపించి, తిరిగి లోన్ సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును వెంటనే డబ్బు చెల్లించబడును. Cell: 9133914499/ 9133914455 NT-197059

LIC AGENCY

★ మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు + కారు మంచి ఆదాయం సంపాదించవచ్చు ఉత్సాహవంతులైన గృహిణి, రిటైర్డ్ VRS, టీచర్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిబ్యూటర్స్, చిట్స్, పోస్టల్ మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్, అదనపు ఆదాయం కొరకు ఆసక్తిగల వారు సంప్ర|| ఎ.వి. సుబ్బారావు. ఫోన్: 9703606699. NT-062

పట్టుచీరలు కొనబడును



★ పాత కంచి పట్టు, బెనారస్, గద్వాల్, వెంకటగిరి ప్యూర్ జరి చీరలు 500నుండి 15000 వరకు కొనబడును. షాప్ నెం.3, హార్డి కాంప్లెక్స్, చర్మాస్ ఎదురుగా ప్యారడైజ్ దగ్గర సికింద్రాబాద్. సంప్ర:. 9966217222. NT-197104

CHITS & DEPOSITS

★సాయి మారుతి చిట్ ఫండ్స్‌లో 1 లక్ష నుండి 25 లక్షల వరకు న్యూ & వేకెంట్ చిట్స్ ఇప్పించబడును. L.B. నగర్. ఫోన్. 9133152255. NT-195239

★శుభ నందిని చిట్స్ మా వద్ద 1 లక్ష నుండి 25 లక్షల వరకు న్యూ & వెకేంట్ చిట్స్ కలవు. కావలసిన వారు సం||ప్ర. Ph: 9133345065 NT-192197

PEST CONTROL

★ARG Pest Control White Ants, wood borer, Cockroach & Lizard. All Treatment 5-10 yrs, Guarantee 2BHK 2000/-, 3BHK 2500/-. Ph: 9912808736. NT-195331

AMIT'S PIPE CLEANER

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972. NT-195318

T.V. REPAIRS



★Sony, L.G., Videocon, Sansui, Onida, Sumsung, All Brands, LCD/LED, Colour T.V.Repairs at ur Home 20 yrs Exp. Sri Sai Electronics. Ph: 9701681303, 9505490602. NT-195416

KIDNEY STONES

★మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 40 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones, Opp: Rly. డిగ్రీ కాలేజ్, తార్నాక. Sec-bad. Ph: 9550336677, 9866007924. NT-195340

MICHINERY FOR SALE

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు వరకు సంపాదించుకోవచ్చు. సంప్ర– 9299457279/9849222839. NT-176897

OLD AGE HOME



★మీన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, మౌలాలీ, ఉప్పల్ 'X' రోడ్స్, చీర్యాల, కీసరరోడ్, మానసిక, శారీరక వికలాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులకు, ఆపరేషన్‌కు ముందు, తర్వాత '24' గం|| వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్ పర్యవేక్షణలో భోజనం, వసతి సౌకర్యం, Ph: 9346029991/ 9346129993/ 95/97/ 9700006699. NT-189814

PASSPORT SERVICE

★Passport- PCC-Birth Certificate GST-Firm-Labour-Trade Licence's within 10days, IT Returns- PAN CARD. Call us:9290518264. NT-195087

WATER LEAKAGE

★జై శ్రీరామ్ వాటర్ ప్రూఫింగ్. సైడ్ వాల్ లీకేజ్, బాత్ రూమ్, వాటర్ ట్యాంక్, సంప్ ఎటువంటి బిల్డింగ్ లీకేజి అయిన 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 9966414970. NT-197011

WATER PROOFING

★బాలాజీ వాటర్ ప్రూఫింగ్ బిల్డింగ్ స్లాబ్ లీకేజ్, వాల్ కోటింగ్ బాత్ రూమ్ టైల్ జెట్స్, వాటర్ ట్యాంక్ సంప్స్ ఎనీ లీకేజ్ 10సం||ల గ్యారంటీ కెమికల్స్‌తో చేయబడును. Ph : 9032593331,8639995260. NT-195235

★SV WATER PROOFING SOLNS, Acrylic, Epoxy, Protective Coatings, Exp. Joints, Crack Filling, Building Leakages, Water Proof Paint Etc. Cont: 8978843951. Email: vseshagirirao3951@gmail.com. NT-194983

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్ స్లాబ్ లీకేజి, వాల్ కోటింగ్, బాత్‌రూమ్ టైల్ జెట్స్, వాటర్ ట్యాంక్ సంప్స్ ఎనీ లీకేజి 10సం||ల గ్యారంటి కెమికల్స్‌తో చేయబడును. Ph: 9121195558 NT-197012

SERVICES

★సైట్ వెరిఫికేషన్ ఫ్రీ. రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో అయ్యే ఖర్చు మేమే భరించుకుని తదుపరి మొత్తంలో మినహాయించుకొంటాము. మీ Propertiesపై ప్రాసెస్ చేయబడును. Ph: 9494001338. NT-189816

ARCHITECTS & ENGINEERS

★HMDA/GHMC/DTCP., Building Plans & Designs, Layout Permissions, Online Submissions/ Approvals, LRS/BRS, T.S - IPASS. Ph: 9030745554 NT-189821

TOURS & TRAVELS

★18/1 గంగాసాగర్ యాత్ర 22 యా|| 15 రో|| రూ. 21,500/-, 23/2 వైష్ణవ దివ్యదేశాలు 18 రో|| 26/3 అష్టజ్యోతిర్లింగాలు, పంచద్వారలు 18రో|| 16/5 చార్‌ధామ్ యాత్ర 16రో|| 18 యా||. సంప్ర|| భాస్కర్రావు. 9848486847/9989649141. NT-189823

LIFE COUNSELING

★కాన్ఫిడెన్స్ లేకపోవడం, భయం, భవిష్యత్తు గురించి ఆందోళన, చేదు జ్ఞాపకాలు, ఒత్తిడి, మతిమరుపు, పిల్లల పెంపకం, కెరీర్ కన్ఫ్యూజన్, రిలేషన్‌షిప్, బిజినెస్ సంబంధించిన ఏ సమస్యకైనా వెంటనే సంప్రదించండి. Ph: 8977744855 NT-4356

యాత్రలు

★మార్చి 8 కర్ణాటక యాత్ర -7500/-, ఏప్రిల్ 6 నేపాల్‌టూర్ -12,500/-, మే 24 కేరళయాత్ర -7900/-, జూన్ 11- రామేశ్వరం యాత్ర -6800. వసతి+భోజనం+ప్రయాణం. సంప్ర||. Cell: 7702108471/ 9440734701. NT-176898

ACCOUNTS & FINANCE

★A leading Tax Consultancy Office@Dilsukhnagar, Hyd is looking for a CA, CWA, discontinued Females. (Candidates of Near by Area Only Preferred) Call: 9391029085 and sen C.V. to venugopal@gopalandco.com NT-194985

★Req Senior Accountant having Exp of 8 to 10 years for a MFG Unit located@IDA Cherlapally, Near by people are preferred. Email. venugopal@gopalandco.com. Ph: 9391029085 NT-194986

CHANGE OF NAME

★I, Shastrula Deepa Shenoy, W/o. S.Maheshwara Sharma H.No.17-1-391/S/252, Sai Enclave, Singareni Colony Saidabad, Hyd-59, Henceforth Changed my name as 'Ramachandra Deepa Shenoy.' NT-197019

CHANGE OF NAME

★I, Ganaparthi Lokeshwaramma, R/o. H.No. 1-1-293/A, Flat No.202, The Residency Apartment, Ashok Nagar, Musheerabad, Hyderabad, T.S. Changed my name as Ganaparthi Lokeswari, W/o. Ganaparthi Jagan mohan Jayaram Chowdari NT-195159

LOST

★I, Jansaidavali Shaik S/o. S.K Alli Saheb. R/o. H.No. 3-6-753/B, St: 14, Himayath Nagar, Hyd-29. Lost my Passport No.GO361541 at Ashok nagar, if found. Ph: 7259498934. NT-51527

★I, P.Sadanand Reddy S/o. P.Narayan Reddy. R/o. Plot No.17 & 18 Transport road, Balaji enclave, Gunrock, Secunderabad - 500009 Lost my folder containing 9 (Nine) Original link Documents AGPA no 1276/2008, 1283/2008, 1325/2008, 1333/2008, 1410/2008, 1460/2008, 1461/2008, 1507/2008, 1508/2008. Registered at SRO Malkajgiri of survey number 373/1 & 3 Moula ali, Secunderabad. if Found please. Contact: 9676938262. NT-194153

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986. NT-197203

AYUSH ACUPUNCTURE

★అన్నిరకముల నొప్పులు మరియు దీర్ఘకాలిక సమస్యలకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని చక్కటి పరిష్కారం. కూకట్‌పల్లి, బాలాజీనగర్. Ph: 9553775239 లేడి రిసెప్షనిస్ట్ కావలెను. NT-194073

PLOT FOR SALE



★న్యూ HMDA LP.No.01 /LO/ PLG/HMDA/2017 లేఅవుట్‌లో ప్లాట్స్@6999/- ఆదిబట్ల, Nr.ORR, మరియు Vij హైవేనందు DTCP అప్రూవ్డ్ గల ప్లాట్స్ కే|| 3999/-. Ph: 9100245785/ 7702313557 NT-195431

★Kompally - Gowdavally MMTS Railway స్టేషన్ ఆనుకొని HMDA Layoutలో Gated Communityలో Premium Plots & Villas కలవు. All Majors Bank Loans Available. Ph: 8340999918 NT-195414

★Bibi Nagar New HMDA LP.No. 12లో Nims, రైల్వే CCMB దగ్గర్లో రింగ్‌రోడ్ లోపల 200 ఇళ్ళకు ఆనుకొని అన్ని సదు||లతో ఇళ్ళు కట్టుకోవడానికి 180 గ|| ప్లాట్లు కలవు. క్లి||టై. స్పాట్ రిజి||. Ph: 9573015109. NT-1685

★Shadnagar Townలో HMDA Approved LP: 095/ LO /Plg/ HMDA/ 2017, 4-Track Highway facingకి ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్ Premium Plots & Villas కలవు. Bank Loans. 8340999918. NT-195415

★సాగర్‌హైవే, ఆదిభట్ల, బొంగులూర్, ఇబ్రహీంపట్నం పరిధిలో HMDA Open Plots@6000/- to 9000/- per Sq.yd. గురుదత్త డెవలపర్స్. Ph: 9490112406, 9100984375. NT-195037

మిగతా క్లాసిఫైడ్స్ 13వ పేజీలలో

టీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

- రహ్మత్‌నగర్, వెంగళరావునగర్ డివిజన్లకు చెందిన 100 మంది మహిళలు, ఇతర నాయకులు



ఎమ్మెల్యే గోపీనాథ్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన రహ్మత్‌నగర్, వెంగళరావునగర్ డివిజన్ల వాసులు

ఎర్రగడ్డ, జనవరి 5(నమస్తే తెలంగాణ): రహ్మత్‌నగర్, వెంగళరావునగర్ డివిజన్లకు చెందిన 100 మంది మహిళలతో పాటు పలువురు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో గోపీనాథ్ వారందరికీ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ.. వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు, తటస్తులు టీఆర్ఎస్ పట్ల ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ నిండుకుండలా మరగా.. మిగతా పార్టీలు అస్తిత్వంకోసం తాపత్రయపడుతున్నాయన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం కోసం నియోజకవర్గంలోని నాలుగైదు చోట్ల స్థలాల పరిశీలన జరగ్గా రెండు చోట్ల ప్రాథమిక పనులు మొదలయ్యాయని వివరించారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు దక్కాలన్నది సీఎం కేసీఆర్ ఆశయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బషీర్, అరుణ్‌కుమార్, షరీఫ్, బోడ రాంచందర్, అర్షద్, రాజ్‌కుమార్ పటేల్, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.

షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



మహిళకు చెక్కు మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్

ఎర్రగడ్డ, జనవరి 5(నమస్తే తెలంగాణ): శ్రీనగర్‌కాలనీ డివిజన్‌కు చెందిన 10 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అందజేశారు. ఎల్లారెడ్డిగూడ కమ్యూనిటీహాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో గోపీనాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద మధ్య తరగతి ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారని.. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాల్లో జూబ్లీహిల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి గ్రేటర్‌లో అత్యధిక సంఖ్యలో లబ్ధిదారులు మనవద్దే ఉండటం గమనార్హమని పేర్కొన్నారు. పేదలు ఆర్థికంగా రాణించేందుకు టీఆర్ఎస్ సర్కారు చేయూతను ఇస్తున్నదన్నారు. డివిజన్ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు జహీర్, కార్యదర్శి నరేందర్ యాదవ్, నాయకులు అల్లం శ్రీనివాస్, కిరణ్‌యాదవ్, చౌదరి శ్రీనివాస్‌యాదవ్, నాగరాజు, అహ్మద్, విష్ణు, రమేష్‌యాదవ్, భిక్షపతి, బాల్‌రాజ్, మధుయాదవ్, పాపయ్య, శరత్, మాధవి, అనూష, నాగమణి, అంబిక, శిరీష, నిర్మల పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్‌లో పారిశుధ్య పనుల పరిశీలన



హెచ్‌ఎఫ్ నగర్‌లో మ్యాన్‌హోల్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నేతలు

ఎర్రగడ్డ, జనవరి 5(నమస్తే తెలంగాణ): రహ్మత్‌నగర్ డివిజన్ హెచ్‌ఎఫ్ నగర్, శ్రీరాం నగర్, సంజయ్‌నగర్ తదితర బస్తీల్లో పారిశుధ్యం, మురుగు వ్యవస్థలపై ఫిర్యాదులు రావటంతో కార్పొరేటర్ ఎంఏ షఫీ, టీఆర్ఎస్ నేతలు ఆయా బస్తీల్లో పర్యటించారు. హెచ్‌ఎఫ్ నగర్‌లో డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నిర్మాణం జరుగుతుండగా అక్కడికి వెళ్లి పరిశీలించారు. చిన్న వాహనాలు వెళ్తేనే మ్యాన్‌హోళ్లు ధ్వంసం అవుతున్నాయని.. భారీ వాహనాలు వెళ్తే వాటి సంగతేంటని సంబంధిత అధికారిని ఫోన్ ద్వారా అడిగారు. మ్యాన్‌హోళ్ల నిర్మాణం పక్కాగా జరుగుతున్నదని సదరు అధికారి పేర్కొన్నారు. వీధుల్లో మురుగు నిలువకుండా చర్యలు తీసుకోవాలని.. చెత్తను ఎప్పటికప్పుడూ తరలించాలని షఫీ సూచించారు.



శ్రీనగర్‌కాలనీ ఎల్లారెడ్డి గూడలో దోమల నివారణకు ఫాగింగ్ చేసినందుకు కాలనీ టీఆర్ఎస్ నాయకులు నరేందర్‌యాదవ్, విష్ణు, శ్రీనివాసులు, నిర్మల జ్యోతి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. -షేక్‌పేట

బస్తీ ప్రతినిధులతో సమావేశమైన కార్పొరేటర్ కిలారి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కిలారి మనోహర్

షేక్‌పేట, జనవరి 5: వెంగళ్‌రావునగర్ డివిజన్‌లోని అన్ని కాలనీ, బస్తీల్లో దెబ్బతినిన సీసీ రోడ్లను త్వరలోనే మరమత్తు చేస్తామని వెంగళ్‌రావునగర్ కార్పొరేటర్ కిలారి మనోహర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం వెంగళ్‌రావునగర్ కార్పొరేటర్ కార్యాలయంలో కాలనీ, బస్తీ సంక్షేమ ప్రతినిధులతో రోడ్లు, బస్తీ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిలారి డివిజన్‌లో నెల రోజుల్లో సుమారు 1.70 కోట్ల నిధులతో పనులు పూర్తి చేసినందరుకు మున్సిపల్ ఏఈ జమీల్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో వార్డు మెంబర్లు శంకర్‌ముదిరాజ్, సత్యనారాయణ, బుజ్జినాయక్, సాయియాదవ్, రూప, నర్మద, రోజ, రాములు గౌడ్,శ్రీను,సమ్మద్ షరీఫ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ కలిసి అభినందించారు. యమాలమహానాడు నేతలు మేడిరాజు, శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. -ఎర్రగడ్డ, నమస్తే తెలంగాణ


ఛత్రపతి శివాజీనగర్‌లో చురుకుగా కొనసాగుతున్న కమ్యూనిటీహాల్ భవన నిర్మాణం



భవనం నిర్మాణ పనులను పరిశీలించిన టీఆర్ఎస్ నాయకులు

ఎర్రగడ్డ, నమస్తే తెలంగాణ : ఎర్రగడ్డ డివిజన్‌లోని ఛత్రపతి శివాజీనగర్ బస్తీకి దశాబ్దాల చరిత్ర ఉన్నది. ఈ బస్తీలో కమ్యూనిటీహాల్ కోసం పక్కా భవనాన్ని నిర్మించటంలో గత ప్రభుత్వాలు, అధికారులు అలసత్వం చూపారు. ఐతే నియోజకవర్గంలో కమ్యూనిటీహాళ్లు లేని బస్తీల వివరాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. అందులో ఛత్రపతి శివాజీనగర్ కూడా ఉన్నదని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు డి.సంజీవ, ఇతర నాయకులతో సమావేశమై కమ్యూనిటీహాల్ నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన నిధులను మంజూరు చేయిస్తానన్నారు. గోపీనాథ్ గత నెలలో భవనానికి శంకుస్థాపన చేయగా ప్రస్తుతం నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. దశాబ్దాల కల నెరవేరడంతో ఛత్రపతి శివాజీనగర్ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మాగంటి సూచన మేరకు భవన నిర్మాణం పనులను శుక్రవారం టీఆర్ఎస్ నేతలు ఇంద్రజిత్, భరత్‌సింగ్, ఎం.నర్సింహ, బి.రాంచందర్, కతలయ్య, టి.దారాసింగ్, రవి, ఎ.శ్రీనివాస్, రఘు తదితరులు పరిశీలించారు.

నాగార్జున కమ్యూనిటీ హాల్‌లో చేనేత వస్త్ర ప్రదర్శన



కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రప్రదర్శన

షేక్‌పేట,జనవరి 5 : చేనేత వస్త్రాలను ధరించి మన సంప్రదాయాలను కాపాడుకోవాలని నిర్వాహకులు సరస్వతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం అమీర్‌పేటలోని బాటా షోరూం వెనక నాగార్జున కమ్యూనిటీ హాల్‌లో చేనేత వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా చేనేత హస్త కళాకారులు తయారు చేసినవన్ని ఈ సంతలో అందుబాటులో ఉంచామని, ఈ సంత 4 రోజుల పాటే ఉంటుందన్నారు. ఐతే ఈ ప్రదర్శనలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన గద్వాల్, వెంకటగిరి, పోచంపల్లి, నారాయణపేట్, ఉప్పాడ, చీరాల, మంగళగిరి, ఫ్యాన్సీ ఖాదీ, కాటన్ ప్రింటెడ్‌తో పాటు కలకత్తకు చెందిన బెంగాల్ సిల్క్, కాంతవర్క్ కాటన్, భాగల్‌పూర్ సిల్క్. గుజరాత్ చెందిన బాంధని సిల్క్, గుజరాత్, డిజైన్ టాప్స్ లక్నో చికన్ వర్క్, మురాదాబాద్, డ్రాస్, లక్నో దుప్పట్లు, మధ్య ప్రదేశ్‌కు చెందిన చందేరి, మహేశ్వరి, కొండపల్లి బొమ్మలు, ఏటి కొప్పాక బొమ్మలు, డోర్ కర్టన్స్, డోర్ మ్యాట్స్, స్టోన్ జువెలరీ వంటి ఆభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అందుకు నగర ప్రజలు దృష్టిలో ఉంచుకొని వస్తువులను కొనుగోలు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

దివ్యాంగులకు..
ప్రత్యేక సెన్సర్ పార్క్

ఐదు బ్లాక్‌లతో ప్రత్యేకంగా నిర్మాణం

అన్నిరకాల వైకల్యాలకు చికిత్సలు

మలక్‌పేట: నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో 1.77కోట్ల వ్యయంతో వికలాంగులకోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా నిర్మించిన వికలాంగుల సెన్సర్ పార్కు(జాతీయ ఉద్యానవనం) వికలాంగులకు విజ్ఞాన, వినోద కేంద్రంగానే కాకుండా ఆరోగ్యకేంద్రంగా కూడా ఉపయోగపడనుంది. వికలాంగులకు అన్నివిధాల సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించిన ఈ పార్కులో దివ్యాంగులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చారు. పార్కు మధ్యలో వినోద కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేక వాక్ వేలు, వికలాంగులంతా ఒకేచోట కూర్చొని వారి అనుభవాలను పంచుకునేందుకు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ఈ పార్కులోకి అడుగిడగానే కుడివైపున అంధుల ఆరాధ్య దైవమైన లూయిస్ బ్రెయిల్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఐదు బ్లాక్‌లు, ప్రత్యేక థెరపీ సెంటర్లతో నిర్మించిన ఈ పార్కులో అంగవైకల్యం కలవారితోపాటు బధిరులు, అంధుల చికిత్సకు కావాల్సిన అన్నిరకాల థెరపీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా దివ్యాంగులు వారి ఆరోగ్యసమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ సెన్సర్‌పార్కును దేశంలోనే మొదటిది కావడం గమనార్హం. 31 జిల్లాల నుంచి వచ్చే దివ్యాంగులకు కావాల్సిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారి వయస్సు, అంగవైకల్యాన్ని బట్టి శిక్షణను ఇస్తారు. ఇది దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.



నల్గొండ క్రాస్‌రోడ్‌లో దివ్యాంగుల పార్కులోని పరికరాలను పరిశీలిస్తున్న మంత్రులు నాయిని, కేటీఆర్ తదితరులు

వైకల్యస్థాయిని గుర్తించి చికిత్స..

బహుళ వైకల్యం, నరాల బలహీనత కలవారికి శారీరక వ్యాయామ థెరపీలు నిర్వహించి సరిదిద్దుతారు. శారీరక, మానసిక వికలాంగులు, అంధులు, వినికిడి లోపం, మూగ బధిరులకు వైకల్య స్థాయిని గుర్తించి వాటి ఆధారంగా లోపాల సవరణకు నిపుణులైన వైద్యుల వద్దకు పంపించటం, సకలాంగుల మాదిరిగా వికలాంగులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కులో విహరించేవిధంగా పార్కును నిర్మించారు. దివ్యాంగులు వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించుకునేందుకు వేదికను ఏర్పాటుచేశారు. దివ్యాంగుల జీవితాల్లో చాలా సంతోషకరమైన రోజు.

-చెరుకు నాగభూషణం(ఫెడ్ ప్రధాన కార్యదర్శి)





సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్ల ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, ఆర్ కృష్ణయ్య, డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జలమండలి ఎండీ దానకిషోర్ తదితరులు



మలక్‌పేటలో ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్

జూన్ కల్లా..
ఎల్బీనగర్ మెట్రో



సాహెబ్‌నగర్‌లోని రిజర్వాయర్

డబుల్ బెడ్‌రూం ఇండ్లలో దివ్యాంగులకు 3%

ప్రత్యేక ఐటీ పార్క్ ఏర్పాటు

తాగునీటి తరహాలోనే డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన

ఎల్బీనగర్‌లో రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరిస్తాం

అర్బన్ మిషన్ భగీరథ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

సైదాబాద్/మలక్‌పేట/వనస్థలిపురం, నమస్తే తెలంగాణ:

కొత్తగా నిర్మించిన రిజర్వాయర్లతో శివార్లలో నీటి ఇక్కట్లు తీరిపోయాయని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.325కోట్లతో జలమండలి 10వ డివిజన్ పరిధిలో పూర్తి చేసిన ఏడు రిజర్వాయర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో రూ. కోటి 77 లక్షల వ్యయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన జాతీయ సెన్సర్ పార్క్‌ను ప్రారంభించారు. దీంతోపాటు మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సిరిపురం కాలనీలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిఇంటికి తాగునీరిస్తామని, ఇవ్వకపోతే ఓట్లడగబోమని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని అన్నారు. తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైందని, దాని తరహాలోనే సుమారు 3వేల కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను కూడా ప్రక్షాళన చేస్తామని తెలిపారు. అమరుడు శ్రీకాంతాచారి ఉద్యమం చేసిన గడ్డ ఎల్బీనగర్ అన్నారు. నియోజకవర్గంలో స్కైవేలు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నామన్నారు.మరో రూ.7వందల కోట్లతో ఔటర్ రింగ్‌రోడ్ లోపల ఉన్న 174గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. లూయీ బ్రెయిలీ 209 జయంతి సందర్భంగా వికలాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం భారతదేశంలోనే ప్రత్యేకమైన పార్క్‌ను మొదటగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసుకోవటం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. సెన్సర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల, జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయేషా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులను అభినందిస్తున్నానని, వారి సహకారంలేకుండా సెన్సర్ పార్క్ ఏర్పాటు సాధ్యమయ్యేది కాదని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో దివ్యాంగులకు మూడు శాతం కేటాయిస్తామని, గ్రౌండ్ ఫ్లోర్‌లోనే వారికి ఇస్తామని, దీంతోపాటు వారు ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని లిఫ్ట్, ర్యాంపు సౌకర్యం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఆయన శాఖ అధికారులకు అదేశాలు జారీచేయాలని జీహెచ్‌ఎంసీ డాక్టర్ జనార్దన్‌రెడ్డికి సూచించారు. మానవత్వంతో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించటానికి వింధ్య ఇన్ఫో కంపెనీ ప్రతినిధులతో బెంగుళూర్‌లో చర్చించామని, పది ఎకరాల స్థలంలో ఐటీ పార్క్ ఏర్పాటుచేయబోతున్నామని, దేశంలోనే మొట్ట మొదటి పార్క్‌గా ఇది నిలవనుందన్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ మలక్‌పేటలో వికలాంగుల కోసం ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేసుకోవటం సంతోషకరమన్నారు. హోంశాఖమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ అని, నెంబర్ సీఎం కేసీఆర్ అన్నారు. నగర మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో వికలాంగుల కోసం వెయ్యి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని, 13 వేల సభ్యులు అందులో ఉన్నారని, వారికి బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని కితాబునిచ్చారు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా దివ్యాంగులు ఉన్నారని, వీరికోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. వికలాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఐదు లక్షలమందిపైగా సామాజికి భద్రతా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల వివాహానికి అందించే ఆర్థిక సహాయాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది చారిత్రాత్మకమేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా కలా నిజామా అన్న సందేహం కలుగుతున్నదన్నారు. అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ బి.శైలజ, నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, జలమండలి ఎండీ దానకిషోర్, కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, రమావత్ పద్మానాయక్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాసరావు, కొప్పుల విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తమరావు, డైరెక్టర్లు కత్తుల రాంబాబు, టంగుటూరి నాగరాజు, మొద్దు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

47మిలియన్ లీటర్ల అదనపు నీరు..

ఎల్బీనగర్‌లో అర్బన్ భగీరథ కింద రూ.325కోట్లతో చేపట్టిన పనులు ప్రజలకు జల ఫలాలు అందజేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం రూ.1900 కోట్లతో చేపట్టిన పనులు సీఎం కేసీఆర్ కలను నెరవేరుస్తున్నాయి. శుక్రవారం మంత్రి కేటీఆర్ ఏడు రిజర్వాయర్లను ప్రారంభించారు. అందులో జలమండలి 10వ డివిజన్ ప్రాంగణలో 26 మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న మూడు రిజర్వాయర్లు ఉన్నాయి. వాటితోపాటు ఎన్జీవోస్ కాలనీ గ్రీన్ టాంక్ సమీపంలోని 3.5మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న 2 రిజర్వాయర్లు, రెడ్ వాటర్ ట్యాంకు ప్రాంగణంలో 2 ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1ట్యాంకు, వైట్ ట్యాంక్ వద్ద 3ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు ట్యాంకులు, హుడా కాలనీలో 2ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1రిజర్వాయర్, ఆటోనగర్‌లో 6ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1, వాసవీ నగర్‌లో 5ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు రిజర్వాయర్‌లను ప్రారంభించారు. సుమారు 300ల కిలోమీటర్ల మేర పైప్‌లైన్‌లు ఏర్పాటు చేయడంతోపాటు లక్షవరకు కొత్త కనెక్షన్లు ఇవ్వనున్నట్లు జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.



ఇండోర్ స్టేడియం ప్రారంభించి ఆడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్



సాహెబ్‌నగర్‌లో..

దివ్యాంగులకు..
ప్రత్యేక సెన్సర్ పార్క్

ఐదు బ్లాక్‌లతో ప్రత్యేకంగా నిర్మాణం

అన్నిరకాల వైకల్యాలకు చికిత్సలు

మలక్‌పేట: నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో 1.77కోట్ల వ్యయంతో వికలాంగులకోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా నిర్మించిన వికలాంగుల సెన్సర్ పార్కు(జాతీయ ఉద్యానవనం) వికలాంగులకు విజ్ఞాన, వినోద కేంద్రంగానే కాకుండా ఆరోగ్యకేంద్రంగా కూడా ఉపయోగపడనుంది. వికలాంగులకు అన్నివిధాల సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించిన ఈ పార్కులో దివ్యాంగులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చారు. పార్కు మధ్యలో వినోద కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేక వాక్ వేలు, వికలాంగులంతా ఒకేచోట కూర్చొని వారి అనుభవాలను పంచుకునేందుకు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆడిటోరియాన్ని ఏర్పాటుచేశారు. ఈ పార్కులోకి అడుగిడగానే కుడివైపున అంధుల ఆరాధ్య దైవమైన లూయిస్ బ్రెయిల్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఐదు బ్లాక్‌లు, ప్రత్యేక థెరపీ సెంటర్లతో నిర్మించిన ఈ పార్కులో అంగవైకల్యం కలవారితోపాటు బధిరులు, అంధుల చికిత్సకు కావాల్సిన అన్నిరకాల థెరపీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా దివ్యాంగులు వారి ఆరోగ్యసమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ సెన్సర్‌పార్కును దేశంలోనే మొదటిది కావడం గమనార్హం. 31 జిల్లాల నుంచి వచ్చే దివ్యాంగులకు కావాల్సిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారి వయస్సు, అంగవైకల్యాన్ని బట్టి శిక్షణను ఇస్తారు. ఇది దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.



నల్గొండ క్రాస్‌రోడ్‌లో దివ్యాంగుల పార్కులోని పరికరాలను పరిశీలిస్తున్న మంత్రులు నాయిని, కేటీఆర్ తదితరులు

వైకల్యస్థాయిని గుర్తించి చికిత్స..

బహుళ వైకల్యం, నరాల బలహీనత కలవారికి శారీరక వ్యాయామ థెరపీలు నిర్వహించి సరిదిద్దుతారు. శారీరక, మానసిక వికలాంగులు, అంధులు, వినికిడి లోపం, మూగ బధిరులకు వైకల్య స్థాయిని గుర్తించి దాటి ఆధారంగా లోపాల సవరణకు నిపుణులైన వైద్యుల వద్దకు పంపించటం, సకలాంగుల మాదిరిగా వికలాంగులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కులో విహరించేవిధంగా పార్కును నిర్మించారు. దివ్యాంగులు వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించుకునేందుకు వేదికను ఏర్పాటుచేశారు. దివ్యాంగుల జీవితాల్లో చాలా సంతోషకరమైన రోజు.

–చెరుకు నాగభూషణం(ఫెడ్ ప్రధాన కార్యదర్శి)





సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్ల ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, ఆర్ కృష్ణయ్య, డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జలమండలి ఎండీ దానకిషోర్ తదితరులు



మలక్‌పేటలో ఇండోర్ స్టేడియం ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్

జూన్ కల్లా.. ఎల్బీనగర్ మెట్రో



సాహెబ్‌నగర్‌లోని రిజర్వాయర్

డబుల్ బెడ్‌రూం ఇండ్లలో దివ్యాంగులకు 3%

ప్రత్యేక ఐటీ పార్క్ ఏర్పాటు

తాగునీటి తరహాలోనే డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన

ఎల్బీ నగర్‌లో రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరిస్తాం

అర్బన్ మిషన్ భగీరథ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

సైదాబాద్/మలక్‌పేట/వనస్థలిపురం, నమస్తే తెలంగాణ: కొత్తగా నిర్మించిన రిజర్వాయర్లతో శివార్లలో నీటి ఇక్కట్లు తీరిపోయాయని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎల్బీనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.325కోట్లతో జలమండలి 10వ డివిజన్ పరిధిలో పూర్తి చేసిన ఏడు రిజర్వాయర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ ఆవరణలో రూ. కోటి 77 లక్షల వ్యయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన జాతీయ సెన్సర్ పార్క్‌ను ప్రారంభించారు. దీంతోపాటు మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సిరిపురం కాలనీలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిఇంటికి తాగునీరిస్తామని, ఇవ్వకపోతే ఓట్లడగబోమని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని అన్నారు. తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైందని, దాని తరహాలోనే సుమారు 3వేల కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను కూడా ప్రక్షాళన చేస్తామని తెలిపారు. అమరుడు శ్రీకాంతాచారి ఉద్యమం చేసిన గడ్డ ఎల్బీనగర్ అన్నారు. నియోజకవర్గంలో స్కైవేలు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నామన్నారు.మరో రూ.7వందల కోట్లతో ఔటర్ రింగ్‌రోడ్ లోపల ఉన్న 174గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. లూయీ బ్రెయిలీ 209 జయంతి సందర్భంగా వికలాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం భారతదేశంలోనే ప్రత్యేకమైన పార్క్‌ను మొదటగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసుకోవటం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. సెన్సర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల, జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయేషా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులను అభినందిస్తున్నానని, వారి సహకారంలేకుండా సెన్సర్ పార్క్ ఏర్పాటు సాధ్యమయ్యేది కాదని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో దివ్యాంగులకు మూడు శాతం కేటాయిస్తామని, గ్రౌండ్ ఫ్లోర్‌లోనే వారికి ఇస్తామని, దీంతోపాటు వారు ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని లిఫ్ట్, ర్యాంపు సౌకర్యం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఆయన శాఖ అధికారులకు అదేశాలు జారీచేయాలని జీహెచ్‌ఎంసీ డాక్టర్ జనార్దన్‌రెడ్డికి సూచించారు. మానవత్వంతో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించటానికి వింధ్య ఇన్ఫో కంపెనీ ప్రతినిధులతో బెంగుళూర్‌లో చర్చించామని, పది ఎకరాల స్థలంలో ఐటీ పార్క్ ఏర్పాటుచేయబోతున్నామని, దేశంలోనే మొట్ట మొదటి పార్క్‌గా ఇది నిలవనుందన్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ మలక్‌పేటలో వికలాంగుల కోసం ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేసుకోవటం సంతోషకరమన్నారు. హోంశాఖమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ అని, నెంబర్ సీఎం కేసీఆర్ అన్నారు. నగర మేయర్ బొంతు రామోహ్మన్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో వికలాంగుల కోసం వెయ్యి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని, 13 వేల సభ్యులు అందులో ఉన్నారని, వారికి బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని కితాబునిచ్చారు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా దివ్యాంగులు ఉన్నారని, వీరికోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. వికలాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఐదు లక్షలమందిపైగా సామాజికి భద్రతా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల వివాహానికి అందించే ఆర్థిక సహాయాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది చారిత్రాత్మకమేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా కలా నిజామా అన్న సందేహం కలుగుతున్నదన్నారు. అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ బి.శైలజ, నగర డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, జలమండలి ఎండీ దానకిషోర్, కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, రమావత్ పద్మానాయక్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాసరావు, కొప్పుల విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తమరావు, డైరెక్టర్లు కత్తుల రాంబాబు, టంగుటూరి నాగరాజు, మొద్దు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

47మిలియన్ లీటర్ల అదనపు నీరు..

ఎల్బీనగర్‌లో అర్బన్ భగీరథ కింద రూ.325కోట్లతో చేపట్టిన పనులు ప్రజలకు జల ఫలాలు అందజేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం రూ.1900 కోట్లతో చేపట్టిన పనులు సీఎం కేసీఆర్ కలను నెరవేరుస్తున్నాయి. శుక్రవారం మంత్రి కేటీఆర్ ఏడు రిజర్వాయర్లను ప్రారంభించారు. అందులో జలమండలి 10వ డివిజన్ ప్రాంగణలో 26 మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న మూడు రిజర్వాయర్లు ఉన్నాయి. వాటితోపాటు ఎన్జీవోస్ కాలనీ గ్రీన్ టాంక్ సమీపంలోని 3.5మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న 2 రిజర్వాయర్లు, రెడ్ వాటర్ ట్యాంకు ప్రాంగణంలో 2 ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1ట్యాంకు, వైట్ ట్యాంక్ వద్ద 3ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు ట్యాంకులు, హుడా కాలనీలో 2ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1రిజర్వాయర్, ఆటోనగర్‌లో 6ఎంఎల్ సామర్థ్యం ఉన్న 1, వాసవీ నగర్‌లో 5ఎంఎల్ సామర్థ్యం ఉన్న రెండు రిజర్వాయర్‌లను ప్రారంభించారు. సుమారు 300ల కిలోమీటర్ల మేర పైప్‌లైన్‌లు ఏర్పాటు చేయడంతోపాటు లక్షవరకు కొత్త కనెక్షన్లు ఇవ్వనున్నట్లు జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.



ఇండోర్ స్టేడియం ప్రారంభించి ఆడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్



సాహెబ్‌నగర్‌లో..

తెరపైకి జెక్‌కాలనీ ఆర్చి నిర్మాణ వివాదం

అమీర్‌పేట్, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : దాదాపు సంవత్సర కాలం తరువాత జెక్‌కాలనీ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఎర్రగడ్డ అంగడిలో పశువుల సంతను నియంత్రించడంతో పాటు గేటు నిర్మాణాలు చేపట్టడం ద్వారా రాకపోకలను నియంత్రించే ఉద్దేశంతో గత సంవత్సరం జెక్‌కాలనీ ఫెడరేషన్ ప్రతినిధులు దాత సహకారంతో ఆర్చి నిర్మించ తలపెట్టారు. అయితే ఈ ఆర్చి వెనుక ఉద్దేశాలు మరో విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ.. గతంలో సనత్‌నగర్ ఎస్‌ఆర్‌టీ ప్రతినిధులు ఆర్చి నిర్మాణ స్థలి వద్ద పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. చివరకు విషయం మంత్రి తలసాని దృష్టికి వెళ్లడంతో ఆర్చి నిర్మాణాలు నిలిచి పోయాయి. వివాదం అప్పట్లో సద్దుమణిగిందని అనుకున్న తరుణంలో తాజాగా మరోసారి ఈ ఆర్చి నిర్మాణాలు పూర్తి చేసేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. అయితే ఇక్కడ నిర్మాణాలు చేపట్టేందుకు వీలుగా సన్నాహాలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న సనత్‌నగర్ పరిరక్షణ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఈ విషయాన్ని ముందుగా సనత్‌నగర్ పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయగా.. ఇది తమ పరిధిలోనిది కాదని.. జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేయాలని సూచించడంతో పరిరక్షణ కమిటీ ప్రతినిధులు ఏచెన్ సురేష్, ఏ. శ్రీనివాస్, దయానంద్, రిషికేశవ, ,కె.జె.ఎలియాజర్, అబ్బాస్ షరీఫ్, ఆర్.బి.నరేష్, మహ్మద్ షౌకత్ తదితరులు నిర్మాణ స్థలికి చేరుకుని అప్పటికే అక్కడ ఉన్న జెక్‌కాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, ప్రతినిధులు సూర్య శంకర్‌రెడ్డి, యల్లావుల చక్రధర్ యాదవ్, జీహెచ్‌ఎంసీ వార్డు కమిటీ సభ్యులు పురుమాని మల్లారెడ్డిలతో నిర్మాణాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. అయితే నిర్మాణాలను నిలిపివేస్తామని చెప్పడంతో సనత్‌నగర్ పరిరక్షణ కమిటీ ప్రతినిధులు నిర్మాణ స్థలికి వదిలి వెళ్లిపోయిన వెంటనే పనులు తిరిగి ప్రారంభించడంతో పరరక్షణ కమిటీ మరోసారి నిర్మాణ స్థలికి చేరుకుని నిర్మాణదారులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం జరుగుతున్న ఆర్చి నిర్మాణ విషయమై డీఎంసీకి సనత్‌నగర్ పరిరక్షణ కమిటీ లిఖిత పూర్వక ఫిర్యాదు చేసింది.



డీఎంసీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న పరిరక్షణ కమిటీ ప్రతినిధులు

జెక్‌కాలనీతో వ్యక్తిగత విబేధాలు లేవు...

ఆర్చి నిర్మాణం పై తమ అభ్యంతరాలు పూర్తిగా సనత్‌నగర్ ప్రయోజనాలతో కూడుకున్నవే తప్ప జెక్‌కాలనీతో తమకు ఎటువంటి వ్యక్తిగత వైషమ్యాలకు తావు లేదని సనత్‌నగర్ పరిరక్షణ కమిటీ ప్రతినిధి ఏచెన్ సురేష్ చెబుతున్నారు. సనత్‌నగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు అన్ని కాలనీలు కలిసి ముందుకు వెళ్లాల్సిన తరుణంలో జెక్‌కాలనీ అంశం ఇంత సమస్యాత్మకంగా మారడం సరికాదన్నారు. సనత్‌నగర్ ప్రయోజనాలను పరిరక్షణ కమిటీ పరిరక్షిస్తుందని చెప్పారు.



అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ: అమీర్‌పేట్ డివిజన్‌లోని శ్రీ వినాయక దేవాలయం పునరుద్ధరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం కార్పొరేటర్ శేషుకుమారి నిర్మాణ పనులపై సమీక్షించారు. ఈ ఆలయంలో పునరుద్ధరణ పనుల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరీ, శివాలయం, వినాయక ఆలయాలను నిర్మిస్తున్నట్లు దేవాలయ పాలక మండలి చైర్మన్ సి.రవీందర్, ఈవో అంబుజ కార్పొరేటర్‌కు వివరించారు. పూర్తిగా దాతల సహకారంతో చేపడుతున్న ఈ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వారు కార్పొరేటర్‌కు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేసి ఆలయ ఆదాయానికి గండి కొట్టరాదని కార్పొరేటర్ శేషుకుమాది ఈవో అంబుజ, చైర్మన్ రవీందర్ సూచించారు.

హుండీ లెక్కింపు

అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ: అమీర్‌పేట్ హనుమాన్ ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు జరిగింది. దేవాలయంలోని 12 హుండీల ద్వారా రూ. 5,61,070ల ఆదాయం సమకూరింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ అధికారి సురేందర్, ఆలయ ఈవో లావణ్య పర్యవేక్షించారు.

బెట్టింగ్‌కు పాల్పడుతున్న మాజీ హోంగార్డు అరెస్ట్

అమీర్‌పేట్, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న మాజీ హోంగార్డును ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు.. 2012 నుంచి జనవరి 2017 వరకు హోంగార్డుగా పని చేసిన బన్నెల బాల్‌రాజ్ బోరబండ ఎన్‌ఆర్ ఆర్‌పురం సైట్1లోని ఓ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌ఆర్‌నగర్ ఎస్‌ఐ నరేష్‌కుమార్ దాడి చేసి బాల్‌రాజ్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో బాల్‌రాజ్‌కు సహకరిస్తున్న రవికుమార్ (33) అనే వ్యక్తి తప్పించుకున్నాడు. ఇదిలా ఉంటే ఈ కేసులో రూ.20,560లు, ఒక వైఫై రౌటర్, ఎల్‌జీ టీవీ, లాప్‌టాప్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కాగా మరో ఘటనలో రెండు రోజుల క్రితం బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం బోనం కాంప్లెక్స్‌లో వాచ్‌మెన్ కిషన్ ఝాపై దాడి చేసిన ఆజాద్ నరేష్‌తో పాటు మహ్మద్ అలీ, డి.పరశురామ్, షేక్ అష్రఫ్ అలీలను ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



బాల్‌రాజ్

డ్రైనేజీ సమస్య కారకులకు నోటీసులు



సంపు నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శేషుకుమారి

అమీర్‌పేట్, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుపుకున్న తరువాత కూడా కొందరు యజమానులు అప్పటికే కొత్తగా నిర్మితమై ఉన్న డ్రైనేజీ లైన్‌ను వినియోగించుకోని కారణంగా ఎస్‌ఆర్‌నగర్ శ్రీరామ్ టవర్స్ సమీపంలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పురాతన పైపులైన్ వినియోగం వల్ల నూతన తరుచూ డ్రైనేజీ లీకేజీలు ఏర్పడి చుట్టుపక్కల ప్రాంతాల్లో పలు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. స్థానికుల ద్వారా సమస్యను స్వీకరించిన అమీర్‌పేట్ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి శుక్రవారం శ్రీరామ్ టవర్స్ సమీప ప్రాంతాన్ని సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసమే నూతన డ్రైనేజీ పైపులైను నిర్మాణాలు చేపట్టి ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు వాటిని వినియోగించకుండా పాత వాటినే వినియోగిస్తుండడం.. కొందరు కొత్త పైపులైన్లలో తమ లైన్లు కలుపుకోవడం వల్ల పాత లైన్లు అనుసరిస్తున్న వాళ్ల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్పొరేటర్ శేషుకుమారి కాలనీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డ్రైనేజీ సమస్యలకు కారకులవుతున్న వారిని గుర్తించి వారికి జలమండలి అధికారులు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. కార్పొరేటర్ వెంట జలమండలి ఎస్‌ఆర్‌నగర్ సెక్షన్ మేనేజర్ స్ఫూర్తితో పాటు జీహెచ్‌ఎంసీ వార్డు కమిటీ సభ్యులు గుడిగె శ్రీనివాస్‌యాదవ్, టీఆర్‌ఎస్ నాయకులు గుడిగె సత్యనారాయణయాదవ్, గొలుసుల సత్యనారాయణ, శ్రీలక్ష్మి తదితరులున్నారు.

గ్రంథాలయాలను తీర్చిదిద్దుతాం

అమీర్‌పేట్, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : నగర గ్రంథాలయ పరిషత్ చైర్‌పర్సన్ కె.ప్రసన్న శుక్రవారం సాయంత్రం ఎస్‌ఆర్‌నగర్ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రంథాలయ పరిస్థితులను గ్రంథపాలకురాలు వీణాకుమారిని అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో ఫర్నీచర్ శిథిలావస్థకు చేరుకుందని, అదేవిధంగా ఖాళీలను వెంటనే భర్తీ చేసి సిబ్బంది సంఖ్యను పెంచాలని గ్రంథపాలకురాలు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కె.ప్రసన్న మాట్లాడుతూ నగరంలో ఉన్న మొత్తం 86 గ్రంథాలయాల్లో 66 సొంత బంగళాల్లో కొనసాగుతుండగా, 10 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసే దిశగా కార్యక్రమాలు నిర్వహించే వీలుందన్నారు.



తనిఖీలు చేస్తున్న గ్రంథాలయ పరిషత్ నగర ఛైర్మన్ ప్రసన్న

ఐక్యంగా పనిచేసి మెరుగైన సేవలందించాలి



శాంతికుమారితో దవాఖాన పాలనాయంత్రాంగం

గాంధీ దవాఖాన, జనవరి 5: వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శిగా నూతన బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శాంతికుమారిని శుక్రవారం సికింద్రాబాద్ గాంధీ దవాఖాన పాలనాయంత్రాంగం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతికుమారి మాట్లాడుతూ...దవాఖానలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకరావచ్చని తెలిపారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చిన వారమవుతామని ఆమె తెలిపింది. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఆర్‌యంవోలు డాక్టర్ జయక్రిష్ణ, డాక్టర్ సాల్మన్, డాక్టర్ సత్యరత్న తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

బేగంపేట జనవరి 5: ప్రజా సమస్యలను పరిష్కరించడం లో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ అరుణగౌడ్ అన్నారు. శుక్రవారం రాంగోపాల్‌పేటలోని నల్లగుట్ట, ఎఫ్,సీ,జే లైన్‌లలో ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పర్యటించారు. ఈ సందర్భంగా అరుణగౌడ్ మాట్లాడుతూ...ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకున్న అధికారులు వాటిని నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రధానంగా బస్తీల్లో మ్యాన్ హోల్స్, వీధి దీపాలు రోడ్ల మరమ్మతులు పాడైన మ్యాన్ హోల్స్ కవర్స్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సురేష్, రాజశేఖర్, నాయకులు నాగులు,ఆంజనేయులు,సతీష్, శివయ్య, సత్యనారాయణ, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బ్యాంకు అధికారులు

బేగంపేట జనవరి 5: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో రూ పొందించిన నూతన సం వత్సర 2018 క్యా లెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లోని బ్యాంకు అడ్మిస్ట్రేటివ్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి డీజీఎం రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది అసోసియేషన్ ఆధ్వర్యంలో విడుదల చేసే డైరీ ఎస్‌బీఐ అధికారులకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. సర్వీస్ రూల్స్‌తో పాటు ప్రతి అంశంపై సమగ్ర సమాచారంతో రూపొందించడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు సుక్కయ్య, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, ఉప ప్రధాన కార్యదర్శి వీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అమీర్‌పేట్: ఫీడర్ మరమ్మతుల కారణంగా ఎర్రగడ్డ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు జరుగుతాయని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. భరత్‌నగర్ ఫీడర్‌లోని జనప్రియ సబ్ స్టేషన్ పరిధిలోని భరత్‌నగర్‌కాలనీ, మహేశ్వరినగర్, ఎల్‌ఐజీ, ఎంఐజీ, ఈడబ్ల్యుఎస్, ఎస్పనగర్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు, ఐవోఎల్ ఫీడర్ పరిధిలోని బంజారానగర్, న్యూ శాస్త్రీనగర్, ఓల్డ్ సుల్తాన్‌నగర్ ప్రాంతంలో, ఎర్రగడ్డ ఫీడర్ పరిధిలోని బీఎస్‌పురి, నేతాజీనగర్, శంకర్‌లాల్‌నగర్ ప్రాంతాల్లో, మోతీనగర్ ఫీడర్ పరిధిలోని ఎర్రగడ్డ, ప్రేమనగర్, ఛత్రపతి శివాజీనగర్, బ్రహ్మశంకర్‌నగర్ ప్రాంతాల్లో, శంకర్‌లాల్‌నగర్ ఫీడర్ పరిధిలో పూజాస్టోర్ లైన్, పోస్టాఫీస్, శంకర్‌లాల్‌నగర్, ఎర్రగడ్డ మెంటల్ దవాఖాన వెనుక వీధులు, జనప్రియ ఫీడర్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్స్, శ్రీముఖి ఫీడర్ పరిధిలోని శ్రీముఖి అపార్ట్‌మెంట్స్ లైన్ ప్రాంతంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.



బేగంపేట్ డివిజన్‌లోని మోతీలాల్ నగర్ నెహ్రూనగర్... అసలే ఇరుకుగా ఉండే 15 ఫీట్ల రోడ్డు.. వాహనాలు దూసుకుపోవడమే గగనంగా మారిన పరిస్థితుల్లో కాలనీకి చెందిన కొందరు.. నిబంధనలకు విరుద్ధంగా చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. కాలనీకి వచ్చిపోయే వాహనాలకు రోడ్డుపై ఉన్న ఈ చెక్‌పోస్ట్ వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. కాలనీలో కొత్తగా బ్యాంకులు, ఇతరత్రా కార్పొరేట్ సంస్థలు కొలువుదీరనున్న పరిస్థితుల్లో ఈ మార్గంలో వచ్చిపోయే వాహనాల సంఖ్య పెరిగే వీలుందని, దీంతో రోడ్డుపై ఏర్పాటు చేసిన ఈ చెక్‌పోస్ట్‌ను అధికారులు తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కాలనీ నివాసితులు కోరుతున్నారు. గతంలో అనేక పర్యాయాలు లిఖితపూర్వక ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయిందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **-అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ**



టార్గెట్ రూ.108కోట్లు

- ఇప్పటికే 40.02 శాతం వసూళ్లు
- మార్చి 31 నాటికి లక్ష్యం సాధిస్తాం
- పన్నుల వసూళ్లలో కుత్బుల్లాపూర్ ఫస్ట్, మేడ్చల్ లాస్ట్
- జిల్లా పంచాయతీ ఆఫీసర్ సురేశ్ మోహన్

మండలాల వారీగా ఇప్పటి వరకు వసూలైన పన్నుల వివరాలు

మండలం	టార్గెట్ రూ.కోట్లలో	ఇప్పటి వరకు వసూలైనవి (రూ.కోట్లలో)	ఈ రోజు వసూలైనవి (రూ.లక్షల్లో)
కుత్బుల్లాపూర్	54.57	27.04	26.72
శామీర్‌పేట్	12.64	6.05	5.20
కీసర	14.60	3.12	11.49
మేడ్చల్	13.01	2.40	3.63
ఘట్‌కేసర్	13.28	4.65	18.18
మొత్తం	**108.10**	**43.26**	**65.22**

మేడ్చల్ జిల్లా, నమస్తే తెలంగాణ ప్రతినిధి : పన్నుల వసూళ్లపై జిల్లా పంచాయతీ శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా రోజువారి పన్నుల వసూళ్లపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టింది. కిందటేడాది రూ.90.58కోట్ల లక్ష్యాన్ని వందశాతం సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన మేడ్చల్ జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఈ దఫా రూ.108 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ఇప్పటికే 40.02 శాతం (రూ.43.26కోట్లు) వసూలు చేసిన ఆ శాఖ అధికారులు 2018 మార్చి 31 నాటికి నిర్ణీత లక్ష్యాన్ని 100శాతం సాధించేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే పన్నుల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన ఆ శాఖ అధికారులు రోజువారి పన్నుల వసూళ్లపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తున్నారు. ఇందులో గ్రామ పంచాయతీ ఇంటి పన్నులు, ఆస్తి పన్నులు, నీళ్ల బిల్లులు, పంచాయతీ ఆస్తుల వేలం, అద్దెలు, లైబ్రరీసెస్, ఇంటి నిర్మాణ అనుమతులపై వసూలు చేసిన పన్నులు, లైసెన్సులు, లైసెన్సుల రెన్యువల్ ఉన్నాయని జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌మోహన్ తెలిపారు. జిల్లాలో పన్నుల వసూళ్లలో కుత్బుల్లాపూర్ ప్రథమ స్థానంలో ఉందని ఆయన తెలిపారు. కిందటేడాదితో పోల్చితే ఈ ఏడాది పంచాయతీ పన్నులను సవరించామని, దీంతో దఫా ఎక్కువ మొత్తంలో టాక్స్‌లు వసూ లు అవుతాయని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.


సురేశ్‌మోహన్
జిల్లా పంచాయతీ అధికారి

ఏసీబీకి చిక్కిన ఎస్ఆర్‌పీ

స్వచ్ఛ్‌ఆటో డ్రైవర్ వద్ద రూ.1.80 లక్షలు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

కూకట్‌పల్లి, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : మూసాపేట్ సర్కిల్‌లో ఎస్ఆర్‌పీగా పనిచేస్తున్న లింగయ్యను ఏసీబీ అధికారులు రూ.1.80 లక్షలు లంచం తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో 2007 సంవత్సరం నుంచి ఎస్ఆర్‌పీగా పనిచేస్తున్న జి.లింగయ్య ప్రస్తుతం మోతీనగర్ ప్రాంత ఎస్ఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదిలా ఉండగా మోతీనగర్ ప్రాంతంలో చెత్త తరలించే స్వచ్ఛ్ ఆటో డ్రైవర్ నుంచి 1.80 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా హైదరాబాద్ జోన్ ఏసీబీ అధికారులు శుక్రవారం లింగయ్యను పట్టుకున్నారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ కురకుల కొండప్పతో పాటు మరో ఇద్దరిని ఉన్న చోటు నుంచి వేరే చోటుకి మార్చకుండా, పై అధికారులకు ఫిర్యాదు చేయకుండా ఉండాలంటే 1.80 లక్షల రూపాయలు ఇస్తే చూసి చూడనట్టు వ్యవహరిస్తానని, లేని పక్షంలో వేరే ప్రాంతానికి ఆటో రూట్‌ను మారుస్తానని లింగయ్య బెదిరించాడు. లంచం ఇస్తే వదిలేస్తానని చెప్పడంతో ఎస్ఆర్‌పీ లింగయ్య వేదింపులు తట్టుకోలేక బాధితుడు కొండప్ప మిగిలిన ఇద్దరు ఏసీబీ అధికారులకు సమాచారం అందించారు. లింగయ్య చెప్పిన విధంగానే మోతీనగర్‌లోని మెహిఫిల్ హోటల్‌కు డబ్బులు తీసుకుని వచ్చారు. కొండప్ప నుంచి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా లింగయ్యను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడి నుంచి 1.80 లక్షల నగదును స్వాధీనం చేసుకుని లింగయ్యను న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. ఏసీబీ డీఎస్‌పీ అశోక్‌కుమార్, సీఐ వెంకటేశ్వర్‌రావు, ఎం.రాజులు ఈ దాడిలో పాల్గొన్నారు. అదే విధంగా డీఎస్‌పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ అధికారులు పనులు చేయడానికి ఎటువంటి లంచం అడిగినా 1064 ఏసీబీ టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.


ఏసీబీకి పట్టుబడిన నగదుతో ఎస్ఆర్‌పీ లింగయ్య

నీరు నిలువకుండా ఏర్పాట్లు

అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్ ప్రత్యేకత

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ఎంత భారీ వర్షం వచ్చినా నీరు నిలవకుండా ఉండేందుకు అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పంపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా నీరు సాఫీగా వెళ్లేలా పైప్‌లైన్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్‌ను బుధవారం ప్రారంభించిన విషయం విధితమే. సుమారు ఆరుమీటర్ల లోతులో ఉండే ఈ అండర్‌పాస్ వద్ద వర్షాకాలంలో ముంపు సమస్య ఏర్పడే అవకాశముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎటువంటి సమస్య ఎదురుకాకుండా ఉండేందుకు అన్ని రకాల జాగ్రత్త చర్యలు పాటించినట్లు అధికారులు తెలిపారు. వర్షం కారణంగా వచ్చే నీటిని వెంటనే తోడేందుకు పంపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికోసం విద్యుత్ మోటర్‌ను ఏర్పాటుచేసినట్లు, ఒకవేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా నీరు గ్రావిటీద్వారా వెళ్లే విధంగా సుమారు రెండు కిలోమీటర్లవరకు పైప్‌లైన్‌ను కూడాఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరదనీటి కాలువలో కలిసేవిధంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.


అయ్యప్ప సొసైటీ, కొండాపూర్ మార్గంలో సుమారు 10మీటర్ల వెడల్పు, ఐదున్నర మీటర్ల లోతులో రెండు లైన్ల అండర్‌పాస్‌ను నిర్మించారు.

ఆధార్ నమోదు కేంద్రం సీజ్

మేడ్చల్ జిల్లా, నమస్తే తెలంగాణ ప్రతినిధి : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు. నేరేడ్‌మెట్ డిఫెన్స్ కాలనీలో ఉదయ్ కుమార్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రంలో వినియోగదారుల నుంచి ప్రభుత్వ నిర్ణీత రుసూంనకు మించి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించామని, ఈ క్రమంలోనే ఆధార్ నమోదు కేంద్రాన్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★స్పాట్ జాయినింగ్. జీ|| 12,000 - 20,000 అర్జెంటుగా HDFC, ICICI, SBI బ్యాంక్ ఏజెన్సీలకు తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, P/F టైం ఆల్ ఏరియాస్. Qly: 10th - P.G. Ph: 9121913974
NT-194241

★Required M/F P/Full Time Merketing for Reputed Real Estate Company Dealings with Open Plots Ventures And Flats, # Tricolour Properties Located in Banjarahills, Road No.1, Near GVK MALL Contact: G.Ashok Kumar Ph: 7075461065 even u Can WhatsApp.
NT-194973

★రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీం లీడర్స్ కావలెను. Cell: 9963028612
NT-195120

★Urgent Requirement female Telecallers & Pick up Executives. Qlf: No bar, good Salary. Ph: 9550864350/ 040-48531807.
NT-51526

★Wanted Zomato Food Delivery boys Fixed Salary18-22 వేలు, 4 వీక్ ఆఫ్స్, వీక్లీ పేమెంట్స్ + ఇన్సెంటీవ్స్, నో టార్గెట్స్ స్పాట్ జాయినింగ్. Ph: 7097973489.
NT-197060

★ICICI, HDFC బ్యాంక్, బ్యాక్ ఎండ్ Processకి System Admn, clerks, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్, MBA, MCA, B.Tech, Degree 10+2, Age 19-28, జీ : 10K - 20K. All Areas, Ph : 9515751219.
NT-197002

★ప్రముఖ సంస్థ నందు నైట్‌షిఫ్ట్ డ్యూటీ చేయుటకు నిరుద్యోగ యువకులు వెంటనే కావలెను. 2 వీలర్ Must, Q: 10th P/F, సాలరీ on కంపెనీ Norms. Ph: 9848115148.
NT-195338

★ప్లంబర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, కొంపల్లి, పరిసర ప్రాంతాలలో పని చేయుటకు కావలెను. Age: 21 to 45 years, ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో రండి. 9010313334, 9010600067.
NT-927

★Wanted female Office assistant in Banjarahills with good Communication skills in Telugu, Hindi and english and basic Computer Knowledge" Contact : 8885016600, 9849006600
NT-197085

★Female Telecaller/ Receptionist for National Brand Beauty Salon in Himayathnagar, Must have good English, Walk in interview, PL contact, Lakme, Himayathnagar. Ph:040-40077951
NT-7075

★శంషాబాద్‌లో పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్, సూ||వైజర్స్ టీం లీడర్స్ కా|| జీ: 13-18 వేలు. రూం+భో|| సౌకర్యం. Ph: 8297824993
NT-8779

★దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురిలోని ఓ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో పనిచేయుటకు మహిళా డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. వివరాలకు. Ph: 8142353283లో సంప్రదించండి.
NT-00P

★Govt సర్టిఫైడ్ రియల్ ఎస్టేట్ కం||లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్/ ఆఫీసర్స్/ మేనేజర్స్ కా||. రియల్ ఎస్టేట్/LIC/చిట్స్ etc M/F. Ph: 9849642166/ 9394642166
NT-00R

★స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, పార్ట్‌టైం & ఫుల్ టైం, అద్భుతమైన అవకాశాన్ని ఉపయోగించుకోండి. M/F, Age 20+ Ph: 8333862650 / 9291430945
NT-197206

ఎలక్ట్రికల్ సర్వీస్

★మేము అన్ని రకాల గీజర్ రిపేర్ & ఎలక్ట్రికల్ పనులు 24x7 రోజులు చేయబడును. Anytime సంప్ర: J.Rajesh. Ph: 8096457234/ 7893069400
NT-194071

WANTED TEACHERS

★Urgently Required well Qualified, Experienced Teachers to Teach All Subjects for a School situated at Tolichowki. Cont: 9912700483/ 9700519044.
NT-195154

SV/ WANTED

★Wanted candidates for baggage loading & cleaning to work with Menzies Bobba Ground Handling services Pvt. Ltd., Age: 20-35yrs. Should hold passport & year of issuance should be after 2014. Walk-in-Interview on 08-01-2018. Ph: 9248123084. (No Brokers, Contact Direct).
NT-197086

MARKETING/SALES

★SLND, Dharani Venture Required Marketing Agents for selling Open Plots of Yadagiri gutta Ph: 9014044119, 9032322984, 9989784268
NT-195347

స్పాట్ జాయినింగ్

★స్పాట్ జాయినింగ్. Sal: 20,000/-, ICICI, HDFC, SBI Bank ఏజెన్సీలలో 300 ఖాళీ పోస్టులకై తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, ఆల్ ఏరియాస్ P/F టైం. Q: 10 to PG, Age: 18 to 35. Ph: 9515313987.
NT-194242

రిసెప్షనిస్ట్ కావలెను

★ట్రైనీకేర్ ఆఫీస్‌కి లేడి రిసెప్షనిస్ట్ (1) టెలికాలర్ తెలుగు & ఇంగ్లీష్, పార్ట్/ఫుల్ టైం, టైమింగ్స్ 11am-5pm జీ: 8 to 12K వాక్-ఇన్. Ph: 7661968861
NT-189819

బ్యాంక్ జాబ్స్

★జీ: 18,000/- స్పాట్ జాయినింగ్, All ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం, Age: 18 to 35, Q: 10th -P.G, All ఏరియాస్. Ph: 8187870647
NT-197018

అర్జెంటుగా కావలెను

★సెక్యూరిటీ గార్డ్స్ (8గం. 11000/- & 12 గం|| 14000/-) హౌస్ కీపింగ్ బాయ్స్, ఆఫీస్ బాయ్స్, 26 Days 9000 Salary, కాల్ సెంటర్స్ M/F కావలెను. Ph: 9908373480,040-48529274.
NT-194963

★స్పాట్ జాయినింగ్. జీ|| 20,000/- ఫిక్స్‌డ్, HDFC, ICICI, SBI బ్యాంక్ ఏజెన్సీలకై 400 పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం, Q: 10th to PG, ఆల్ ఏరియాస్. Age: 18 to 35. Ph: 9121035177
NT-195434

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సర్టిఫికెట్ ఉంటేనే భారీ వాహనాలకు డ్రైవింగ్ లైసెన్స్

■ కొత్త, రెన్యువల్ లైసెన్సులకు ఏప్రిల్ 1 నుంచి వర్తింపు ■ ఇంధన పొదుపు లక్ష్యంగా గెజిట్ జారీచేసిన కేంద్రం

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: గుర్తింపు పొందిన డ్రైవింగ్ స్కూల్స్ నుంచి ట్రైనింగ్ సర్టిఫికెట్ పొందిన డ్రైవర్‌కే హెవీ లైసెన్స్ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ఏప్రిల్1,2018 నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు రాష్ట్ర రవాణాశాఖకు దీనికి సంబంధించిన సమాచారాన్ని కేంద్రం అందించింది. ఈ అంశాన్ని రాష్ట్రంలోని అన్ని డ్రైవింగ్ ట్రాక్‌ల ఇంచార్జీలతోపాటు ఇతర రవాణాశాఖ అధికారులకు కూడా సమాచారమందించారు. హెవీ వెహికల్స్ నడిపే డ్రైవర్లు దరఖాస్తులో తప్పనిసరిగా డ్రైవింగ్ సర్టిఫికెట్‌ను జతపర్చాలని పేర్కొంది. పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ క్రింద పనిచేసే పెట్రోలియం కన్జర్వేషన్ రీసెర్చ్ అసోసియేషన్ (పీసీఆర్ఏ) ఒక నివేదికను తయారుచేసి చమురుసంస్థలకు ఒక నివేదిక అందచేసింది. సరైన శిక్షణ లేని డ్రైవర్ల వల్ల చమురు ఎక్కువ ఖర్చవుతుందనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

ఫారం 5ఏ విధివిధానాలు అందాల్సి ఉంది



గతంలో 5 ఏ ఫారం ప్రకారం హెవీ డ్రైవింగ్ కోసం దరఖాస్తు చేసుకునేవారెవరైన డ్రైవింగ్ స్కూల్ నుంచి సర్టిఫికెట్ తెచ్చినవారికే హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సును అందచేస్తున్నట్లు డ్రైవింగ్ ట్రాక్ ఇంచార్జి పాపారావు తెలిపారు. కొత్తగా వచ్చిన 5 ఏ ఫారం విధివిధానాలు అందలేదని, తమకు అందిన తర్వాత విధివిదానాలు పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని అన్నారు. గెజిట్‌ను పరిశీలిస్తే ఇంధన పొదుపుపై కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు అవగతమవుతున్నదని అన్నారు.

- డ్రైవింగ్ ట్రాక్ ఇంచార్జి పాపారావు

2014-15లో 69.4 మిలియన్ మెట్రిక్ టన్నుల హైస్పీడ్ డీజిల్(హెచ్ఎస్‌డీ), 2017-18లో 86.18 మిలియన్ మెట్రిక్ టన్నుల డీజిల్ ఖర్చయింది. క్రమేపీ పెరుగుతున్న ఇంధన వినియోగంతో ఆందోళన పడ్డ కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంధనం అతిగా వినియోగించడానికి హెవీ కమర్షియల్ వెహికల్స్(ట్రక్స్ అండ్ బస్సులు) కారణమని నివేదికలో పేర్కొని కేంద్రానికి అందించారు. డ్రైవింగ్ తీరులో మార్పులు తెస్తే చమురు వినియోగం తగ్గుతుందనే ఉద్దేశ్యంతో పరిపూర్ణ శిక్షణ తీసుకున్నట్లు సర్టిఫికెట్ పొంది జతపర్చాలని సూచించారు. ఐతే తాము శిక్షణ ఇచ్చిన డ్రైవర్ వాహనం మైలేజీ వచ్చేలా నడపడంలో కూడా సిద్ధహస్తుడనే విషయాన్ని పేర్కొంటూ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో సర్టిఫికెట్ పొందే విధానం ఉన్నప్పటికీ ఇంధన పొదుపు కోసం 5ఏ ఫారం నింపాల్సి ఉంటుంది. ఈ విధానాన్ని ఇక్కడి వాహన సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

రెండో వాహనపు పన్ను చెల్లించనివారికి నోటీసులు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: నగరంలో రెండవ వాహనం కొనుగోలుచేసి పన్ను చెల్లించని ప్రతీ వాహన యజమానికి రవాణాశాఖ షోకాజు నోటీసులు జారీచేస్తున్నది. అందులోభాగంగా ప్రతీ ఆర్‌టీవో కార్యాలయం పరిధిలో పన్ను చెల్లించని వాహనాలను గుర్తించి నోటీసులు పంపిస్తున్నారు. మొదటి వాహనం ఉండగా రెండో వాహనం కొనుగోలు చేస్తే అదనంగా 2 శాతం పన్ను రవాణాశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. ఐతే చాలామంది పన్ను తప్పించుకోవడానికి మొదటి వాహనమని పేర్కొంటున్నారు. ఒక్కోసారి రవాణాశాఖ సాఫ్ట్‌వేర్ కూడా పనిచేయక వివరాలు తెలియడం లేదు. దీంతో రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వాహనం మొదటిసారి కొనుగోలు చేసిందనే ఉద్దేశ్యంతోనే పన్ను వసూలు చేసారు. ఐతే కొద్దిరోజుల క్రితం ఈ వివాదం ఉద్యోగుల

ఆర్‌టీవో కార్యాలయాల వారీగా వసూలు

మెడకు చిక్కుకోవడంతోపాటు ప్రభుత్వ రాబడికి నష్టం తెచ్చింది. దీంతో సెకండ్ వెహికల్ ట్యాక్స్ ఎట్టిపరిస్థితుల్లోనూ వసూలు చేయాలని నిర్ణయించారు. నగర వ్యాప్తంగా పన్ను చెల్లించని వాహనాలు వేయి వరకు ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఇటువంటి వాహన దారుల నుంచి అదనపు పన్ను వసూలు చేయనున్నారు. ఈ వ్యవహారం ఇప్పటికే వివాదం కావడంతోపాటు హైదరాబాద్ జేటీసీ పరిధిలో ట్యాక్స్ వసూలు తగ్గాయని మంత్రి మహేందర్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయడంతో వీటిని వసూలుచేసి టార్గెట్ చేరుకోవాలని హైదరాబాద్ రవాణాశాఖ ప్రణాళిక రచించింది.

ఫ్లెక్సీల ఏర్పాటుపై మంత్రి కేటీఆర్ ఫైర్

కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్లకు రూ.75 వేల ఫైన్ విధించిన మంత్రి



ఫ్లెక్సీని తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

మలక్‌పేట: నగరంలో ప్రజాప్రతినిధుల పర్యటనల సందర్భంగా ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటుచేయవద్దని ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశించినప్పటికీ, ఫ్లెక్సీల ఏర్పాటును మానుకోకపోవటంతో మంత్రి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని శ్రీపురం కాలనీలో రూ.1.20 లక్షలతో నిర్మించిన ఇండోర్ షటిల్, బాడ్మింటన్ కోర్టును మంత్రి ప్రారంభించనున్నారన్న సమాచారంతో స్థానిక ప్రజాప్రతినిధులు శ్రీపురంకాలనీలో మంత్రిగారి ఫోటోలతో భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. శుక్రవారం ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఐటీ, పురపాలకశాఖ మంత్రి తన ఫోటోలతో భారీగా ఫ్లెక్సీలు ఏర్పా టుచేయటాన్ని చూసి ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధుల పర్యటనల సందర్భంగా ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటుచేయరాదని ఆదే శించినప్పటికీ పట్టించుకోవటంలేదని ఆగ్రహించిన మంత్రి, ఏర్పాటుచేసిన కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి రూ.50 వేలు, మాజీ కార్పొరేటర్ మహ్మద్ అస్లాంకు రూ.25 వేలు ఫైన్లు విధించాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. దాంతో ఏఎంహెచ్‌ఒ డాక్టర్ ఖాద్రి ఫ్లెక్సీలను తొలగింపజేసి, సునరితారెడ్డికి రూ.50 వేలు, అస్లాంకు రూ.25 వేల ఫైన్లు విధించగా, ఏఎంఎహెచ్‌ఒకు చెల్లించారు. కాగా ఫ్లెక్సీలను తాము ఏర్పాటు చేయలేదని, కార్యకర్తలు అభిమానంతో ఏర్పాటుచేశారని, అయితే మంత్రి ఆదేశాలను శిరసావహిస్తూ తాము ఫైన్లు చెల్లించామని కార్పొరేటర్ సునరితారెడ్డి, మాజీ కార్పొరేటర్ అస్లాంలు తెలిపారు.



త్యాగరాయగానసభ: టీన్యూస్ రీడర్ సీహెచ్.రాధికకు ఆరాధన పురస్కారం లభించింది. ఆరాధన సంస్థ అధ్యక్షులు లోకం క్రిష్ణయ్య ఆధ్వర్యంలో టీవీ న్యూస్ రీడర్స్ 2017 పురస్కారాలను గానసభలో ప్రదానం చేసారు. కనులపండువగా జరిగిన ఈ వేడుకల్లో అన్ని తెలుగు ఛానల్స్‌కు చెందిన న్యూస్ రీడర్స్‌ను ఎంపిక చేసి సత్కరించారు. హరిక్రిష్ణ, సిల్వెస్టన్(న్యూస్‌రీడర్), సిల్వెస్టర్(వాయిస్ వోవర్)లకు స్వర్ణపతకాలను ప్రదానం చేశారు. రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ పూర్వ అదనపు కమిషనర్ సీఎల్ఎన్ గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి పురస్కార గ్రహీతలను అభినందించారు. కోటవిజయలక్ష్మి, అల్లానాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు టైంబాండ్ ప్రమోషన్లు కల్పించాలి

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజీడీఏ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పుట్లా శ్రీనివాస్ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఏ శాంతికుమారిని కోరారు. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను టీజీజీడీఏ సెక్రటరీ జనరల్ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ యాకేందర్‌రెడ్డిలతో కలిసి సన్మానించారు. అనంతరం డాక్టర్ పుట్లా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పని చేస్తున్న వైద్యులకు టైంబాండ్ ప్రమోషన్లు కల్పించాలని, సీఏఎస్ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించి అర్హులైన వైద్యులకు త్వరలో టైంబాండ్ ప్రమోషన్లు కల్పిస్తానని హామీ నిచ్చినట్లు తెలిపారు.

సీసీఎల్ విద్యార్థులో అందుబాటులో నెట్ సేవలు

త్యాగరాయగానసభ: సీసీఎల్‌లో కంప్యూటర్ నెట్ రూ.5కే విద్యార్థులకు అందుబాటులో ఉం దని కంప్యూటర్ సెల్ ఇన్‌ఛార్జ్ అనిల్,సీసీఎల్ లైబ్రేరియన్లు రాధాశాస్త్రి,శశిజాదేవిలు తెలిపారు. సీసీఎల్ విద్యార్థులు తాజా నోటిఫికేషన్లు, అవసర మైన సమాచారాన్ని విశ్వ అంతర్జాలం నుంచి సేకరించుకోవడం, ఆడియో, వీడియో సౌక ర్యా లను వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. సంవత్సర కాలంగా సీసీఎల్ విద్యా ర్థు లకు ఇంటర్‌నెట్ సౌకర్యం సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సీసీఎల్‌లో డిజిటల్ ఎంపార్‌మెంట్ ఫౌండేషన్-డీఈఎఫ్) సేవలను విద్యార్థులకు సం వత్సర కాలంగా అందివ్వడం జరుగుతుందన్నారు.

హరిత క్యాంపస్‌లో చదువులు



త్యాగరాయగానసభ: వట్టికోట ఆళ్వారుస్వామి నగర కేంద్ర గ్రంథాలయం ప్రాంగణమంతా హరిత క్యాంప్‌గా చెట్లు, మొక్కలతో నిండిపోయింది. ప్రతిరోజూ ఈ ప్రాంగణంలో 200మందికి పైగా విద్యార్థులు పోటీపరీక్షల కోసం పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. ఈ క్యాంపస్ లో చదువుకుంటే ఏకాగ్రత బాగుంటుందని, హాస్టల్లో ఉన్నా ఇక్కడే తమకు చదువుకోవాలనుంటుందని సీసీఎల్ విద్యార్థులు చెప్పడం గమనార్హం

కొత్త ఐఏఎస్‌లకు బాధ్యతలు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: జీహెచ్ఎంసీకి నియమితులైన ఐఏఎస్ అధికారులకు కమిషనర్ జనార్దన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు అప్పగించారు. భారతీ హోళికేరీని ఎస్ఆర్‌డీపీతోపాటు నాలా ఆక్రమణల తొలగింపు అదనపు కమిషనర్‌గా నియమించారు. అలాగే, ముషర్రఫ్ అలీ ఫారూఖీ, సిక్తా పట్నాయక్‌లకు ప్రత్యేకంగా బాధ్యతలు ఇవ్వకుండా టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, ఫైనాన్స్, ఆరోగ్యం, ఎంటమాలజీ, వెటర్నరీ, లీగల్ తదితర విభాగాలను రోజుకొకటి చొప్పున అన్ని విభాగాలను అధ్యయనం చేయాలని కోరారు.

గానసభలో లిఫ్ట్ పనులకు శ్రీకారం

త్యాగరాయగానసభ : గుండవరపు హనుమంత రావు (గానసభ స్థలదాత) ఆడిటోరియంకు వెళ్ళేందుకు గతంలో మెట్ల దారి ఉండేది. ఇప్పుడు తాజాగా సీనియర్ సిటిజన్స్ సౌకర్యంకోసం మొదటి అంతస్తులోని ఆడిటోరియంకు వెళ్ళేందుకు లిఫ్ట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. నెలరోజుల్లో ఈ లిఫ్ట్‌సౌకర్యం అందుబాటులో రానున్నది. స్థానిక బీజేపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డా.లక్ష్మణ్ నియోజకవర్గ నిధుల నుంచి 7లక్షల బడ్జెట్‌ను గానసభకు లిఫ్ట్ సౌకర్యం కల్పించేందుకు ముందుకు వచ్చారు. గానసభ ప్రాంగణంలో లిఫ్ట్ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

త్యాగరాయగానసభ: నేటి నుంచి 12వరకు గానసభ (టీజీఎస్)లో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి, ప్రతినిధి శ్రీనివాస్‌లు శుక్ర వారం గానసభలో జరిగిన విలేకరుల సమావే శంలో తెలిపారు. శనివారం ఉదయం 9గం.లకు లాంఛనంగా పంచరత్నకీర్తనాలతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయని, కళాసుబ్బారావు కళావేదికలో ప్రతిరోజు సాయంత్రం 6గంటలకు ఈ ఉత్సవాలుంటాయన్నారు.

ర్యాకుల్లో పుస్తకాలు పెట్టండి

త్యాగరాయగానసభ: స్టాక్‌రూంలో నెల రోజు లుగా పుస్తకాలను ర్యాకుల్లోనుంచి తీసివేసి అలానే బైటే ఉంచారు. స్టాక్‌రూం గోడలకు పెయింటిం గ్ పనులు ఒక సారి పూర్తిచేసారు. రెండోసారి కూడా పెయింటింగ్ పనుల కోసం పుస్తకాలను ర్యాకుల్లోంచి తీసి బైట ఉంచారు. దీంతో పాఠకులకు, పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్ళే సభ్యులకు ఇబ్బందికరంగా ఉంది. సీసీఎల్ నిర్వాహకులు వెంటనే పుస్తకాలను ర్యాకుల్లో ఉంచాలని కోరు పాఠకులు కోరుతున్నారు.


జాతిని మోసం చేస్తున్న కొన్ని మాదిగ సంఘాలు

టీఎంఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు

ఖైరతాబాద్: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో కొన్ని మాదిగ సంఘాలను జాతిని మోసం చేస్తున్నా యని తెలంగాణ మహా మాదిగ రిజర్వేషన్ పోరా ట సమితి (టీఎంఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నర్సింహారావు అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ సాధనే ధ్యేయంగా టీఎం ఎమ్మార్పీఎస్‌ను స్థాపించామని తెలిపారు. మంద కృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్‌లో 23 ఏళ్లుగా ద్వితీయ శ్రేణి నాయకుడు కనిపించ డ న్నారు. అలాగే తెలంగాణ ఎమ్మార్పీఎస్‌లో ఇటుక రాజు వర్గంలో ఒంటెద్దుపోకడలు కొనసా గుతున్నాయని, మాదిగ, మాదిగ ఉపకులాలను వాడుకుంటూ సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నాడని ఆరోపించారు. వర్గీకరణ జరిగితే దళితుల జీవి తాలు మారుతాయని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు లభిస్తాయని తెలిపారు. వర్గీకరణ ఉద్యమానికి ప్రభుత్వం సహకరిస్తే తాము అం డగా నిలబడుతామన్నారు. రాష్ట్ర మాహిళా అధ్యక్షురాలు లక్ష్మీ చిన్ని మాదిగ పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ -పంజాగుట్ట
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
సినీపోలిస్-కూకట్‌పల్లి
సినీపోలిస్-మల్కాజ్‌గిరి
మంత్రామాల్ -అత్తాపూర్
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిపిఆర్-కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
రాధిక - కాప్రా
M CUBE - అత్తాపూర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ -మూసాపేట్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఐసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
సినీటౌన్ - మియాపూర్
టివోలి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఏ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

కల్చర్ ఆఫ్ ఇండియన్ మ్యాప్స్ ప్రదర్శన ప్రారంభం



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : కృష్ణ కృతి ఫెస్టివల్‌లో భాగంగా 'స్పేస్, టైస్ అండ్ ప్లేస్ – ది కల్చర్ ఆఫ్ ఇండియన్ మ్యాప్స్' పేరుతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను శుక్రవారం మాదాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఫ్రాన్స్ అంబాసిడర్ హెచ్ ఈ అలగ్జాండర్ జిగ్లర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బి.వి పాపారావు, ప్రముఖ సినీ దర్శకులు బి. నర్సింగరావు, చిత్రకారుడు లక్ష్మణ్ ఏలే, సూర్య ప్రకాశ్, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె. లక్ష్మి, టి. హస్సన్, వైవీఎణ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంఎస్ కళాశాల డిగ్రీ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఆంధ్ర మహిళా సభ (ఏఎంఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిగ్రీ పరీక్షా ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఏఎంఎస్ కళాశాల స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కళాశాల కావడంతో ఫలితాలు ప్రత్యేకంగా విడుదల చేస్తారు. ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్, అడిషనల్ కంట్రోలర్లు డాక్టర్ ఇంద్రకంటి శేఖర్, డాక్టర్ ఎం. వెంకటనారాయణ, డాక్టర్ బి. కృష్ణారెడ్డి ఈ ఫలితాలను విడుదల చేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ మొదటి, మూడో, ఐదో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఎస్ కళాశాల వైస్‌ఛైర్‌పర్సన్ డాక్టర్ జీఎల్‌కే దుర్గ, ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎన్ భాగ్యరేఖ, కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ కె. పద్మలత, అడిషనల్ కంట్రోలర్లు బి. రమణి, ఎం. స్వప్న, డి. రమణమ్మ పాల్గొన్నారు.

10 నుంచి సెల్ట్ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో 10నుంచి తరగతులను ప్రారంభించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ డాక్టర్ జె. సావిత్రి తెలిపారు. 'ఎ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్'గా పిలువబడే ఈ కోర్సుకు ఉదయం, సాయంత్రం వేర్వేరుగా తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. రెండు నెలల కాల వ్యవధి గల ఈ కోర్సుకు రుసుమును రూ.4,000గా నిర్ణయించినట్లు చెప్పారు. ఓయూ విద్యార్థులు, ఉద్యోగుల, అనుబంధ కళాశాలల విద్యార్థులకు ఫీజులో రాయితీ ఉంటుందని చెప్పారు. ఇతర వివరాలకు 9652856107, 040-64575575, 27682354 లో సంప్రదించాలన్నారు.

ఆడపిల్లలకు భరోసా...

- పేదింటి పిల్లల నెలసరి సమస్యలకు 'ప్యూర్' బాసట
- ఉచితంగా ఈకో ఫ్రెండ్లీ సానిటరీ నాప్కిన్స్ పంపిణీ
- 'ప్యూర్' వినూత్న ప్రయత్నం


యంత్రాల డెమో ప్రదర్శనిస్తున్న 'ప్యూర్'ప్రతినిధులు

ఖైరతాబాద్: కట్టుకోవడానికి సరైన దుస్తులు ఉండవు...రైతు, కూలీల కుటుంబాలు..సర్కారు బడుల్లో విద్యాభ్యాసం... పిల్ల పెద్దమనిషి అయితే చదువులకు స్వస్తి.... ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదింటి ఆడపిల్లల దుస్థితి. అలాంటి వారికి పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యూకేషన్ (ప్యూర్) సంస్థ భరోసా కల్పిస్తున్నది. నెలసరి సమస్యతో బాధపడుతూ కనీసం సానిటరీ నాప్కిన్స్ కొనుక్కోలేని స్థితిలో ఉన్న ఆడ పిల్లలకు 'ప్యూర్' బాసటగా నిలుస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛంద సంస్థగా మౌలిక సదుపాయాలకు కల్పించేందుకు ఓ విద్యాలయానికి వచ్చిన ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు శైలా తాళ్లూరి, మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యా గొల్లమూడి, డైరెక్టర్ సుజాత ఓ చేదు నిజం తెలిసి కన్నీరు పెట్టుకున్నారు. రుతుక్రమం సమయంలో చాలా మంది ఆడపిల్లలు పాఠశాలకు గైర్హాజరు కావడం....పేదరికం వల్ల నాప్కిన్స్ వాడలేని నిస్సాయ స్థితిలో వారు పాఠశాలకు దూరంగా ఉంటున్నట్లు గుర్తించి కలత చెందారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలే కాకుండా ఆడపిల్లలకు సానిటరీ నాప్కిన్స్ ఉచితంగా అందించాలన్న వారి సంకల్పానికి 2016లో బీజం పడింది. కోయంబత్తూర్‌కు చెందిన ఓ కంపెనీతో ఒప్పందం చేసుకొని నేరుగా పాఠశాలలకు వెళ్లి నాప్కిన్ వెండింగ్, నాప్కిన్ డెస్ట్రాయర్ మిషన్లను ఉచితంగా అందించడం ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా పరీ ప్యాడ్స్ పేరుతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 12వేల నాప్కిన్లు ఉచితంగా అందజేశారు. 2020 నాటికి రెండున్నర లక్షల మందికి వీటిని అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆ యంత్రాల పనితీరుపై డెమో ప్రదర్శన ఇచ్చారు.



వెండింగ్ మిషన్ల ప్రత్యేకతలివే...

ప్యూర్ సంస్థ ప్రభుత్వ పాఠశాలలకు అందించే వెండింగ్, నాప్కిన్ డెస్ట్రాయర్ యంత్రాలు సుమారు రూ.40వేలు విలువ చేస్తాయి. అమెరికాకు చెందిన సేవ్ ది చైల్డ్ ఫౌండేషన్ (ఆశాజ్యోతి యూఎస్‌ఏ) సంస్థ సహకారంతో ఈ యంత్రాలను కొనుగోలు చేసి ఉచితంగా అందజేస్తున్నారు. వెండింగ్ మిషన్‌లో ఒకేసారి 70 ప్యాడ్స్‌ను అమర్చుకునే వీలు కలుగుతుంది. నామమాత్రంగా రూ.5వేస్తే రెండు సానిటరీ నాప్కిన్లు బయటకు వస్తాయి. అయితే ప్రభుత్వ పాఠశాలలకు మాత్రం ఉచితంగానే ఆ యంత్రాలను అందజేస్తున్నారు. విద్యుత్ ఆధారంగా నడిచే నాప్కిన్ డెస్ట్రాయర్ యంత్రంలో ఒకే సారి 21 వాడిన ప్యాడ్‌లను వేస్తే అవి కాలిపోయి బూడిద మాత్రమే బయటకు వస్తుంది. పర్యావరణానికి కూడా ఎలాంటి హాని జరుగదని ప్యూర్ ప్రతినిధులు చెబుతున్నారు.

పూర్తిగా ఈకో ఫ్రెండ్లీ....

ప్యూర్ సంస్థ ఆధ్వర్యంలో న్యాప్కిన్లు తయారు చేసే బాధ్యతను తొలుత ఏపీ రాష్ట్రం కృష్ణా జిల్లాలోని హనుమాన్‌జంక్షన్‌లో మానసిక వికలాంగుల కేంద్రానికి అప్పగించారు. వీటి తయారీపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మానసిక వికలాంగులు స్వయంగా వీటిని తయారు చేస్తారు. సాంప్రదాయ వస్త్రాలు, కాటన్‌తో కాకుండా అరటి బెరడు నుంచి తీసిన పీచు పదార్థాన్ని ఈ కో ఫ్రెండ్లీ న్యాప్కిన్ తయారీకి వినియోగిస్తారు.మహబూబ్‌నగర్ జిల్లా వల్లభరావుపల్లిలో వివిధ కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల భార్యలకు వీటిని తయారీ చేసే బాధ్యతను అప్పగిస్తామని ప్యూర్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శైలా చెబుతున్నారు. కుటీర పరిశ్రమగా వీటిని తయారు చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. తద్వారా వారికి ఆర్థిక స్వావలంబన కలుగుతుందన్నారు.

ప్రతి పాఠశాలలో అవగాహన తరగతులు



2016లో రాజేంద్రనగర్‌లో ఓ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన క్రమంలో అక్కడ బాలికల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిన విషయాన్ని తెలుసుకున్నాను. అందుకు ప్రధాన కారణం రుతు సంబంధిత సమస్య వల్లే ఆడపిల్లల డ్రాప్ అవుట్స్ జరుగుతున్నట్లు గుర్తించాను. ముందుగా ఈ సమస్యపై విద్యార్థులకు కాకుండా ఉపాధ్యాయులకు కల్పించాలని తమ సంస్థ ప్రతినిధులతో కార్యాచరణ రూపొందించాం. మహిళా ఉపాధ్యాయులే ఈ అంశాన్ని స్వాతంత్ర్యంగా చెప్పేందుకు సిగ్గు పడుతుండే వారు. అయితే ముందుగా వారికే అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఆ సంవత్సరమే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పాఠశాలల్లో కేవలం మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించడమే కాదు... ఆడపిల్లలకు సానిటరీ నాప్కిన్స్ అవసరాన్ని గుర్తించి ఉచితంగా అందజేయడాన్ని ప్రారంభించాం. అవగాహన కల్పించడంతో పాటు ఓ వయస్సుకు వచ్చిన ఆడపిల్లలకు యుక్త వయస్సులో వారీ శరీరంలో కలిగే మార్పులు, రుతుస్రావం తదితర అంశాలతో రూపొందించిన మెన్స్ట్రుకామిక్ పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నాం. **-శైలా తాళ్లూరి, 'ప్యూర్' వ్యవస్థాపక అధ్యక్షురాలు**

పేద విద్యార్థులకు అండగా నిలుస్తాం



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద బాలికలకు సానిటరీ నాప్కిన్స్ ఉచితంగా అందచేయటంతో పాటు వారి పేదరికం వల్ల చదువుకు దూరమైన వారికి సైతం తమ సంస్థ ద్వారా ఫీజులు కట్టి ప్రోత్సహిస్తున్నాం. అనేక మంది ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశాం. తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థినులకు అండగా నిలువాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నాం.
-సంధ్య గొల్లమూడి, ప్యూర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్



గ్లెండెల్ అకాడమీ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ సత్రంగ్‌లో భాగంగా శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌ఏఎఫ్‌ఏయూలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో కలర్ ప్యాలెట్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంతకుముందు ఈ ప్రదర్శనను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బీవీ పాపారావు హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ రమణారెడ్డితో కలిసి ప్రారంభించారు. స్కూల్ డైరెక్టర్ అంజుం బాపుఖాన్ ,అసిస్టెంట్ డైరెక్టర్ మీను, ప్రిన్సిపల్ షోమాగోస్వామి, ఆర్ట్ హెచ్‌ఓడీ కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు. -బేగంబజార్

డైరీ ఆవిష్కరణ



సిటీబ్యూరో:తెలంగాణ ఎలక్ట్రిసిటీ అకౌంటెంట్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీని స్పీకర్ మధుసూదనచారి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం మింట్ కాంపౌండ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మధుసూధనాచారి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ ఉద్యోగుల కృషి మరిచిపోలేనిదన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన తర్వాత నిరంతర విద్యుత్ సరఫరా చేసి మాటా నిలబెట్టుకున్నారన్నారుమహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 23లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు 24 గంటల కరెంటు సరఫరా చేయడం గొప్ప విజయమన్నారు. ఉచితంగా వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎండీ రఘుమారెడ్డి, మెట్రో సీజీఎం విద్యాసాగర్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ అకౌంటెంట్స్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.కరుణాకర్‌రెడ్డి, ఫౌండర్ ప్రెసిడెంట్ కె.యస్.హరిష్ చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి బి.అశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

'బకాయిలు చెల్లించండి'



రుణ ఎగవేత దారుల నుంచి రికవరీ కోసం నేమ్ అండ్ షేమ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రతినిధులు గురువారం టీసీఐ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ ఎదుట ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. శ్రీనగర్ కాలనీ, మారుతినగర్‌లోని సంస్థ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించిన ఉద్యోగులు తమకు చెల్లించాల్సిన రూ. 26,45,36,036లను రుణ బకాయిని చెల్లించాలన్నారు. -సిటీబ్యూరో

బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రదీప్‌జ్యోతి

- సీఎం కేసీఆర్‌కు 'బ్రాహ్మణ మిత్ర' అవార్డు బహుకరణ
- ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ప్రదీప్‌జ్యోతి

హిమాయత్‌నగర్, జనవరి5: తెలంగాణ రాష్ట్రంలోని బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ప్రదీప్‌జియోతి, జాతీయ సలహాదారుడు కోట శంకర్ శర్మలు స్పష్టం చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని కుబేరా ప్యాలేస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమం కోసం పది ఎకరాల స్థలంలో బ్రాహ్మణుల భవనం నిర్మించేందుకు ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు కేటాయించిందని, బ్రాహ్మణులకు సీఎం కేసీఆర్ అందిస్తున్న సహకారం మరువలేనిదని, గౌరవంతో సీఎం కేసీఆర్‌ను బ్రాహ్మణ మిత్ర అవార్డును అందజేసి ఘనంగా సత్కరిస్తామని తెలిపారు. విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో బ్రాహ్మణులు మరింత అభివృద్ధి సాధించాలనే ధృడ సంకల్పంతో విశేషంగా కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. నేడు (శనివారం)హిమాయత్‌నగర్‌లోని కుబేరా ప్యాలేస్‌లో ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నామని, సుమారు 500మంది ప్రతినిదులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కోశాధికారి చంద్రశేఖర్ శర్మ, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వి. జగన్‌మోహన్ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హన్‌మంత చారి, కోశాధికారి రామగిరిశర్మ, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, గ్రేటర్ అధ్యక్షుడు తులసీ శ్రీనివాస్, గ్రేటర్ యువజన విభాగం అధ్యక్షుడు కరణం నారాయణ పాల్గొన్నారు.

8 నుంచి బంగారు ఆభరణాల గుర్తింపుపై శిక్షణ

ఖైరతాబాద్: బంగారు ఆభరణాల గుర్తింపుపై ఈ నెల 8 నుంచి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు గోల్కొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైమండ్స్ మేనేజర్ బషారద్ అహ్మద్ సిద్దిఖీ తెలిపారు. శుక్రవారం ఖైరతాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణులై వయస్సుతో నిమిత్తం లేకుండా ఈ కోర్సులో చేరవచ్చని, 916 కేడీఎం, హాల్ మార్కింగ్, 18, 21, 22, 24 క్యారెట్ల గుర్తింపుపై ప్రాక్టికల్స్, థియరీ తరగతులు నిర్వహిస్తున్నామని, శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్లు అందచేస్తామన్నారు. బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలలో గోల్డ్ అప్రయిజర్స్‌గా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఔత్సాహిక అభ్యర్థులు 9246177335 నెంబర్లో సంప్రదించాలన్నారు.

రాష్ట్రంలో జన్ అధికార్ పార్టీ అభివృద్ధికి కృషి



ఢిల్లీలో పార్టీ ఎంపీ రాజేశ్ రంజన్ యాదవ్ నుంచి నియామకపు పత్రం అందుకుంటున్న జయసింహ

ఖైరతాబాద్: రాష్ట్రంలో జన్ అధికార్ పార్టీ (లోక్ తాంత్రిక్) అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎంఎన్ జయసింహ తెలిపారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎంపీ రాజేశ్ రంజన్ (పప్పు యాదవ్) చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం సోమాజిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో కమిటీ వేసి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంతో పాటు శాసనసభ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు.



ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం మోరాదాబాద్ జిల్లా ఎస్పీ రవీందర్ గౌడ్ శుక్రవారం పంజాగుట్ట మోడల్ పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిధిలో చేపడుతున్న సీసీ టీవీ ప్రాజెక్టు, అధునిక టెక్నాలజీ ద్వారా నేర పరిశోధన తదితర అంశాలను రవీందర్ గౌడ్ అడిగి తెలుసుకున్నారు.-(ఖైరతాబాద్)

హెచ్‌ఎంఎస్ మాజీ నేతను కలిసిన హోంమంత్రి నాయిని



గోవిందాచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న హోంమంత్రి నాయిని

ఖైరతాబాద్, జనవరి 5 : హిందూ మజ్దూర్ సభ (హెచ్‌ఎంఎస్) మాజీ నేత మల్లాపురం గోవిందచారిని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహా రెడ్డి ఆత్మీయంగా కలుసుకున్నారు. ఖైరతాబాద్‌లోని సీఐబీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న గోవిందాచారి 101వ జన్మదినం సందర్భంగా హెచ్‌ఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో మంత్రి నాయిని నర్సింహా రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ విద్యుత్తు, వాటర్ వర్క్, మింట్ కాంపౌండ్ కార్మికు యూనియన్‌లో గోవిందాచారి సమర్థవంతంగా పనిచేశారని కొనియాడారు. విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను నాటి కేంద్ర ప్రభుత్వంలో మాట్లాడి వారికి ఆర్థికంగా, సామాజికంగా సహాయం చేశారని తెలిపారు. మంత్రి వెంట హెచ్‌ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి సదానందం గౌడ్, జీహెచ్‌ఎంసీ అధ్యక్షుడు రెబ్బ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'శ్రీకృష్ణాంజనేయ యుద్ధం'



భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం నాటకంలో దృశ్యం

బంజారాహిల్స్, జనవరి 5(నమస్తే తెలంగాణ): తెలుగు రాష్ట్రాల్లో ప్రాచీన కళలను, జానపద కళా రూపాలను నేటి తరం విద్యార్థులకు పరిచయం చేసేందుకు జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్ఫోసిస్ కల్చరల్ ఔట్‌రీచ్ ప్రోగ్రాంలో భాగంగా శుక్ర 'జనతా సేవా సమితి' సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం పద్య నాటకం ప్రదర్శించారు. ప్రముఖ రంగస్థల దర్శకుడు వరకవుల నరహరిరాజు సంగీతం,దర్శకత్వంలో ఏర్పాటు చేసిన ఈ నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడిగా వీడీఎస్ రాజు, నారదుడిగా రవళి రమేష్,.సత్యభామగా మాధురి, అంజనేయుడిగా అంజిలయ్యతో పాటు పలువురు కళాకారులు అద్భుతమైన అభినయంతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఎన్నో ఏళ్లుగా పద్యనాటకం ప్రక్రియకు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఆదరణ ఉందని, ఈ ప్రక్రియను ఇప్పటి తరం విద్యార్థులకు పరిచయం చేయడానికి ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు భారతీయ విద్యాభవన్ ప్రిన్స్‌పల్ సి.రమాదేవి అన్నారు.కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ మేనేజింగ్ కమిటీ చైర్మన్ రాధాకృష్ణన్ పాల్గొన్నారు.

హలో.. నమస్తే

నియోజకవర్గ పరిధిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా...? అధికారులు స్పందించడం లేదా? మీ ప్రాంతంలో నిత్యం జరిగే సంఘటనలు సమస్యలు మా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి 'నమస్తే తెలంగాణ' చొరవ చూపుతుంది. మీరు ఫోన్ కానీ వాట్సప్ కాని చేయాల్సిన మా నెంబర్లు.

బంజారాహిల్స్	మల్లికార్జున్ రెడ్డి	91827 77659
ఖైరతాబాద్	ఆరుణ్	87904 69357
హిమాయత్‌నగర్	రాజు	90100 33316

గాంధీ దవాఖానలో అందించే సేవల వివరాలు...

గాంధీదవాఖాన : నగరంలోని పేద ప్రజలకే కాకుండా, జిల్లాల నుంచి వచ్చే వారికి ఉచితంగా సేవలందిస్తూ ధర్మాసుపత్రిగా పేరొందింది గాంధీ దవాఖాన. కార్పొరేట్ దవాఖానల తరహాలో వైద్యసేవలందిస్తూ ప్రజల ఆధరాభిమానాలను చూరగొంటున్న ఈ దవాఖానలో రోజువారీగా అందే వైద్య సేవల వివరాలు మీ కోసం.

ఉదయం : 8.30గం. నుంచి 11గం.వరకు పేషెంట్లకు ఔట్‌పేషెంట్ విభాగంలో రిజిస్ట్రేషన్లు ఉంటాయి. అనంతరం ఉదయం 9గం.నుంచి 12 గం.వరకు డాక్టర్లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.

జనరల్ మెడిసిన్ :	ప్రతి రోజు
డెంటల్ సర్జరీ :	ప్రతిరోజు
కార్డియో థొరాసిస్ సర్జరీ:	మంగళ, గురువారాలు
న్యూరో సర్జరీ:	సోమ, శుక్రవారాలు
గ్యాస్ట్రో ఎంట్రాలజీ:	బుధ, శనివారాలు
ఆర్థోపెడిక్ సర్జరీ:	ప్రతి రోజు
కార్డియాలజీ:	సోమ, మంగళ, గురు, శుక్రవారాలు
న్యూరాలజీ:	మంగళ, గురువారాలు
ఫిజియో థెరపీ:	ప్రతి రోజు
నెఫ్రాలజీ:	బుధ, శనివారాలు
డెర్మటాలజీ (చర్మం):	ప్రతి రోజు
లెప్రసీ:	సోమ, బుధ, శుక్రవారాలు
ఆప్తమాలజీ:	(కంటి) ప్రతిరోజు
ఎంక్రినాలజీ, డైటీషన్:	గురు, శుక్రవారాలు
పిడియాట్రిక్ సర్జరీ :	గురు, శుక్రవారాలు
టీబీ (క్షయ):	ప్రతి రోజు
జనరల్ సర్జరీ:	6 యూనిట్లు ప్రతిరోజు
ఫ్యామిలీ ప్లానింగ్:	ప్రతిరోజు
మందుల పంపిణీ:	ఉ. 9గంటల నుంచి మ.ం 12 గం.వరకు
ఈసీజీ :	అవుట్ పేషంట్లకు ఉ 9గం. నుంచి మ12గం.వరకు
ఔట్ పేషెంట్ ల్యాబోరేటరీ:	ఉ.9 గంటల నుంచి మ. 12గం.వరకు
ఔట్ పేషెంట్ ఎక్స్‌రే:	ఉ.9గంటల నుంచి మ. 2గంటల వరకు

ప్లాస్టిక్ సర్జరీ: సోమ,గురువారాలు ఉ.11గం. నుంచి మ 1గం.వరకు

యురాలజీ: రెండు యూనిట్లు: సోమ, మంగళ, గురు, శుక్రవారాలు

ఈఎన్టీ (చెవి, ముక్కు, గొంతు): సోమ, మంగళ, గురు, శనివారాలు...

పిడియాట్రిక్ మెడిసిన్: రెండు యూనిట్లు: సోమవారం – శుక్రవారాలు

గైనిక్ యూనిట్లు ఐదు : సోమవారం నుంచి శుక్రవారం వరకు

మార్చురీ: ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు

శాంతిస్వరూప్‌భట్నాగర్ మెమోరియల్ టోర్నమెంట్



స్పోర్ట్స్‌ను ప్రారంభిస్తున్న అంబటిరాయుడు

ఉప్పల్ (నమస్తే తెలంగాణ) : ఉప్పల్‌లోని సీఎస్ఐఆర్-ఎన్‌జీఆర్ఐలో 49వ శాంతిస్వరూప్ భట్నాగర్ మెమోరియల్ అవుట్‌డోర్ జోనల్స్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు, హైదరాబాద్ రంజీటీం కెప్టెన్ అంబటి రాయుడు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సావనీర్‌ను విడుదల చేశారు. వీటితోపాటు స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు వెబ్‌సైట్‌ను లాంచ్‌చేశారు. సీఎస్ఐఆర్‌కు చెందిన వివిధ లాబోరేటరీస్ నుంచి 220 మంది క్రీడాకారులు హాజరైనారు. నాలుగు రోజుల పాటు జరుగనున్న క్రికెట్, వాలీబాల్ క్రీడలలో లక్నో, చెన్నై, కలకుడి, పుణే, బెంగుళూరు, గోవాలకు చెందిన టీంలు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో సీసీఎంబీ డైరెక్టర్ డా.రాకేశ్‌మిశ్రా, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డా.వీఎం. తివారి, ఎన్‌జీఆర్ఐ మాజీ డైరెక్టర్ డా.హెక్‌కే.గుప్తా, ఎస్‌పీబీ సెక్రటరీ డా.ఆర్‌కే.సింహా, సీనియర్ శాస్త్రవేత్తలు శ్రీనగేష్, స్పోర్ట్స్ కన్వీనర్ డా.టి.విజయ్‌కుమార్, నర్సిరెడ్డి, దేవేందర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీ ట్వంటీ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం



టీటీఎల్ పోటీలను ప్రారంభిస్తున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వివేక్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

హయత్‌నగర్: హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జి.వెంకటస్వామి మెమోరియల్ సహకారంతో నిర్వహిస్తున్న తెలంగాణ టీ ట్వంటీ లీగ్ క్రికెట్ పోటీలు శుక్రవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కమ్మగూడలోని జేబీ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షుడు జి.వివేక్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్బంగా వివేక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల నుంచి 32 జట్లు ఈ టీటీఎల్‌లో పాల్గొంటున్నాయన్నారు. సెలెక్షన్ కమిటీకి 800 జట్లు రావడం అంటే క్రికెట్ పట్ల యువతకు ఉన్న ఆసక్తికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. ఎంపీపీ గుండ్లపల్లి హరితధన్‌రాజ్ గౌడ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ వలిగెబాబు, ఎంపీటీసీ కొత్తకుర్మ సత్త య్య, ఉప సర్పంచ్ కోశిక అయిలయ్య, నాయకులు కందాడి లక్ష్మారెడ్డి, అపెక్స్ మెంబర్ హనుమంత్‌రెడ్డి, టీటీఎల్ డైరెక్టర్ ఆగమ్‌రావు, రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ జితేందర్‌రెడ్డి, కో-స్పాన్సర్ భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి తండా గ్రామ పంచాయతీ చేయడమే లక్ష్యం



తెలంగాణ గిరిజన విద్యార్థి సమితి 11వ వార్షికోత్సవంలో కేక్ కట్ చేస్తున్న మంత్రి ఈటల రాజేందర్

బషీర్‌బాగ్: రాష్ట్రంలోని ప్రతి తండాను గ్రామ పంచాయతీచేసి అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గిరిజనులకు ఇచ్చిన అన్ని హామీలను పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ గిరిజన విద్యార్థి సమితి 11వ వార్షికోత్సవ వేడుకలు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగాయి ఈ సందర్భగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలకోసం లేని పోని ప్రకటనలు చేస్తున్నారని, వాటిని నమ్మి గిరిజనులు మోసపోవద్దని మంత్రి ఈటల సూచించారు. గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు నెహ్రూ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఎమ్మెల్సీ రాములు నాయక్, ప్రొఫెసర్ చంద్రూ నాయక్, ఆర్‌జేఓ పాండు రంగ నాయక్, టీఇజీఏ అధ్యక్షుడు రాంచదర్ నాయక్, టీఆర్ఎస్ నేత రమణ నాయక్, ఆలిండియా బంజారా విద్యార్థి ఛైర్మన్ కరాటే రాజు, ప్రొఫెసర్ అశోక్ నాయక్ పాల్గొన్నారు.

'నమస్తే' ముత్యాల ముగ్గుల పోటీలు..

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గుల.. మగువలు వాకిల్లలో ముగ్గులుపేర్చి ప్రకృతి ఆరాధించే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఆడంబరంగా జరుపుకుంటారు. ఈ పండుగను పురస్కరించుకుని నమస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముత్యాల ముగ్గల పోటీలను నిర్వహిస్తోంది. దీంట్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 7 ప్రాంతాల్లో పోటీలు జరగనున్నాయి. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను రూ.5000, 3000, 2000 మరో పది మందికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. పోటీలు జరిగే ప్రాంతాలు, ఇతర వివరాలు పాఠకుల కోసం..

పోటీలు జరిగే ప్రదేశాలు..

ఎల్బీనగర్
తేదీ : జనవరి 7న (ఆదివారం)
సమయం : ఉదయం 10 గంటల నుంచి
నిర్వహించు స్థలం : వనస్థలిపురం డివిజన్‌లోని వెంకటరమణ కాలనీ బస్టాప్ మైదానం.
సంప్రదించాల్సిన నెంబర్లు : 94905 69085, 98481 11126.

ఇబ్రహీంపట్నం
తేదీ : జనవరి 10, (బుధవారం)
నిర్వహించే సమయం : ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు.
నిర్వహించే స్థలం : యాచారం హైస్కూల్ గ్రౌండ్.
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 94417 57688

ఉప్పల్
తేదీ : జనవరి 7(ఆదివారం)
సమయం : ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం
నిర్వహించు స్థలం : ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని కమలానగర్ సీనియర్ సిటిజన్ భవనం, మండల ప్రాథమిక పాఠశాల మైదానం
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 9949200882, 9908245272

ఖైరతాబాద్
తేదీ : జనవరి 11న (గురువారం)
సమయం : ఉదయం 10 గంటల నుంచి
నిర్వహించుస్థలం : ప్రసాద్ ఐమ్యాక్స్ పక్కన. ఉదయం 11 గంటల నుంచి ,
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 87904 69357, 96663 33681

శేరిలింగంపల్లి
తేదీ : 9వ తేదీన (మంగళవారం)
సమయం : ఉదయం 10 గంటల నుంచి
నిర్వహించు స్థలం : చందానగర్ పీజేఆర్ స్టేడియంలో.
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 9949701036, 8142535336.

కుత్బుల్లాపూర్
తేదీ : జనవరి 8, 2018(సోమవారం),
సమయం : ఉదయం 11 గం, నుంచి 1 వరకు,
నిర్వహించే స్థలం : సత్‌గ్యాన్ హై స్కూల్ మైదానం, చింతల్, వేంకటేశ్వర్‌నగర్ కాలనీ, కుత్బుల్లాపూర్
సంప్రదించు ఫోన్ నెంబర్లు : 91827 77489, 95509 82429, 70365 72458

కూకట్‌పల్లి
తేదీ : జనవరి 9న (మంగళవారం)
సమయం : ఉదయం 9 గంటల నుంచి
నిర్వహించు స్థలం : మూసాపేట చిత్తారమ్మ దేవాలయ ఆవరణ (మున్సిపల్ కార్యాలయం పక్కన)
సంప్రదించాల్సిన నెంబర్లు : 96403,76183, 93939,91517, 93935,86058

సమాజాభివృద్ధికి పాటుపడాలి

అడ్డగుట్ట, జనవరి 5: పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ఆయురారోగ్యాలతో ఉండి సమాజాబివృద్ధి కోసం పాటు పడాలని ఐఆర్‌టీఎస్ రైల్వే రిటైర్డ్ ఉన్నతాధికారి, బంధు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అప్పికట్ల భరత్‌భూషణ్ తెలిపారు. అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన గాజుల హంసరాజు తెలంగాణ రాష్ట్ర ప్రొటోకాల్ డిపార్ట్‌మెంటులో పనిచేసి పదవీ విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా భరత్‌భూషణ్ మాట్లాడుతూ... అట్టడుగు వర్గాలకు చెందిన పేద ప్రజలను, దళితులను చైతన్యపరిచేందుకు ఏర్పాటు చేసిన బంధు సొసైటీలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న హంసరాజు బంధుసొసైటీలో కీలకపాత్ర పోషించడంతో పాటు అటూ ఉద్యోగంలో క్రమశిక్షణతో విధులు నిర్వహించారని అన్నారు. ఇటీవల పదవీ విరమణ చేసిన హంసరాజుతో పాటు బంధుసొసైటీలో పనిచేస్తున్న ప్రతినిధులు సమాజాభివృద్ధి కోసం పాటుపడుతూ పలు సేవ కార్యక్రమాలు చేయడం ఆనందించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన గాజుల హంసరాజు మాట్లాడుతూ... 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఉద్యోగంలో క్రమశిక్షణతో విధులను నిర్వహించడంతో పాటు అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు.



హంసరాజును సన్మానిస్తున్న బంధుసొసైటీ ప్రతినిధులు

ఇక ముందు తన జీవితాన్ని పూర్తిస్తాయిలో సమాజ సేవకే అంకితం చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆయనకు బంధుసొసైటీ ప్రతినిధులు జ్ఞాపికను అందజేసి పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంధుసొసైటీ అధ్యక్షులు వీరస్వామి , ప్రతినిధులు ఎర్ర దేవాదానం, ప్రొఫెసర్ తిరుపతి, తానీషా, నర్సింగరావు, కృష్ణ, బక్క యాదయ్య, ప్రజా గాయకుడు చంద్రన్న, దళిత రత్న అవార్డు గ్రహీత ఇప్పల రాములు పాల్గొన్నారు.

గౌరవ డాక్టరేట్‌ను పరిరక్షించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 5: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు దేశంలోనే మొదటిసారిగా గౌరవ డాక్టరేట్ ఇచ్చిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదని ఏఐఎస్ఎఫ్ నాయకులు గుర్తు చేశారు. వర్సిటీలోని అగ్రవర్ణ అధికారుల కుట్రతో గౌరవ డాక్టరేట్‌ను భద్రపరచలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అది ఎక్కడ ఉందో దానిని సంపాదించి భద్రపరచాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించిన వినతిపత్రాన్ని ఓయూ వీసీ ప్రొఫెసర్ రామచంద్రం, కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కుమార్‌లకు అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్‌పై అనేకమార్లు అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా వారు పెడ చెవిన పెట్టారని ఆరోపించారు. అంబేద్కర్‌కు గౌరవ డాక్టరేట్ అందించిన జనవరి 12న అన్ని విద్యార్థి సంఘాలు ఆయనను స్మరించుకుంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రెహ్మాన్, గోవింద్, క్రాంతి, రమేశ్, శ్రీశైలం, ముషబ్బీర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం



నవనీత(ఫైల్)

సీతాఫల్‌మండి,జనవరి5: పనికి వెళ్లిన గృహిణి అదృశ్యమైంది. ఈ సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....సికింద్రాబాద్ పార్శిగుట్ట అశోక్‌నగర్‌లో కే.మహేందర్ (24) డ్రైవర్. తన భార్య నవనీతతో కలసి నివాసం ఉంటున్నాడు. వీరికి 4సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అప్పటి నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నారు. గత సంవత్సరం డిసెంబర్ నెల 19న ఉదయం 11గంటలకు భర్తతో కలసి రాంనగర్‌లోని ఆమె పని చేసే బట్టల షాపుకు వెళ్లింది. అక్కడ దింపి వెళ్లిన భర్త అదే రోజు మధ్యాహ్నం 3గంటలకు ఇంటికి తీసుకు వద్దాం అని వెళ్లగా అప్పటికే ఇంటికి వెళ్లినట్లు షాపులో పని చేసే వారు తెలిపారు. ఇంటికెళ్లి చూడగా తాళం వేసి ఉంది. అనుమానం కలిగిన భర్త ఇంటి ఓనర్ శ్రీనివాస్‌ను అడగగా నవనీత ఇంటికి వచ్చి బట్టలు సర్దుకొని వెళ్లినట్లు చెప్పాడు. భర్త మహేందర్ చిలకలగూడ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆదర్శం చిలకలగూడ పోలీస్‌స్టేషన్

సీతాఫల్‌మండి,జనవరి5: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని,తద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్న ఉత్తర మండలం పరిధిలోని చిలకలగూడ పోలీస్‌స్టేషన్ ఆదర్శంగా నిలిచింది.అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా జరిగిన నేరాలను గుర్తిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న క్రమంలో ఇక్కడ ఏ విధంగా ఏర్పాటు చేసుకున్నారో తెలుసుకోవడంతో పాటు అధ్యయనం చేసేందుకు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధికి చెందిన శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐ బృందం శుక్రవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు.చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లోని కంట్రోల్ రూంతో పాటు పద్మారావునగర్, బ్రూక్‌బండ్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ అదుపులోకి వచ్చిన తీరు, జరిగిన సంఘటనలను సీసీకెమెరాల ఫుటేజి సాయంతో ఛేదించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చేసిన ప్రయత్నాలు, ప్రజా భాగస్వామ్యం, ప్రజా ప్రతినిధుల చొరవ తదితర వివరాలను గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావు, చిలకలగూడ పోలీస్ స్టేషన్ అదనపు ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాసులు వారికి వివరించారు. మిత్ర పోలీసింగ్‌తో మొదలైన సీసీ కెమెరాల ఏర్పాటు ఇంకా కొనసాగుతుందని వివరించారు.అన్ని వివరాలను తెలుసుకున్న పోలీసులు తమ ప్రాంతాల్లో ఈతరహాలోనే ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.



సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న సైబరాబాద్,రాచకొండ కమిషనరేట్ల పోలీసులు

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలను తెలుసుకుంటున్న టీఆర్ఎస్ నేతలు, అధికారులు

అడ్డగుట్ట, జనవరి 5: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు టి. పద్మారావు ఆదేశాల మేరకు టీఆర్ఎస్ నాయకులు, అధికారులు, వార్డు సభ్యులు శుక్రవారం అడ్డగుట్ట డివిజన్‌లోని శాంతినగర్ ప్రాంతంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి సమస్యలను టీఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, మంత్రి పద్మారావు ప్రాంతాలవారీగా సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలను తీసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగునీరు, అవసరమున్న చోట సీసీ రోడ్డు పనులను చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో జలమండలి అధికారి క్రిష్ణప్రసాద్, జీహెచ్ఎంసీ సూపర్‌వైజర్ విక్రం, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, సత్తయ్య గౌడ్, హంసరాజు, అమర్ బాన్సోడి, ప్రవీణ్, హన్మంత్, శేఖర్, గీత, సునీత పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభం

తార్నాక,జనవరి5: తార్నాక డివిజన్‌లో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజల నుంచి తెలుసుకొని పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ సరస్వతి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్‌లో అంతర్గత రోడ్ల మరమ్మతులకు రూ.16 లక్షల వ్యయంతో నిర్మాణ పనులను నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....తార్నాక డివిజన్‌లో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. సండే మార్కెట్ వద్ద రోడ్లకు మరమ్మతులు పనులను చేపట్టామన్నారు. ఆ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలకుంట హరి, కాలనీ పెద్దలు కృష్ణారావు,నాగేశ్వర్‌రావు, రహ్మాన్,రాజనర్సన్న,శివ,కొండల్ రెడ్డి,దీపూ,యాదగిరి,వసంత,మంజుల తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సరస్వతి

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

అడ్డగుట్ట: ప్రమాదవశాత్తు ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కావడంతో గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంట్లో ఒంటరిగా ఉన్న వికలాంగుడు స్థానికుల అప్రమత్తతో బయటపడ్డాడు. ఈ సంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. తుకారాంగేట్ గోల్‌బావి ప్రాంతానికి చెందిన ఎస్. కిషోర్‌కు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వికలాంగుడు కావడంతో తనతోనే ఉంటున్నాడు. చిన్న కుమారుడు పెళ్లి చేసుకొని వేరుగా ఉంటున్నాడు. ఇదిలా ఉండగా శుక్రవారం మధ్యాహ్నం కిషోర్ పనికి వెళ్లగా ఇంట్లో వికలాంగుడైన పెద్ద కుమారుడు ఒక్కడే ఒంటరిగా ఉన్నాడు. ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తు ఇంట్లో



దగ్ధమైన సామానులు

ఒక్కసారిగా షార్ట్‌సర్క్యూట్ కావడంతో మంటలు చేలరేగాయి. ఇంట్లో ఒంటరిగా ఉన్న వికలాంగుడు ఆనంద్ గట్టిగా కేకలు వేయడంతో అప్రమత్తమైన స్థానికులు ఆనంద్‌ను వెంటనే బయటికి తీసుకుచ్చారు. అనంతరం స్థానికులే మంటలను అదుపు చేశారు. ఇంట్లోని గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఫ్యాన్, టీవీ, సోఫా, కుర్చీలు, బీరువాలోని బట్టలతోపాటు ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, మారేడుపల్లి మండల రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కంటోన్మెంట్

ntnews.com nthyd.com

ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు అభినందనల వెల్లువ



శుభాకాంక్షలు తెలుపుతున్న ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

బొల్లారం, జనవరి 5: రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను శుక్రవారం బొల్లారం ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మిలటరీ రమేశ్, టీఆర్ఎస్ ఉద్యమ నాయకులు అండెశ్రీను, దళిత రత్న అవార్డు గ్రహీత ఈఆర్ బాల్‌రాజు, ఎర్రోళ్ల గిరి, వంశీ, గణేష్ ,చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథ ఆలయంలో ..



సత్కరిస్తున్న ఆలయ పాలక మండలి సభ్యులు, నాయకులు

మారేడ్‌పల్లి, డిసెంబర్ 5: రెజిమెంటల్‌బజార్‌లోని శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో శుక్రవారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి చైర్మన్ రాయి వెంకటేష్, పాలక మండలి సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు రాంమోహన్, సాయికిరణ్, పెంటయ్య, భాగ్య, పాండు రంగ విఠలేశ్వర స్వామి ఆలయం చైర్మన్ కర్ణకుమార్, టీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, శ్రీనివాస్, సుజన్ ముదిరాజ్, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ శర్విన్ తదితరు లు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

మారేడ్‌పల్లి, జనవరి 5: నిరుద్యోగ యువతీ, యువకులకు క్యాడర్ సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్, అకౌంట్స్ రంగాల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎ. వెంకటేష్ ఒక ప్రకటనలో వెల్లడించారు. నాలుగు నెలల శిక్షణలో భాగంగా స్పోకెన్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ టైపింగ్, ఎంఎస్ ఆఫీస్, ఇటర్నెట్ కాన్సెప్ట్, టాలీ ఈఆర్‌పీ-9 తదితర కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల నిరుద్యోగులు ఈ నెల 6వ తేదీ వరకు తమ దరఖాస్తులను సికింద్రాబాద్ లోని స్మార్ట్ సెంటర్‌లో అందజేయగలరని వెల్లడించారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పాస్/ఫెయిల్ అయి ఉంటి 18 సంవత్సరాల నుంచి 27 సంవత్సరాల లోపు వారికి మాత్రమే అర్హులు. వివరాలకు 88851 20066, 94945 12002 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

కంటోన్మెంట్, మారేడ్‌పల్లి, జనవరి 5: కంటోన్మెంట్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని స్థానిక ఎమ్మెల్యే జి. సాయన్న అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ ఐదో వార్డులోని దుర్గయ్యగార్డెన్ బస్తీలో, 7వ వార్డు గాంధీనగర్ కాలనీలో 9 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బోర్‌వెల్స్ పనులకు కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జే. రామకృష్ణతో కలిసి ఎమ్మెల్యే సాయన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. సాయన్న మాట్లాడుతూ..బస్తీ, కాలనీల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టిని సారించామని తెలిపారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నిధులను వెచ్చించి పవర్‌బోర్‌లను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో శిధిలావస్తకు చేరుకున్న తాగునీటి పైప్‌లైన్‌ను తొలగించి నూతన పైప్‌లైన్‌ను వేయడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం బోర్డు ఉపాధ్యక్షుడు జే. రామకృష్ణ మాట్లాడుతూ...కంటోన్మెంట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బోర్డు పరిధిలోని బస్తీ, కాలనీల్లో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ టీఎన్. శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు సంతోష్, పెంటా శ్రీహరి, భూమయ్య, నరేందర్, తేజ్‌పాల్, వినీత, జయశీలన్, నాగేందర్, నందు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



బోర్‌వెల్స్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సాయన్న, బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



పూజలు చేస్తున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్

మారేడ్‌పల్లి, జనవరి 5: ఆలయాల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ అన్నారు. సంకష్ట హర గణేష్ పూజను పురస్కరించుకొని శుక్రవారం సికింద్రాబాద్ గణ పతి ఆలయంలో తాడూరి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని ఆలయాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. సీఎం కేసీఆర్ అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ...పండుగలను ఘనంగా జరుపుకునేందుకు అన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పిట్ల నాగేష్ ముదిరాజ్, పాలక మండలి సభ్యులు జూబ్లీ హిల్స్‌లో సికింద్రాబాద్ గణపతి ఆలయం స్థలాన్ని టీడీపీకి కేటాయించారని, తిరిగి ఆ స్థలాన్ని ఆలయానికి కేటాయించాలని, అదేవిధంగా ఆలయంలో పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉందని తదితర సమస్యలను ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా తాడ్‌బంద్ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ బి.వీరేశం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పిట్ల నాగేష్ ముదిరాజ్, పాలక మండలి స భ్యులు నూతి శ్రీనివాస్, వినయ్, కస్తూరి తదిత రులు పాల్గొన్నారు.

మహాత్మానగర్ నుంచి దుబాయ్‌గేట్ వరకు రాకపోకలు నిలిపివేత



రోడ్డు పై ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీసులు

కంటోన్మెంట్, జనవరి 5: మహాత్మానగర్ నుంచి దుబాయ్ గేట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ఈ నెల 6 నుంచి ఈ రోడ్డు గుండా రాకపోకలను నిలివేస్తున్నట్లు ఆరో వార్డు బోర్డు సభ్యుడు పాండుయాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులతో కలిసి స్థానిక బోర్డు సభ్యుడు దారి మళ్లింపు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాండుయాదవ్ మాట్లాడుతూ... మహాత్మానగర్ నుంచి దుబాయ్ గేట్ వరకు శనివారం నుంచి సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నందంతో.. ఈ రోడ్డు పూర్తిగా మూసివేయడం జరిగిందన్నారు. వయా ఓల్డ్‌బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, సీతారాం పూర్ మీదుగా దుబాయ్‌గేట్‌కు వాహనాలను దారి మళ్లించినట్లు తెలిపారు. 12 రోజుల పాటు ఈ రోడ్డు మూసి ఉంటుందని, ప్రజలు,వాహనాదారులందరూ సహకరించాలని కోరారు.



మారేడ్‌పల్లి, జనవరి 5: రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను శుక్రవారం రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్‌కు చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు బాబయ్య యాదవ్, శ్రీను, కొండయ్య, భాస్కర్, వెంకటయ్య,ఎస్. శ్రీనివాస్ కలిసి పూలగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అడ్డుగా ఉన్న రక్షణ శాఖ గోడను తొలగించాలి

బొల్లారం, జనవరి 5: తిరుమలగిరి బుచ్చర్‌లైన్‌లో స్థానిక ప్రజలకు ఆటంకంగా ఉన్న రక్షణశాఖ గోడను తక్షణమే తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రక్షణ శాఖ అధికారులు బలవంతంగా గోడ నిర్మించడం వలన స్థానికంగా ఉన్న కుటుంబాలకు ఇరుకుగా ఉండటం వలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇంట్లో శుభకార్యమైతే కనీసం టెంట్ వేసే పరిస్థితి లేకుండా ఉండన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో 108 వాహనానికి దారి కూడా లేదని దీంతో స్థానికులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో హనుమాన్ జయంతి వేడుకలు, ప్రాచీన దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. అంతేకాకుండా డ్రైనేజీ నుంచి మురుగునీరు వలన భరించలేని దుర్వాసన వెదజల్లడం మూలంగా స్థానిక ప్రజలకు విషజ్వరాలు ప్రబలుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యను రక్షణ శాఖ అధికారులు పరిష్కరించి తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరమేష్ ఖాన్, జార్జీబాయి, ఇమ్మాన్యేలు, విజయ్, దివాకర్, వంశీరెడ్డి, క్లైమెంట్, నాథన్, జాన్సన్ తదిత రులు పాల్గొన్నారు.



గోడను చూపిస్తున్న రవీందర్‌గుప్తా తదితరులు

పేదలకు అండగా ప్రభుత్వం

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

గాంధీ దవాఖాన, జనవరి 5: నిరుపేదలకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ ట్రస్ట్ భూములకు చెందిన బస్తీవాసులందరూ ఇండ్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని స్వయంగా అధికారులే తేల్చిచెప్పిన సంగతి తెలిసిన విషయమే. దీంతో బస్తీవాసులందరూ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నివాసంలో శుక్రవారం ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ...ఎన్నో ప్రభుత్వాలు మారిన ఇక్కడి పేద ప్రజల ఇండ్లకు మాత్రం భరోసాను ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పేద ప్రజల ఇండ్లకు భరోసాను కల్పించి వారిలో మనోధైర్యాన్ని నింపిన ఘనత కేవలం టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ట్రస్ట్ నిర్వాహకులు అద్దెలు చెల్లించడం లేదంటు వారిని అనేక రకాల ఇబ్బందులకు గురిచేశారన్నారు. తాను స్వయంగా ఈ విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించి వారికి న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. అయితే ఇక్కడ నివసిస్తున్న 50శాతం పైగా కుటుంబాలకు జీవోనంబర్ 59 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించిందని, మిగతా వారందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి కూడా రిజిస్ట్రేషన్ల అర్హత కలిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కె.హేమలత, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మీపతి, బన్సీలాల్‌పేట్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ ఫహీం, ఉపాధ్యక్షుడు కమల్‌కుమార్, అసోసియేషన్ ప్రతినిధులు భాగ్యలక్ష్మి, షీమా, మధు, సూర్యనారాయణ, శాంత తదితరులు పాల్గొన్నారు.


మంత్రి తలసానిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ట్రస్ట్‌భూముల నివాసితులు

'మీరు మారండి...పిల్లల్ని మార్చండి'


తల్లిదండ్రులను సన్మానించిన డీక్యూ స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు

బన్సీలాల్‌పేట్ : తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు వస్తే పిల్లల పెంపకంలో కూడా మార్పు వస్తుందని, తద్వారా వారు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందని డీక్యూ స్మైల్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ నాగప్రసాద్ అన్నారు. శుక్రవారం, బోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'పేరెంటింగ్ స్కిల్స్' అనే అంశంపై 6వ, చివరి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. సీనియర్ మేనేజర్ శీలా మాట్లాడుతూ పిల్లలలో క్రమశిక్షణ అనేది ఇంట్లో కూడా నేర్పించాలని, నివాస ప్రాంతాలు, పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా గత 5 శిబిరాలలో పాల్గొన్న విద్యార్థుల తల్లదండ్రులకు 'బెస్ట్ పేరెంట్స్' అవార్డులతో సన్మానించి, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ డి.నర్సింగ్ రావు ఆర్యా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పాఠశాలను హై స్కూల్ వరకు అప్‌గ్రేడ్ చేయడానికి అందరూ కలసి కృషి చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కే.మల్లికార్జునరెడ్డి, టీచర్లు మేరి, మాధవి, నీరజ, లక్ష్మీశ్రీదేవి, నమ్రత, సమత, శివానీ, భాను, సునీత, నస్రీన్, అస్మలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తార్నాక,జనవరి5: మెట్రో టీవీ 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆవిష్కరించారు.శుక్రవారం సికింద్రాబాద్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మెట్రో టీవీ 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....నేటి సమాజంలో జర్నలిస్టులు కీలకమైన పాత్ర పోషించాలని అన్నారు.ఈసందర్భంగా జర్నలిస్టులకు,రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మెట్రో టీవీ సీనియర్ రిపోర్టర్ జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీ రవికుమార్

మంచి అలవాట్లతోనే సంపూర్ణ ఆరోగ్యం

సీతాఫల్‌మండి,జనవరి5: మంచి అలవాట్లతోనే సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని సికింద్రాబాద్ గాంధీ దవాఖానా గైనకాలజీ విభాగ వైద్యురాలు స్రవంతి అన్నారు.న్యూఢిల్లీ చిల్డ్రన్స్ హస్పిటల్ అండ్ రీసర్చ్ సెంటర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రతినిధి రమేష్ నేతృత్వంలో సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని చిలకలగూడ చింతబావి సామాజిక భవనంలో శుక్రవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....మంచి ఆహారపు అలవాటు, పరిసరాల పరిశుభ్రత,స్నేహపూర్వక తత్వం,వ్యాయామం వంటి వాటితో ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందన్నారు. ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు శారీరక,మానసిక ఆరోగ్యం ఎంతో దోహదపడుతుందని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. అనంతరం దాదాపు వంద మంది పిల్లలకు,విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందు, విటమిన్ ఏడ్రాప్స్‌లను వేశారు. ఆరోగ్య కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్‌డీసీహెచ్‌ఆర్‌సీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల హెడ్ రమేష్, ప్రతినిధులు చంద్రరేఖ, దీప్తిలతో పాటు చింతబావి మహిళా మండలి ప్రతినిధులు విమలానాయుడు, తులసీబాయి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు,కార్పొరేటర్ హేమ

నేడు బోయిగూడ పాఠశాలలో

75 వసంతాల ఉత్సవాలు

బన్సీలాల్‌పేట్ : న్యూబోయిగూడలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 75 వసంతాల ఉత్సవాలు, పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు ఎల్‌కే. యజ్ఞశ్రీ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే ఉత్సవాలను రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారని అన్నారు. అలాగే అదే వేదికపై 1975-80 కాలంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం కూడా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఆనాటి ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం జరుగుతుందని, ప్రస్తుత ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నామని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డి.భరత్‌భూషన్ తెలిపారు.

నగరంలో తొలి ఆంగ్ల మీడియం స్కూల్ ఇదే

1942లో తెలుగు, ఉర్దూ మీడియంలలో బోధనతో ప్రారంభమైన ఈ పాఠశాల క్రమక్రమంగా 1600 మంది విద్యార్థులు, 44 మంది టీచర్లతో సికిందరాబాద్‌లోనే మేటి పాఠశాలగా పేరుగాంచింది. ఉర్దూ మీడియం తొలగించిన తరువాత నగరంలోనే తొలి ఆంగ్ల మీడియం స్కూల్‌గా గుర్తించారు. 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమ గొడవలలో పాఠశాలలోని ఫర్నీచరు, లైబ్రరీ, సామాగ్రి, భవనం పూర్తిగా కాలిపోయాయి. స్థానిక ప్రజలు, అధికారుల చొరవతో 1971లో పాఠశాల నూతన భవనం నిర్మించారు. 1972లో ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన ఎన్.రామ్మూర్తి కృషి పట్టుదల కారణంగా, విద్యార్థుల తల్లదండ్రులతో ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసి, పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచారు. ఎన్నో వేల మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు.

చెత్త బుట్టలపై అవగాహన


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

గాంధీ దవాఖాన, జనవరి 5: తడి పొడి చెత్తబుట్టలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బన్సీలాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ కె.హేమలత అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని మల్టీపర్పస్ పంక్షన్‌హాలులో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో తడి పొడి చెత్త బుట్టలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కె.హేమలత హాజరయ్యారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సానిటేషన్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

అడ్డగుట్ట, జనవరి 5: అడ్డగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ముందు పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మ్యాన్‌హోల్‌కు ఎట్టకేలకు శుక్రవారం ఉదయం సంబంధిత అధికారులు మరమ్మతులను నిర్వహించారు. 'పాఠశాల ముందు పొంగిపొర్లుతున్న మురుగునీరు' అని నమస్తే తెలంగాణ దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి వెంటవెంటనే మరమ్మతులను నిర్వహించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



సీతాఫల్‌మండి,జనవరి5: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం. ...పద్మారావునగర్ సంధ్య హోటల్ సమీపంలో శుక్రవారం ఉదయం వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు గస్తీలో ఉన్న పోలీసులు గుర్తించి,మృతదేహాన్ని సికింద్రాబాద్ గాంధీ దవాఖానా మార్చ్యురీకి తరలించారు. మృతుడికి దాదాపు 55 ఏళ్లు ఉంటాయని ,చాక్‌లెట్ కలర్ ఫ్యాంట్,లైట్ బ్లూకలర్ షర్టు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. సంబంధీకులు చిలకలగూడ పోలీసులకు ,లేదా గాంధీ దవాఖానా మార్చ్యురీ సిబ్బందిని సంప్రదించాలని ఎస్ఐ రాజేష్ కోరారు.

ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు

సీతాఫలల్‌మండి,జనవరి5: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కి ల్ డిప్యూటీ కమిషనర్ కే.రవికుమార్ అన్నారు.అందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్‌లు వాడకుండా బట్టతో తయారు చేసిన బ్యా గులు,ఇతర వస్తువులు వాడాలన్నారు. శుక్రవారం సాయంత్రం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఫ్రైడే మార్కెట్‌లో కూరగాయల వ్యాపారులకు అధికారులు,స్థానిక డివిజన్ కార్పొరేటర్‌తో కలసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ....ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని ప్రోత్సహించవద్దన్నారు. కమిషనర్ బి.జనార్ధన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ వాడవద్దని అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఏఎమ్‌హెచ్‌వో వెంకటరమణ,శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

ఎకనామిక్స్ విభాగంలో సైదయ్యకు డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 5: ఉస్మానియా యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగంలో గొర్ల సైదయ్య డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ జె. అంజయ్య పర్యవేక్షణలో 'ద ఇంపాక్ట్ ఆఫ్ సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ ఆన్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ఆఫ్ ది పూర్ ఇన్ తెలంగాణ'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సైదయ్య సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను అందజేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. నల్లగొండ జిల్లా అనుముల మండలం చిన్న అనుముల గ్రామానికి చెందిన సైదయ్య పీహెచ్‌డీ సాధించడం పై ఆయనను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

పార్క్‌ల అభివృద్ధికి కృషి

సీతాఫల్‌మండి,జనవరి5: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని చిలకలగూడ నాగులూరి నర్సింహ పార్కును శుక్రవారం జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే.రవికుమార్ సందర్శించారు. పార్కులో చేపడుతున్న అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేశారు. నాగులూరి నర్శింహ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత దశాబ్దాకాలంగా పార్కు నిర్వహణ బాధ్యతలు చేపట్టామని అసోసియేషన్ చైర్మన్ సాయిబాబా వివరించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అందంగా,ఆహ్లాదమైన పార్కులకు బహుమతులను అందిస్తున్నామని ,పార్కును మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని రవికుమార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యానవన మేనేజర్ పుట్టా మహేందర్, వైద్యాధికారి వెంకటరమణలతో పాటు పార్కు నిర్వాహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


పార్క్‌ను పరిశీలిస్తున్న డీసీ రవికుమార్ ,అధికారులు

అక్బర్‌బాగ్‌లో ఫైర్ స్టేషన్ స్థల పరిశీలన

- పరిశీలించిన ఐటీ శాఖమంత్రి కేటీఆర్, ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, హోం మంత్రి నాయిని తదితరులు



అగ్నిమాపక కేంద్రం స్థలాన్ని పరిశీలిస్తున్న ఐటీశాఖ మంత్రి కేటీఆర్, నాయిని నర్సింహారెడ్డి, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల తదితరులు

సైదాబాద్, నమస్తే తెలంగాణ : అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట అగ్నిమాపక కేంద్రం వద్ద ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ, హోంశాఖమంత్రి నాయిని నర్సింహారెడ్డి, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాలతో కలిసి పరిశీలించారు. ఖాళీ స్థలాన్ని ప్రస్తుతం జైలు అధికారులు ట్రైనింగ్ నిమిత్తం ఉపయోగించుకుంటున్నారని, ఈ స్థలంలో మల్టీలెవల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, సౌత్‌జోన్ జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించాలని మలక్‌పేట ఎమ్మెల్యే బలాల, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీలు మంత్రి కేటీఆర్‌ను కోరారు. జైళ్లశాఖ, ముద్రణాలయం డిపార్టుమెంట్లు తమ స్థలమంటూ ఎటువంటి అభివృద్ధి జరగకుండా నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఈ స్థలాన్ని ప్రజా అవసరాలకు ఉపయోగించుకునే నిమిత్తం అధికారులకు తగు అదేశాలు జారీ చేయాలని కేటీఆర్‌ను కోరారు. పాతబస్తీలో ప్రస్తుత జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాయం శిథిలావస్థకు చెరిందని, జోనల్ కార్యాలయం స్థానికంగా లేకపోవటంతో మలక్‌పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి కేటీఆర్ దృష్టికి ఎమ్మెల్యే బలాల తెచ్చారు.

ఇందుకు స్పందించిన మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాన్ని జోనల్ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీకి మంత్రి కేటీఆర్ సూచించారు. తాను రెండు డిపార్టుమెంట్ల అధికారులు, మంత్రులతో కలిసి మాట్లాడి ఈ ఖాళీ స్థలంలో జీహెచ్‌ఎంసీకి కేటాయించే విధంగా తగు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా స్థానికంగా జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయం, స్పోర్ట్స్ కంప్లెక్స్, మల్టీలెవల్ కంప్లెక్స్ నిర్మించేందుకు తాను కృషి చేస్తానని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు. ఖాళీస్థలంలో నిర్మించటానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా దక్షిణమండల జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని మంత్రి కేటీఆర్ అదేశించారు.



అక్బర్‌బాగ్‌లోని మలక్‌పేట అగ్నిమాపక కేంద్రం వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రజా అవసరాల కోసం కేటాయించాలని ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను కోరుతున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

మంత్రి కేటీఆర్‌కు పూలమొక్క బహూకరణ



ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు పూల మొక్కను బహూకరిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్

చాదర్‌ఘాట్, జనవరి 5: మలక్‌పేటలోని దివ్యాంగుల అంతర్జాతీయ పార్క్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు పూల మొక్కను బహుకరించిన హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్(రాహుల్). పక్కన ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాల, మేయర్ బొంతు రాంమోహన్ కూడా ఉన్నారు.

మంత్రి కేటీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి

మలక్‌పేట, జనవరి 5 : ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం శ్రీపురం కాలనీ కమ్యూనిటీహాల్‌లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవిప్రసాద్, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డుకమిటీ సభ్యుడు చెల్లూరి రఘునందన్‌రెడ్డి, గ్రేటర్ మాజీ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల శ్యాంసుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఆధార్,పాస్‌పోర్టు తీసుకున్న మయన్మార్ దేశస్థులు అరెస్ట్



పాస్‌పోర్టుకు సహకరించిన నిందితులు



పిర్వీన్ అక్తర్ మయన్మార్

మాదన్నపేట, జనవరి 5: అక్రమంగా ఆధార్, పాస్‌పోర్టులు పొంది ఇతర దేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఆరుగురిని అరెస్ట్ చేసిన సంఘటన కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ నాగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మయన్మార్‌కు చెందిన కొంతమంది శరణార్థులు కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాపూర్ కాలనీలోని ఇమాముద్దిన్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. కాగా నాజర్ ఉల్ ఇస్లాం(40) అతని భార్య పర్వీన్ అక్తర్(28)విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు కావలసి రావడంతో వారు తలాబ్‌కట్టకు చెందిన ఎజెంట్ సత్తార్‌ను కలిసి దొంగపాస్‌పోర్టు ఇప్పించాలని కొంత నగదును ఇచ్చారు. సత్తార్ వారికి తన బంధువుల ఇంట్లో అద్దెకు ఉంచి ఆ ఇంటి యజమానికి చెందిన కరెంట్ బిల్లులు తీసుకొని మీసేవాలో పనిచేసి తన మిత్రుడి సంతోష్‌నగర్ ప్రాంతానికి చెందిన ఇస్మాయిల్ ఖాన్ సహాయంతో వారికి మారు పేర్లతో ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డు పొంది వాటితో పాస్‌పోర్టు ఇప్పించాడు. మయన్మార్‌కు చెందిన వారు దొంగచాటుగా పాస్‌పోర్టు సంపాదించి విదేశాలకు వెళుతునట్లు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే వారి ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా పాస్‌పోర్టులు, ఆధార్ కార్డులు లభించాయి. వాటిని అక్రమంగా మరో పేరుతో తీసుకునట్లు తేలడంతో వారిని అరెస్ట్ చేసి వారికి సహకరించిన ఆటో డ్రైవర్ జాకేర్, మరో ముగ్గురిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

'ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతాం'



కుర్మగూడలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సమీనాబేగం

మాదన్నపేట,జనవరి 5 : కుర్మగూడ డివిజన్‌ను మాడ్రన్ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని కుర్మగూడ డివిజన్ కార్పొరేటర్ సమీనాబేగం అన్నారు.కుర్మగూడ డివిజన్ పరిధిలోని కాలనీలో చేపట్టిన సీసీ రోడ్ల ప్యాచ్‌వర్క్ పనులను శక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్ల లెవల్స్ ఆధారంగా పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వార్డు కమిటీ సభ్యులు కట్టా సుదర్శన్,లక్ష్మి,ఎంఐఎం నాయకులు కుసురు, సంధాని, తదితరులు పాల్గొన్నారు.



ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని మూసారాంబాగ్ ఆండాల్ నిలయంలోని రిందాదేవి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు లక్ష్మీదేవీ, రూపాదేవి, రామకృష్ణ పాల్గొన్నారు. **–మలక్‌పేట, జనవరి 5**

'తమాషా కథలు' కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు

చాదర్‌ఘాట్, జనవరి 5: తెలుగులో పజిల్స్‌తో కూడి న తికమక కథలు ధారావాహికంగా 11 సంవత్సరాల పాటు 591 కథలను రచించిన పి.సురేశ్ కుమార్ తన 'తమాషా కథల' ద్వారా ప్రత్యేక పుస్తకాన్ని రచించడంతో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను కైవసం చేసుకున్నారు. 11 సంవత్సరాల పాటు ప్రతి ఆదివారం వార్త దినపత్రికలో పి.సురేశ్ ర చించిన కథలు ప్రచురింపబడ్డాయి. దాదాపు 600 కథ ల మైలురాయిని దాటడంతో బాలసాహిత్యంలో అరుదైన రికార్డును సాధించిన మొట్టమొదటి తెలుగు బాలల రచయితగా పి.సురేశ్ కుమార్‌కు దక్కింది. ఈ మేరకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారతదేశ కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్ ఈ మేరకు సర్టిఫికేట్‌ను అందజేశారు. ప్రస్తుతం పుట్టంగుంట సురేశ్ కుమార్ బాల సాహిత్య పరిషత్, తెలుగు బాలల రచయిత సంఘంలో సంయుక్త కార్యదర్శిగా కొనసాగుతున్నారు.



సురేశ్‌కుమార్‌కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేట్‌ను అందజేస్తున్న ఆ సంస్థ కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్



విద్యానగర్‌లోని సాయి గ్రేస్ హైస్కూల్ 32 వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సందడిగా కొనసాగింది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.-చిక్కడపల్లి

స్వచ్ఛ సర్వేక్షణ్‌తోనే డివిజన్ అభివృద్ధి

కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య

కాచిగూడ,జనవరి 5: స్వచ్ఛ సర్వేక్షణ్‌తో నియోజకవర్గంలోనే కాచిగూడ డివిజన్ రూపు రేఖలు పూర్తిగా మారనున్నాయని కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా శుక్రవారం కాచిగూడలోని మున్నూరుకాపు సంఘంలో ఏర్పాటు చేసిన వ్యర్థాలతో ఎరువులు తయారు చేసే కంపోస్ట్ యూనిట్ నిర్మాణ పనులను కార్పొరేటర్, ఇన్‌చార్జి ఎక్కాల కన్నా, మున్నూరుకాపు ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎక్కాల చైతన్య మాట్లాడుతూ డివిజన్ ప్రజలు పరిశుభ్రతను తమ హక్కుగా గుర్తించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరు చేయడం వలన అనేక లాభాలు ఉన్నాయన్నారు. హోటళ్లలోమిగిలిన వ్యర్థాలను ఒక చోటికి చేర్చి కంపోస్ట్ యూనిట్‌తో తయారు చేసిన ఎరువులతోఎక్కువ ప్రయోజనం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు శేషు, మేనేజర్ కల్వకుంట్ల శ్రీనివాస్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మున్నూరుకాపు సంఘంలో ఎరువుల తయారీ యూనిట్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య, ఇన్‌చార్జి ఎక్కాల కన్నా తదితరులు

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి

-తెలంగాణ ఆర్టిస్ట్ అసోసియేషన్ బృందం



కళాకారిణి దుర్గాకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు బాబురావు, ఉపాధ్యక్షుడు శ్రీధర్ తదితరులు

కాచిగూడ,జనవరి 5: ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని తెలంగాణ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండె బాబురావు, ఉపాధ్యక్షుడు మువ్వ శ్రీధర్ అన్నారు. ఎల్‌బీనగర్ ప్రాంతానికి చెందిన కళాకారిణి దుర్గా(28) గత కొన్ని నెలలుగా 2 కిడ్నీలు పనిచేయక పోవడంతో ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నది.తెలంగాణ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించి శుక్రవారం దుర్గాకు రూ.81 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకున్నాప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, సహాక కార్యదర్శి అనిల్, కోశాధికారి వివిఎల్‌కె చారి,కిరణ్, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

కాచిగూడ,జనవరి 5: పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే స్వచ్ఛంద సంస్థలకు తగిన గుర్తింపు ఉంటుందని యాదవ సంఘం చైర్మన్ చిట్టబోయిన నందకిశోర్ యాదవ్, అధ్యక్షుడు పాండు యాదవ్ అన్నారు. కుద్బీగూడలోని అగర్వాల్ మానవసేవ మంచ్, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7(ఆదివారం)న జాంబాగ్‌లోని యాదవ సంఘంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంఘం చైర్మన్ నందకిశోర్‌యాదవ్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం కాచిగూడ చెప్పల్‌బజార్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి పి.రామస్వామి, బేగంబజార్ కార్పొరేటర్ జి.శంకర్, జాంబాగ్ కార్పొరేటర్ డి.మోహన్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. వివరాలకు 9246293621లో సంప్రదించాలని కోరారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సర్కార్ చర్యలు

అంబర్‌పేట కార్పొరేటర్ పులిజగన్



బాపునగర్‌లో అదనపు కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పులిజగన్ తదితరులు

గోల్నాక, జనవరి 5: గృహవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ చర్యలు తీసుకుంటుందని అంబర్‌పేట కార్పొరేటర్ పులిజగన్ అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో తుప్పుపట్టి శిథిలావస్థకు చేరిన కరెంట్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాల ఏర్పాటుతో పాటు బాపునగర్, పటేల్‌నగర్, ప్రేమ్‌నగర్, నరేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అవసరమైన కొత్త అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో వచ్చే వేసవి కాలంలో కరెంటు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని ఆయన అన్నారు. కొత్త సంవత్సర కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి 24గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దుక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ మల్లేష్‌రాజు, టీఆర్‌ఎస్ నాయకులు మల్లేష్‌యాదవ్, యాసిన్, మర్రిపల్లి వెంకటేశ్, సయ్యద్ సాధిక్, విష్ణువర్ధన్, రవికుమార్, వెంకటేశ్‌గౌడ్, రాములు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట పటేల్‌నగర్‌లో మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి స్థానిక సీనియర్ టీఆర్‌ఎస్ నేత లవంగు ఆంజనేయులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.-గోల్నాక

క్రీమీలేయర్ చట్టాన్ని రద్దు చేయాలి

-తెలంగాణ ఓబీసీ ఉద్యోగుల సంఘం డిమాండ్

కాచిగూడ,జనవరి 5: ఓబీసీ, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీలకు కల్పించే అవకాశాలను బీసీ ఉద్యోగులకు కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థల తెలంగాణ ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత వెంకటాపురం దానకర్ణాచారి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలను కేంద్రప్రభుత్వం భర్తీచేయాలని, ప్రభుత్వాలు క్రీమీలేయర్ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓబీసీ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి రాజ్యాంగ చట్ట బద్దత కల్పించాలని, ఓబీసీ ఉద్యోగుల అభివృద్ధికి ప్రభుత్వాలు తగినంత ప్రాధాన్యత ఇవ్వకుండా విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ఓబీసీలకు ఉన్న 27 రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని ఆయన ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా అచ్చిని రమేష్



అచ్చిని రమేష్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

గోల్నాక, జనవరి 5:బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా బాగ్‌అంబర్‌పేట డివిజన్ కుర్మబస్తీకి చెందిన ఆపార్టీ సీనియర్ నాయకుడు అచ్చిని రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బాగ్‌అంబర్‌పేటలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. గతంలో బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, నగర కార్యవర్గ సభ్యుడిగా అచ్చిని రమేష్ ఎన్నో పదవులు నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చిని రమేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు రాంచందర్‌రావ్, బి.వెంకట్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



నేడు,రేపు రెండు రోజుల పాటు నల్లగొండజిల్లా నాగార్జున సాగర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ అంబర్‌పేట పటేల్‌నగర్‌లో టీఆర్‌ఎస్ నేత లవంగు ఆంజనేయులు తదితరులు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ నేతలు బివీ. రమణ తదితరులు పాల్గొన్నారు.-గోల్నాక

శుభ్రత అందరి బాధ్యత

-కార్పొరేటర్ ఎక్కాల చైతన్య

కాచిగూడ: విద్యార్థులు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వామ్యులై డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డివిజన్‌లోని కాచిగూడ ప్రభుత్వ హైస్కూల్ 8, 9,10 తరగతి విద్యార్థులకు తడి , పొడి చెత్త అవగాహనపై వ్యాసరచన కాంపిటేషన్ పోటీలను కార్పొరేటర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎక్కాల చైతన్య మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌తో కాచిగూడ డివిజన్ రూపు రేఖలు మారనున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యులు కావలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎక్కాల కన్నా, నాగేందర్ బాబ్జి, మున్నాసింగ్, శేషు, కిట్టు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుమన్ నాయక్ పాల్గొన్నారు.



కాచిగూడ ప్రభుత్వ హైస్కూల్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వ్యాసరచన రాస్తున్న విద్యార్థులు

ముషీరాబాద్

ntnews.com nthyd.com

నేటి నుంచి సుందరకాండ గానం

చిక్కడపల్లి,జనవరి5: చిక్కడపల్లిలోని వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో సుందరదాసు ఎం.ఎస్.రామరావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో 6 నుంచి 12 వరకు సాయంత్రం 6:30 గంటలకు సుందరకాండ గానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్టీ కాశీవిశాలాక్షి తెలిపారు. ఎం.ఎస్.రామారావు రచించి గానం చేసి సుందరకాండను అభినవ సుందరదాసుగా పేరుగాంచిన రామారావు మనువడు డాక్టర్.పీ.శ్రీనివాస్ స్వామిచే సుందరకాండ గానసప్తాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

నేడు సంస్కార్ పాఠశాల వార్షికోత్సవం

చిక్కడపల్లి,జనవరి5: బర్కత్‌పూరలోని సంస్కార్ ప్లే స్కూల్ వార్షికోత్సవం శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.వార్షికోత్సవంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని తెలిపారు.చిన్నారులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముగ్గుబస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్‌కు నిధులు మంజూరు


ముగ్గుబస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్,కార్పొరేటర్ లాస్యనందిత తదితరులు

కవాడిగూడ, జనవరి 5: కవాడిగూడ డివిజన్ పరిధిలోని ముగ్గుబస్తీలో జీహెచ్‌ఎంసీ ద్వారా మంజూరైన రూ.6.9 లక్షల నిధులతో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కె. లక్ష్మణ్, కార్పొరేటర్ లాస్యనందిత జలమండలి డీజీఎం చంద్రశేఖర్‌తో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్ళుగా స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, కలుషిత మంచి నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా డివిజన్ కార్పొరేటర్, డీజేఎం చంద్రశేఖర్ సహకారంతో చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్తీల్లో దాదాపు 20 ఏళ్ల క్రితం వేసిన డ్రైనేజీ వ్యవస్థ కావడంతో పైప్‌లైన్లు కృంగిపోయి ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారని మురికివాడల్లో డ్రైనేజీ పైప్‌లైన్‌లను ఆధునీకరించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు స్థానికుల సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముగ్గుబస్తీ అధ్యక్షుడు కర్వెపాకు క్రిష్ణ, బస్తీ నాయకులు బాబురావు, వెంకటయ్య, అశోక్, ప్రవీన్ గౌడ్, . అరుణ్, భూపతి రామస్వామి, మేకల రాజు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు జి. వెంకటేష్, నాయకులు రమేష్‌రాం, పరిమల్‌కుమార్, ప్రేమ్‌కుమార్, శంకర్, టీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాంయాదవ్, హరి, శివ, రవి, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీల సమస్యలను కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతామన్ ఇవ్నతే

బషీర్‌బాగ్, జనవరి5: ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతామన్ ఇవ్నతే అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్టీ విద్యార్థి సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్టీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని ఆమె కోరారు. ఎస్టీల రిజర్వేషన్లను పెంచేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. గిరిజన తండాలను, గూడాలను వెంటనే గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలిపారు. లంబాడీల సమస్యలపై నివేధికను తయారు చేసి కమిషన్‌కు అందించినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు ఆమెకు శాలువాలు, బొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వి. నరేందర్ పవార్, బాలు నాయక్, కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శి గణేష్ మోడీ, హైదరాబాద్, రంగారెడ్డి గిరిజనాభివృద్ధి అధికారులు రామేశ్వర్ దేవి, రమాదేవి, అడిషనల్ డైరెక్టర్ సర్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం క వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

మహిళలకు ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ సూచన


ఎస్ఆర్‌కే నగర్‌లో అప్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కే లక్ష్మణ్

రాంనగర్,జనవరి 5: మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. రాంనగర్ డివిజన్ ఎస్ఆర్‌కేనగర్‌లో అప్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయ్యాక యువతీయువకుల కోసం ఉపాధి పథకాలు నూతనంగా తెచ్చారన్నారు. పేద ప్రజల కోసం అప్సా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అప్సా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు వకీల్, డివిజన్ అధ్యక్షుడు కలకోట అరుణ్‌కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి కే రవిచారి, ఉదయ్ భగవత్, శక్తిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

'భగత్‌సింగ్‌నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి'

రాంనగర్,జనవరి 5: బాగ్‌లింగంపల్లిలోని భగత్‌సింగ్‌నగర్‌లో గుడిసె వాసులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని టీ మాస్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్ కోరారు. రాంనగర్ డివిజన్ టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ నగర్ బస్తీల్లో శుక్రవారం టీ మాస్ ఫోరం నాయకులు, కార్యకర్తలు పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో భాగంగా భగత్‌సింగ్ గుడిసె వాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాని కోరారు.

రెండు పడకల గదులను

బీసీలకు 35 శాతం కేటాయించాలి


మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య తదితరులు

ముషీరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపులో బీసీలకు 35 శాతం ఇళ్లు కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మంత్రి కేటీఆర్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు ఆర్థిక, సామాజికంగా వెనకబడి ఉన్నారని, బీసీల వెనకబాటుతనాన్ని దృష్టిలో ఉంచుకొని డబుల్ బెడ్‌రూం ఇళ్లను కనీసం 35 శాతం కేటాయించి ఆదుకోవాలని కోరారు. మంత్రి కేటీఆర్‌ను కలిసిన వారిలో గుజ్జ కృష్ణ, నందగోపాల్, నీల వెంకటేశ్, సంజయ్‌కుమాన్ భూపేష్‌సాగర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కార్పొరేటర్ సాయం


బండమైసమ్మ బస్తీ కమ్యూనిటీ హాల్‌లోఉన్న అంగన్‌వాడీ పిల్లలకు ప్లేట్లు,గ్లాసులను అందిస్తున్న కార్పొరేటర్ లాస్యనందిత తదితరులు

కవాడిగూడ, జనవరి5: కవాడిగూడ డివిజన్ పరిధిలోని బండమైసమ్మ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ లాస్యనందిత శుక్రవారం సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు సంబంధించిన పరికరాలు 2వందల ప్లేట్లు, 2వందల గ్లాసలతో పాటు వాటర్ ఫిల్టర్‌లను అంగన్‌వాడీ కేంద్రానికి అందించారు. దీంతో అంగన్‌వాడీ టీచర్, సిబ్బంది కార్పొరేటర్ లాస్యనందితకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ మహిళ నాయకురాలు దీపాంజలి, ఎన్‌టీపీసీ రమణకుమారి, రాజేందర్ ప్రసాద్, సీడీపీఓ స్వరూప, అధ్యక్షులు వల్లాల శ్యాంయాదవ్, రవి, హరి తదితరులు పాల్గొన్నారు.

మోటారు చట్టాన్ని విరమించుకోవాలి

టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి

రాంనగర్: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న మోటారు వాహన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి డిమాండ్ చేశారు. మోటారు వాహన చట్టానికి వ్యతిరేకంగా టీఎంయూ ఆధ్వర్యంలో బస్ భవన్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న అశ్వత్థామరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోటారు వాహనం చట్టం తేవడం వల్ల ఆర్టీసీ సంస్థకు తీరని నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కొత్త చట్టం ప్రైవేట్ వాహనాలకు అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆలోచన చేసి ఈ చట్టాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎంయూ రాష్ట్ర నాయకులు వీఎస్ రెడ్డి, వీకే రెడ్డి, యాదయ్య, తిరుమలేష్, సయ్యద్ పాల్గొన్నారు.


బస్ భవన్ వద్ద ధర్నాలో ప్రసంగిస్తున్న టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి


దివ్యాంగుల పిలుపు మాసపత్రిక ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని గానసభలో శుక్రవారం నిర్వహించారు. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, మాసపత్రిక సంపాదకుడు కే.వెంకటేశ్వరరావు,తదితరులు హాజరై పలువురు ప్రతిభావంతులైన దివ్యాంగులను ఈ సందర్భంగా సత్కరించారు. -త్యాగరాయగానసభ


భరత్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.-చిక్కడపల్లి

తగ్గుతున్న రైలు ప్రమాదాలు

ప్రజల నిర్లక్ష్యంతోనే మృత్యువాత- పట్టాల పక్కన బారికేడ్లను ఏర్పాటు చేయాలి



మృత్యువాతకు కారణమవుతున్న రైలు

కాచిగూడ,జనవరి 5: రైల్వే అధికారుల నిర్లక్ష్యంతో కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో రైలు పట్టాలు తరుచుగా రక్త సిక్తమవుతున్నాయి. రైలు ప్రమాదాల్లో అనేక మంది అమాయకులు మృత్యువాత పడుతున్నారు. పట్టాల పక్కన, రైల్లోంచి, మద్యం మత్తులో రైలు పట్టాలపై నడుచుకుంటూ వెళ్లే అమాయక ప్రజలు, మందుబాబులు అనేక ప్రమాదాలకు కారణమవుతున్నారు. కొన్నిచోట్ల రైలు పట్టాల మలుపుల వల్ల అమాయకుల పాలిట ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రతి రోజు ఎక్కడో ఓచోట రైలు ప్రమాదం కారణంగా ఒకరిద్దరు మృత్యువాత జరుగుతుండడం సహజంగా మారింది

గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా విక్రయాలు...

పలక్‌నూమా, ఉప్పుగూడ, డబీర్‌పుర, ఉందానగర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో రైలు పట్టాలకు ఇరువైపుల గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా విక్రయాలు సాగుతున్నాయి. దీంతో అమాయకులైన ప్రజలు మద్యం మత్తులో పట్టాలపైకి వస్తున్నారు. దీంతో వారు రైలు ప్రమాదాలకు గురవుతున్నారు.

రైల్వే ప్రయాణికుల భద్రతే ముఖ్యం

రైల్వే ప్రయాణికుల భద్రత, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, అమాయక ప్రజల ప్రాణాలు మృత్యువాతకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. రైల్వే ఆస్తులు మనందరివని, అందుకు రైళ్లపై రాళ్లురువ్వకుండా స్థానికులు సహకరించాలన్నారు. రైల్వే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. అనుమానిత వ్యక్తులు, వస్తువులు కన్పిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రైల్వే ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే 9440627516 లో సంప్రదించాలని సూచించారు.**-దాసరి విజయ్‌లాల్,**
-కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్



నిర్లక్ష్యం ...

కాచిగూడ పరిధిలోని వివిధ రైల్వేస్టేషన్లలో ప్రయాణికులు ప్లాట్ ఫారాలపైకి వెళ్లడానికి ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను వినియోగించడానికి బదులుగా ప్రయాణికులు నిర్లక్ష్యంగా పట్టాలపై దాటడంతో ప్రమాదానికి దారితీస్తోంది. దానికి తోడు నడుస్తున్న రైలును ఎక్కుతుండగా కూడా అనేక మంది ప్రయాణికులు ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఇదేకాకుండా నడుస్తున్న ఎంఎంటీఎస్ ఫుట్ బోర్డ్ ప్రయాణంలో అదుపు తప్పి అనేక మంది ప్రమాదవశాత్తు పడిపోయి ప్రయాణికులు మరణిస్తున్నారు. దీనికి తోడు ప్రజల ఆర్థిక ఇబ్బందులు, ప్రేమ వ్యవహారాలు, అనేక కుటుంబ సమస్యలు తదితర వాటితో మరికొందరు రైలు కింద పడి ఆత్మహత్యలకు పాల్పడడం గమనార్హం.

ప్రమాదాలు ....

2016 సంవత్సరంలో మొత్తం 205 కేసులు నమోదు కాగా.. 2017 సంవత్సరంలో 162 కేసులు నమోదు అయినవి. అందులో సహజ మరణం-42, సూసైడ్-18, పట్టాలు దాటుతుండగా, పట్టాల పక్కన నడుచుకుంటు వెళుతుండగా, రైల్లోంచి ప్రమాదవ శాత్తు జారిపడడం-97 కేసులు. మిస్సింగ్‌లు-5 , అదే విధంగా 51 కేసులు రైల్లో బంగారు ఆభరణాల దొంగతనాలు నమోదు కాగా, 36 బదిలీ అయ్యాయి. గత సవత్సరం కంటే ఈ సంవత్సరం రైల్వే కేసుల సంఖ్య తక్కువగా నమోదైనవని చెప్పవచ్చు.

'బీసీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలి'



బీసీ సమస్యలను బీసీ కార్పొరేషన్ హైదరాబాద్ జిల్లా ఈడీ మంజులకు వివరిస్తున్న వినోద్‌యాదవ్, దశరథలక్ష్మితదితరులు

కాచిగూడ,జనవరి 5: పెండింగ్‌లో ఉన్న బీసీ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్ యాదవ్ కోరారు. ఓబీసీ మోర్చా ప్రతినిధులు వినోద్‌యాదవ్ ఆధ్వర్యంలో బీసీ కార్యాలయాన్ని సందర్శించి, అనంతరం బీసీ కార్పొరేషన్ హైదరాబాద్ జిల్లా ఈడీ మంజులను శుక్రవారం ఓబీసీ మోర్చా ప్రతినిధులు కలిసి బీసీ కార్యాలయ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వినోద్‌యాదవ్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతో బీసీ కార్యాలయంలో సరియైన వసతులు లేక అస్తవ్యస్తంగా ఉందన్నారు. అర్హులైన నిరుద్యోగులకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా నగర ప్రధాన కార్యదర్శి దశరథలక్ష్మి, అనిల్ చారి, సంపత్, వెంకటేష్‌గౌడ్, లక్ష్మణ్‌రావు, సురేష్ యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కమిషన్ ఏర్పాటుపై నాయకుల హర్షం



అంబర్‌పేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మమ్మద్ నసీర్

గోల్నాక, జనవరి 5: మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యమిస్తున్నారని టీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మమ్మద్ నసీర్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..తెలంగాణ మైనార్టీ కమిషన్ ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమన్నారు.మైనార్టీ కమిషన్ చైర్మన్ మహ్మద్ కమరుద్దీన్ నేతృత్వంలో మైనార్టీల సామాజిక, ఆర్థిక పరిస్థితులకు భరోసా లభించనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గండికోట సత్యనారాయణతో పాటు టీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం నాయకులు పాల్గొన్నారు.

'అన్ని వర్గాల అభివృద్ధికి సర్కార్ పెద్దపీట'



గౌడ ఐక్య సాధన సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్

బషీర్‌బాగ్, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని టీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గౌడ ఐక్య సాధన సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పలు గౌడ సంఘాల నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే అన్ని వర్గాలు అభివృద్ధికి నోచుకున్నాయని అన్నారు. గౌడ వృత్తిదారులు మృతి చెందితే తెలంగాణ సర్కారు 5లక్షలు పెంచిందని గుర్తు చేశారు. గౌడ ఐక్య సాధన సమన్వయ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ గౌడ వృత్తి దారుల అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ దేశిని చినమల్లయ్య జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. అదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలగోని బాలరాజు గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్, అయిలి వెంకన్న గౌడ్, బబ్బూరి బిక్షపతి, ఈడిగ శేశగిరి రావు, బింగి ఇందిర గౌడ్, గుంద్రాతి శారద గౌడ్, సూర్య దినపత్రిక మాజీ ఎడిటర్ సత్యమూర్తి, ఉపేందర్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



చిమ్మపూడి శ్రీరామమూర్తి రచించిన నవ్వే బంగారం-తెలుగు సాహిత్యంలో హాస్యం అంశంపై సంకలనం చేసిన పుస్తకాన్ని జయజయశంకర్ టీవీ సీఈఓ డా.వోలేటి పార్వతీశం ఆవిష్కరించారు. కిన్నెర సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.-త్యాగరాయగానసభ

తుమ్మ,వేప చెట్లను మినహాయించాలి:జాజుల



మంత్రి జోగురామన్నకు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

బషీర్‌బాగ్, జనవరి 5: వేప, తుమ్మ చెట్లను కొట్టడానికి ఫారెస్ట్ అధికారులు అనుమతి ఇవ్వాలని తెలంగాణ విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు నేరెళ్ల గురుచరణ్, మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కుందారపు గణేషాచారి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో వేప, తుమ్మ చెట్లను నరకరాదని ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం 31ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంత్రి జోగు రామన్నను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం వేప, తుమ్మ చెట్లను మినహాయించిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీఓ 31ని ఉపసంహరించుకోవాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు కులకచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి'



మున్నూరుకాపు సంఘంలో విద్యార్థులు ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కాచిగూడ,జనవరి 5: విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఇతర రంగాలపై దృష్టి సారించినప్పుడే గుర్తింపు వస్తుందని పోలీస్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీమాధవి అన్నారు. అల్మా కిడ్స్ ఇంటర్‌నేషనల్ ప్రీ-స్కూల్ ఆధ్వర్యంలో క్విజ్, జనరల్ నాలెడ్జ్, హ్యాండ్ రైటింగ్ తదితర పోటీలను కాచిగూడ మున్నూరుకాపు సంఘంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల స్పోర్ట్స్, కార్టున్‌డే వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బంగారు, రజత పతకాలను ప్రదానం చేశారు.ఈ పోటీలలో తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 30 స్కూళ్లలోని 12 వందల మంది విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను నిరుపించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగియున్న నైపుణ్యతనే ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అల్మా కిడ్స్ ప్రీ-స్కూల్ చైర్మన్ మనిష్‌కుమార్, వైస్ చైర్మన్ జితేందర్ మిత్తల్, న్యాయవాది సంతోష్‌శుక్లా, డాక్టర్లు ఎస్.ఎన్ సుబ్బారావు, సుచిరా శుక్లా, రెబ్బా రామారావు, అశీమశర్మ తదితరులు పాల్గొన్నారు.



దేశభక్తి గీతాలను ఆలపిస్తున్న దృశ్యం

గోషామహల్

మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం

అబిడ్స్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలోని శివలాల్‌నగర్‌లో నూతనంగా నిర్మించతలపెట్టిన మంచినీటి పైపులైన్ పనులను ఆయన మంగళ్‌హాట్ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్‌తో కలిసి ప్రారంభించారు. బస్తీల వారిగా సమస్యలను తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ మాట్లాడుతూ డివిజన్‌లో ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆనంద్‌సింగ్, హెచ్. కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, బీజేపీ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనుల పర్యవేక్షణ

బేగంబజార్ నాలాలో పూడిక తీత పనులు చేపట్టేందుకు అధికారులు నాలాపై కప్పు కూల్చివేతలు చేపట్టి పూడికతీత చేపట్టేందుకు తగినచర్యలు తీసుకుంటున్నారు. బేగంబజార్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రాంతాన్ని సందర్శించి పూడిక తీత పనులను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



శివలాల్‌నగర్‌లో పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్

'నూతన నియామకాలు చేపట్టాలి'



గండూరి వెంకటేశ్వర్లు

సుల్తాన్‌బజార్, జనవరి 5: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పని చేస్తున్న ఉద్యోగులపై ఉన్న పనిభారాన్ని తగ్గించేందుకు గాను నూతన నియామకాలు చేపట్టాలని టీజీఓ నగరశాఖ అధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పనికి తగ్గట్లుగా సిబ్బంది లేకపోవడంతో పని చేస్తున్న వారిపై అధిక భారం పడుతుందన్నారు. దీనికి నివారించేందుకు గాను ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న క్యాడర్‌స్ట్రెంత్ జీఓను విడుదల చేయాలన్నారు. అంతేకాకుండా 11వ పీఆర్సీని అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు లోకి తెచ్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏపీలో పని చేస్తున్న తెలంగాణ ఉద్యోగులను వెంటనే తెలంగాణకు తీసుకురావాలని కోరారు.

'అయ్యప్పమాలతో మానసిక ప్రశాంత'



అయ్యప్ప పూజలో పాల్గొన్న మాజీ మంత్రి రామస్వామి

సుల్తాన్‌బజార్, జనవరి 5 : అయ్యప్పమాలతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని మాజీ మంత్రి రామస్వామి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇసామియాబజార్‌కు చెందిన గాలి గణేష్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పపడిపూజలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మమతా సంతోష్‌గుప్తా, టీఆర్‌ఎస్ నాయకులు శాంతిదేవీ, ప్రేమ్ అగర్వాల్, శ్రీను, రమేష్, సాయిబాబా, రాములు, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి : టీఎంయూ



ధర్నాలో నినాదాలు చేస్తున్న టీఎంయూ నేతలు

సుల్తాన్‌బజార్, జనవరి 5 : రాజ్యసభలో రవాణా వ్యవస్థకు, డ్రైవర్లకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎంజీబీఎస్‌లో భోజనవిరామ సమయంలో టీఎంయూ ఎంజీబీఎస్ అధ్యక్షుడు పీవై రెడ్డి, కార్యదర్శి టీఎస్ చారిల ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలను ధరించి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర టీఎంయూ కార్యదర్శి వీసీఎస్ రెడ్డిచ జోనల్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి యాదయ్య,రంగారెడ్డి జిల్లా రీజనల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్‌ఏ రాజు, కార్యదర్శి ఎల్‌బీ రెడ్డి తదితరులు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన మోటార్ ట్రాన్స్‌పోర్టు యాక్ట్ బిల్లుతో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందన్నారు. పని చేస్తున్న సిబ్బందికి కూడా ఉద్యోగభద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి పిలుపుమేరకు రంగారెడ్డి రీజియన్ పరిధిలోని అన్ని బస్ డిపోలలో భోజన విరామ సమయంలో ధర్నాలు నిర్వహించడం జరిగిందన్నారు.

ఆణిముత్యాలు.. అలనాటి మధుర గీతాలు

రవీంద్రభారతి : ఆణిముత్యాల్లాంటి అలనాటి పాటలను ఆలపించిన గాయనీ గాయకులు ప్రేక్షకులకు మధురానుభూతిని పంచారు. రవీంద్రభారతిలో 'రాజువయ్యా.. మహారాజువయ్యా' శీర్షికన నిర్వహించిన పాటల విభావరిలో గాయకులు వై.ఎస్. రామకృష్ణ, గాయని రేణుకల స్వరసారథ్యంలో పలువురు వర్ధమాన గాయనీ గాయకులు మధురమైన సినీ పాటలను ఆలపించి శ్రోతల్ని పులకింపజేశారు. ఈ సందర్భంగా వంశీ రామరాజు, లయన్ విజయ్‌కుమార్, వై.రాజేంద్రప్రసాద్ తదితరులు అతిథులుగా పాల్గొని అభినందనలు తెలియజేశారు.

'విలువలతో కూడిన విద్యనందించాలి'

రవీంద్రభారతి : పాఠ్యాంశాలతో పాటు విలువలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాజస్థాన్ మాజీ పార్లమెంట్ సభ్యుడు రామ్ స్వరూప్ కోలి అన్నారు. రవీంద్రభారతిలో శుక్రవారం గంగోత్రి పబ్లిక్ స్కూల్ మూడోవార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నారులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. రిటైర్డ్ అడిషనల్‌డీసీపీ.ట్రాఫిక్ సుంకరి సత్యనారాయణ, పాఠశాల చైర్మన్ సర్వేశ్వరరెడ్డి,ప్రిన్సిపాల్ పద్మావతి పిల్లల తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైవిధ్యభరితమైన సాంస్కృతిక అంశాలను ప్రదర్శించిన విద్యార్థులు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. సంప్రదాయ,పాశ్చాత్య,శాస్త్రయ నృత్యాలు అలరించాయి. బేటీ బచావో అనే సందేశాన్ని పంచిన సాంస్కృతిక ఆంశం ప్రేక్షకులను సామాజిక సందేశాన్ని అందించింది.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం ముట్టడి



ముట్టడికి తరలిన విద్యార్థి సంఘాల నాయకులు

బేగంబజార్,జనవరి 5: బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ చేపడతామని హామీనిచ్చి 1500 రోజులైనా వర్గీకరణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని ఓయూ విద్యార్థి సంఘాలు దుయ్యబట్టాయి. శుక్రవారం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలంటూ ఎంఎస్‌ఎఫ్, ఏఐఎస్‌ఎఫ్, టీవీవి,టీఎస్‌యూ,డిఎస్‌యూ,డిబీఎస్‌ఏ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తూ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించాయి. దీంతో పోలీసులు పలు విద్యార్థి సంఘాల నాయకులు అరెస్టు చేసి బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎంఎస్‌ఎఫ్ ఓయూ ఇన్‌చార్జి పల్లెర్ల సుధాకర్,ఓయూ అధ్యక్షుడు కొమ్ము శేఖర్, ఏఐఎస్‌ఎఫ్ ఓయూ కార్యదర్శి కె శ్రీనివాస్,ప్రేమ్, టీవీవి భరత్ ,టీఎస్‌యూ కృష్ణ మాదిగ,డీఎస్‌యూ రంజిత్,డిబీఎస్‌ఏ మద్దిలేటితో పలు విద్యార్థి నాయకులు సంగమేశ్వర్,సోమశేఖర్,ఈరెంటి విజయ్, సురేశ్,గణేశ్, వంశీ, శేఖర్, నవీన్, విష్ణు,ప్రశాంత్,పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి'



ప్రతాప్‌ను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ విన్సెంట్ అరోకియాదాస్

బేగంబజార్, జనవరి 5 : రాష్ట్రంలో మైనార్టీలను అభివృద్ధి దిశగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ కంకణబద్ధులై ఉన్నారని తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ వైస్ చైర్మన్ రాజారపు ప్రతాప్ పేర్కొన్నారు. శుక్రవారం కింగ్‌కోఠిలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల జూబ్లీహాల్‌లో ఇటీవల నూతనంగా కమిషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన రాజారపు ప్రతాప్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విన్సెంట్ అరోకియాదాస్, కరస్పాడెంట్ తుమ్మ సాల్మన్, డైరెక్టర్ విశ్వేశ్వరరావు ప్రతాప్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ప్రతాప్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చేందుకు కమిషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

డైరీ ఆవిష్కరణ



ప్రభుత్వ పింఛనర్ల జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 సంవత్సర డైరీని శుక్రవారం తెలంగాణ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ కేఎస్ ఆర్ మూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సీఈఓ పద్మ, జేఏసీ చైర్మన్ లక్ష్మయ్య, పూర్ణచందర్‌రావు, నారాయణ, సుభాకర్‌రావు, సూర్యనారాయణ, మానయ్య, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

–సుల్తాన్‌బజార్

'వైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవం'

వద్దిరాజు నాగహరిణి శిష్య బృందం ఆలపించిన త్యాగరాజ కీర్తనలు శ్రోతల్ని తన్మయుల్ని గావించాయి. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శుక్రవారం రాత్రి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జ్ఞానద సంగీత అకాడమీ ఆధ్వర్యలో '171వ త్యాగరాజ ఆరాధనోత్సవం' నిర్వహించారు. వద్దిరాజు నాగహరిణితో పాటు వద్దిరాజు నాగసాయిని, వద్దిరాజు నాగేందర్ రావు ప్రధాన గాయకులుగా రాగయుక్తంగా ఆపలించిన కీర్తనలు శ్రోతల్ని ఆకట్టుకున్నాయి. వయోలిన్‌పై ధనుంజయ్, మృదంగంపై వీరస్వామి,మోర్‌సింగ్‌తో అరవింద్ వాద్యసహకారం అందించారు. డా.వద్దిరాజు దీపిక భాస్కర్ రావు వ్యాఖ్యానం అందించారు. ఈ సందర్భంగా పీవీ.మనోహర్‌రావు, కవి,గేయరచయిత డా. అందెశ్రీ, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, దైవజ్ఞశర్మలు అతిథులుగా పాల్గొని అభినందనలు తెలియజేశారు. –రవీంద్రభారతి



నాంపల్లి

ntnews.com nthyd.com

ఫుట్‌పాత్‌లను పునరుద్ధరించాలి..

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, జనవరి 5 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11కేవీ మురాద్‌నగర్ ఫీడర్ మురాద్‌నగర్, చోట మసీదు, సయ్యద్‌అలీగూడ, ఆలపాటినగర్, కెల్విన్ హోటల్, చిల్లా పీటీ, పోస్టాఫీస్, 11కేవీ మిలటరీ దవాఖాన ఫీడర్, ఇంది రానగర్, ఫ్లోర్‌మిల్, 11కేవీ క్రిసెంట్ దవాఖాన ఫీడర్ హుమాయున్‌న గర్, జారామసీద్, క్యాజిల్ హిల్స్, క్రిసెంట్ దవాఖాన, ఎన్ఆర్ఐ కాలనీ, కేజీఎన్ హోటల్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహి దీపట్నం సీబీడీ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మామూళ్ల కోసం బెదిరిస్తున్న రౌడీ అరెస్టు

మెహిదీపట్నం, జనవరి 5 : మామూళ్లు ఇవ్వాలంటూ బెదిరిస్తున్న ఓ రౌడీని హుమాయున్‌నగర్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఎన్ఎల్ఎన్ రాజు కథనం ప్రకా రం.. లంగ ర్‌హౌస్ పెన్షన్‌పురా బాగ్దాద్‌కాలనీకి చెందిన సయ్యద్ ఖలీల్ (32) అద్దె ఇండ్లు ఇప్పిస్తూ కమిషన్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ఇతడు పలు కేసు లలో లంగర్‌హౌస్, హుమాయున్‌నగర్ పోలీస్‌స్టేషన్ల నుంచి జైలుకు వెళ్లి వచ్చాడు. ఈనెల 1న టోలిచౌకి రుమాన్ హోటల్ వద్ద అమీర్‌అలీ అనే వ్యక్తిని తనకు మామూళ్లు ఇవ్వాలంటూ బెదిరించాడు. దీనిపై అమీర్‌అలీ హుమాయున్‌నగర్ పోలీసులకు ఫిర్యా దు చేయడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

డస్ట్‌బిన్ల రహిత డివిజన్‌గా మార్చాలి..



జీహెచ్ఎంసీ సర్కిల్ 12 ఏఎంఓహెచ్ ఏజాజ్‌ఖాసీంతో మాట్లాడుతున్న కార్పొరేటర్ మాజీద్‌హుస్సేన్

మెహిదీపట్నం, జనవరి 5 : పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించడానికి అధికారులు చేస్తున్న కృషి బాగుందని, మెహిదీపట్నం డివిజన్‌ను డస్ట్‌బి న్‌ల రహిత డివిజన్‌గా మార్చడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మాజీద్‌హుస్సేన్ అన్నారు. శుక్రవారం మెహిదీపట్నం డివి జన్‌లో జీహెచ్ఎంసీ సర్కిల్ 12 ఏఎంఓహెచ్ ఏజాజ్‌ఖాసీంతో కలిసి ఆయన అంబాగార్డెన్, ఎస్‌బీఐ కాలనీ, కాంతినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రస్తుతం డివిజన్ మొత్తంలో కేవలం రెండు చోట్లలో డస్ట్ బిన్లు ఉన్నాయని, వాటిని కూడా తీసి వేసి డస్ట్‌బిన్ల రహిత డివిజన్‌గా మార్చడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

బస్తీలలో ఎమ్మెల్యే పర్యటన



హిల్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జాఫర్‌మొరాజ్ హుస్సేన్, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్ తదితరులు

మెహిదీపట్నం, జనవరి 5 : ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరి ష్కరించడానికి అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జాఫర్‌మొరాజ్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఆయన కార్పొ రేటర్ మాజీద్ హుస్సేన్‌తో కలిసి మెహిదీపట్నం హిల్ కాలనీలో పర్య టించారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్యలను ఆయన విన్నవిం చారు. నీటి, డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని, రోడ్ల, గుంతల కారణంగా తరచు ప్రమాదాలకు గురవుతున్నామని ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే డీఈ సనాఉద్దీన్, ఏఈ రవితకు సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏఎంఓహెచ్ ఎంజాజ్ ఖాసీంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు పాల్గొ న్నారు.

నాడు పాతకార్లతో నిండి.. నేడు వినియోగంలోకి రాక నిరుపయోగం



పార్కురోడ్డులో పాతకార్లతో నిండిఉన్న ఫుట్‌పాత్‌లు (నాడు)



ట్రాఫిక్ పోలీసులు కార్లు తొలగించాక ఖాళీగా ఉన్న ఫుట్‌పాత్‌లు (నేడు)

అహ్మద్‌నగర్, జనవరి 5 : మాసబ్‌ట్యాంక్ చాచానెహ్రూ పార్కు రోడ్డులో ఉన్న పాతకార్లు, తోపుడు బండ్లు తొలగించి ట్రాఫిక్ పోలీసులు పలువురి అభినందనలు అందుకున్నా జీహె చ్ఎంసీ అధికారులు మాత్రం సదరు ఫుట్‌పాత్‌లను పునరుద్ధ రించి మన్ననలు పొందలేకపోతున్నారు. 'పార్కుచుట్టూ పాత కార్లు' శీర్షికన ఇటీవల 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచు రించిన కథనానికి స్పందించిన ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు గోషామహల్ వెస్ట్ సెంట్రల్ జోన్ ఏసీపీ సంజీవ్ కుమార్ ఆధ్వ ర్యంలో చాచానెహ్రూ పార్కు రోడ్డులో ఉన్న పాతకార్లు , తోపుడు బండ్లు తొలగించారు. నాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయ మైన సంక్షేమ భవన్‌కు వచ్చే ఈ రహదారులు కొంచెం విశా లంగా మారి ట్రాఫిక్ సమస్యలు కూడా తొలగిపోయాయి.

దుర్వాసనతో నిండిపోతున్నాయి..



పార్కు రోడ్డులో పోలీసులు ఎంతో శ్రమించి పాతకార్లు, తోపుడు బండ్లు తొలగించినా అధికారులు వాటిని పట్టిం చుకోవడం లేదు. ఫలితంగా ఈ ఫుట్‌పా త్‌లు దుర్వాసన వెదజల్లుతూ కాలుమో పలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఫుట్ పాత్‌లు మళ్లీ కార్లు, తోపుడుబండ్లతో నిండి యథాస్థానా నికి చేరుకుంటాయి.

-అతెర్ అహ్మద్, స్థానికుడు

అయితే ఈ రోడ్డుకు చెందిన ఫుట్‌పాత్‌లపై ఉన్న తోపుడు బండ్లను కూడా ట్రాఫిక్ పోలీసులు నాడే తొలగించినా నేటి వరకు వాటిని పట్టించుకున్న వారు లేరు. దీంతో సదరు ఫుట్‌పాత్‌లు మూత్రవిస ర్జనకు అడ్డాలుగా మారిపోతున్నాయి. ప్రతినిత్యం ప్రముఖుల రాకపోకలు సాగే ఈ రోడ్డులో ఫుట్‌పా త్‌లు పునరుద్ధరణకు నోచుకోక దుర్గంధం వెదజ ల్లుతూ నిరుపయోగంగా మారిపోతున్నాయి. ఇప్ప టికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి చాచా నెహ్రూపార్కు రోడ్డులో ఫుట్‌పాత్‌లను పునరుద్ధ రించి వినియోగంలోకి తేవాలని పలువురు కోరు తున్నారు.

ఏసీపీకి సన్మానం



మెహిదీపట్నం ఏసీపీ కార్యాలయంలో ఇటీవల ఏసీపీగా ఇక్కడికి బదిలీపై వచ్చిన ఏసీపీ అశోక చక్రవర్తిని గుడిమల్కాపూర్‌కు చెందిన యువజన నాయకులు సన్మానిం చారు. కరణ్‌కుమార్ ముదిరాజ్, వేణుకుమార్‌గౌడ్, విజయరాజ్ ఉన్నారు.

-మెహిదీపట్నం

స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన ప్రచారం



నానల్‌నగర్ చౌరస్తాలో గోడపై జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో శుక్ర వారం స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎంఓహెచ్ ఎజా జ్‌ఖాసీం, శానిటరి సూపర్‌వైజర్ కిరణ్ ఉన్నారు. -మెహిదీపట్నం

ముగిసిన సృజన జాతీయ నృత్యోత్సవాలు

తెలుగుయూనివర్సిటీ, జన వరి 5: సృజన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగిన సృజన జాతీయ నృత్యోత్స వాలు శుక్రవారంతో ముగి సాయి. నాంపల్లిలో గల పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యా లయంలో జరిగిన నృత్యోత్స వంలో భాగంగా ప్రముఖ నృత్య గురువులు పీడీ మీనన్ మోహిని ఆట్టం అంశం, సుడీ ప్ గోస్ట్ మణిపురి నృత్యానికి తమదైన శైలిలో నర్తించి ఆహు తులను అలరించి ప్రశంసలం దుకున్నారు. సంస్థ చైర్‌పర్సన్ అంజనాచౌదరి ఈ సంద ర్భంగా కళాకారులను సత్క రించారు.



నృత్యాంశాలను ప్రదర్శిస్తున్న కళాకారులు

ప్రభుత్వ దవాఖానల ఫోన్ నెంబర్లు

ఉస్మానియా జనరల్ దవాఖాన	040-24600146
ఈఎన్టీ దవాఖాన కోఠి	040- 24742321
కింగ్‌కోఠి జిల్లా దవాఖాన	040- 24753474
సరోజినీదేవి కంటి దవాఖాన మెహిదీపట్నం	23317274
ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన రెడ్‌హిల్స్	23397000
సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన	24653422
నీలోఫర్ చిన్న పిల్లల దవాఖాన రెడ్‌హిల్స్	23307379

గ్యాస్ ఏజెన్సీల సమాచారం

విమల ఎంటర్‌ప్రైజెస్ (హెచ్‌పీసీ) బర్కత్‌పురా	9866525939
సిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్(ఐఓసీ) పుత్లీబౌలి	9966511116
శివసాయికృష్ణ(హెచ్‌పీసీ) బేగంబజార్	9346957110
రామతులసీ ఏజెన్సీస్(హెచ్‌పీసీ) పీపీఓ ఎదురుగా	9989099210
ముకుందా ఎంటర్‌ప్రైజెస్(ఐఓసీ) బర్కత్‌పురా	9394762264
ఎస్‌కే ఎంటర్‌ప్రైజెస్(హెచ్‌పీసీ) రాఘవర్ధన్ టవర్స్	9908299735
హైద్రాబాద్ గ్యాస్ కంపెనీ(హెచ్‌పీసీ) ఎల్‌బీస్టేడియం	9866463166
శ్రీసాయి ఎంటర్‌ప్రైజెస్(బీపీసీ) పుత్లీబౌలి	9247823198

చార్మినార్
ntnews.com nthyd.com

గౌలిపురా మార్కెట్‌లో
తొలిగిన ట్రాన్స్‌ఫార్మర్ ఇబ్బందులు



గౌలిపురా మార్కెట్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు భూమి పూజ చేసిన నాయకులు

చాంద్రాయణగుట్ట, జనవరి 5(నమస్తే తెలంగాణ): గౌలిపురా మార్కెట్ ప్రాంతంలో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను రోడ్డుపై నుంచి తొలగించారు. తొలగించిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ చేశారు. గతంలో ఉన్న చోటు నుంచి కాకుండా రోడ్డు పక్కన ఏర్పాటు చేసేలా మున్సిపల్ శాఖ ఖాళీ స్థలాన్ని చూపించడం జరిగింది. అంతేకాకుండా విద్యుత్ శాఖ అధికారులకు సహకరిస్తూ రూ.3లక్షలను ట్రాన్స్‌ఫార్మర్, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ప్రహారీ,కేబుల్‌వైర్ల కోసం మున్సిపల్ శాఖ అధికారులు నిధులను మంజూరు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రద్దీగా ఉండే రోడ్డు స్థలంలోనే ఇన్నాళ్లు ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో రాకపోకలు సాగించే వాహనదారులతో పాటు స్థానికులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఇటీవలే సమస్య జఠిలంగా మారడంతో మొదట విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆ తరువాత మున్సిపల్ జోనల్ కమిషనర్‌ను కలవడం జరిగిందన్నారు. సమస్యను అర్థం చేసుకున్న మున్సిపల్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉన్న చోటు నుంచి తొలగించి రోడ్డు పక్కన ఏర్పాటు చేయడంతో పాటు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడానికి వీలుగా రూ.3లక్షలను మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే పనులు పూర్తి అయ్యేలా కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, రూప్‌రాజ్, పాశం సురేందర్, కైలాశ్‌లతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి



సీసీ రోడ్లను నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్

మెహిదీపట్నం, జనవరి 5: ప్రజలకు అంతర్గత రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ అన్నారు. శుక్రవారం హకీంపేట కుంటలో సీసీ రోడ్లను నిర్మాణ పనులను నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పర్యవేక్షించారు.



పాతబస్తీలోని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.శివకుమార్, ప్రభుత్వ సలహాదారుడు వివేక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాతబస్తీలో ఎంతో మంది క్రికెట్ క్రీడాకారులు ఉన్నారని వారి కోసం మెరుగైన మైదానాలను అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులకు చేయూతను అందించాలని కోరడం జరిగిందన్నారు.
– చాంద్రాయణగుట్ట, జనవరి 5(నమస్తే తెలంగాణ)

'ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి'



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జీహెచ్‌ఎంఈయూ అధ్యక్షుడు గోపాల్, నాయకులు

చార్మినార్, జనవరి 5: జీహెచ్‌ఎంసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు త్వరలోనే హెల్త్ కార్డులు అందనున్నాయని జీహెచ్‌ఎంఈయూ అధ్యక్షుడు ఊదరి గోపాల్ తెలిపారు. శుక్రవారం సర్దార్ మహల్‌లోని దక్షిణ మండల జీహెచ్‌ఎంఈయూ కార్యాలయంలో యూనియన్ 2018క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలతోపాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే ప్రభుత్వం పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై నిరంతరం ప్రభుత్వంతోపాటు జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బాల నర్సింగ్‌రావు, సెంట్రల్‌జోన్ జీహెచ్‌ఎంసీఈయూ అధ్యక్షుడు ఓ.శంకర్, దక్షిణ మండల జీహెచ్‌ఎంఈయూ అధ్యక్షుడు కరిమెల కృష్ణ, బండారి నర్సింగ్‌రావు, ఎం.కృష్ణ, ఎం.మహేందర్, సీహెచ్.కృష్ణ, శ్రీరాములు,రాజు, సునీల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'శ్మశానవాటిక అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి'

చాంద్రాయణగుట్ట, జనవరి 5(నమస్తే తెలంగాణ): లలితాబాగ్ హిందూ శ్మశానవాటిక అభివృద్ధి కోసం మంజూరైన నిధులను సక్రమంగా అభివృద్ధి పనులకు ఉపయోగించడం లేదని ప్రజా సంఘాల నాయకుడు శేఖర్‌యాదవ్ ఆరోపించారు. శుక్రవారం శ్మశానవాటిక చుట్టూ పక్కల బస్తీల ప్రజలతో కలిసి ఆయన దక్షిణ మండలం మున్సిపల్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శ్మశానవాటిక అభివృద్ధి పనుల్లో జరుగుతున్న భాగోతంపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతక్రియలకు వచ్చే ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా అభివృద్ధి చేయడానికి మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో ఈ మధ్య కాలంలో రూ. 61 లక్షలను మంజూరు చేయడం జరిగిందన్నారు. శ్మశానవాటికను సందర్శిస్తే పనులు శూన్యమేనని బయటపడిందన్నారు. ఇదే విషయంపై అధికారులతో చర్చించడం జరిగిందని, త్వరలోనే అధికారులు శ్మశానవాటికలో జరుగుతున్న పనులను పరిశీలించడానికి విచ్చేస్తామన్నారని ఆయన పేర్కొన్నారు. శ్మశానవాటిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేసేలా స్థానిక ప్రజలు ముందుకు వస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన
పోలీస్ అధికారుల ఫోన్ నంబర్లు

ప్రాంతం..	హోదా..	అధికారి పేరు	ఫోన్ నంబర్
దక్షిణమండలం..			
	డీసీపీ	వి.సత్యనారాయణ	9490616476
	అదనపు డీసీపీ	మోహినుద్దీన్	9490616480
చార్మినార్ డివిజన్..			
	ఏసీపీ	అంజయ్య	9490616477
	ఇన్‌స్పెక్టర్	చంద్రశేఖర్‌రెడ్డి	9490616481
హుస్సేనిఅలం..			
	ఇన్‌స్పెక్టర్	శ్యాంసుందర్	9490616488
కామాటిపుర..			
	ఇన్‌స్పెక్టర్	సుదర్శన్	9490616706
బహదుర్‌పుర..			
	ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్	గురునాయుడు	9490616478
కాలపత్తర్..			
	ఇన్‌స్పెక్టర్	రుద్రభాస్కర్	9490616491
మీర్‌చౌక్ డివిజన్..			
	ఏసీపీ	ఆనంద్	94906165151
మీర్‌చౌక్..			
	ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్	నారాయణరెడ్డి	9490616518
మొఘల్‌పుర..			
	ఇన్‌స్పెక్టర్	దేవేందర్	9490616524
డబీర్‌పుర..			
	ఇన్‌స్పెక్టర్	వెకన్ననాయక్	9490616525
రెయిన్‌బజార్..			
	ఇన్‌స్పెక్టర్	జావెద్	9490616268



పాతనగర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఆకుల శ్రీరాములు, తిరుపతి శివకుమార్‌లతో పాటు పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.
– చాంద్రాయణగుట్ట, జనవరి 5(నమస్తే తెలంగాణ)

విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు

అబిడ్స్, నమస్తే తెలంగాణ: గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ బేగంబజార్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఈ క్రింది ఫోన్ నంబర్లకు ఫోన్ చేయాలి.

కోఠి డీహెచ్‌ఎంఎస్, కుత్బిగూడ, బడిచౌడీ, కాచిగూడ క్రాస్ రోడ్స్, ఈడె న్‌బాగ్, తిలక్ రోడ్, బొగ్గులకుంట, నయాబజార్ తదితర ప్రాంతాలు సుల్తాన్‌బజార్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ నెంబర్ 94906 19830 నెంబర్‌లో ఫిర్యాదు చేయాలి. అదే విధంగా ఏడీఈ 94408 12948, ఏఈ 94408 12966, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్ నంబర్లలో ఫిర్యాదు చేయాలి.

ఉస్మాన్‌గంజ్, ముక్తియార్‌గంజ్, అఫ్జల్‌గంజ్, మహబూబ్ గంజ్, రిసా లా అబ్దుల్లా, జాంబాగ్, పూల మార్కెట్, ట్రూప్‌బజార్ తదితర ప్రాంతా లు ట్రూప్‌బజార్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్‌కు వస్తాయి. ఆయా ప్రాంతాలలో విద్యు త్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ నెంబర్ 94906 1983 2, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 12967, సీబీడీ ఏడీఈ 94408 12948 నంబర్‌లకు ఫిర్యాదు చేయాలి.

నింబోలి అడ్డ, తక్కి జాలి, చాదర్‌ఘాట్, ఇసామియా బజార్, ఉస్మాన్‌షాహి, అఫ్జల్‌గంజ్, బసేరా హోటల్ తదితర ప్రాంతాల్లో పుత్లిబౌలీ ఫ్యూ జ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19834, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 14321, సీబీడీ ఏడీఈ 94408 12948 నంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

అఫ్జల్‌గంజ్ బస్‌స్టాప్, అఫ్జల్‌గంజ్ అపోజిట్ దర్గా, గోల్ మసీద్, సీనా హోటల్, చగన్‌లాల్ స్వీట్ హౌజ్, బేగంబజార్, లక్ష్మి మాత ఆలయం, కోల్సావాడీ, నర్సరీ, ఉస్మానియా ఎస్‌ఎస్ డెంటల్ కళాశాల తదితర ప్రాం తాలు పీల్‌ఖానా ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19836, ఏడీఈ 94408 12930, ఏఈ 94408 12968, సీబీడీ ఏడీఈ 9440 8 12948 నంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

జుమ్మెరాత్‌బజార్, ఊంట్‌వాడీ, కోఫియా నాకా, బేదర్‌వాడీ, దాల్‌మం డీ, బేగంబజార్, ఛత్రి, చాక్నావాడీ, పాన్‌మండీ తదితర ప్రాంతాలు చుడీబజార్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచి పోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19838, ఏడీఈ 94408 12930, ఏఈ 94408 12970, సీబీడీ ఏడీఈ 94408129 48 నంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.



మైనార్టీల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొయినుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన మైనార్టీ విద్యార్థులకు పదో తరగతి మోడల్ పేపర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు. **– మెహిదీపట్నం**

కార్వాన్

ntnews.com nthyd.com

కష్టపడి పనిచేసేవారికి పదవులు

జియాగూడ కార్పొరేటర్ మిత్రకృష్ణ



టీఆర్ఎస్ కార్యాలయంలో ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా శంకర్‌రావుకు నియామకపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ మిత్రకృష్ణ

జియాగూడ, జనవరి 5: జియాగూడ డివిజన్‌లో టీఆర్ఎస్ పార్టీని మరింత పటిష్ణపరచడంతో పాటు కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి వారికి పదవులను కూడా కేటాయిస్తున్నట్లు జియాగూడ కార్పొరేటర్ మిత్రకృష్ణ అన్నారు. శుక్రవారం జియాగూడలోని జీహెచ్ఎంసీ డెవలప్‌మెంట్ కార్యాలయంలో నూతనంగా టీఆర్ఎస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా పి.శంకర్‌రావును నియమించారు. అనంతరం శంకర్‌రావుకు నియమాకపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మిత్రకృష్ణ మాట్లాడుతూ పార్టీని పటిష్టపరచడంతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నూతనంగా నియమితులైన వారు కృషి చేయాలని ఆయన కోరారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాన్ని పటిష్ణపరచడంతో పాటు ఆయా ప్రాంతాల్లోని ప్రజా సమస్యలను కూడా పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముకుంద్‌రావు, టీఆర్ఎస్ నాయకులు రాజుసింగ్, శివ్‌లాల్ సింగ్, మనోజ్, సాయికన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు ఉన్నత స్థానాలను అధిరోహించాలి

జి.చంద్రశేఖర్, టప్పాచబుత్రా అడిషనల్ ఇన్‌స్పెక్టర్



కుల్సుంపురా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు డిక్షనరీలను అందజేస్తున్న టప్పాచబుత్రా అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జి.చంద్రశేఖర్

కార్వాన్, జనవరి 5: తల్లిదండ్రులు తమతమ ఆడ పిల్లలను కూడా ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని టప్పాచబుత్రా అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జి.చంద్రశేఖర్ అన్నారు. కార్వాన్‌లోని కుల్సుంపురా ప్రభుత్వ పాఠశాలలో గుడిమల్కాపూర్ డివిజన్ వార్డు కమిటీ సభ్యుడు జి.ప్రహ్లాద్ యాదవ్ అధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచావో.. బేటీ పడావో.. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జి.చంద్రశేఖర్ పాఠశాల విద్యార్థినులకు డిక్షనరీలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడ పిల్లలను కూడా మగపిల్లలతో సమానంగా పెంచి ఉన్నత చదువులు చదివించాలని, సమాజంలో ఉన్నత స్థానాలను వారు కూడా అందుకునేలా తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యుడు మల్లికార్జున్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

'కుర్మగూడను అధునాతనంగా తీర్చిదిద్దుతాం'

మాదన్నపేట: కుర్మగూడ డివిజన్‌ను మాడ్రన్ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని కుర్మగూడ డివిజన్ కార్పొరేటర్ సమీనాబేగం అన్నారు. కుర్మగూడ డివిజన్ పరిధిలోని కాలనీలో చేపట్టిన సీసీ రోడ్ల ప్యాచ్‌వర్క్ పనులను శక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్ల లెవల్స్ ఆధారంగా పనులు చేయాలని అన్నారు. పలు కాలనీ,బస్తీల్లో చేపట్టిన సీసీ రోడ్ల పనులను సకాలంలో పూర్తిచేసి వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. పనుల వేగాన్ని పెంచడంద్వారా సకాలంలో పనులు పూర్తవుతాయని, అందుకోసం ప్రణాళికాబద్ధంగా వాటి పనులు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వార్డు కమిటీ సభ్యులు కట్టా సుదర్శన్, లక్ష్మి, ఎంఐఎం నాయకులు కుసురు, సంధాని పాల్గొన్నారు.

న్యూగంగానగర్ డ్రైనేజీ.. పైప్‌లైన్ పనులు జరిగేనా..?

- డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభించాలంటున్న కాలనీ వాసులు
- పటించుకోని అధికారులు



కట్టమైసమ్మ దేవాలయం ప్రాంతంలో డ్రైనేజీ మురుగునీరు పైప్‌లైన్ కోసం తవ్వి వదిలేసిన గుంతలు



న్యూగంగానగర్‌లో రహదారిలో నిలిచిన మురుగునీరు (ఫైల్ ఫొటో)

జియాగూడ, జనవరి 5: జియాగూడ డివిజన్ పరిధిలోని న్యూగంగానగర్ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. రహదారిపై మ్యాన్‌హోళ్ల గుండా ఉబికివస్తున్న డ్రైనేజీ మురుగునీరు, చెత్త డంప్‌యార్డ్‌తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యూగంగానగర్ కాలనీకి చెందిన సుమారు 200 ఇండ్లకు సంబంధించిన డ్రైనేజీ మురుగునీరు పైప్‌లైన్‌ల గుండా వందఫీట్ల బైపాస్ రోడ్డు కట్టమైసమ్మ దేవాలయం వద్ద గల మూసీ పరివాహక ప్రాంతంలోని డ్రైనేజీ పైప్‌లైన్‌లో కలుస్తుంది. అయితే ఆరు నెలల క్రితం మూసీ పరివాహక ప్రాంతంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు డ్రైనేజీ పైప్‌లైన్ ఉన్న ప్రాంతాన్ని కనబడకుండా పెద్ద మొత్తంలో మట్టితో మూసివేయడంతో కాలనీలో మురుగునీరు రోడ్డుపై నిలిచిపోయింది. దీంతో రెండు, మూడు రోజుల వరకు తీవ్ర దుర్గంధం, దుర్వాసనలతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహిళలు, చిన్నారులు ఆయా రహదారుల గుండా నడువలేని పరిస్థితి నెలకొందని కాలనీ మహిళలు వాపోతున్నారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు స్థానికులు అనేక మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బస్తీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల క్రితం పడ్డ కష్టాలు మళ్ళీ వస్తే పరిస్థితి ఏంటని బస్తీవాసులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించేందుకు జలమండలి అధికారులు మూసీ పరివాహక ప్రాంతంలో ఆరునెలల క్రితం మట్టితో నిండిన పైప్‌లైన్‌లను గుర్తించారు. జేసీబీలతో తవ్వకాలు చేపట్టి అలగే వదిలేశారు. ఆరు నెలలు గడుస్తున్నా పని ఏమాత్రం ముందుకు సాగడం ఎందుకంటూ.. కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా పతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీ ప్రజలు మండిపడుతున్నారు. ప్రజలు రోగాల భారినా పడిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కట్టామైసమ్మ దేవాలయం మూసీ పరివాహక ప్రాంతంలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు త్వరగా ప్రారంభించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

త్వరలో పనులు పూర్తి చేస్తాం..

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం కట్టమైసమ్మ దేవాలయం మూసీ పరివాహక ప్రాంతంలో అంచనా తయారుచేశాం. త్వరలో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగిస్తాం. పని పెద్దది కావడంతో సమయం పట్టింది. సుమారు 25 అడుగుల లోతు మ్యాన్‌హోల్ నిర్మాణం పనులు చేపట్టాల్సివుంది. పైప్‌లైన్‌లను సిద్ధంగా ఉంచాం. న్యూగంగానగర్ కాలనీ ప్రజలు అందోళన చెందాల్సిన అవసరం లేదు. త్వరలోనే పనులు పూర్తి చేస్తాం.

– వాహెబ్, జలమండలి సెక్షన్ అధికారి

సమస్యను పరిష్కంచకపోతే అందోళన చేపడుతాం..

న్యూగంగానగర్ కాలనీలో మోకాలిలోతు వరకు డ్రైనేజీ మురుగునీరు నిలిచి ఉంటుంది. ఆరు నెలల క్రితం సమస్యను పరిష్కారించాలని ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ కలిసి వినతిపత్రం సమర్పించాం. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కదిలిన జలమండలి అధికారులు కట్టామైసమ్మ దేవాలయం మూసీ పరివాహక ప్రాంతంలో భారీ పైప్ లైన్ పనులను చేపట్టేందుకు జేసీబీలతో పెద్ద గుంతను తవ్వి వదిలేశారు. నెలలు గడుస్తున్నా జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి పనులు ప్రారంభించడం లేదు. సమస్యను పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున అందోళన చేపడుతాం. మొత్తం రెండు వందల ఇండ్లకు సంబంధించిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులు జరుగకపోతే కాలనీ మురుగునీటితో నిండి ఉంటుంది. కాలనీ సంబంధించిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులు త్వరగా ప్రారంభించాలి. ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

– స్వామియాదవ్, వార్డు సభ్యుడు.

గుడిసెవాసులకు అండగా ఉంటాం-జీవన్ సింగ్



గుడిమల్కాపూర్‌లో గుడిసెలు కోల్పోయిన వారికి వడ్డిస్తున్న టీఆర్ఎస్ కార్వాన్ ఇన్‌చార్జి టి.జీవన్‌సింగ్

కార్వాన్, జనవరి 5: గుడిమల్కాపూర్‌లో రోడ్డుపై ప్రయాణికులకు, స్థానికులకు ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా కింగ్ ప్యాలెస్ పక్కన ఉన్న గుడిసెల తొలగింపు గురువారం ఉదయం నుంచి శుక్రవారం సాయంత్రం వరకు కొనసాగింది. ఈ ప్రాంతంలో గుడిసెలు కోల్పోయిన వారికి అల్లూరి సీతారామ రాజునగర్‌లో ఆశ్రయం కల్పించారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు గుడిసెలను తొలగించగా ఆ తర్వాత వ్యర్థాలను తొలగించి రోడ్డు వేసేందుకు స్థలాన్ని జేసీబీలతో భూమిని చదును చేశారు. కింగ్ ప్యాలెస్ ముందు నుంచి జాంసింగ్ దేవాలయం వరకు రోడ్డును నిర్మించి ప్రయాణికులకు, స్థానికలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

పేద ప్రజలను ఆదుకుంటాం- జీవన్‌సింగ్

గుడిమల్కాపూర్‌లో గుడిసెలు కోల్పోయిన వారికి టీఆర్ఎస్ కార్వాన్ ఇన్‌చార్జి టి.జీవన్‌సింగ్ స్వాంతన తెలిపారు. అక్కడికి చేరుకొని వారికి భోజనం అందజేశారు. అంతే కాకుండా రాత్రి వరకు బాధితుల వెంట ఉండి వారికి అల్లూరి సీతారామరాజునగర్‌లోని ప్రభుత్వ స్థలంలో అధికారులతో కలిసి ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా జీవన్‌సింగ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం గుడిసెలు కోల్పోయిన వారికి డబుల్ బెడ్‌రూంలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ ప్రకాశ్



విశ్వేశ్వర్ నగర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న కార్పోరేటర్ బంగారి ప్రకాశ్

కార్వాన్, జనవరి 5: గుడిమల్కాపూర్ డివిజన్‌లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు గుడిమల్కాపూర్ డివిజన్ కార్పోరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బంగారి ప్రకాశ్ అన్నారు. డివిజన్‌లోని విశ్వేశ్వర్‌నగర్‌లో 5 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన మంచినీటి పైప్‌లైన్ పనులను శుక్రవారం పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి బస్తీలో మంచినీటి కనెక్షన్‌తో పాటు డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కొరత లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వార్డు కమిటీ సభ్యులు జి.ప్రహ్లాద్ యాదవ్, రాములు, మల్లికార్జున్, మంజుల, లహరి, రజనీలతో పాటు టీఆర్ఎస్ నాయకులు అరుణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, దీపక్ స్థానికులు ఆనంద్ యాదవ్, యాదయ్య, రాజేందర్‌జోషి తదితరులు పాల్గొన్నారు.

'నామ్'కే వాస్తే కాదిక.. 'కామ్'కే వాస్తే



వారం రోజుల్లోపలే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎఫ్ఐఆర్ నమోదు అధికారం

కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌పై తగ్గనున్న భారం.... ఏడాదిన్నరగా ఇక్కడి నుంచే ఎఫ్ఐఆర్‌ల నమోదు

హైదర్‌నగర్: కూకట్‌పల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు అతి కొద్ది రోజుల్లో కేసుల నమోదులో అధికార ముద్ర పడబోతోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన సాంకేతిక ప్రక్రియ సైతం ముగియగా... న్యాయస్థాన అనుసంధాన ప్రక్రియ సైతం పూర్తి చేసుకున్నది. సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారుల అధికారిక ప్రకటన జారీయే తరువాయిగా ఉన్నట్లు తెలుస్తుంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆవిర్భావం అనంతరం కొత్త పోలీస్ స్టేషన్‌ల ఆవిష్కరణలో భాగంగా ఏడాది క్రితం కూకట్‌పల్లి సబ్ డివిజన్ పరిధిలో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లకు అదనంగా బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఒక సీఐతో పాటు మరో ముగ్గురు ఎస్ఐలు, 20 వరకూ సిబ్బందిని కేటాయించారు. అయితే ప్రభుత్వం ఈ నూతన పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినప్పటికీ.. ఎఫ్ఐఆర్ నమోదు అధికారాన్ని ఇవ్వలేదు. ఈ అధికారం ఇవ్వటానికి ముందు కీలక సాంకేతిక ప్రక్రియ ఉండటంతో ఆ ముద్ర సదరు పోలీస్ స్టేషన్‌కు లభించలేదు. ఇటీవలి కాలంలో ఈ ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించిన అధికారులు సంబంధిత దశలను పూర్తి చేశారు. తాజాగా ఈ బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ను మియాపూర్ కోర్టుకు అనుసంధానించినట్లు తెలిసింది. అయితే ఏడాదిగా ఇక్కడి బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలకు సంబంధించిన విధుల నిర్వహణ కొనసాగుతున్నా.. ప్రజల ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులను అదే స్టేషన్‌లోనే స్వీకరించినా కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్‌ల నమోదు మాత్రం కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ నుంచే చేపడుతున్నారు. గత ఏడాది వ్యవధిలో బాచుపల్లి స్టేషన్‌కు సంబంధించి కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ద్వారా సుమారు 300 లకు పైగా ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. గతంలోనూ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సైతం కొత్తగా ఏర్పడినప్పటికీ.. సదరు స్టేషన్ ఏర్పాటైన అతి కొద్ది రోజుల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు అధికారాన్ని కల్పించగా... బాచుపల్లి స్టేషన్‌కు మాత్రం ఏడాదికి పైగా పట్టడం...అధికారుల పర్యవేక్షణను ప్రశ్నిస్తోంది. ఆ పోలీస్ స్టేషన్ మరింత శక్తివంతం అవటమే కాకుండా... కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌పై కొంత భారం తగ్గనుంది. దీనికి తోడు ప్రజలలో ఇప్పటి వరకూ నెలకొన్న సంశయానికి సైతం తెరపడనుంది.



ప్రాథమిక చికిత్సపై అవగాహనలో కేపీహెచ్‌బీ, బాచుపల్లి సీఐలు, ఎస్ఐలు

త్వరలో బాచుపల్లి స్టేషన్‌కు ఎఫ్ఐఆర్ అధికారం



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆవిర్భావం అనంతరం మా కూకట్‌పల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏడాది క్రితం కొత్తగా బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఏర్పాటైంది. నూతనంగా ఏర్పాటైన స్టేషన్‌కు కొన్ని సాంకేతిక ప్రక్రియలు పూర్తి కావల్సి ఉన్నందున మా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాచుపల్లి స్టేషన్‌కు సంబంధించిన కేసుల ఎఫ్ఐఆర్‌లను కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ద్వారానే నమోదు చేశాం. తాజాగా బాచుపల్లి స్టేషన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదుకు సంబంధించిన ప్రక్రియను మా ఉన్నతాధికారులు పూర్తి చేశారు. ఈ స్టేషన్‌కు కోర్టును అనుసంధానించారు. అతి త్వరలోనే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లోనే ఎఫ్ఐఆర్‌ల నమోదును ప్రారంభిస్తాం.

– భుజంగరావు ఏసీపీ కూకట్‌పల్లి

కాలువ విస్తరణకు ప్రజలు సహకరించాలి

కూకట్‌పల్లి: వర్షం నీరు సజావుగా ప్రవహించేందుకు చేపట్టనున్న నాలా విస్తరణ పనులకు ప్రజలందరు సహకరించాలని కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్‌లోని సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు నాలా విస్తరణ పనులపై సబీహాబేగం, మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ దశరథ్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మల్లిఖార్జున్‌రావు, డీఈ జాకీర్, ఏఈ శివకృష్ణలు పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ నాలా విస్తరణ శనివారం నుంచి ప్రారంభించడం జరుగుతుందని ప్రజలందరు నాలా విస్తరణ పనులకు సహకరించాలన్నారు. నాలా విస్తరణ వల్ల 108 ఇండ్లు కోల్పోవడం జరుగుతుందని వారికి జీహెచ్ఎంసీ నుంచి నష్టపరిహారం అందుతుందన్నారు. ఎక్కువగా దెబ్బతిన్న ఇండ్లకు డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ప్రజల సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీనిచ్చారు. స్థానిక నేతలు గౌసుద్దీన్, సంతప్‌రెడ్డి, సుదర్శన్, శ్రీకాంత్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



వర్షంనీటి కాలువను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం, అధికారులు

డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి



కేపీహెచ్‌బీలో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కావ్యారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ: కేపీహెచ్‌బీ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలని భువనవిజయం గ్రౌండ్ సమీపంలోని ఎంఐజీ 886 రహదారిలో డ్రైనేజీ పొంగుతుందని స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పరిశీలించి ఎయిర్‌టెక్ యంత్రంతో డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం జరిగింది. వార్డు కమిటీ సభ్యులు తులసిరెడ్డి, శోభ, ఏరియా కమిటీ సభ్యులు రాజిరెడ్డి, స్థానిక నేతలు మల్లికార్జున్, సరళ, ఖండ్లేకర్, ప్రమోద్, తుల్జా, కోటేశ్వర్‌రావు, రాములు పాల్గొన్నారు.

స్త్రీశక్తి ప్రదర్శన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్

కేపీహెచ్‌బీ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించనున్నా స్త్రీశక్తి ప్రదర్శన కరపత్రాన్ని కార్పొరేటర్ కావ్యారెడ్డి ప్రదర్శించారు. కేపీహెచ్‌బీ కాలనీలో 7న నిర్వహించే స్త్రీశక్తి ప్రదర్శన ఒకరోజు కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. స్త్రీశక్తి సంస్థ సభ్యులు అనురాధ, సుశీల, సుప్రియ, మహిళా మండలి సుభ్యులు కుమారి, సుగుణ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హైదర్‌నగర్: మహిళా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని, ఆ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలలోకి తీసుకెళ్లాలని, ఇందు కోసం ప్రతి మహిళా మోర్చా కార్యకర్త కృషి చేయాలని మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు విజయా రహత్కర్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ రహత్కర్ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రూ. 10,500 కోట్లతో పలు పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 8 కోట్ల మంది ముస్లిం మహిళల కోసమే త్రిపుల్ తలాక్ రద్దు బిల్లును కేంద్రం ప్రవేశపెట్టిందని, ప్రతిపక్షాలు కావాలనే బిల్లులు అడ్డుపడుతున్నాయన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల లలిత, పాదూరి కరుణ, జైశ్రీ, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, మాధవరం కాంతారావు, లక్ష్మి, అరుణ జ్యోతి, ఛాయాదేవి, గౌరి, భారతి, సుహాసిని, గోదావరి, శైలజ, సరళ, పవిత్ర, శారద పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు విజయా రహత్కర్, చిత్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: కార్పొరేటర్



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : కూకట్‌పల్లి డివిజన్‌లో పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సంగీత్‌నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు అధికారులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో రోడ్ల పక్కన చెత్తాచెదారం, చెత్త కుప్పలు తొలగించడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని పారిశుధ్య కార్మికులను హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ప్రజలు రోడ్లపై చెత్తను వేయకూడదని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ సుధీర్, ఎస్ఆర్‌పీ వినయ్‌కాంత్ రెడ్డి, ఎస్ఎఫ్ఏ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో వసతులు కల్పిస్తాం: కార్పొరేటర్



శ్మశాన వాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

హైదర్‌నగర్, జనవరి 5: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్మశాన వాటికను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటికలో మౌలిక వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించినట్లు, నిధుల మంజూరీతోపాటు తగిన అనుమతులు లభించగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. శ్మశాన వాటికల స్థలాలేవీ ఆక్రమణలకు గురికాకుండా కాపాడుతామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్, మున్నా, జన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యార్వీ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్



గౌతమ్‌నగర్ దర్గాలో గ్యార్వీ ఉత్సవాల్లో కార్పొరేటర్ సతీష్‌గౌడ్

బాలానగర్, జనవరి 5 : ఫతేనగర్ డివిజన్‌లోని గౌతమ్‌నగర్ దర్గాలో జరిగిన గ్యార్వీ ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో హిందూ, ముస్లింలు సోదరభావంతో జీవించడం గొప్ప విషయమని, పండుగలు మత సామరస్యానికి ప్రతీకన్నారు. నాసిర్, జహీర్, సలాఉద్దీన్, వార్డు కమిటీ సభ్యుడు దత్తారావు, స్థానిక నేతలు అఫ్జల్, లక్ష్మణస్వామి, గౌస్, జావిద్, యాసిన్, సాయినాథ్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బిల్డర్ల సమస్యలను పరిష్కరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ: నిర్మాణ రంగంలో మారిన పరిణామాల వల్ల బిల్డర్లు సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుందని ప్రభుత్వం బిల్డర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పా సుబ్బయ్య కోరారు. నెల రోజుల వ్యవధిలోనే టన్ను స్టీల్ ధర రూ.14,000 పెరగడంతో చిన్న, మధ్య తరగతి నిర్మాణదారులపై భారం పడుతుందన్నారు. ప్రభుత్వం ధరలను స్థిరీకరించే ప్రయత్నం చేసి బిల్డర్లను ఆదుకోవాలని, బిల్డర్లు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 5 : విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని జేఎన్‌టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ ఎ.గోవర్ధన్ అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ హైదరాబాద్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ ఎ.గోవర్ధన్ రక్తదానం చేసిన విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటరీలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంచుకుని సామాజికం అంశాలపై స్పందించాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల పేద ప్రజలకు, ఆపదలో ఉన్న వారందరికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ పి.సమ్మూలాల్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ ప్రసన్న, వాలంటరీలు లలిత్, అభిరామ్, మణిరత్నం, కమల్, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కళ్ల జోళ్లను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్


కూకట్‌పల్లి: ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతి యాదవ్ అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ హనుమాన్‌నగర్‌లో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, కళ్ల జోడు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూన అమ్రేష్‌గౌడ్, ఏకాంత్‌గౌడ్, బాలుయాదవ్, సోహన్, విష్ణు, రాజు యాదవ్, మహేష్‌గౌడ్, రాజు, ఎల్లేష్, కనకారెడ్డి, ఉదయ్, కృష్ణ, తేజ, శివ, అక్రమ్ పాల్గొన్నారు.

తాగి వాహనం నడిపిన 28 మందిపై కేసు

హైదర్‌నగర్: డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడపటంతోపాటు, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ 28 మందిపై కేసులు నమోదు చేసినట్లు కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ సత్తయ్య తెలిపారు. వీరిలో పది మందికి కనిష్టంగా ఒక రోజు, గరిష్టంగా రెండు రోజుల జైలు శిక్ష సైతం మియాపూర్ కోర్టు విధించినట్లు తెలిపారు. వీరి నుంచి రూ, 35,500 లను జరిమానాను విధించినట్లు సీఐ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపినా, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపినా కఠిన శిక్ష తప్పదని సీఐ సత్తయ్య హెచ్చరించారు.

ప్రమాదకరంగా ఉన్న కరెంటు తీగలను తొలగించాలి

బాలానగర్: రాజు కాలనీ, సీబీఆర్‌నగర్‌లో బిల్డింగ్‌లు, ఇండ్లకు ఆనుకుని ఉన్న కరెంటు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని వాటిని తొలగించాలని టీమాస్ నాయకులు విల్సన్ అధికారులను కోరారు. రాజు కాలనీ, సీబీఆర్‌నగర్‌లలో కరెంటు తీగల సమస్యలను టీమాస్ సభ్యులు పరిశీలించారు. ఇంటికి దగ్గరలో ఉన్నటువంటి కరెంటు తీగలను తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నట్లు తెలిపారు. ఇనుప స్తంభాలను తొలగించి, సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, కేబుల్ వైర్లను మార్చాలని కోరారు. రాజశేఖర్, చైతన్య, రాకేష్ పాల్గొన్నారు.



రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషనర్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు బోయిన్‌పల్లి డివిజన్ టీఆర్‌ఎస్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా మాజీ ఎస్టీసెల్ ప్రెసిడెంట్ కుతాడి రవికుమార్, పిట్టల నాగేష్ ముదిరాజ్, కుమార్, కుతాడి విజయ్‌లు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. - బాలానగర్

స్వచ్ఛతలో... మెరుగైన ర్యాంక్ లక్ష్యం

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వచ్ఛదూత్‌లు
జంట సర్కిళ్లలో రంగంలోకి 156 మంది స్వచ్ఛదూత్‌లు
స్వచ్ఛ ప్రమాణాలను అందుకునే దిశగా అడుగులు



కూకట్‌పల్లి జంట సర్కిళ్ల కార్యాలయం

కేపీహెచ్‌బీ కాలనీ: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్ మహానగరాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం నగరానికి రానున్న నేపథ్యంలో కాలనీలు, బస్తీలలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించే పనులను ముమ్మరంగా చేస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని నగరంగా ప్రకటించిన నేపథ్యంలో మిగిలిని అంశాలపై దృష్టి సారిస్తున్నారు. దీనిలో భాగంగా కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 156 మంది స్వచ్ఛదూత్‌లను నియమించడం జరిగింది. కాలనీలు, బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పేర్కొన్న అంశాలపై క్షుణ్ణంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత స్వచ్ఛదూత్‌లకు అప్పగించారు. స్వచ్ఛదూత్‌ల ప్రచారంలో... తడి, పొడి చెత్తను వేరు చేయడం, నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడకంపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ కోసం చేయాల్సిన పనులు, పాఠశాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన, అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ/ప్రైవేట్ కార్యాలయాలలో అవగాహన కార్యక్రమాలు, పెండ్లిళ్లు, శుభ కార్యాలలో పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించాల్సి ఉంది. ఇప్పటికే కూకట్‌పల్లి సర్కిల్‌లో 73 మంది, మూసాపేట సర్కిల్‌లో 80 మంది స్వచ్ఛదూత్‌లు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించే కార్యాక్రమాలను ప్రారంభించడం జరిగింది.



తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛదూత్‌లు

నిర్దేశిత ప్రమాణాలను అందుకోవడమే లక్ష్యం..

స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా నిర్దేశించిన ప్రమాలన్నింటిని అందుకోవడమే లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. గతంలో మాదిరిగా కాకుండా ఈ యేడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నిర్దేశించిన ప్రమాణాలు లేని పక్షంలో మైనస్ మార్కులు కేటాయించనుంది. దీంతో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పేర్కొన్న అన్ని అంశాల్లో దృష్టిసారించి మైనస్ మార్కులకు ఏమాత్రం అవకాశమివ్వకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపడం జరిగిందన్నారు. స్వచ్ఛదూత్, స్వచ్ఛత హి-సేవ, మస్కిటో యాప్‌లతో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, స్వచ్ఛంద సంఘాలు, ప్రజా ప్రతినిధులతో అవగాహన కల్పించడం జరుగుతుంది. మహిళా సంఘాలతో సమావేశాలను ఏర్పాటు చేసి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్థులు కావడంలో కీలక పాత్ర పోషించాలని కోరడం జరుగుతుంది. జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీలలో ఉన్నటువంటి పబ్లిక్/ప్రైవేట్ మూత్రశాలలు, బస్టాండ్‌లు, మార్కెట్లు, వారాంతపు సంతలు, మటన్-చికెన్ సెంటర్లు, పార్కులు, స్లమ్ ఏరియాలలో దృష్టిసారించడం జరుగుతుంది. అన్ని అంశాల్లో నిర్దేశించిన ప్రమాణాలను అందుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలుపుతున్నారు.

స్వచ్ఛతపై ఫోకస్..



కాలనీలు, బస్తీలలో స్వచ్ఛ పరిసరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం జరుగుతుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఎందుకోసం జరుగుతుంది..? దానివల్ల ప్రయోజనాలను వివరించే ప్రయత్నం చేస్తున్నాం. గతంలో లోపాలున్న అంశాలను గుర్తించి వాటిపై దృష్టిసారించడం జరుగుతుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం నిర్ధారించిన ప్రమాణాలన్నింటిని అందుకునేలా పనులు చేస్తున్నాం. స్వచ్ఛదూత్‌లతో పాటు పారిశుధ్యం విభాగం సిబ్బంది, అసోసియేషన్ నేతల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాం. మెరుగైన ర్యాంక్‌ను సాధించడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుంది. **-దశరథ్, ఉప కమిషనర్, మూసాపేట సర్కిల్**

నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి : వెంకటేశ్వర్లు



నియోజకవర్గం సంఘం సభ్యులను సన్మానిస్తున్న శ్రీనివాస్‌నగర్ ఓం మణికంఠ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు

కుత్బుల్లాపూర్: నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు నాయీ అన్నారు. జగద్గిరిగుట్ట శ్రీనివాస్‌నగర్‌కు చెందిన ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన నియోజకవర్గం చైర్మన్ శంకర్ నాయీ, అధ్యక్షుడు వెంకటేశ్వర్లునాయీ, వర్కింగ్ ప్రెసిండెంట్ పరమేశ్వర్‌నాయీ, ప్రధానకార్యదర్శి గణేశ్, భిక్షపతి, బాలేశ్వర్, రాంచందర్, శ్రీహరి, రాజకుమార్‌లను కుత్బుల్లాపూర్‌లో సన్మానించారు. ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు జంపుల శ్రీనివాస్ నాయీ, ప్రధానకార్యదర్శి బ, కోశాధికారి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్, దశరథ్, రమేష్, యాదగిరి, నరేందర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు యువత అధ్యక్షుడిగా మహేష్

బాలానగర్, జనవరి 5 : కూకట్‌పల్లి నియోజకవర్గం మున్నూరుకాపు యువత అధ్యక్షుడిగా కె.మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మున్నూరుకాపు యువత అధ్యక్షుడు బండి సంజీవ్ చేతుల మీదుగా మహేష్ నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మున్నూరుకాపుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, మున్నూరుకాపు రైతులు, యువత, విద్యార్థులు సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు పనిచేస్తానని తెలిపారు.

మన నగరం కార్యక్రమంపై ఎమ్మెల్యే సమీక్ష

హైదర్‌నగర్, జనవరి 5: మియాపూర్ డివిజన్‌లో శనివారం నిర్వహించనున్న మన నగరం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శుక్రవారం తన కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో చేపట్టాల్సిన చేపట్టాల్సిన పనులపై చర్చించారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల పరంగా మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రతిపాదనలపైనా క్షుణ్ణంగా చర్చించామన్నారు. అన్ని డివిజన్‌లలో మౌలిక వసతులను కల్పించటమే తమ లక్ష్యమని, ఇందుకోసం తగిన కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయటం ద్వారా ప్రజలకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పనుల్లో ఏ మాత్రం జాప్యం లేకుండా చూడాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ శ్రీనివాస్, మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ

నియోజకవర్గ పరిధిలోని హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం పంపిణీ చేశారు. వీఆర్‌వో శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్, ఆదర్శరెడ్డి, కాశీనాథ్ యాదవ్, మాచర్ల భద్రయ్య, రాము, అంజలి పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రతినిధులు...



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జనవరి 5 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ పరిధిలోని ఎస్సీ మిని ఇండస్ట్రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన ప్రతినిధులు శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. భూగర్భ డ్రైనేజీ, అంతర్గత రహదారులు వేయించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన డ్రైనేజీ అంతర్గత రహదారుల సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. శాశ్వత పరిష్కారం చూపుతానని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షులు మహ్మద్ రఫీ, అసోసియేషన్ అధ్యక్షుడు రత్నంతో పాటు విక్రం, వసీం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం ప్రతినిధులకు అభినందనలు...

ఇదిలా ఉండగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2 సంక్షేమసంఘం నూతన కమిటీ ప్రతినిధులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు.కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్ రాజు, భాస్కర్‌గౌడ్, కోశాధికారి సంజీవకుమార్, గౌరవాధ్యక్షులుగా హన్మంతరావుయాదవ్, మురళితో పాటు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సబ్బండ వర్ణాల అభివృద్ధే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు

దుండిగల్, జనవరి 5(నమస్తేతెలంగాణ) : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతియే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని గ్రేటర్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయీబ్రాహ్మణ రిజర్వేషన్ పోరాట సమితి సంఘం అధ్యక్షుడు రేణయ్యనాయీ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా సంఘం సమావేశాలు జరుపుకొనుటకు కమ్యూనిటీహాల్ నిర్మాణం, పేద నాయీబ్రాహ్మణులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు, బ్యాంకు నుంచి రుణాల మంజురూతో పాటు ప్రభుత్వ పథకాలను అందే విధంగా సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ మైనంపల్లి మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. తదనుగుణంగా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన వారందరికి అందిస్తున్న ఘనత సీఎంకేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సమైక్య పాలనలో నిరాదరణకు గురైన పేదలు నేడు కేసీఆర్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ఆత్మగౌరవంతో బతుకుతున్నారని పేర్కొన్నారు. నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు జే.లింగంనాయీ, ఉపాధ్యక్షుడు ఎన్.భాలేశ్వర్‌నాయీ, సతీష్‌నాయీ, కొండల్‌నాయీ, ప్రధానకార్యదర్శి బీ.సురేష్‌నాయీ, సంయుక్త కార్యదర్శులు వెంకటేష్‌నాయీ, శ్రీకాంత్‌నాయీ, నరేందర్‌నాయీ, కోశాధికారి అశోక్‌నాయీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు శివకుమార్‌నాయీ, కుమార్‌నాయీలతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ మైనంపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

ప్రజలకు అందుబాటులో ఉండి
సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

చింతల్ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ

కుత్బుల్లాపూర్, జనవరి 5 : ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చింతల్ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని రోడామేస్త్రీనగర్ -బీలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జగద్గిరిగుట్ట సీఐ శ్రీనివాస్‌తో పాటు ఆయన పాల్గొని అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం లెటర్ ప్యాడ్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించి కాలనీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రజల ఇబ్బందులను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు వాహీద్ ఖురేషి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్, ఎస్‌ఐ పాండు, ఎఎస్‌ఐ ఖాదర్, చాంద్, నాయకులు జాకీ, గని, మజీద్, షఫి, ఫర్జానా, సలీం, ముజాహిద్, సత్తార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



లెటర్ ప్యాడ్‌ను ఆవిష్కరిస్తున్న చింతల్ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ , జగద్గిరిగుట్ట సీఐ శ్రీనివాసలు

ప్రగతినగర్‌లో గ్రామసభ



సమావేశంలో గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటున్న ఇన్‌చార్జి సర్పంచ్ చల్లా సుధీర్‌రెడ్డి తదితరులు

దుండిగల్, జనవరి 5(నమస్తేతెలంగాణ) : బాచుపల్లి మండల పరిధిలోని ప్రగతినగర్ పంచాయతీ గ్రామసభ శుక్రవారం జరిగింది. గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ చల్లా సుధీర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో గ్రామస్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టవాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేశారు. ప్రధానంగా గ్రామ పరిధిలోని రోడ్ల ప్యాచ్‌వర్క్‌లను పూర్తి చేయడం, అంబీర్ చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం, రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో జేఎన్‌టీయూహెచ్ నుంచి గ్రామం వరకు ఉన్న రోడ్డును విస్తరించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఈవో మల్లారెడ్డితో పాటు ఎంపీటీసీ సభ్యులు, వార్డుసభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో పర్యటించిన
కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యవర్గం



ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావును కలిసిన కేసీఆర్ సేవాదళం కార్యవర్గ సభ్యులు

పేట్‌బషీరాబాద్, జనవరి 5 : కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరే విషయాన్ని దూలపల్లిలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎమ్మెల్సీమైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లను వారి వారి నివాసాల వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సేవాదళం కార్యక్రమాలను వివరించారు. పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడంతో కేసీఆర్ సేవాదళం ముందుంటుందని రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అమీర్ తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు లతీఫ్, ఎండీ అఫ్జల్‌ఖాన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాలీ, చందు, వెంకటేశ్, ఖలీం, నసీర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ కార్పొరేటర్‌కు వినతి



కార్పొరేటర్ శాంతిశ్రీకి వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

దుండిగల్,జనవరి5(నమస్తేతెలంగాణ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని శివాలయనగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు కాలనీవాసులు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ దేవగారి శాంతిశ్రీరాజేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రెండు, మూడు రోజుల్లో కాలనీలో పర్యటిస్తానని తెలిపారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవగారి రాజేందర్‌రెడ్డి, సుభాష్, సంతోష్‌గౌడ్, సురేష్‌గుప్తా, యాదగిరి, రాజు, నర్సింహులతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

కాటికాపరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవులు



గుబురుగుట్ట శ్మశాన వాటికలో సమావేశమైన కాటికాపరి సంఘం సభ్యులు

జగద్గిరిగుట్ట, జనవరి 5 : కాటికాపరులు సంఘటితంగా ఉంటూ సమస్యలను సరిష్కరించుకోవాలని కాటికాపరి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కేశవులు అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని గుబురుగుట్ట శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన కాటికాపరిసంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ కాటికాపరులు ప్రతినెల తప్పనిసరిగా శ్మశానవాటికలో సమావేశం ఏర్పాటు చేసుకుంటూ సమస్యలపై చర్చించుకోవాలన్నారు. శ్మశాన వాటికను శుభ్రంగా ఉంచుకోవటంతోపాటు అవసరమైన వసతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దుర్గయ్య, సురేందర్, రాజ్‌కుమార్, లింగయ్య, యాదమ్మ, దుర్గయ్య, మహేశ్, రాజు, యాదయ్య, సామేలు, బక్కయ్య పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్

ntnews.com nthyd.com

'నమస్తే తెలంగాణ' ముత్యాల ముగ్గుల పోటీలు

కుత్బుల్లాపూర్, జనవరి 5 : సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగింటి ఆడ పడుచులు ఆడంబరంగా జరుపుకునే ముత్యాల ముగ్గుల రంగవల్లుల వేదికను 'నమస్తే తెలంగాణ' దిన పత్రిక ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరుగు ముగ్గుల పోటీలకు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిసర ప్రాంతాల పరిధిలోని ఆడపడుచులకు ఆవకాశం ఉంటుంది. సామాజిక అంశాలపై సందేశాత్మకంగా వేసిన చక్కని చుక్కల ముగ్గులకు ప్రాధాన్యత ఉంటుంది. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎంపిక చేసి, వాటికి బహుమతులను ప్రకటిస్తారు. అలాగే బహుమతులను పొందిన విజేతలకు (ప్రథమ స్థానంకు రూ.5,000, ద్వితీయ స్థానంకు రూ.3000, తృతీయ స్థానంకు రూ.2000చొప్పున) నగదు నజరాన ఉంటుంది. ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. పాల్గొన్న ప్రతి పోటీదారులకు ప్రోత్సాహక బహుమతులను తప్పని సరిగా అందజేయడం జరుగుతుంది.

ముత్యాల ముగ్గుల వేదిక ....

తేదీ : జనవరి 8, 2018(సోమవారం),

సమయం : ఉదయం 11 గం, నుండి 1 వరకు,

సత్‌గ్యాన్ హై స్కూల్ మైదానం, వేంకటేశ్వర్‌నగర్ కాలనీ, చింతల్ కుత్బుల్లాపూర్ డివిజన్

పూర్తి వివరాలకు : కె.వెంకట్ –(9182777489),

కుత్బుల్లాపూర్ జోన్ ఇన్‌చార్జి,

గమనిక : ముగ్గులు వేసే అభ్యర్థులు తమ పేర్లను ముందుగానే నమోదు చేసు కోవాలసి ఉంటుంది.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు :

– లియాఖత్ అలీ–(9550982429), పొన్నం గోపాల్ గౌడ్(7036572458)

హెచ్‌ఎంటీ కంపెనీ 'నూతన' డైరీ ఆవిష్కరణ



నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎంటీ కంపెనీ జనరల్ మేనేజర్ ఎం.రాజేందర్ , అధికారులు

కుత్బుల్లాపూర్, జనవరి 5 : కంపెనీని అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని హెచ్‌ఎంటీ కంపెనీ జనరల్ మేనేజర్ ఎం.రాజేందర్ అన్నారు. శుక్రవారం కంపెనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎంటీ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హజరై 2018 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ యేడు 100 కోట్ల టర్నవర్ చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కంపెనీ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు హరిప్రసాద్, బి.వి.ప్రసాద్, డాక్టర్ సురేష్, రవీంద్రబాబు, హెచ్‌ఎంటీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.కుమారస్వామి, ఉపాధ్యక్షులు వి.శంకర్, సభ్యులు మనిష్‌ప్రకాష్, రాజ్ కుమార్, సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




గామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ జెమ్మి నాగమణి (చిత్రంలో ఎంపీపీ సన్న కవిత) తదితరులు...హాజరైన కొంపల్లి గ్రామ ప్రజలు

కొంపల్లిలో గ్రామసభ...సమస్యలను పరిష్కరించాలని వినతి

పేట్‌బషీరాబాద్, జనవరి 5 : గండిమైసమ్మదుండిగల్ మండల పరిధిలోని కొంపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ జెమ్మి నాగమణిదేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ఎంపీపీ సన్న కవితశ్రీశైలంయాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలు ఫిర్యాదులు అందాయి. ప్రజల నుంచి వచ్చిన సమస్యలన్ని పరిశీలించి ప్రాధాన్యత, నిధులను బట్టి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీపీ సన్న కవిత, సర్పంచ్ జెమ్మి నాగమణిలు హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సన్న రవియాదవ్, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, నేతలు కందాడి సుధర్శన్‌రెడ్డి, రాజిరెడ్డి, రావల్‌కోల్ సాయికిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల వివరాలు :

* గ్రామంలోని ప్రధాన చౌరస్తాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామ యువజన సంఘాలు కోరాయి.

* బస్తీలు, కాలనీలలో ఎల్‌ఈడీ లైట్లు, విటిస్ విల్లా నుంచి వెంకటేశ్వర ఆలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

* అన్ని కాలనీలు, బస్తీలకు గోదావరి జలాలను సరఫరా చేయాలని వినతి.

* స్మశాన వాటికకు శవయాత్ర కోసం గ్రామ పంచాయతీ నుండి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలని కోరారు.

* గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని పార్కుల చుట్టూరా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పంచాయతీ బోర్డులు పెట్టాలని వినతి

* గ్రామంలోని రోజు వారి కూలీలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని వినతి

* గ్రామంలో జరిగిన ఓటర్ల నమోదుపై స్పందించాలని కోరగా వీఆర్వో సరిదిద్దుతామని హామీనిచ్చారు.

* శివాలయం వెనుకభాగంలో మినీ వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలని విజ్ఞప్తి

* కొందరు ప్రజాప్రతినిధులు సిబ్బందిచే స్వంత పనులు చేయించుకుంటున్నారని గ్రామ యువజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

సుచిత్రలో నిలిచిన సుందరీకరణ పనులు

తవ్వివదిలేసిన రోడ్డుతో పొంచి ఉన్న ప్రమాదం

పేట్‌బషీరాబాద్, జనవరి 5 : నగరంలోని ప్రధాన కూడళ్లను సుందకరించేందుకు ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. సుచిత్ర చౌరస్తాకు నాలుగు వైపుల ఆర్టీసీ బస్సులు నిలబడేందుకు రోడ్లను విస్తరించడం.. అవసరమైన ప్రాంతంలో మొక్కలను పెంచడం జరుగుతంది. ఈక్రమంలో గత మూడు నెలల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డును తవ్వించి కేవలం కంకరను మాత్రమే పోసి వదిలేశారు. బస్టాండ్ లో తవ్వడంతో ప్రయాణికులు రోడ్డుపై నిలబడుతున్నారు. వాహనాలు వచ్చే సమయంలో ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. అదే విధంగా రోడ్డును ఫీటు లోతు తవ్వి పూడ్చలేదు. రాత్రి సమయాల్లో వేగంగా వచ్చే వాహనదారులు అందులో పడిపోయే ప్రమాదముందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అంతే కాకుండా ఉదయం, సా యంత్రం సమయంలో రోడ్డు చిన్నదిగా మారడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. చౌరస్తాను దాటాలంటే కనీసం 20 నిమిషాలైనా పడుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



వాహనదారులు పడిపోయేలా మారిన దృశ్యం



బస్టాండ్‌లో తవ్వడంతో రోడ్డుపై నిల్చున్న ప్రయాణికులు

పనులను వేగవంతం చేస్తాం : గ్రేటర్ ప్రాజెక్ట్ ఈఈ

ఈ విషయంపై జీహెచ్‌ఎంబసీ ప్రాజెక్ట్ ఈఈ వెంకట్‌రెడ్డిని వివరణ కోరగా... పనులు కొంత ఆలస్యమైన మాట వాస్తవమేనన్నారు. కాంట్రాక్టర్‌తో చర్చించి పనులను వేగవంతం చేస్తామన్నారు. వాహనదారులు ఇబ్బందులు పడకుండా బారికేడ్లను ఏర్పాటు చేయించి త్వరితగతిన పూనులు పూర్తి చేస్తామన్నారు.

గాజులరామారం జేఎన్ఎన్‌యూఆర్‌ఎంలో సమస్యల తిష్ఠ





జేఎన్ఎన్‌యూఆర్‌ఎంలో పని చేయని బోరుబావి...ఓపెన్ నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు... గాజులరామారంలోని జేఎన్ఎన్‌యూఆర్‌ఎం గృహ సముదాయం

పేట్‌బషీరాబాద్, జనవరి 5 : గాజులరామారం సర్కిల్ పరిధిలోని జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ ఆర్బన్ రెనివల్ మిషన్(జేఎన్ఎన్ యూఆర్‌ఎం)లో సమస్యలు తిష్ఠ వేశాయి. పేద ప్రజలకు అందజేసిన అధికారులు వారికి సరిపడే విధంగా వసతులు కల్పించడంలో విఫలమైందని స్థానికులు తెలియజేస్తున్నారు. 17 బ్లాకుల్లో 272 నివాసాలను కట్టించారు. 2005లో ప్రజలు డబ్బులు చెల్లించగా 2013 లబ్ధిదారులకు అందజేశారు. అయితే అప్పటి నుంచి నేటికీ కనీస సౌకర్యాలు కల్పించలేదని, మాపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 100 కుటుంబాలకు పైగా నివాసముంటుండగా వీరికి 6 బోరుబావులు అవసరం. కానీ ఒక బోరుబావికి మోటర్ బిగించినప్పటికీ పాడైపోయిందని, అధికారులకు తెలిపినా మరమ్మతులు చేయడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పారిశుధ్యం వ్యవస్థ సైతం అంతంత మాత్రంగా ఉంది. గృహ సముదాయంలోని ఓపెన్ నాలాలు పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయాయి. తొలగించే వారు రాకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాడైపోయిన బోరుబావితో 5 బ్లాకుల ప్రజలకు నీటి సౌకర్యం లేక ఇబ్బందిగా మారింది. వారంతా నగదును జమ చేసి పైపును కొనుగోలు చేసుకున్నారు. పైపు ద్వారా నీటిని సరఫరా చేసుకుంటున్నారు. ఏది ఏమైనా ఇక్కడ నెలకొన్న సమస్యలను పట్టించుకునే నాథుడేలేడని, అధికారులు స్పందించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పరిష్కరిస్తాం : డీసీ

గాజులరామారంలోని జేఎన్ఎన్‌యూఆర్‌ఎంలో గృహ సముదాయాన్ని సంబంధిత శాఖాధికారులు జీహెచ్‌ఎంసీకి అప్పగించలేదు. అయినప్పటికీ ప్రజలు నివాసముండున్నారని తాగునీరు, విద్యుత్ దీపాలు, ఇతరాత్ర సమస్యలను ఇప్పటికే కల్పించాం. మిగతా సమస్యలను సైతం పరిష్కరిస్తాం.

-విజయ్‌కుమార్, గాజులరామారం డీసీ

నాణ్యత విషయంలో రాజీపడేది లేదు

సాయిబాబానగర్‌లో డబుల్‌బెడ్రూం ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



చైతన్యనగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇండన్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్, అధికారులు



సాయిబాబానగర్‌లో డబుల్‌బెడ్రూం పనులపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

కాప్రా, జనవరి 5: డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీపడేదిలేదని, పేదల ఇళ్లను నాణ్యతాయుతంగా నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కాప్రా డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్‌లో జరుగుతున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. రూ.65.39 కోట్ల వ్యయంతో చేపడ్తున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్లను నాణ్యత లోపాలు లేకుండా, సక్రమంగా పర్యవేక్షించి నిర్మింపజేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఇక్కడి స్థలంకు సంబంధించిన నమూనాలను పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందని, పిల్లర్ల నిర్మాణం, క్యూరింగ్ జరిగే సందర్భంలో అధికారులు తగిన శ్రద్ధవహించాలన్నారు. ఎమ్మెల్యే స్వయంగా పిల్లర్లను నీటితో క్యూరింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ రాజేందర్‌కుమార్, ఈఈ వి.నారాయణ, డీఈఈ ధర్మారెడ్డి, ఏఈ శ్యామ్యూల్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొల్లిమాధవి, కాప్రా డివిజన్ బీజేపీ నాయకుడు శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

మల్లాపూర్: మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్‌లో ఎకరా మూడు గుంటలలో 240 డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం చేపడుతున్నారు. ప్రారంభదశలో ఉన్న నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఎస్‌ఈ రాజేందర్‌కుమార్, ఈఈ నారాయణ, ఏఈ సామ్యుల్‌లతో కలిసి పరిశీలించారు. అలాగే మల్లాపూర్‌లో నిర్మించబోయే డబుల్ బెడ్‌రూం ఇండ్ల స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో రాంప్రదీప్, బ్రహ్మచారి, ఎనుముల మహేష్‌కుమార్, అంజయ్య, డీఎల్ ప్రసాద్, రాములు, మల్లేష్, బాల్‌రాజ్, నరేష్, సందీప్, సుమతిరెడ్డి, ఎస్వీ కిట్టు, గణేష్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

'నమస్తే' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ఉప్పల్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహిళలకు ఉప్పల్‌జోన్ నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని కమలానగర్ సీనియర్ సిటిజన్ భవనం, మండల ప్రాథమిక పాఠశాల మైదానంలో ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ పజ్జూరి పావనిమణిపాల్‌రెడ్డి సహకారంతో జనవరి 7న ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు.

వేదిక: కమలానగర్ సీనియర్ సిటిజన్స్ భవనం ప్రాథమిక పాఠశాల మైదానంలో..

నిర్వహించు తేదీ: జనవరి 7 ఆదివారం

సమయం : ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం

బహుమతులు :

మొదటి, రెండవ, మూడవ జ్యూవెల్లరి బహుమతులు

కన్సలేషన్ 5 సిల్వర్ బహుమతులు

పేర్ల నమోదు : 99492 00882, 99082 45272 నంబర్లలో సంప్రదించవచ్చును. (ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2, సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు అందుబాటులో ఉంటారు)

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన 'బేతి'



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ బేతి స్వప్నారెడ్డి

రామంతాపూర్, జనవరి 5: హబ్సీగూడ డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డి నగర్ లో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన పైపులైన్ డ్రైనేజీ పనులకు డివిజన్ కార్పొరేటర్ బేతి స్వప్నాసుభాష్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మురుగునీరు రోడ్లపైకి రాకుండా డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో అన్ని కాలనీలలో సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్ది అన్ని రంగాలలో అభివృద్ధిచేస్తామన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని అధికారులదృష్టికి తెచ్చి పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కమిటీ మెంబర్లు శివ, రాంబాబు, నాంచారయ్య, లక్ష్మీ, యాదమ్మ, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వనంపల్లి గోపాల్‌రెడ్డి,నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సింహ్మ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తూనికలు కొలతల అధికారుల తనిఖీలు



బాట్లు పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ కరుణాకర్‌రెడ్డి

ఉప్పల్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): ఉప్పల్‌లోని కూరగాయల మార్కెట్‌లో శుక్రవారం తూనికలు కొలతల అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ బి.కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు దుకాణాలలో పరిశీలించారు. వారు వినియోగిస్తున్న కొలతలను సరిపోల్చారు. సరిగాలేని వారిపై కేసులు నమోదు చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు తెలుసుకున్నారు. మార్కెట్‌లోని వ్యాపారులు తూకంలో అక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. వినియోగదారుల విశ్వాసం పొందేలా వ్యాపారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేలతో ప్రజలను ఇబ్బందిపెట్టవద్దు : కార్పొరేటర్



అధికారులతో మాట్లాడుతున్న కాలనీవాసులు, కార్పొరేటర్

ఉప్పల్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): సర్వేలు చేస్తూ, నాలా పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. పటేల్ కుంట, హెచ్‌ఎంటీనగర్ పెద్దచెరువులోకి ప్రవహించే నాలా ప్రాంతంలో ఉన్న ఇళ్లను తొలగించేవిధంగా చేస్తున్న సర్వేలను స్థానికులు శుక్రవారం అడ్డుకున్నారు. స్థానికకాలనీవాసులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. నాలా ప్రాంతంలో ఉన్నఇళ్లతో ఎలాంటి ఇబ్బందిలేదన్నారు. వర్షం వచ్చినా ముంపు ఉండదని, ఈ ప్రాంతంలోని ఇళ్లతో నాలాకు ఇబ్బందిలేదన్నారు. నాలాను దాటి నీరు బయటకు రావడంలేదని, కలెక్టర్‌కు, కమిషనర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేశామన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టవద్దని అధికారులను కోరారు. కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, వార్డుసభ్యులు రాజేష్ పాల్గొన్నారు.

కమలానగర్‌లో స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమం



కూడళ్లలో చెత్తను తొలగింపజేస్తున్న ప్రతినిధులు

కాప్రా, జనవరి 5: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో శుక్రవారం స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ పి.పావనీరెడ్డి హాజరయ్యారు. వీధులు, కూడళ్లలో చెత్త ఉన్న ప్రదేశాల్లో చెత్తను తొలగింప జేయడంతో పాటు ఇళ్లనుంచి సేకరించే చెత్తను తడి,పొడి చెత్తలుగా విభజించి ఇంటివద్దకు వచ్చే స్వచ్ఛ ఆటో టిప్పర్‌వాలాకు అందజేయాలని ఆమె సూచించారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బేతాల బాలరాజు, మాజీమున్సిపల్ కమిషనర్ ఎల్లారెడ్డి, సీఎన్‌రావు, మణిపాల్‌రెడ్డి, మోహన్‌రావు, పార్థసారధి, సంగయ్య, గణపతిరెడ్డి, సాంశివరావు, పృథ్వీ, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, విఠలాచారి, మదన్, కృష్ణమోహన్, రాజేశ్వర్, సురేందర్, టింకూ,యాదగిరి, సత్యనారాయణ, పుల్లారెడ్డి, శ్రీహరి, ప్రమీల, భాగ్య పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో అఖండ పారాయణం

చర్లపల్లి, జనవరి 5: చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం వేంకటేశ్వర దేవాలయంలో ఆదివారం హనుమాన్ చాలీసా అఖండ పారాయణం నిర్వహిస్తున్నామని ఆలయం చైర్మన్ ములుగు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దేవాలయ ఆవరణలో మాట్లాడుతూ గుడి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు: గొల్లూరి అంజయ్య



మంచినీటి పైపులైను పనులను ప్రారంభిస్తున్న గొల్లూరి అంజయ్య

మల్లాపూర్, జనవరి 5: మీర్‌పేట్ డివిజన్ పరిధిలో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య పేర్కొన్నారు. శుక్రవారం డైమండ్ హిల్స్‌కాలనీలో రూ.20లక్షల వ్యయంతో పైపులైను పనులను ప్రారంభించారు. గతపాలకుల నిర్లక్ష్యానికి కాలనీలో 10 ఏండ్లుగా పైపులైను లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురయ్యారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో పైపులైను వేసేందుకు ఎంతో కృషి చేశానని పేర్కొన్నారు. ఇంకా డివిజన్‌లో ఉన్నటు వంటి పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, శ్రావన్‌కుమార్‌గౌడ్, కృష్ణవేణి, ఆర్‌టీసీ యాదగిరి, రఘు, రమేష్, అలివేలు, మురళీధర్‌రెడ్డి, కాసీమ్, ఆనంద్, ప్రభాకర్‌రెడ్డి, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూలు కోసం నోటీసుల పంపిణీ

కీసర : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు కోసం పంచాయతీ బిల్ కలెక్టర్లు, కారోబార్లు నోటీసులు పంపిణీ చేస్తున్నారు. వచ్చే మార్చి వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో 100 శాతం ప్రగతి సాధించాలన్న జిల్లా అధికారుల ఆదేశాలతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికి నోటీసుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఉప్పల్

ntnews.com nthyd.com

సమాజంపై అవగాహన కల్పించేందుకు కృషి



మార్కెట్ మేళాలో కూరగాయాలు, పూలు విక్రయిస్తున్న విద్యార్థులు

చర్లపల్లి, జనవరి 5: విద్యార్థులకు విద్యతో పాటు నేటి సమాజంపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని గౌతమి మోడల్ స్కూల్ హెచ్ఎం యాస్మిన్ అన్నారు. శుక్రవారం స్కూల్‌లో మార్కెట్ మేళాను అకాడమీక్ హెడ్ ఉమరాజేంద్రన్ ప్రారంభించారు. మార్కెట్ మేళా ద్వారా విజ్ఞానంతో పాటు సమాజంపై అవగాహన వస్తుందన్నారు. కురగాయాలు, పండ్లు, వివిధ రకాలపూలు విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు విక్రయించారు. మేళాలో వచ్చిన నగదును అనాథాశ్రమాలకు విరాళంగా అందజేస్తామన్నారు.



ఉప్పల్ భగాయత్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్ఎండీఏ కమిషనర్‌ను చిరంజీవులును కలిశారు. పదోన్నతి పొందడంపై పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, దుబ్బ నర్సింహారెడ్డి, సల్ల రాజిరెడ్డి, ఎస్.నర్సింహారెడ్డి, హన్మంతరెడ్డి పాల్గొన్నారు. **– ఉప్పల్, నమస్తే తెలంగాణ**

చక్రిపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చక్రిపురంలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న డీఈ బాలకృష్ణ

చర్లపల్లి, జనవరి 5: చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురంలో సుమారు రూ.40లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ పనులను శుక్రవారం ఇంజినీరింగ్ డీఈ ప్రభాకర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదేదేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మేయర్ ఆదేశాలతో పనులు చేపట్టి పర్యవేక్షిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి, టీఆర్ఎస్, బీజేపీ నాయకులు అనిల్ ముదిరాజ్, రాఘవరెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, బుచ్చిరెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, నర్సింగ్‌రావు, వెంకట్, నాంచరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాప్‌పై పోలీసుల దాడి-గుట్కాలు స్వాధీనం

మల్లాపూర్, జనవరి 5: పాన్‌షాప్‌లో రహస్యంగా గుట్కాలు అమ్ముతున్న వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు పట్టుకొని కుషాయిగూడ పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈసీఐఎల్ నార్త్ కమలానగర్‌లోని ఓ పాన్‌షాప్‌లో గుట్టు చప్పుడు కాకుండా గుట్కాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు పాన్‌షాప్‌పై దాడి చేసి రూ. 10 వేల విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

విద్యార్థులు సమన్వయంతో ముందుకుపోవాలి

రామంతాపూర్, జనవరి 5: విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగాలని ఉప్పల్ మండల విద్యాధికారి మదనాచారి అన్నారు. శుక్రవారం హబ్సిగూడ జడ్పీ పాఠశాలకు కొత్తపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన 5వతరగతి విద్యార్థులు పాఠశాలను సందర్శించారు. 10వతరగతి విద్యార్థుల అనుభవాలను వారికి వివరించారు. హెచ్ఎం డి.యాదగిరి, ఉపాధ్యాయులు పద్మారావు, సుశీల, కవిత ల్గొన్నారు.

ప్రేమపూరితభావం పెంపొందించాలి

మేయర్ బొంతు రామ్మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బొంతు రామ్మోహన్

ఉప్పల్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): సమాజంలో ప్రేమపూరితభావం పెంపొందించాలని మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. క్రిస్మస్ వేడుకలు గొప్పగా, ఐక్యమత్యంగా నిర్వహించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేన్నారు. నాచారంలోని ఏఎన్ఆర్‌గార్డెన్‌లో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి అధ్యక్షతన క్రైస్తవుల థాంక్స్ గివింగ్ డే, వరల్డ్ ప్రేయర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మాట తప్పని ప్రభుత్వమన్నారు. గ్రేవ్‌యార్డు స్థలం కోసం ప్రయత్నం చేస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతిఒక్కరు పార్థించాలని ఎమ్మెల్సీ రాజేశ్వర్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలపక్షపాతిగా నిలిచారన్నారు. పాస్టర్లకు గౌరవవేతనం ఇచ్చేలా ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. దైవత్వం ఉన్నచోటనే క్షేమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యురాలు విద్యాస్రవంతి, కమలాకర్, వెస్లీ, కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, పావనిమణిపాల్‌రెడ్డి, బేతి స్వప్నారెడ్డి, పన్నాల దేవేందర్‌రెడ్డి, స్వర్ణరాజ్, మేకల అనలారెడ్డి, గోపు సరస్వతిసదానంద్, గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, నాచారం డివిజన్ అధ్యక్షుడు మేడల మల్లికార్జున్‌గౌడ్, నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మణిపాల్‌రెడ్డి, వంజరి ప్రవీణ్, మేకల ముత్యంరెడ్డి, రేపాక కుమారస్వామి, గోపాల్‌రెడ్డి, చిల్లా అశోక్ ముదిరాజ్, గరిక సుధాకర్, నందికంటి శివ పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ధరించి.. ప్రోత్సహిద్దాం: పావనీరెడ్డి



ఏఎస్‌రావునగర్‌లో ప్రదర్శనను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావనీరెడ్డి, మణిపాల్‌రెడ్డి

కాప్రా, జనవరి 5: చేనేతవస్త్రాలను ధరించి, చేనేతకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ పి.పావనీరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏఎస్‌రావునగర్ మైదానంలో డ్వాక్రా మహిళాపొదుపుసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేతవస్త్రప్రదర్శన 'డ్వాక్రా బజార్' ప్రారంభోత్సవానికి కార్పొరేటర్ విచ్చేశారు. చేనేతదుస్తులను ధరించడం ద్వారా నేతకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈప్రదర్శన ఫిబ్రవరి 26వరకు కొనసాగుతుందనీ, ఉదయం 11 గంటలనుంచి రాత్రి 9 గంటలవరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మణిపాల్‌రెడ్డి, మల్లికార్జున్, రాజు, సోమయ్యాచారి, శివరామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత డయాబెటీస్ స్క్రీనింగ్ అవేర్‌నెస్ క్యాంప్



ఉచిత పరీక్షలు చేస్తున్న నిర్వాహకులు

ఉప్పల్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): నాచారంలోని కార్తీకేయనగర్‌లో ఉచిత డయాబెటీస్ స్క్రీనింగ్ అవగాహన శిబిరం నిర్వహించారు. పలు పరీక్షలు చేశారు. స్టాప్ గ్లోబల్ డయాబెటీస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, నేతలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు మహమ్మద్ అఫ్జల్ భిక్ష

బోడుప్పల్: సర్వ మతముల సారము ఒక్కటే అనేవిధంగా అన్ని మతాలను గౌరవిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు బోడుప్పల్‌కు చెందిన మహమ్మద్ అఫ్జల్. మతసారస్యానికి ప్రతీకగా ఆరేళ్ళుగా అయ్యప్ప స్వాములకు భిక్షను అందిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నాడు. బోడుప్పల్ దేవేందర్‌నగర్‌కాలనీలో ఉండే మహమ్మద్ అఫ్జల్ శుక్రవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల భిక్షకు బీజేపీ అధ్యక్షుడు, గురుస్వామి గోనె శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు కొత్త కిశోర్‌గౌడ్‌లు పాల్గొని అఫ్జల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చందర్‌యాదవ్, బొమ్మక్ నర్సింగరావు, మరాఠి మల్లేష్, కందుకూరి నవీన్, వీరాచారి, జె.రాములు, గోపు రాము, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట: గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యడు తిరుపతి అన్నారు. మండలంలోని అలియాబాద్‌లో శుక్రవారం వ్యాధి నివారణ టీకాలను నిర్వహించారు. 150 ఆవులు, 270 గేదలకు టీకాలు వేశారు. రైతుల ఈ కార్యక్రమంలో సిబ్బంది రహీముద్దిన్, నర్సింగ్‌రావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశం



కమిషనర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

ఉప్పల్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలు అభివృద్ధి పనులపై శుక్రవారం ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ జనార్దన్‌రెడ్డి, సీసీపీ దేవేందర్‌రెడ్డి, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజినీర్ శ్రీధర్, ఈఈ కృష్ణారావు పాల్గొన్నారు. ఉప్పల్ రహదారి విస్తరణ, ప్రభుత్వ కార్యాలయాల భూసేకరణపై చర్చించారు. కాప్రా మండల కార్యాలయానికి శాశ్వత భవనం కేటాయించాలని, కుషాయిగూడ హోల్‌సేల్ మార్కెట్ కోసం టీఎస్ఐసీ వారికి ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలన్నారు. చెర్లపల్లి ఆర్ఓబీ పనులు వాటి భూసేకరణ యుద్ధప్రతిపాదికన పూర్తిచేయాలన్నారు. మల్లాపూర్ బండభావి వద్ద తాత్కాలికంగా డీసీఎంలు పెట్టుకోవడానికి అవకాశం కల్పించి, ట్రాఫిక్ రద్దీని, ప్రమాదాల నివారణకు ప్రయత్నించాలన్నారు.

భజరంగ్‌దళ్ అధ్యక్షుడిగా సాకేత్ అరుణ్

చర్లపల్లి, జనవరి 5: చర్లపల్లి డివిజన్ భజరంగ్‌దళ్ అధ్యక్షుడిగా సాకేత్ అరుణ్ నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ముప్పు సుమంత్ నియామక పత్రాలు శుక్రవారం అందజేశారు. కుషాయిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని కాపాడటంతో పాటు హైందవ ధర్మాన్ని పరిరక్షించేందుకు కృషిచేస్తామన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు భజరంగ్‌దళ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకుడు ప్రభాకర్, ఏబీవీపీ నాయకుడు శశికాంత్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పర్యవేక్షించిన అధికారులు

ఉప్పల్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): ఉప్పల్‌లోని ఏక్‌మినార్ మసీదు-క్రికెట్ స్టేడియం ప్రాంతంలోని రోడ్డు పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించారు. ఈఈ రాజయ్య, ఏఈ విఘ్నేశ్వరి రోడ్డు పనులను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ రోడ్డుపనుల్లో నాణ్యతప్రమాణాలు పాటించాలన్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యంలేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై కొత్తగా వచ్చిన ఇన్‌స్పెక్టర్ చలపతిని వంపుగూడ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పత్తికుమార్ ఆధ్వర్యంలో శాలువాకప్పి శుక్రవారం సన్మానించారు. శాంతిభద్రతలకు సంబంధించి పోలీసులకు ఎల్లవేళలా సహకారం అందజేస్తామని సీఐకి తెలిపారు. కార్యక్రమంలో చార్లెస్ నర్సింహ, రవి, నర్సింగరావు, శ్రీనివాస్‌గౌడ్, బిక్షపతి, సురేష్‌బాబు, మహేందర్, సిద్దు పాల్గొన్నారు. **– కాప్రా**

పేదింటి బిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల అందజేత
- పాల్గొన్న ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి, కార్పొరేటర్లు
- రూ. లబ్ధిదారులకు రూ. 89 లక్షల పంపిణీ


కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు, కార్యాకర్తలు


అల్వాల్ సర్కిల్ వెంకటాపురం కమ్యూనిటీహాల్‌లో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెలే కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు, ఆర్డీవో మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు

మల్కాజిగిరి, అల్వాల్, జనవరి5 (నమస్తే తెలంగాణ): పేదింటి బిడ్డలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తున్నాడని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. అల్వాల్ సర్కిల్ వెంకటాపురం కమ్యూనిటీహాల్‌లో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాహం చేయాలేని నిరుపేదల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారందరు పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 483 లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ల చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే వివరించారు. నిరుపేదల కోసం ఎన్ని నిధులైన మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ వివాహం చేయాలని నిరుపేదల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి అడబిడ్డలకు అండగా నిలుస్తుందన్నారు. అడబిడ్డలు ఉన్న వారు వివాహం చేసేందుకు ఇబ్బందులు పడవద్దన్నారు. ప్రభుత్వం మికు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఒ మధుసూదన్‌రెడ్డి, మల్కాజిగిరి, అల్వాల్ తహసీల్దార్‌లు అశ్వక్ ఆహ్మద్, సరళ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, సబిత కిషోర్, రాజ్‌జితేంద్రనాథ్, బద్దం పుష్పలత పరశురాంరెడ్డి, కటికనేని శ్రీదేవి హన్మంతరావు, శిరీషా జితేందర్‌రెడ్డి, ముంతాజ్ అమినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

127 మంది లబ్ధిదారులకు రూ.89 లక్షల పంపిణీ

మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లకు 127 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు అయ్యాయి. రూ. 89 లక్షల నిధుల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

కేసీఆర్ సారుకు రుణపడి ఉంటాం



పెండ్లి చేయాలని కుటుంబాలకు అండగా నిలుస్తున్న కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం. అడబిడ్డలకు అండగా నిలుస్తు నిరుపేదల హృదయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచాడు. ఇంత వరకు ఎవరు నిరుపేదల బిడ్డల పెండ్లికి ఆర్థిక సహాయం చేయాలేదు.

- గీతారాణి, వెంకటాపురం

చాలా సంతోషంగా ఉంది



చాల సంతోషంగా ఉంది. తమ బిడ్డపెండ్లిని కేసీఆర్ సారు చేసిండు. పెళ్లి చేయాలేని తమ కుటుంబానికి ఆసరాగా ముఖ్యమంత్రి సార్ నిలించిండు. ఆయనకు ఎప్పుడు రుణపడి ఉంటాం. అప్పులు కాకుండా ఆదుకున్నందుకు ధన్యవాదాలు.

- యాదమ్మ, ఓల్డ్ సఫిల్‌గూడ

సీఎం సాబ్‌కు షుక్రియా..



సీఎం సాబ్‌కు షుక్రియా. పెళ్లి చేయాలేని వారికి షాదీముబారక్‌కు కింత ఆర్థిక సహాయానికి సంతోషంగా ఉంది. షాదీముబారక్ పథకంతో నిరుపేద కుటుంబాలకు భరోసా నిచ్చినట్లయింది. ఇంత పెద్ద సహాయం ఎ ప్రభుత్వం చేయలేదు. ముఖ్యంత్రి కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం.

- గౌసియ బేగం, నేరేడ్‌మెట్

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: గోపు రమణారెడ్డి


వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

నేరేడ్‌మెట్, జనవరి 5: వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ ఎన్‌జీవో అధ్యక్షులు, రాష్ట్ర బీజేపీ ఎక్స్‌సర్వీస్‌మెన్ కో కన్వీనర్ గోపు రమణారెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్‌లోని రేణుకానగర్‌లో ఏఎస్‌రావు నగర్‌లోని పాలోమి దవాఖాన సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పాలోమి దవాఖానలోని అనుభవజ్ఞులైన వైద్యులచే బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, జనరల్ ఫిజిసియన్ తదితర పరీక్షలు చేశారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు జరిపి వారందరికీ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేఖారాణి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బేటీ పడావ్ బేటా బడావ్ కన్వీనర్ పంకజ్, రజని, రజని, మాలవిరెడ్డి, ఆర్కె శ్రీనివాస్, శ్రీనివాస్ ముదిరాజ్, డాక్టర్ నర్సింహ, ప్రసన్నకుమారి పంకజ్ శ్రీనివాస్, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, మహేష్, గోపు లక్ష్మీ, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే నిరంతర అభివృద్ధి

గౌతంనగర్ కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి


ఈస్ట్ ఇందిరానెహ్రూనగర్‌లో సీసీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శిరీష

గౌతంనగర్, జనవరి5: టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే నిరంతర అభివృద్ధి సాధ్యమని కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గౌతంనగర్ డివిజన్ పరిధి ఈస్ట్ ఇందిరానెహ్రూనగర్‌లో రూ.30లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తీలలో పూర్తిగా రోడ్ల మరమ్మతులు చేస్తామని తెలిపారు. ఆధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితులను అంచనవేసి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో రోడ్ల నిర్మాణాల కోసం టెండర్లు పిలిచామని త్వరలోనే పనులు చేపడుతామని అన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించి వేగవంతం చేయాలని సూచించారు. ఇందిరానెహ్రూనగర్‌లో 64గల్లీల్లో సీసీరోడ్డు వేస్తామని తెలిపారు. ఇందిరానెహ్రూనగర్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించామని తెలిపారు. రూ.338.54కోట్లతో సీఎం కేసీఆర్ ప్రారంభించిన తాగునీటి పథకం పనులు దాదాపుగా 90శాతం పూర్తి చేశారని, ఇందులో భాగంగా ఇందిరానెహ్రూనగర్‌లో నీటి సరఫరా పనులు కూడ పూర్తి చేశారని తెలిపారు. త్వరలోనే డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు చేస్తామని కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఈ నాగేందర్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ సిబ్బంది నరేందర్, వెంకటేశ్, నాయకులు ఆర్.జితేందర్‌రెడ్డి, జేఏసీ వెంకన్న, సిద్ధిరాములు, వార్డు సభ్యులు పివి.సత్యనారాయణ, భాగ్యవతి, కాటంరాజు, లయన్.హన్మంతరావు, కిట్టు, శ్రీరామ్, చిరంజీవి, సాదుపరమేశ్, కుమ్మరిరాజు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

సర్వే చేయాలని అధికారులకు ఆదేశించిన ఆర్డీవో


లోతుకుంటలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీవో

మల్కాజిగిరి, జనవరి5 (నమస్తే తెలంగాణ): అల్వాల్ మండల తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థలాన్ని ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, మల్కాజిగిరి ఆర్డీఓ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. లోతుకుంటలోని ఐటీఐ ప్రభుత్వ కళాశాల సమీపంలో ఉన్న భూమిని పరిశీలించి సర్వే చేయించాలని ఎమ్మెల్యే, ఆర్డీవో మధుసూదన్‌రెడ్డికి సూచించారు. ప్రభుత్వ భూమి అనువుగా ఉండటంతో సర్వే చేయాలని అల్వాల్ మండల తహసీల్దార్ సరళకు ఆర్డీవో ఆదేశించారు. అల్వాల్ మండలం ఏర్పడి ఏడాది పూర్తయిన దృష్ట్యా నూతన భవన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అల్వాల్, వెంకటాపురం, మచ్చబొల్లారం డివిజన్ల ప్రజలకు లోతుకుంట అందుబాటులో ఉండటంతో భవన నిర్మాణం ఏర్పాటుకు భూమిని పరిశీలించినట్లు తెలిపారు. అధికారులు తక్షణమే సర్వే పూర్తి చేస్తే ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకవస్తానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరళ, అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల చదువుకు చేయూతనిస్తాం

కోఆప్షన్ సభ్యురాలు జ్యోతిశ్రీనివాస్‌గౌడ్



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీచేస్తున్న జ్యోతిశ్రీనివాస్‌గౌడ్

వినాయక్‌నగర్, జనవరి 5: పేద విద్యార్థుల చదువులకు చేయుతనిస్తామని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతిశ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఓల్డ్ అల్వాల్‌లోని అంబేద్కర్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గొట్టిముక్కుల అఖిల్‌గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు రోహిత్‌మారుతిగౌడ్, రాహుల్‌గౌడ్ ఆధ్వర్యంలో పుస్తకాలను అందచేశారు. జ్యోతిగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రాప్‌ఔట్ కాకుండా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకుడు గొట్టిముక్కుల శ్రీనివాస్‌గౌడ్, సువర్ణపరమేష్, సీఎన్ వెంకటేష్, గంపల రాజు, గాజుల భాస్కర్, మధుకర్, యాదగిరి, పరమేశ్వరి, సోను, సుదర్శన్, సుగుణ, వీణ, గాయత్రి, సునీత పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు


ఎర్రోళ్లకు అభినందనలు తెలుపుతున్న భిక్షపతి, మైత్రినాథ్, తదితరులు

గౌతంనగర్, జనవరి 5: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై మల్కాజిగిరికి చెందిన దళిత ఐక్యవేధిక కమిటి సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి నుంచి పలువురు శుక్రవారం ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర దళిత ఐక్యవేధి మల్కాజిగిరి కమిటి అధ్యక్షులు బిక్షపతి, మైత్రినాథ్, సైదులు, ప్రవీణ్, జగపతి, కూనాల్, వంశీ, నవీణ్,వీశాల్ తదితరులు

అన్నిరంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి

- ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి
- మచ్చబొల్లారం, నేరేడ్‌మేట్‌లలో రూ. 43 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం
- పాల్గొన్న ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు



పైపులైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతల ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్



మచ్చబొల్లారంలో యూజీడీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి/నేరేడ్‌మెట్, జనవరి 5(నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. నియెజకవర్గంలోని మచ్చబొల్లారం, నేరేడ్‌మెట్ డివిజన్‌లలో శుక్రవారం రూ.43 లక్షలతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్లు కటికనేని శ్రీదేవి, రాజ్ జితేంద్రనాథ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలోని తొమ్మిది డివిజన్లలో కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సమస్యలు లేని నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుక వచ్చిన వెంటనే నిధుల మంజూరి చేయిస్తున్నట్లు వివరించారు. నేరేడ్‌మెట్‌లోని బ్యాంకుకాలనీలో రూ.30లక్షలతో యూజీడీ, ఆర్‌సీసీ పైపులైన్లు, మచ్చబొల్లారం ద్వారకనగర్‌లో రూ.13లక్షలతో యూజీడీ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జీకే హన్మంతరావు, శంకర్‌రావు, శ్రీనివాస్, ఎస్‌ఆర్‌ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, బాబురావు, మధుసూదన్‌రెడ్డి, సూర్యారావు, నరేష్, జాన్, టిక్కమ్, కాంత, వరలక్ష్మీ, అంజయ్య, ఐయ్యర్, పాపిరెడ్డి, గోరి, సుధాకర్, దయానంద్, శ్రావణ్, సురేందర్‌రెడ్డి, కవిత, లావణ్య, సరిత, మల్లేశ్వరి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్



ఈస్ట్‌ఆనంద్‌బాగ్‌లో పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆకుల

మల్కాజిగిరి, జనవరి5 (నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని ఎపీపీఐసీకాలనీ, వసంతపురికాలనీలో శుక్రవారం అభివృద్ధి పనులను కార్పొరేటర్ ఆకుల నర్సింగ్‌రావు ప్రారంభించారు. ఎపీపీఐసీసీకాలనీలో రూ.17లక్షలతో బీటీరోడ్డు, వసంతపురికాలనీలో రూ.8లక్షలతో సీసీరోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు కావడంతో పనులను ప్రారంభించినట్లు కార్పొరేటర్ నర్సింగ్‌రావు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కారించేందుకు ప్రభుత్వం అనేక నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నరేశ్‌కుమార్, నవీన్‌యాదవ్, చేగూరి రామ్మోహన్, జంగరాజు, శ్రీకాంత్, నర్సింగ్ శ్రీధర్ ఆగమయ్య, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియామకమైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మల్కాజిగిరికి చెందిన టీఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలను అందించి అభినందనలు తెలిపారు. ఆయనను కసినవారిలో టీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌కుమార్, సైదులు, రాగం రాజుయాదవ్, నాగేష్‌గౌడ్, ఫరూక్‌భాయ్, సాయి, రవి తదితరులు ఉన్నారు. **- గౌతంనగర్**

కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



లనూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం గ్రామ 'కురుమ'సంఘం నూతన క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి ఆయన నివాసంలో ప్రారంభించారు. కురుమల సంక్షేమానికి సీఎం కేసీఆర్ మరిన్ని పథకాలు ప్రవేశపెడతారని అన్నారు. ఘట్‌కేసర్ పీఏసీఎస్ చైర్మెన్ గొంగళ్ళ స్వామి, సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి,మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీధర్, శ్రీనివాస్‌గౌడ్, చంద్రంయాదవ్, కొండల్‌రెడ్డి, సురేష్, గ్రామ సంఘం అధ్యక్షుడు గణేష్, కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

పన్ను చెల్లించని ప్రజాప్రతినిధులకు నోటీసులు

మేడ్చల్ రూరల్: పన్నుల చెల్లించడంలో అలసత్వం వహించిన మండల పరిధిలోని గుండ్లపోచంపల్లి పంచాయతీ ప్రజాప్రతినిధులకు నోటీసులు ఇవ్వాలని హైకోర్టు సూచించినట్టు న్యాయవాది తెలిపారు. గ్రామానికి చెందిన ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యులు చిన్న కృష్ణ, విజయారెడ్డి, అనిల్‌కుమార్, పోచమ్మ, అరుణ ఏడాదికి సంబంధించిన పన్ను చెల్లించకపోవడంతో అదే ఏడాది జూన్ 7న సర్పంచ్ బేరి ఈశ్వర్ డీపీవోకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన అధికారులు ఎందుకు పదవీ నుంచి తొలగించకూడదో చెప్పాలంటూ నోటీసులు జారీ చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ హైకోర్టుకు వెళ్లాడు. కేసు ఈనెల 3న న్యాయమూర్తి విచారించి వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేయాలని సూచించారని తెలిపారు. ఇదే విషయాన్ని సర్పంచ్ ఈశ్వర్ శుక్రవారం వెల్లడించారు.

అంగన్‌వాడీల బలోపేతానికి కృషిచేస్తాం: కార్పొరేటర్ సబితకిశోర్



కానాజీగూడలోని అంగ్‌వాడీ కేంద్రంలో గర్భిణులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబితకిశోర్

వినాయక్‌నగర్, జనవరి 5: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషిచేస్తామని వెంకటాపురం కార్పొరేటర్ సబిత కిశోర్ అన్నారు. శుక్రవారం కానాజీగూడలోని కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందచేస్తున్న పోషకాహారాల గురించి అవగాహన ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ గర్భిణులకు పోషకాహారాల లోపాలు రాకుండా అంగ్‌వాడీల ద్వారా గుడ్డు, పాలు, అన్నం, పప్పు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ దవాఖానాలో ప్రసవాలు నిర్వహించుకుంటే రూ.14వేలతో పాటు బిడ్డకు అవసరమైన 3వేల విలువగల వస్తువులు ఉన్న కేసీఆర్ కిట్‌లను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అల్వాల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భవాణి, డీఆర్‌పీ నవీన్, సుపర్‌వైజర్ విజయలక్ష్మి, హెచ్‌ఎం వెంకటరాంరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అనిల్‌కిశోర్, రాణి, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

నకిలీ రశీదు పుస్తకాన్ని ప్రింట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



సాయినాథపురం సంఘం కార్యాలయంలో నిరసన తెలుపుతున్న జంభవ్, యాదగిరి

గౌతంనగర్, జనవరి5: మార్కెట్ తోపుడు బండ్ల చిన్న వ్యాపారుల సంఘం పేరుతో నకిలీ రశీదును కొంత మంది మార్కెట్లో వ్యాపారులకు ఇచ్చి డబ్బు వసూళ్ల చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంఘం వ్యవస్థాపకులు జంభవ్, ప్రధాన కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం మౌలాలి డివిజన్ సాయినాథపురంలో మార్కెట్ తోపుడు బండ్ల చిన్న వ్యాపారుల సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ తోపుడు బండ్ల చిన్న వ్యాపారుల సంఘం నుంచి బయటకు వచ్చిన వ్యక్తులు సంఘం పేరుమీదనే అక్రమంగా రశీదు పుస్తకాన్ని ప్రింట్ చేయించి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. సంఘంకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు చేసే పనికి సంఘం కమిటీ బాధ్యత ఉండదని తెలిపారు. చిన్న వ్యాపారులను అదుకోవడానికి కృషిచేస్తున్న ప్రధాన కార్యదర్శిపై లేనిపోని నిందలు వేస్తున్నారని సంఘం సభ్యులు ఆవేధన వ్యక్తం చేశారు. నకిలీ రశీదు పుస్తకాన్ని ప్రింటు చేసిన వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని, కార్యాలయం ముందు నిరసన తెలిపారు. సంఘానికి సంబంధంలేని వ్యక్తులు మార్కెట్లో చిన్న వ్యాపారస్తులకు రశీదు ఇచ్చి ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోషాధికారి ఉపేందర్, ఆశాదేవి, జగమ్మ, స్వరూప,రాములమ్మ, ఎల్లమ్మ, మల్లేష్, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, అమూన్ పటేల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని వినతి



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నేరేడ్‌మెట్, జనవరి 5: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వర్గీకరణ బిల్లు పెట్టేలా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్‌కు ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కేశపాగ రాంచందర్ మాదిగ శుక్రవారం తన కార్యాలయంలో వినతి పత్రంలో పొందుపరిచి కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి, శ్రీను, సంజీవ, దర్మేందర్, విజయభాస్కర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలి

కీసర: మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు బక్కని నర్సింగ్‌రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం కృష్ణ మాదిగ ఉదృతంగా ఉద్యమాలు, పోరాటాలు చేశాడని, ఆయన్ను జైల్లో పెట్టడం విచారకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నేతలు నారాయణశర్మ, కృష్ణయాదవ్, శ్రీరాములున్నారు.

మెను ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

కీసర : ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు సక్రమంగా మధ్యాహ్న భోజనంను అందించాలని కీసర ఎంపీపీ సుజాత, స్పెషలాఫీసర్ ఉపేందర్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలో శుక్రవారం భోజన పథకాన్ని, యాద్గార్‌పల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, కీసరలోని డబుల్ బెడ్‌రూం పనులను ఎంపీపీ, స్పెషలాఫీసర్, ఎంపీడీవో కె.వినయ్‌కుమార్ పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కల్గించిన్నట్టు తేలితే వారి మీద తగు చర్యలు తీసుకుంటామన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా గుండ్ల

ఘట్‌కేసర్: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఘట్‌కేసర్‌కు చెందిన గుండ్ల ఆంజనేయులును నియమించినట్లు ఆపార్టీ నాయకులు శుక్రవారం తెలిపారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయాదవ్ నియామకపు ఉత్తర్వులను గుండ్ల ఆంజనేయులుకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు కాంతారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, సదానంద్ ముదిరాజ్, రాములున్నారు.

కేటీఆర్ సభతో నూతనోత్సాహం

- స్థానిక సమస్యలు గుర్తు చేసి పరిష్కారాలను వివరించిన మంత్రి
- బైక్ ర్యాలీలు, కాలినడకన సభకు భారీగా తరలి వచ్చిన జనం



ఎల్బీనగర్ నియోజకవర్గ సమస్యలపై కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య

వనస్థలిపురం: తాగునీటి రిజర్వాయర్ల ప్రారంభోత్సవ సభ టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపితే, మంత్రి కేటీఆర్ అటు కార్యకర్తలు, ఇటు ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించింది. స్థానిక సమస్యలను గుర్తు చేయడంతో పాటు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను సైతం కేటీఆర్ వివరించారు. ప్రధానంగా గత కొన్నేళ్లుగా సామాన్య ప్రజలను వేధిస్తున్న రిజిస్ట్రేషన్ల సమస్యను ప్రస్తావించి, దాని పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం, నాగోల్ డివిజన్లలో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి ఈనెల 11న ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ, అధికారులు, స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కులంకషంగా వివరించారు.ఎల్బీనగర్‌లో అమరుడైన శ్రీకాంతాచారిని స్మరించడంతో పాటు, ఇక్కడ ఉద్యమం చేసిన విద్యార్థి నేత వీరమల్ల రాంనర్సింహ్మ గౌడ్ వంటి వాళ్లను, ఉద్యమం జరిగిన తీరును గుర్తు చేశారు.దీంతో మొదటి నుంచి ఉద్యమంలో ఉన్న నేతలు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

భారీగా తరలివచ్చిన ప్రజలు

సభకు ప్రధానంగా బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం, వనస్థలిపురం డివిజన్‌ల నుంచి అధికంగా ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చారు. యువకులు బైక్‌ర్యాలీలు, కార్ల ర్యాలీలతో రాగా, మహిళలు పాదయాత్ర చేస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సభలో జై తెలంగాణ, జై కేసీఆర్, జై కేటీఆర్ అంటూ ఆద్యంతం నినదించారు. ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రిజిస్ట్రేషన్ల సమస్యపై వైదేహినగర్ అధ్యక్షుడు కృష్ణారావు అందజేసిన వినతిపత్రాన్ని కార్పొరేటర్ చేత మంత్రికి అందజేశారు. బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. నియోజకవర్గం ఇన్‌చార్జి రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్‌లు, సీనియర్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. టీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ అధ్యక్షుడు మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేకంగా తీసుకువచ్చిన పెద్ద పూల గుచ్ఛాన్ని కేటీఆర్‌కు అందజేశారు. కేసీఆర్ ఫొటోతో తయారు చేసిన గొడుగులు ఆకర్షణగా నిలిచాయి. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జలమండలి అధికారులు పకడ్బందీ ఏర్పాటు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, రమావత్ పద్మానాయక్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ రమణారెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, భవానీ ప్రవీణ్ కుమార్, ముద్రబోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తమరావు, డైరెక్టర్లు కత్తుల రాంబాబు, టంగుటూరి నాగరాజు, మొద్దు లచ్చిరెడ్డి, నాగమణిరెడ్డి, శివశంకర్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలివెళ్లిన టీఆర్ఎస్ నాయకులు

చంపాపేట: ఎల్బీనగర్ నియోజక వర్గంలోని సాహెబ్‌నగర్‌లో రిజర్వాయర్‌ను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కార్యక్రమానికి గడ్డిఅన్నారం, చంపాపేట డివిజన్‌ల నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, వార్డు, ఏరియా కమిటీ సభ్యులు భారీగా తరలివెళ్ళారు.బీఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. సభ ప్రాంగణంలో మంత్రి కేటీఆర్‌ను కలిసి డివిజన్‌లోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలుపై వినతి పత్రం అందజేసి వివరించారు.

పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించండి

మన్సూరాబాద్: త్రాగునీటి రిజర్వాయర్లను ప్రారంభించేందుకు శుక్రవారం బీఎన్‌రెడ్డినగర్‌కు విచ్చేసిన మంత్రి కేటీఆర్‌కు స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి డివిజన్ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి కేటీఆర్‌ను కోరారు.పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణ వలన ఎల్బీనగర్, పనామా చౌరస్తా, సుష్మ చౌరస్తా తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులకు పరిష్కారం లభిస్తుందని మంత్రి కేటీఆర్‌కు తెలిపారు. నాగోల్ డివిజన్ బండ్లగూడ, ఫతుల్లాగూడ సర్వేనెం.58 కాలనీవాసులకు పట్టాలు మంజూరు చేయాలని, అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరించాలని, సాయినగర్ గుడిసెల ప్రాంతంలో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ సంగీత మంత్రి కేటీఆర్‌ను కోరారు.

ఆటోనగర్ ఇసుక లారీల అడ్డాను తొలగించండి

హయత్‌నగర్: హయత్‌నగర్ డివిజన్ పరిధి ఆటోనగర్‌లో సమస్యాత్మకంగా మారిని ఇసుక లారీల అడ్డాను తొలగించాలని, ముదిరాజ్ కాలనీ నుంచి బంజారా కాలనీ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్‌లైన్ మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆటోనగర్ ఇసుక లారీల అడ్డాతో కాలనీవాసులులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని ,అలాగే డివిజన్ పరిధిలోని ముదిరాజ్ కాలనీ నుంచి బంజారా కాలనీ వరకు డ్రైనేజీ ట్రంక్ లైన్ లేక సుమారు 15 కాలనీల ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.



కేటీఆర్‌కు భారీ పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు మొద్దు లచ్చిరెడ్డి



నాగోల్ డివిజన్ సమస్యలపై మంత్రి కేటీఆర్‌కు వినతపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ చెరుకు సంగీత



గడ్డిఅన్నారం డివిజన్‌లో సమస్యలపై కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్



పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించాలని కేటీఆర్‌కు వినతపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ విఠల్‌రెడ్డి



రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కేటీఆర్‌ను కోరుతున్న కార్పొరేటర్ పద్మానాయక్



ఇందిరానగర్ కాలనీలో డబుల్ బెడ్రూంలు నిర్మించాలని కేటీఆర్‌ను కోరుతున్న కార్పొరేటర్ విఠల్‌రెడ్డి



గజ్జల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బైరామాల్ గూడ నుంచి భారీగా తరలివెళుతున్న కార్యకర్తలు



గడ్డిఅన్నారంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్ తదితరులు



మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి



సంకటహర చతుర్థిని పురస్కరించుకొని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయం ఆవరణలోని గణపతి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ధ్యానాంజనేయ ఆలయంలో మహాగణపతి హోమం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామికి అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సైకం అంజనరెడ్డి, ఆలయ అర్చకులు పాల శంకరశర్మ, కందాల సంతోష్ కుమార్, భార్గవ శర్మ తదితరులు పాల్గొన్నారు. -(చంపాపేట)

తెలంగాణ రగ్బీ జట్టు అత్యుత్తమ జట్టుగా రూపొందుతుంది



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దోసపాటి రాము

మన్సూరాబాద్: నాగోల్ డివిజన్ రాక్‌హిల్స్‌కాలనీలోని అమోఘ రెసిడెన్సీలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రగ్బీ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్-2018ను తెలంగాణ రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసపాటి రాము ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోసపాటి రాము మాట్లాడుతూ ఇటీవల జరిగిన సౌత్ ఇండియా రగ్బీ పోటీలలో తెలంగాణ రగ్బీ జట్టు మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు. తెలంగాణ రగ్బీ జట్టు అత్యుత్తమ జట్టుగా రూపొందుతుందని ఆయన తెలిపారు. ఇదే నెలలో త్వరలో నేషనల్ అండర్-14 రగ్బీ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రగ్బీ ఆటను ప్రతి పాఠశాలకు విస్తరించే దిశగా ' గెట్ ఇన్‌టూ రగ్బీ ' అనే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రగ్బీ అసోసియేషన్ సభ్యులు ఆదిత్య, శ్రీకాంత్, వీరేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆటల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు చర్యలు



విద్యార్థులకు ఆటల్లో శిక్షణనిస్తున్న దృశ్యం

మన్సూరాబాద్: నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడ, పద్మావతీకాలనీలోని వి స్పోర్ట్స్ అకాడమీలో శుక్రవారం నవ్వీనీ స్పోర్ట్స్ కంపెనీ ఆధ్వర్యంలో ' చేంజ్ వ్యూస్.. చేంజ్ లైవ్స్ ' పేరిట ఈవెంట్‌ను నిర్వహించారు. ఈవెంట్ శుక్ర, ఆదివారాలు రెండు రోజుల పాటు కొనసాగుతుందని నిర్వాహకురాలు ప్రియదర్శిని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు ఆటల పట్ల వారికి ఆసక్తిని పెంపొందించే దిశగా నవ్వీనీ స్పోర్ట్స్ కంపెనీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈవెంట్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. స్పోర్ట్స్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి తమ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈవెంట్‌లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో టెన్నిస్, టేబుల్ టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్, బ్మాడ్మింటన్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర నిర్వాహకులు మనోజ్, జాహ్నవి, విజయ్, సిమ్రాన్, బాలాజీ, నృత్య శిక్షకులు విజయటపురాణి, విజయ్ తేజ్‌లు పాల్గొన్నారు.



కొత్తపేట డివిజన్ సత్యానగర్‌లోని ఓక్‌ఉడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజపల్లి నాగమల్లు మాట్లాడుతూ బాల్య దశ నుంచే విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించుకోవడం వలన భవిష్యత్తులో వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు. -(మన్సూరాబాద్)

తెలంగాణ యువజన సమాఖ్య (టీవైఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నల్ల మహేష్



నల్ల మహేష్‌కు నియామక పత్రం అందజేస్తున్న పిల్లుట్ల శ్రీనివాస్

మన్సూరాబాద్: తెలంగాణ యువజన సమాఖ్య (టీవైఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నల్ల మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎల్బీనగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పిల్లుట శ్రీనివాస్ ఉత్తర్వులను జారీ చేసి నియామక పత్రాన్ని నల్ల మహేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా యువతను ఐక్యంగా స్నేహ భావంతో ఉంచడమే లక్ష్యంగా టీవైఎస్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రధానకార్యదర్శి దుప్పటి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు కోటిరెడ్డి, సభ్యులు శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుకోవడానికి వెళ్లిన బాలుడు అదృశ్యం



ప్రశాంత్

మన్సూరాబాద్: ఆడుకోవడానికి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఎల్బీనగర్, ఎన్టీఆర్‌నగర్‌లో నివసించే శివాజీ వృత్తిరీత్యా చిరు బండారాలు అమ్మే వ్యాపారస్తుడు. పది రోజుల క్రితం శివాజీ అక్క సునీత తన కుమారుడైన ప్రశాంత్ (9)తో కలిసి ఎన్టీఆర్‌నగర్‌కు వచ్చింది. ఈ నెల3న సాయంత్రం 5గంటల సమయంలో బాలుడు ప్రశాంత్ ఆడుకునేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. బాలుడి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు, బంధువులు, మిత్రులో ఇళ్లలో వెతికినా జాడ తెలియరాలేదు. బాలుడి మామ శివాజీ ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హయత్‌నగర్ తహసీల్దార్‌కార్యాలయానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించండి

మన్సూరాబాద్: హయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కడారి యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కడారి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ హయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించిన విద్యుత్ బిల్లును చెల్లించకపోవడం వలన టీఎస్ఎస్‌పీడీసీఎల్ అధికారులు కరెంటు సరఫరాను నిలిపివేశారని తెలిపారు. కరెంటు సరఫరాను నిలుపుదల చేయడం వలన తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో చేపట్టే పనులు నిలిచిపోవడంతో రైతులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

డ్రైనేజీ మురుగుపై రెండు కాలనీల ఘర్షణ

పరస్పరం దాడి చేసుకున్న స్థానికులు

శాంతింపజేసిన పోలీసులు, కార్పొరేటర్



ఇళ్లముందు చేరిన మురుగునీరు



ఇరు వర్గాలతో మాట్లాడుతున్న పోలీసులు



స్థానికులను అడిగి సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

వనస్థలిపురం:నిరంతరం పొంగుతున్న ఓ డ్రైనేజీ రెండు కాలనీల మధ్య ఘర్షణకు కారణమయ్యింది. తమ కాలనీలో మురుగు పారడానికి మీరే కారణం అంటూ ఇరు కాలనీల ప్రజలు పరస్పరం దాడికి పాల్పడ్డారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పద్మావతినగర్ బ్యాంకు కాలనీ, పీవీఆర్ కాలనీల మధ్య ఈ వివాదం శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. డివిజన్ శివారులో పీవీఆర్, పద్మావతి కాలనీలు పక్కపక్కనే ఉంటాయి. గత కొన్ని రోజులుగా కాలనీ సరహద్దులో ఉండే డ్రైనేజీలు పొంగుతున్నాయి. దీంతో సిబ్బంది పీవీఆర్ కాలనీలో ఉండే మ్యాన్‌హోల్ నుంచి మురుగును పక్కనే ఉండే గడ్డిపొలాలకు మళ్లించారు. దీంతో మురుగు గడ్డిపొలాలకు వెళ్తోంది. పక్కనే ఉన్న పద్మావతి బ్యాంకు కాలనీకి చెందిన 5కుటుంబాల నుంచి వచ్చే నీరు కూడా దీనిగుండానే వెళ్తోంది. ఇటీవల సదరు మ్యాన్‌హోల్ పొంగడంతో పీవీఆర్ కాలనీవాసులు తమ మ్యాన్‌హోల్‌కు వస్తున్న పద్మావతి కాలనీ లైన్‌ను మూసివేశారు. దీంతో పద్మావతి కాలనీలో ఉన్న రెండు మ్యాన్‌హోళ్లు పొంగి 5కుటుంబాలు మురుగుతో సహవాసం చేసే పరిస్థితి దాపురించింది. ఈ నేపథ్యంలో వారు కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్థానికులతో కలిసి మూసివేసిన దాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. మా కాలనీకి వచ్చే తొలగిస్తావా అంటూ పీవీఆర్ కాలనీవాసులు ఆయనపై దాడిచేశారు. దీంతో ఇరు కాలనీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. విషయం తెలుసుకున్న పోలీసులు, కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. శాశ్వత పరిష్కారంగా ట్రంకులైన్‌ను నిర్మిస్తున్నామని, తాత్కాలికంగా మురుగు సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో విషయంపై చర్చించారు. కాగా తనపై దాడి చేసిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చంద్రశేఖర్‌రావు తెలిపారు.

చైతన్యపురి డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా తీర్చుతాం



చైతన్యపురిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి

హస్తినాపురం: చైతన్యపురి డివిజన్ కాలనీల్లో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగ తీరచడానికి శాయాశక్తుల కృషిచేస్తున్నానని, తన కృషికి టీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సమస్యలు తీర్చడానికి కొండంత తోడ్పాటునందిస్తుందని,కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం డివిజన్‌లోని గణేష్‌పురి కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలు తీర్చడానికి ప్రస్తుతం సుమారు రూ.10కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల పనులు వివిధ కాలనీల్లో కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, యాకయ్యగౌడ్, లక్ష్మీనారాయణ, యాదగిరి, సుధకర్, శ్రీను, వెంకటేష్, పాల్గొన్నారు.

పచ్చదనానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్

చంపాపేట: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు, పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ నగరానికి బాటలు వేయాలని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్ అన్నారు. డివిజన్‌లోని కమలనగర్ నుంచి వివేక్‌నగర్ వరకు రహదారిపై ఉన్న చెత్తను తొలగించి శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛనగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని అన్నారు. కాలనీల్లో చెత్తను వేయకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ హార్టికల్చర్ అధికారి నాగేంద్ర, స్థానిక కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

'శాంతినికేతన్'లో బాల్య వివాహాలపై అవగాహన



శాంతినికేతన్ టాలెంట్ స్కూల్లో బాల్య వివాహాలు, మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

హయత్‌నగర్: వనస్థలిపురం షీ టీం ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని శాంతినికేతన్ టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం మహిళల భద్రత, బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా షీ టీం ప్రతినిధులు విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో మోస పోవటం వంటి విషయాలతో పాటు ఆత్మ సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అమ్మాయిలు అబ్బాయిలు, లేదా యువకుల నుంచి ఏ రకమైన వేధింపులకు వచ్చినా వెంటనే షీ టీం వాట్సాప్‌కు, లేదా ఫేస్‌బుక్‌కు మెసేజ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఇన్‌చార్జి యాదయ్య, ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు సుమలత, మహేష్, నవీన్, పాఠశాల చైర్మన్ రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ పానిశ్రీ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే చేతి వృత్తులకు న్యాయం



మల్లాపురం గోవిందచార్యులను సన్మానిస్తున్న రాఘవచారి తదితరులు

చంపాపేట: గతంలో ఎన్నడు లేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో చేతి వృత్తులకు న్యాయం చేకూరుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కోశాధికారి విజుమూరి రాఘవచారి అన్నారు. తెలంగాణ స్వర్ణకారుల సంఘం రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రథమ అధ్యక్షుడు మల్లాపురం గోవిందచార్యుల 101వ జన్మదినం సందర్భంగా ఖైరతాబాద్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గోవిందాచార్యుల దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవచారి మాట్లాడుతూ స్వర్ణకారులను చైతన్యం చేయడంతో పాటు, వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని ఆయన సేవలు సంఘానికి మరింత అవసరమన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తమ సామాజిక వర్గానికి స్పీకర్ పదవి ఇచ్చి సీఎం కేసీఆర్ తమకు ఎంతో గౌరవం దక్కేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు మహేశ్వరంజగదీశ్వరచారి, కందుకూరి పూర్ణాచారి, కీసర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 31కల్లా 'మిషన్‌భగీరథ'నీరు

హర్షగూడలో పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం, జనవరి 5: మిషన్ భగీరథ కింద మార్చి 31కల్లా ఇంటింటికి నీరు అందించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని హర్షగూడ గ్రామంలో మిషన్ భగీరథ కింద ఇంటింటికి పైపులైన్ పనులను ఆయన గ్రామ సర్పంచ్ శాలిలక్ష్మన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడతూ ఆడపడుచుల కష్టాలు పడకుండా అర్బన్ మిషన్ భగీరథ ఇంటింటికి సురక్షితమైన మంచినీరు అందించడానికి జోరుగా సాగుతున్నాయన్నారు. ఇటీవలే చుట్టు పక్కల 7 మండలాలకు నీరు అందించే ముచ్చర్ల వాటర్‌ప్లాంటు పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ నెల 28న ముచ్చర్లలో ఇంటింటికి నీరు అందించడంలో ట్రాయల్ రన్ చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికి మొత్తంలో 92 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. సీఎం కేసీఆర్ అనుకున్న సమయానికి రాష్ట్ర ప్రజలకు ఇంటింటికి నీరు అందించేలా హెచ్ఎండీఏ, గ్రామీణ నీటి సరఫరా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం మండలంలోని మొత్తం 29 గ్రామాల్లో 159 కిలోమీటర్లు పైపులైన్లకు రూ.23.64 కోట్లు నిధులు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. అంచనా ప్రకారం హర్షగూడలో ఇంటింటికి పైపులైన్‌కు రూ.57 లక్షలు, జాండమర్రితాండకు రూ.7.50లక్షలు పనులు కొనసాగుతున్నాయన్నారు. అదేవిధంగా గత ఎన్నికల్లో ఎజెండాలో లేని పనులు తీసుకొని ప్రజల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకుసాగుతున్నదన్నారు.



హర్షగూడలో ఇంటింటికి నల్లా పైపులైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

రైతుల సంక్షేమం కోసం 24 విద్యుత్ సరఫరా జనవరి నుంచి ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాలయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గంగపురం జ్యోతి లక్ష్మినర్సింహారెడ్డి, వైస్ చైర్మెన్ ఉప్పునుంతల శ్రీనివాస్, డైరెక్టర్ బాట సురేశ్, ఎంపీటీసీ లింగం సురేశ్, టీఆర్ఎస్ నాయకులు పరిగి రాఘవేందర్‌రెడ్డి, బోద జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, శామ్యూల్‌రాజ్, బూడిద శ్రీకాంత్‌గౌడ్, బషీర్, బాకి ప్రకాశ్, వార్డుసభ్యులు శివ, ఆర్.కృష్ణయ్య, పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలు , గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

పాఠశాలలతోనే సమాజాభివృద్ధి

రాష్ట్ర పర్యవేక్షణ బృదం సభ్యుడు ప్రసాద్



పులిమామిడి పాఠశాలలో మాట్లాడుతున్న ప్రసాద్

కందుకూరు, జనవరి 5 : పాఠశాలల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ పాఠశాల పర్యవేక్షణ బృదం సభ్యుడు ఎల్.ఎన్. ప్రసాద్ అన్నారు. అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన ఉదయం మండల పరిధిలోని గూడూరు ప్రభుత్వ పాథమిక పాఠశాలకు ప్రార్థనా సమయానికి చేరుకొని అసెంబ్లీ నిర్వాహణ విధానాన్ని గమనించారు. అక్కడి నుంచి పులిమామిడి ఉన్నత పాఠశాల మరియు మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను సందర్శించి అభ్యసనాభివృద్ధికి సంబంధించిన విద్యార్థుల ప్రగతి, విద్యార్థుల కనీస సామర్థ్యాల సాధన, రికార్డులను పరిశీలించారు. ఆయా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న కృత్యాలను, పాఠశాలలో అమలవుతున్న నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల బ్యాగ్ బరువును తూకం వేసి నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగుల పిల్లలందరికీ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక□ వసతులు కల్పించి ఆకర్షిణీయంగా తీర్చిదిద్దుతున్నదన్నారు. ఉపాధ్యాయులు మరింత కష్టపడి మంచి ఫలితాలను తీసుకురావాలన్నారు. ఆయన వెంట కందుకూరు మండల విద్యాధికారి మద్దుల వేణుగోపాల్‌రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

డంప్‌యార్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం



మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, చైర్మన్ సామ నర్సింహగౌడ్

బడంగ్‌పేట, జనవరి 5 (నమస్తే తెలంగాణ): బడంగ్‌పేట నగరపంచాయతీ పరిధిలో డంప్‌యార్డ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు బడంగ్‌పేట నగరపంచాయతీ చైర్మన్ సామ నర్సింహగౌడ్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. చెత్త సమస్యతో నిత్యం ఇబ్బంది పడుతున్నామని ఆయన వివరించారు. చెత్త వేయడానికి స్థలం కొరత ఉందన్నారు. ఏ వార్డులో కూడా చెత్త వేయనివ్వడం లేదన్నారు. అందుకు మంత్రి కేటీఆర్ స్పందిస్తు తప్పకుండా త్వరలోనే చెత్త సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారని సామ నర్సింహగౌడ్ తెలిపారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి చెత్త డంప్‌యార్డ్‌ను ఏర్పాటు చేయిస్తానని మంత్రి భరోసా ఇచ్చారన్నారు. అన్ని మున్సిపాలిటీలకు కేటాయించిన విధంగానే బడంగ్‌పేట నగర పంచాయతీకి రూ.10 లక్షలు నిధులు కేటాయించారని ఆయన అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బడంగ్‌పేట నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌లో ఇమడలేకనే ఇంటిపార్టీలోకి చేరికలు

ఎమ్మెల్యే కృష్ణారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన పలువురు



ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సమక్షంలో అనుచరులతో టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు పరిగి మహేందర్‌రెడ్డి, ఇతర నాయకులు

మహేశ్వరం, జనవరి 5: కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నందున ఆపార్టీకి రాజీనామాలు చేసి టీఆర్ఎస్ ఇంటి పార్టీలో చేరుతున్నారని మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని సుభాన్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు పరిగి మహేందర్ రెడ్డి తన అనుచరులతో ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరవయేండ్లు అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్రాకు ధారాదత్తం చేయడంతోనే తెలంగాణలో సకల జనులు కేసీఆర్ వెంట ఉండి ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో పోరాడిన ఘనత టీఆర్ఎస్ కాబట్టి ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. ఎన్నికల్లో ఇవ్వని హామీలు, ఎజెండాలో లేనివి కూడా ఎన్నో కొత్త సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుంటున్నారని అన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ వచ్చే వానాకాలం, యాసంగి సాగుకు కలిపి ఎకరాకు 8 వేలు టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. పరిగి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని, ఆపార్టీతో ప్రజలకు మేలు జరుగదన్నారు. టీఆర్ఎస్ ఇంటి పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సంక్షేమపథకాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ చైర్మెన్ పర్గి రాఘవేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, ఉపసర్పంచ్ జి.పాండు, వడ్ల బిక్షపతి, రంజిత్‌కుమార్, పి.ప్రభాకర్‌రెడ్డి, నర్సింహా, భాస్కర్, రమేశ్, యూత్ అధ్యక్షుడు కె.ఆంజనేయులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



జిల్లా ఆడిటింగ్ అధికారిణి రేవతి జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆడిటింగ్ అంతా బాగానే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అధికారులు రమేష్, కళ్యాణి, గపూర్, సువర్ణ, మున్సిపాలిటీ కమిషనర్ సాబేర్‌అలీ, వనం రాంచందర్ పాల్గొన్నారు. **– పహాడీషరీఫ్, జనవరి 5**



ప్రభుత్వం వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు ఇచ్చే పెన్షన్ల విషయంలో ఇటీవల బాలాపూర్ మండలం కొత్తపేటలో కేశవగిరి పోస్టాఫీస్‌కు చెందిన పోస్టుమ్యాన్ శ్రీనివాస్ అనే వ్యక్తి పెన్షన్‌దారులు వేలిముద్రలు సరిపోతున్నా ఆన్‌లైన్‌లో పనిచేయడం లేదన్న సాకుతో పెన్షన్ల గోల్‌మాల్ జరిగిందని పెన్షన్‌దారులు బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మిగతా చోట్ల కూడా పెన్షన్‌లు సరిగా ఇస్తున్నారా లేదా అని జల్‌పల్లి మున్సిపాలిటీ అధికారులు శ్రీరాం కాలనీలో సర్వేచేస్తున్నారు. రెండు రోజుల్లో సర్వే పూర్తవుతుందని అధికారులు తెలిపారు. **– పహాడీషరీఫ్, జనవరి 5**

'పరిసరాల పరిశుభ్రత అవసరం'

పహాడీషరీఫ్, జనవరి 5: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ సాబెర్ అలీ అన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా శుక్రవారం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాం కాలనీ, షాహీన్‌నగర్, ఎర్రకుంట, పహాడీషరఫ్, కొత్తపేట తదితర కాలనీ, బస్తీలలో స్వచ్ఛతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉదయమే చెత్తవేస్తున్న ప్రాంతాల్లో ముగ్గులు వేసి ఈ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని సిబ్బంది సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతికాలనీ, బస్తీవాసులు ప్రతీ ఒక్కరు సహకరిస్తేనే స్వచ్ఛత సాధ్యమవుతుందన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు సాధించేందుకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ అధికారి మోయిన్ బాబా, ఖాజా, సూపర్‌వైజర్లు అంజయ్య, జావిద్, బుడుమాల కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



జేజే గార్డెన్ సమీపంలో చెత్త వేసే ప్రాంతంలో ముగ్గులు వేస్తున్న సిబ్బంది

మహేశ్వరం

ntnews.com nthyd.com

అసైన్డ్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి



అనాజ్‌పూర్ అసైన్డ్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి5: అనాజ్‌పూర్ గ్రామంలోని సర్వేనం 275,276,277, 278, 281లో ఉన్న అసైన్డ్ భూమి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం మండల తహసిల్దార్ సిహెచ్ విజయకు వినతి పత్రం సమర్పించారు. గతంలో ప్రభుత్వం 100 మందికి పట్టాలు ఇచ్చిందని అప్పటి నుంచి సాగు చేసుకుంటున్నామని తెలిపారు. పస్తుతం పహానిలో మత పేరు రావడంలేదని వివరించారు. పహానిలో తమ పేర్లను నమోదు చేసి పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. అ కార్యక్రమంలో బాధితులు పెండ్యాల భిక్షపతి, కావాలి రాములు, ఎర్కలి మహేష్, ఇంజమూరి రవీందర్, తాటిపల్లి సామయ్య, పాలెం వెంకటయ్య, మండలి పోచయ్య, ఎర్కలి కృష్ణ తదితరులు ఉన్నారు.



మండలంలోని తుక్కుగూడలో పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దేవరాయ సుధాకర్ శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని తుక్కుగూడతో పాటు ఎన్ డీతాండ, పెండ్యాల్, కల్వకోల్ గ్రామాలలోని 587 ఆవులకు, 1,346 బర్రెలకు గాలికుంటు వ్యాధి టీకాలు ఇచ్చామని తుక్కుగూడ పశువైద్యాధికారి రాపోల్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశు వైద్య సిబ్బంది ఉన్నారు. – మహేశ్వరం



సావిత్రిభాయి పూలే 187వ జయంతి వేడుకల సందర్భంగా హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ వాసి అడ్వకేట్ చాకలి సామయ్యకు సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నాడు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక హైకోర్టు కావాలని కీలక పాత్ర పోషించినందుకు, సామాజికంగా మండలంలోని మూగ జీవాలకు ప్రాథమిక చికిత్సలు అందిస్తున్నందుకు ఈ ఆవార్డు దక్కింది. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. (మహేశ్వరం)

‘గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి’

కందుకూరు, జనవరి 5: పాడి రైతులు ఆవులు, గేదెలకు వ్యాధుల సోకకుండా తప్పకుండా టీకాలు వేయించుకోవాలని మండల ఇన్‌చార్జి పశువైధ్యాధికారి డాక్టర్ శంకరయ్య అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని చిప్పలపల్లి, మాదాపూర్ గ్రామాల్లో గేదెలకు 569 ఆవులకు 488 టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాధి సోకిన పాడి పశువులు బక్కచిక్కుతున్నాయని, ప్రాణాలకే ముప్పువాటిల్లుతుందని చెప్పారు. ప్రభుత్వం ఈ వ్యాధిని నిర్మూలించాడానికి ఉచితంగా టీకాల కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. చికిత్స కన్నా నివారణే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైధ్య సిబ్బంది నర్సింహారెడ్డి, ఆంజనేయులు, లింగం, అంజయ్య అప్పర్ సామయ్య జంగయ్య, చైతన్య, వసంతకుమారి అష్రఫ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి ఘనత సీఎం కేసీఆర్‌దే

- ○ మూడున్నర ఏండ్లలో నియోజకవర్గంలో రూ.861 కోట్ల అభివృద్ధి
- ○ సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి
- ○ జోనల్‌స్థాయి కార్యకర్తల శిక్షణలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



బాటసింగారంలో జరిగిన టీఆర్‌ఎస్ జోనల్ కార్యకర్తల శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 5: తెలంగాణ రాష్ర్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌దేనని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని కొహెడ, ఉమర్‌ఖాన్‌గూడ, అనాజ్‌పూర్, గండిచెరువు, లష్కర్‌గూడ, మజీద్‌పూర్, బాటసింగారం గ్రామాల టీఆర్‌ఎస్ కార్యకర్తలకు బాటసింగారంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన జోనల్ కార్యకర్తల శిక్షణా శిభిరానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త, నాయకుడు అంకిత భావంతో పని చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కార్యకర్తలు ప్రజా ప్రతినిధులుగా ఎదగడానికి గ్రామస్థాయిలో శక్తివంచలేకుండ శ్రమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ పార్టీ నేడు సిఎం కేసీఆర్ ఋనేతృత్వంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. సమైఖ్య రాష్ట్రంలో ఏ గ్రామం కూడ అభివద్ధికి నోచుకోక వెనుకబడిపోయాయన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతీ గ్రామానికి ప్రభుత్వ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మూడున్నర సంవత్సర కాలంలో ప్రభుత్వ సహకారంతో రూ. 861 కోట్లు ఖర్చు చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు యన తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో అర్హులందరికి అందేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. స్థానక సంస్థల ఎనికల్లో పార్టీ కార్యరక్తలు సమిష్టిగా ఉండి అన్ని గ్రామాల్లో టీఆరెస్ జండా ఎగరవేయాలన్నారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. టీఆర్‌ఎస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అంతకు ముందు మూడు గంటల పాటు కార్యకర్తలకు వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆనంద్, కుటుంబ వికాస నిపుణురాలు కవిత శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండ్లపల్లి హరిత గౌడ్, ఇబ్రహీపట్నం మార్కెట్ కమిటి ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొత్త కిషన్‌గౌడ్, కందాళ బలదేవరెడ్డి, సర్పంచ్ నోముల జయశ్రీ, ఉపసర్పంచ్ జక్కుల ఆంజనేయులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కోట రాంరెడ్డి, నాయకులు బబ్బూరి దేవేందర్‌గౌడ్, సందుల బాల్‌రాజ్‌గౌడ్, నోముల జగదీశ్వర్, కోట వెంకట్‌రెడ్డి, పట్బాచారి, జంగయ్య, వెంకటేష్‌యాదవ్, జంగయ్యయాదవ్, శేఖర్ కురుమ, బాలయ్య, రవీందర్, కందుకూరి మల్లారెడ్డి, కర్రె తిరుమల్‌రెడ్డి, ఒంటెద్దు మల్లేష్, ఎర్రవెల్లి ఉమాకాంత్, పన్నీరు రాజేష్, తాటిపల్లి నవీన్‌గౌడ్, రాజారాంచారి, ధన్‌సాగర్‌రెడ్డి, మహారాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామసభల్లో ప్రజాసమస్యల వెల్లువ

హయత్‌నగర్, జనవరి 05: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇంజాపూర్, కమ్మగూడ గ్రామాల్లో శుక్రవారం సర్పంచ్‌లు నోముల దయానంద్ గౌడ్, వలిగె బాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ప్రజా సమస్యల వాడి వేడి చర్చ జరిగింది. ఇంజాపూర్ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి పూనుకోలవాలని ప్రజలు కోరారు. శ్మశాన వాటిక నిర్మాణం, జిడ్పీహెచ్‌ఎస్ ప్రహరీ నిర్మాణం, స్కూల్ వద్ద బోర్డు ఏర్పాటు చేయుట, వెంకటేశ్వరకాలనీలో సీసీరోడ్డు నిర్మాణం, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల వివరాలు ఎంపీడీవోకు పంపడం, గ్రామంలో పందులు, కుక్కల నివారణపై చర్యలు వంటి సమస్యలపై సభలో తీర్మాణాలు చేశారు. సర్పంచ్ దయానంద్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్ల నిర్మాణం గురుంచి అధికారులకు ప్రతిపాదనులు పంపామన్నారు. దశల వారిగి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామనారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొక్క గోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీధర్, స్వరూప, శోభ, రమేష్, సుజాత, బుచ్చయ్య, పావని, అశోక్, మురళీధర్, ప్రజలు పాల్గొన్నారు. అలాగే కమ్మగూడ గ్రామంలో ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. లక్ష్మీనగర్, ఇందిరమ్మ నగర్, సుందరయ్య నగర్ కాలనీల్లో మౌళిక వసతుల కల్పనుక కృషి చేయాలని కళ్యాణ్ సభలో కోరారు. ఆయా కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యస్థలు, త్రాగునీరు సరిగ్గా లేక కాలనీల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వివరించారు. మరుగుదొడ్ల నిర్మాణ బిల్లులను అందజేయాలని పలువురు సభలో విన్నవించారు. దీంతో ఇంటి నెంబర్ల కోసం ధరఖాస్తు చేసుకున్న సుందరయ్య కాలనివాసులకు వెంటనే ఇంటి నెంబర్లు కెటాయించాలని కాలనీవాసుల కోరారు. సర్పంచ్ వలిగె బాబు మాట్లాడుతూ గ్రామంలో వాటర్ లైన్లు, డ్రైనేజి పైప్‌లైన్లు చాలా కాలం క్రితం వేయడంతో తరుచూ పగిలిపోతున్నాయని వాటి మరమ్మతులతో అదనపు భారం పడుతుందన్నారు. దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. లక్ష్మీనగర్, సుందరయ్య నగర్, ఇందిరమ్మ నగర్‌లలో వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుజాతామోహన్‌నాయక్, ఉపసర్పంచ్ అయిలయ్య, వార్డు సభ్యులు, ప్రజలు ఉన్నారు.

పంటలకు ‘ఫసల్ బీమా’లో అధికారుల నిర్లక్ష్యం

మహేశ్వరం, జనవరి 5: మండలంలోని గ్రామాలలో రైతులు పండిస్తున్న పంటలకు ఫసల్ బీమా చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని సభ్యులు ఆరోపించారు. ఇందుకు వ్యవసాయాధికారులు సభ్యులకు సరైన సమాధానం చెప్పారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ సమావేశ గదిలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెంటమల్ల స్నేహాసురేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు పలు అంశాలపై చర్చించారు. గ్రామాలలో వ్యవసాయ విస్తరణాధికారులు ఎంత తిరిగినా రైతులు సరైన సమయంలో స్పందించనిది తామేమి చేయాలని చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా కింద గతంలో కట్టుకున్న కేంద్రం నుంచి బీమా అందలేదని రైతులు స్పందించలేదని చెప్పారు. సభలో బీజేపీ సభ్యులు రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్నది శూన్యమని.. అంతా కేంద్రమే అన్నట్లుగా వ్యవహరించడం బాగాలేదని టీఆర్‌ఎస్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. క్రాఫ్‌లోన్ కొందరికి రైతులకు అందలేదని సభ్యులు ఆరోపించగా ఇతర మండలాల్లోని బ్యాంకులలో రైతులు రుణాలు తీసుకున్నారని, ఆబ్యాంకు అధికారులు సరైన సమయంలో స్పందించనందునే మాఫీకాలేక పోయిందన్నారు. మళ్లీ ప్రభుత్వం మాఫీ కాని రైతుల వివరాలు ప్రభుత్వం నివేదిక అడుగగా పంపించామన్నారు. ఉద్యాన రైతులకు సబ్సిడీలో విత్తనాలు, నారు అందించాలని అడుగగా వచ్చే వానాకాలం వరకు సబ్సిడీ కింద విత్తనాలు ఇస్తున్నారని ఉద్యాన అధికారులు జయ్‌రాజ్, బలరామ్ తెలిపారు. ఇబ్రాహీంపట్నంలో ప్రభుత్వం క్రాప్ కాలనీ కింద మూడు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపడుతుందన్నారు. ఆ ప్రాజెక్టు సక్సెస్ అయితే రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుందన్నారు. ప్రభుత్వం గొల్ల, కుర్మలకు సబ్సిడీ కింద మండలంలోని 7 గ్రామాలలో 233 యూనిట్ల గొర్రెలు ఇచ్చామన్నారు. అందులో గొర్రెలకు 1233 పిల్లలు పుట్టినవని తుక్కుగూడ పశువైద్యాధికారి రాపోల్ శ్రావణ్‌కుమార్ సభలో గర్వంగా చెప్పారు. మంఖాల్ సర్వేనెంబర్‌లోని సర్ధార్‌నగర్‌లో131 నెంబర్‌లో తుక్కుగూడ స్థానికులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని గ్రామ సర్పంచ్ దేవరాయ సుధాకర్ సభలో డిమాండ్ చేశారు. సభలో పలు అంశాలపై సభ్యులు, సర్పంచ్‌లు చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ ఈశ్వర్‌నాయక్, వైస్ ఎంపీపీ స్వప్ననవీన్, ఎంపీడీవో నీరజ, సింగిల్‌విండో ఛైర్మెన్ పోతర్ల అంబయ్యయాదవ్, తహసీల్దార్ తెన్మోజీ, పలు శాఖల అధికారులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం

పారిశుధ్యంపై అవగాహన అవసరం

నగరపంచాయతీ ఛైర్‌పర్సన్ ధనలక్ష్మి



ర్యాలీలో పాల్గొన్న ఛైర్‌పర్సన్ ధనలక్ష్మి, కమిషనర్ జగన్ కౌన్సిలర్లు గౌని భాస్కర్‌గౌడ్, పాడి జంగయ్య తదితరులు

పెద్దఅంబర్‌పేట, జనవరి 5: ప్లాస్టిక్, పారిశుధ్యం, బహిరంగ మల మూత్ర విసర్జనల ద్వారా కలిగే అనార్థాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలని నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని పసుమాములలో స్థానిక విద్యార్ధులతో స్వచ్ఛ సర్వేక్షణ్ 2018పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తడి, పొడి చెత్తను వేరు చేయుట, మొక్కలు నాటడం వంటి అంశాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జగన్, ప్రజాప్రతినిధులు కృష్ణారెడ్డి, గౌని భాస్కర్‌గౌడ్, పాడి జంగయ్య, నాయకులు ఈధమ్మల బలరాం, అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏఐటీయూసీ ఆటో యూనియన్ కార్మికులకు 15వ వార్డు కౌన్సిలర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి హరిసింగ్ నాయక్ గుర్తింపు కార్డులను శుక్రవారం అందజేశారు. కార్మికులకు ప్రభుత్వం నుంచి అందే అన్ని సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగేశ్, యాదగిరి, గణేశ్, ప్రసాద్, జంగయ్య, జయమ్మ, శ్రీను, స్వామి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. – పెద్దఅంబర్‌పేట

అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ..



మజీద్‌బండా అర్బర్ స్కూల్ సమీపంలో రహదారిపై డ్రైనేజీ



మ్యాన్‌హోల్ నుంచి పారుతున్న మురుగు

- క్యామ్‌లెట్‌కాలనీలోప్రధాన రహదారి.. చెరువును తలపిస్తున్నవైనం
- ఇబ్బందుల్లో వాహనదారులు..
- చర్యలు తీసుకుంటాం : కార్పొరేటర్ హమీద్ పటేల్

శేరిలింగంపల్లి, జనవరి 05 : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మజీద్‌బండా క్యామ్‌లెట్ కాలనీలో డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతుంది. కాలనీ ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయి చిన్నపాటి చెరువును తలపిస్తుంది. మజీద్‌బండా క్యామ్‌లెట్ కాలనీ, గౌతమి ఎన్‌క్లేవ్‌ల డ్రైనేజీ మ్యాన్ హోళ్లు పొంగిపొర్లుతూ రహదారిని ముంచెత్తడంతో పరిస్థితి తీవ్రంగా మారింది. ఫలితంగా స్థానిక కాలనీ వాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు లీకై సమీపంలోని రహదారిపై చేరడంతో పూర్తిగా మోకాళ్ల లోతు డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో స్థానికులు పడుతున్న పాట్లు వర్ణణాతీతం.

వెంటనే చర్యలు తీసుకునేలా చూస్తా..



క్యామ్‌లెట్ లేఅవుట్ కాలనీ, అర్బర్ స్కూల్ సమీపంలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రహదారిపై నిలిచిన నీటిని తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

–హమీద్ పటేల్, కార్పొరేటర్

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం..



డ్రైనేజీ నీరు వారం రోజులుగా పొంగిపొర్లుతూ రోడ్డుపై చేరడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధానంగా అర్బర్ స్కూల్ సమీపంలో ఈ సమ స్య జఠిలంగా మారింది. రాకపోకలతో బీజీగా ఉండే రహదారిపై ట్రాఫిక్‌జాం సైతం నెలకొంటుంది.

–మునీశ్వరరావు, మజీద్‌బండా

గుర్తు తెలియని యాచకుడి మృతి



శేరిలింగంపల్లి, జనవరి 05: గుర్తు తెలియని యాచకుడు మృతి చెందిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ ఇనార్బిట్ మాల్ ఎదురుగా ఐలాండ్ ప్రహరీ సమీపంలో గుర్తు తెలియని యాచకుడి మృతదేహాన్ని రయదుర్గం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వయస్సు 60 సంవత్సరలు ఉంటాయని యాచకుడి వివరాలు తెలియవని పేర్కొన్నారు. చలి తీవ్రత, లేదా ఆకలితో మృతి చెంది ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ దవాఖానల ఫోన్ నెంబర్లు

ఉస్మానియా జనరల్ దవాఖాన	**040-24600146**
ఈఎన్టీ దవాఖాన కోఠి	**040- 24742321**
కింగ్‌కోఠి జిల్లా దవాఖాన	**040- 24753474**
సరోజినీదేవీ కంటి దవాఖాన మెహిదీపట్నం	**23317274**
ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన రెడ్‌హిల్స్	**23397000**
సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన	**24653422**
నీలోఫర్ చిన్న పిల్లల దవాఖాన రెడ్‌హిల్స్	**23307379**

పీజేఆర్ స్టేడియంలో 'నమస్తే తెలంగాణ' ముగ్గుల పోటీలు

చందానగర్, జనవరి 5(నమస్తే తెలంగాణ): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 'నమస్తే తెలంగాణ' శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడమైనది. హోప్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈనెల 9న మంగళవారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను రూ.5000, 3000, 2000 విలువైన బహుమతులతో పాటు పలువురికి ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుంది. పోటీల్లో పాల్గొనదలచిన ఔత్సాహిక మహిళలు ఫోన్ నెంబర్ 9949701036, 8142535336 లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలి.

కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన



మధురానగర్ కాలనీలో అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ సాయిబాబా

శేరిలింగంపల్లి, జనవరి 05: డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం మధురానగర్ కాలనీలో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులకు అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సీసీ రోడ్డు మరమ్మతులు, యూజీడీ నిర్మాణ పనులు త్వరలో చేపట్టి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఈఈ సుదర్శన్, ఇన్‌చార్జి డీఈ సంగప్ప, ఏఈ కనకయ్య, వార్డు కమిటీ సభ్యురాలు అంజమ్మ, నాయకులు వెంకటేష తదితరులు పాల్గొన్నారు.

గణపతి హోమం



చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్‌లోని శ్రీ విశాఖ శారదా పీఠపాలిత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో సంకట హర చతుర్థిని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి హోమం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

–చందానగర్, నమస్తే తెలంగాణ

పీజేఆర్ స్టేడియంలో 'అగ్నిహోత్రం'



అగ్నిహోత్రంలో పాల్గొన్న కార్పొరేటర్ నవతారెడ్డి సురేష్ దంపతులు

చందానగర్, జనవరి 5(నమస్తే తెలంగాణ): భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆద్వర్యంలో అగ్ని హోత్రం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, సురేష్ దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి యజ్ఞం చేశారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి యోగాభ్యాసకులందరు కలిసి సహపంక్తి భోజనాలు ఆచరించారు. భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ వెస్ట్‌జోన్ అధ్యక్షుడు గోపాల్ కృష్ణ రాజ్ పురోహిత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక చింతన కలిగి ఉండాలని, స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించి దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పాటునందించాలని సూచించారు. యోగా గురువు, యువ భారత్ రాష్ట్ర ప్రభారి శివకుమార్ పూజ్య స్వామి రాందేవ్ బాబ, ఆచర్య బాలకృష్ణల సందేశాన్ని యోగాభ్యాసకులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ బ్రహ్మ రాఖీ ఆర్య, పతంజలి యోగా సమితి వెస్ట్‌జోన్ అధ్యక్షుడు రాజేందర్ రాజ్ పురోహిత్, యువభారత్ అధ్యక్షుడు విట్టల్, యోగా ప్రముఖులు జగద్దాస్, ధీరజ్, బసవేశ్వర్‌రావు, మల్లేష్, శంకర్, భూషణ్, ఉజ్వాలా, సుజాత, స్వేతా, మౌనిక, శ్రీధర్, శ్రీనివాస్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

'తడి, పొడి' చెత్తపై అవగాహన



కొండాపూర్‌లో తడి, పొడి చెత్త వేరే చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛ ధూత్ టీం సభ్యులు

కొండాపూర్, జనవరి 05 : తడి, పొడి చెత్తను వేరు చేసే విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ ధూత్ టీం సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ స్వచ్ఛత సాధనకు కృషి చేస్తున్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్, సఫారీనగర్, ఆనంద్‌నగర్ కాలనీల్లో శానిటేషన్ బృందంతో కలిసి స్థానికుల్లో అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను ఇండ్లలోనే వేరు చేసి చెత్త ఆటోల్లో మాత్రమే వేయాలంటూ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ధూత్ టీం సభ్యులు షేక్ రఫియా భేగం, కే. ప్రమీల, వార్డు కమిటీ సభ్యులు రక్తపు జంగంగౌడ్, శానిటేషన్ సూపర్‌వైజర్ రాజయ్య, ఎస్ఎఫ్ఏ నూరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న ఆకృతి ప్రదర్శన..

మాదాపూర్, జనవరి 5: మరుగున పడిన కుల వృత్తులను వెలికి తీసేదుకు కళాకారులు ఆర్థికంగా ఎదిగేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ స్పెషల్ సెక్రటరీ సీఆర్ గాయత్రీ రామచంద్రన్ పేర్కొన్నారు. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆకృతి వస్త్ర ప్రదర్శనను నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రఖ్యాతి గాంచిన కళాకారులు కులవృత్తులను రాణించలేక, ఆర్థికంగా ఎదగలేక ఇబ్బందులకు గురవున్నారన్నారు. నిర్వాహకులు ఉషా సర్వరాయలు మాట్లాడుతూ.. నగర యువతను ఆకట్టుకునే విధంగా దాదాపు 100 మంది డిజైనర్లచే రూపొందించిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. వస్త్రాభరణాలు సంస్కృతి, సాంప్రదాయాలను తెలిపే విధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రదర్శనలో 80కి పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో వస్త్రాభరణాలు, ఏటికొప్పాక, రాగి పాత్రలు, చెక్కతో తయారు చేసిన వంట సామాగ్రి చూపరులను ఆకట్టుకుంటుంది. ఢిల్లీ, ముంబాయి, పూణె, గుజరాత్, కలకత్తా, వంటి ప్రాంతాల నుంచి ప్రముఖ డిజైనర్లు పాల్గొన్నారు.

సన్మాన్ 2018 :

హస్తకళ అవార్డును ప్రముఖ చెర్యాల్ కళాకారుడు దనాల కోట వైకుంఠానికి అందజేశారు. నేత పణిజ్ సత్కారాన్ని వరంగల్ ధరినేత కార్లు కె. రాజేందర్, వి. రమేష్ లకు అందజేశారు. చదువుతో పాటు కుల వృత్తిలో నైపుణ్యం గల విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉపకార వేతనాలను అందజేశారు. విద్య, ప్రతిభ, కళ నైపుణ శిక్షణ సత్కారాన్ని ఏటి కొప్పాక గ్రామానికి చెందిన పెద్ద పాటి బ్రహ్మజీకి అందజేశారు.

సన్మాన్ 2018లో అవార్డుల అందజేత



ప్రదర్శనలో కొలువుదీరిన గృహాలంకరణ వస్తువులు

కళాకారులను ప్రోత్సహించేందుకే ప్రదర్శనలు



మరుగున పడ్డ కుల వృత్తులను వెలికి తీసేందుకు ఈ ప్రదర్శనలను ఏర్పాటు చేశాం. చేనేత కళాకారులు తమ నైపుణ్యంతో వస్త్ర, ఆభరణాలను తయారు చేయడం గొప్ప విషయం. దేశ నలు మూలల నుంచి డిజైనర్లు పాల్గొని వివిధ రకాల ఆకృతులతో సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. ఇందులో వస్త్రాలు, ఆభరణాలు, ఏటి కొప్పాక బొమ్మలు, చెక్కతో తయారు చేసిన వంట సామగ్రి, రాగి పాత్రలు చాలా బాగున్నాయి.

–శారద ఆలూరి, నిర్వాహకురాలు

రాగి పాత్రలు శరీరాన్ని కాపాడుతాయి



ఇంటికి కావలసిన వివిధ రకాల సామాన్లు సందర్శకులకు అందుబాటులో ఉంచాం. ఈ ప్రదర్శనలో ప్రత్యేకించి రాగితో తయారు చేసిన పాత్రలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. రాగి పాత్రలు కొనుగోలు చేయడానికి సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. రాగి పాత్రలను వాడటం ద్వారా శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. రాగి బ్యాక్టీరియాను అరికట్టడంలో సహాయపడుతుంది.

–ఇస్మాయిల్, కడప (నిర్వాహకుడు)

పీజేఆర్‌లో ఎట్టకేలకు బయోమెట్రిక్



బయోమెట్రిక్‌లో హాజరు నమోదు చేసుకుంటున్న సిబ్బంది

చందానగర్, జనవరి 5(నమస్తే తెలంగాణ): చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో ఎట్టకేలకు బయోమెట్రిక్ హాజరు విధానం ప్రారంభమయింది. చందానగర్ సర్కిల్ కార్యలయంలో చాలాకాలంగా బయోమెట్రిక్ విధానంతో సిబ్బంది హాజరు నమోదు చేసుకుంటుండగా, సర్కిల్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో రిజిస్టర్‌లో సంతకాల ద్వారా హాజరు నమోదు చేస్తు వచ్చారు. కాగా అవకతవకలు తలెత్తుతున్నాయని స్థానికంగా ఫిర్యాదులు వస్తుండటంతో ఎట్టకేలకు బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు.

ముగిసిన నిత్యాన్నదాన కార్యక్రమం..



అన్న ప్రసాదం స్వీకరిస్తున్న దీక్షా భక్తులతో కార్పొరేటర్ మేకా రమేష్ దంపతులు

హాఫీజ్‌పేట్, జనవరి 5: మియాపూర్ జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో శబరి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం శుక్రవారంతో 500వ రోజుకు చేరుకోవడంతో పాటు ఈ ఏడాది అన్నదాన కార్యక్రమం ముగిసింది. చివరిరోజు కార్పొరేటర్ మేకా రమేష్ దంపతులు స్వయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకా రమేష్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'కళలు, సంస్కృతి'పై అవగాహన కల్పించాలి



చర్చగోష్టిలో మాట్లాడుతున్న చిత్రకారుడు కృష్ణమాచారి తదితరులు

శేరిలింగంపల్లి, జనవరి 05: కళలు, సంస్కృతిపై ప్రతి ఒక్కరికి చిన్నతనం నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రముఖ చిత్ర కళాకారుడు, కేరళకు చెందిన కొచ్చి ముకిరిస్ ప్రతినిధి బోస్ కృష్ణమాచారి అన్నారు. కృష్ణాకృతి ఫౌండేషన్ అధ్వర్యంలో 'కృష్ణాకృతి–2018' పేరిట నగరంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గచ్చిబౌలిలోని టీ-హబ్‌లో 'కల్చరల్ ఫైనాన్సింగ్' అంశంపై చర్చాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రకారుడు కృష్ణమాచారి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతో పాటు కళలు, సంస్కృతిపై చిన్నతనం నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ(సీఎస్ఆర్) నుంచి లభిస్తున్న ఆదరణ కళలు, సంస్కృతిపై లభించడం లేదని వాపోయారు. లండన్, చైనా లాంటి దేశాల్లో కళా సంబంధిత ఉత్సవాలకు మంచి స్పందన ఉందని, మన దేశంలో కళాకారంగాలకు మరింత పొత్సాహం, ఆదరణ లభించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ టైమ్స్ సంస్థ ప్రతినిధి ఆమాన్ నాయర్‌తో పాటు పలువురు కళాకారులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : మాయ చింతమ్



స్థానికులతో ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయ చింతమ్, డీసీ మమత

శేరిలింగంపల్లి, జనవరి 05: ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయ చింతమ్ ఇవ్నాటే అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్‌లోని గోపన్‌పల్లి తాండలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపన్‌పల్లి తాండ వాసులు తమ సమస్యలు విన్నవించారు. గోపన్‌పల్లి తాండలో ఉన్న ప్రధాన రహదారిని 120 అడుగుల మేరకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, దీంతో తమ విలువైన ఆస్తులు, స్థలాలు కోల్పోవలసి వస్తుందని, దానిని 80 అడుగులకు కుదించాలని కోరారు. ఎస్టీల శ్మశానవాటికలో పవర్‌బోర్ ఏర్పాటుచేయాలని, తాండలోని బస్తీలలో పవర్‌బోర్లతో పాటు మురుగు కాలువలను నిర్మించాలని విన్నవించారు. అనంతరం ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యురాలు మాయ చింతమ్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీనివాస్, శేరిలింగంపల్లి తాహశీల్దారు తిరుపతిరావు, శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ మమత, గోపన్‌పల్లి తాండ ఎస్టీ సంక్షేమ నాయకులు రాజునాయక్, హన్మంత్ నాయక్, ఎస్. రాజు నాయక్, కిషన్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో స్థానిక మహిళలతో కలిసి ఎస్టీల సాంప్రదాయ నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.

'మన నగరం' కార్యక్రమానికి సర్వం సిద్ధం

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, అధికారులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

చందానగర్, జనవరి 5(నమస్తే తెలంగాణ): మంత్రి కేటీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'మన నగరం' కార్యక్రమానికి చందానగర్ సర్కిల్ సిద్ధమైంది. మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీఎన్ నగర్ విశ్వనాథ్ గార్డెన్స్‌లో శనివారం మన నగరం కార్యక్రమం నిర్వహించనున్నారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్, మాదాపూర్ డివిజన్లకు చెందిన కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈ సమావేశం ఉపయోగపడనున్నది. ఈ నేపథ్యంలో కార్యక్రమం కోసం ఏర్పాట్లన్నీ జోరుగా సాగుతున్నాయి. మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు మేకా రమేష్, బొబ్బ నవతారెడ్డి నిర్వహణ తీరును పరిశీలించి పలు సూచనలు సలహాలు అందజేశారు.

ప్రత్యేకంగా... ప్రణాళిక బద్ధంగా : మన నగరం కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పూర్తి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే చందానగర్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలో 100 మంది చొప్పున కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులకు, స్థానికులకు ఎంట్రీ పాస్‌లు అందజేశారు. ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, పాస్‌లు ఉన్నవారితో పాటు వివిధ విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిపి 450 మందిని మాత్రమే కార్యక్రమానికి అనుమతించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

కార్యక్రమ స్వరూపం ఇలా...

మన నగరం కార్యక్రమంలో మంత్రి కేటీఆర్‌తో పాటు నగర మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, స్థానిక కార్పొరేటర్లు ఉతాధికారులు పాల్గొననున్నారు.

రాజేంద్రనగర్
ntnews.com nthyd.com

ఆకట్టుకుంటున్న స్వచ్ఛత వాల్ పెయింటింగ్స్


- ప్రజల్ని చైతన్యం చేసేందుకు జీహెచ్ఎంసీ అధికారులు కృషి
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



ఆరాంఘర్ అండర్‌పాస్‌వే బ్రిడ్జి గోడపై వేసిన పెయింటింగ్

రాజేంద్రనగర్, జనవరి 5: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు రహదారులకు ఇరువైపులా గోడలపై వేసిన రంగు రంగుల పెయింటింగ్‌లు చూపరులను ఎంతగానో ఆకట్టుకొంటున్నాయి. అంతేకాకుండా స్వచ్ఛతను తెలిపే పేయింటింగ్స్ ఆలోచింప జేస్తూ రహదారులకు అందాన్నిస్తున్నాయి. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలలో భాగంగా ప్రజల్ని చైతన్యం చేసే అంశాలను పెయింటింగ్స్ రూపంలో వేశారు. సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా, మైలార్‌దేవ్‌పల్లి, దుర్గానగర్, శివరాంపల్లి, భవాణికాలనీ, రాజేంద్రనగర్, డైరీఫాం, అత్తాపూర్, ఉడంగడ్డ తదితర ప్రాంతాల్లోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న గోడలపై జీహెచ్ఎంసీ అధికారులు రంగు రంగుల పెయింటింగ్‌లను అందాన్నిచ్చారు. ఈ పెయింగ్స్‌లో ప్రధానంగా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయరాదు, బహి

రంగ మలమూత్ర విసర్జన చేయరాదు, మరుగుదొడ్లనే ఉపయోగించాలి, నీటిని వృథా చేయరాదు, మనం మారుదాం, మన నగరాన్ని మారుద్దాం అంటూ గోడలపై వేసిన పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకొంటున్నాయి. స్వచ్ఛతలో ఇప్పటికే రాజేంద్రనగర్ సర్కిల్‌కు అవార్డులు రాగా గోడలపై స్వచ్ఛతను సూచించే పెయింగ్స్‌తో మరింత ప్రతిష్టతను పెంచేలా ఉన్నాయి.



చెత్త సేకరణ ఆటోల్లోనే చెత్తను వేయాలని సూచిస్తున్న పెయింటింగ్స్



మరుగుదొడ్లనే వినియోగించాలని సూచించే పెయింటింగ్స్

స్వచ్ఛలో ముందుండేందుకు కృషి చేస్తున్నాం



స్వచ్ఛతలో రాజేంద్రనగర్ సర్కిల్ ముందుండేలా వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక ప్రజల సహకారంతో ఎంతో కృషి చేస్తున్నాము. సర్కిల్లోని రహదారులను అందమైన పెయింటింగ్స్‌తో ఆకట్టుకొనేలా చేస్తున్నాం, ప్రజల్ని సైతం చైతన్యం చేసేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టాం. బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకొంటున్నాం. ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ కమిటీలను నియమించామని తెలిపారు. మనం మారి మన నగరాన్ని మరుద్దామనే సంకల్పంతో కృషి చేస్తున్నాము.

–ఎ విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్



నీటిని సంరక్షించాలని సూచించే పెయింటింగ్స్



మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలో వేసిన పెయింటింగ్స్



శంషాబాద్ టీఎస్‌యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం శాఖ క్యాలెండర్-2018ను శుక్రవారం తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంఈఓ రాంరెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షత,కార్యదర్శులు ఇమ్మాన్యుయెల్, గౌరయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

- శంషాబాద్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి నాయినికి వినతి



హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న చెన్నయ్య

బండ్లగూడ, జనవరి 5: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెన్నయ్య రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని కిలిసి విన్నవించారు. శుక్రవారం పలువురు కార్మిక నాయకులతో కలిసి హోంమంత్రి కార్యాలయానికి వెళ్లి ముందుగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ చైర్మన్ పిడమర్తి రవి, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మంచర్ల శ్రీనివాస్, శంషాబాద్ మండల టీఆర్ఎస్ కార్యదర్శి రాచమల్ల రమేశ్ శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – శంషాబాద్

తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.శివముదిరాజ్



శివముదిరాజ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి

రాజేంద్రనగర్, జనవరి 5: తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రంగారెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శిగా పిట్టల శివముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రంగారెడ్డిజిల్లా సామ వెంకట్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. తనపై అప్పగించిన ఈ పదవీని మరింత బాధ్యతతో పనిచేస్తూ ప్రైవేటు ఉద్యోగుల సమస్యలపై కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పి.ధర్మారెడ్డి, భానుప్రసాద్, సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, జనవరి 5 : నేడు 33బై 11 కేవీ ఎన్‌పీఏ విద్యుత్ సబ్‌స్టేషన్, 11 కేవీ హసన్‌నగర్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో రాజేంద్రనగర్ డీఈ శివశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.అందుకోసం ఈ సబ్‌స్టేషన్ల పరిధిలోని హసన్‌నగర్, బాబుల్‌రెడ్డినగర్, రాఘవేంద్రకాలనీ, శాస్త్రీపురం, శివరాంపల్లి, వీకర్‌సెక్షన్ కాలనీ, ఆరాంఘర్ , ఇంద్రానగర్, మహ్మద్‌నగర్, బాబానగర్, ఉక్తాకాలనీ, మోహన్‌రెడ్డినగర్, మోహన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

రాజేంద్రనగర్

ntnews.com nthyd.com

ఆర్టీసీ బస్టాండ్ డ్రైనేజీ మూసివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం : సర్పంచ్ సిద్ధేశ్వర్



శంషాబాద్ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సిద్ధేశ్వర్

శంషాబాద్, జనవరి 5 : శంషాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మూసివేసి దుకాణ సముదాయాల ఏర్పాటు చేయడంతో బస్టాండ్‌లోకి మురుగునీరు చేరడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీంతో దుర్గంధంగా మారుతుందని సర్పంచ్ సిద్ధేశ్వర్ అన్నారు. ఈ మేరకు చర్యలకు ఆర్టీసీపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయుటకు శంషాబాద్ పంచాయతీ గ్రామసభ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది.శంషాబాద్ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ సర్వసభ్య సమావేశం సర్పంచ్ సిద్ధేశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ సమస్యలు, పలు అంశాలపై చర్చించారు. నేషనల్ హైవే నుంచి రోడ్డు నిర్మాణం, వెడల్పు చేయాలని పలువురు సభ్యులు కోరారు. ప్రజలు సహకరిస్తే సాధ్యమని సిద్ధేశ్వర్ తెలిపారు. విద్యుత్, పారిశుధ్యం, వీధిదీపాలు, చెత్తడంపింగ్ తదితర సమస్యలపై చర్చించారు. సమావేశానికి పలువురు సభ్యులు, అధికారుల గైర్హాజర్‌పై కలెక్టర్‌కు పిర్యాదు చేయాలని పలువురు సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్యాం సుందర్, పలువురు ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానవాటికల రూపు రేఖలను మార్చేందుకు కృషి

- తోకల శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్



లక్ష్మీగూడలోని శ్మశానవాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

రాజేంద్రనగర్, జనవరి 5: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని అన్ని శ్మశానవాటికలను అభివృద్ధి చేసి వాటి రూపు రేఖలను మార్చేందుకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే కొన్ని శ్మశానవాటికలను అభివృద్ధి చేయగా మరి కొన్నిచోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. శుక్రవారం జీహెచ్ ఎంసీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి మైలార్ దేవ్‌పల్లిలోని ఎస్సీ, హోలియదాసరి, పద్మశాలీపురం, లక్ష్మీగూడలోని శ్మశానవాటికలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను కార్పొరేటర్‌గా ఎన్నికయ్యాక ప్రతి శ్మశానవాటికను ఊహించని రీతిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. శ్మశానవాటికల్లో నీటి వసతి, మరుగుదొడ్లు, స్నానాల గదులు, విద్యుత్ దీపాలతో పాటు అంత్యక్రియలకు వచ్చేవారు సేద తీరేందుకు పచ్చధనం, సుగంధపు, పూల మొక్కలు, కుర్చోడానికి కూర్చీలు, బెంచీలు, ఇతర అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. శ్మశానవాటికలోకి అడుగుపెట్టగానే ఆహ్లాదం కోసం పార్కుకు వెళ్లామా అనే ఆలోచన కలిగేలా శ్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో రాజేంద్రనగర్ సర్కిల్లోని మైలార్‌దేవ్‌పల్లి, శివరాంపల్లి, రాజేంద్రనగర్, ప్రేమావతిపేట్‌లలో దళితుల శ్మశానవాటికల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొందరు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు నత్తనడక కొనసాగుతున్నాయని, అధికారులు చొరవ తీసుకొని పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించేలా చూడాలన్నారు. అదే విధంగా భవిష్యత్తును కాలాన్ని దృష్టితో అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా చేయాలని సూచించారు. అభివృద్ధికి నిధుల కొదవలేదని, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఇంకా బస్తీలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవులపల్లి స్వామి, ఎ.మహేందర్, పి.నర్సింగ్‌రావు, జైశంకర్ యాదవ్, పి.రవిందర్, సి.బుచ్చిరెడ్డి, మైపాల్, సుధాకర్‌రెడ్డి, పి.శేఖర్‌యాదవ్, భూషన్, ప్రతాప్‌రెడ్డి, శ్రీను, శరణమ్మ, విద్యాసాగర్, బీజేపీ నాయకుడు అడికే రాజు, స్థానికులు పాల్గొన్నారు.



పద్మశాలీపురంలోని శ్మశానవాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

బైరెడ్ సంస్థలో విద్యార్థులకు వైద్యసేవలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

రాజేంద్రనగర్, జనవరి 5: విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు వైద్య పరీక్షలను కూడ నిర్వహించటం జరుగుతుందని గ్రామీణ బ్యాంకర్ల, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ(బైరెడ్) డైరెక్టర్ యేసేపు అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లోని గ్రామీణ బ్యాంకర్ల, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ (బైరెడ్)లో విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి సరూర్‌నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలరని, అందుకోసం ఎవరికివారు తమ ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య పరీక్షలను నిర్వహించుకోవడం వల్ల తమ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవచ్చునన్నారు. ఈ శిక్షణలో ఉన్నవిద్యార్థులకు హైదరాబాద్ కిడ్నీ వైద్యశాల డాక్టర్ కుమార్, ఎమేగా క్యాన్సర్ వైద్యశాల డాక్టర్ సురేశ్‌బాబు, మహాలక్ష్మీ వైద్యశాల డాక్టర్ సుధాకర్‌లు వైద్య పరీక్షలు చేశారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థులకు మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు యాదగిరిరావు, హైమావతి, బైరెడ్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగప్రసాద్, బాలాజీరావు, ఫ్యాల్టీలు వెంకట్‌రాంరెడ్డి, నాయుడు, సతీష్, షరీఫ్, చంద్ర, మురళీ, రవి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



బైరెడ్ సంస్థలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

సీఐ శివప్రసాద్, ఇన్‌స్పెక్టర్ ఉమేందర్‌లకు శుభాకాంక్షలు



సీఐగా పదోన్నతి పొందిన శివప్రసాద్, బదిలీ అయిన ఉమేందర్‌లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టీఆర్‌ఎస్ నాయకులు

బండ్లగూడ, జనవరి 5: రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన శివప్రసాద్‌ను అత్తాపూర్ డివిజన్ టీఆర్‌ఎస్ నాయకులు పాశం మధుసుధన్‌రెడ్డి, గుర్రంపల్లి యాదిగిరి ఇతర నాయకులు శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో శివప్రసాద్‌తో పాటు బదీలిపై వెలుతున్న రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ వి.ఉమేందర్‌ను సైతం నాయకులు శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన తోటి ఎస్సైలు నారాయణరెడ్డి, మల్లిఖార్జున్, రాములు, కానిస్టేబుళ్లు ఎం.జీవన్‌కుమార్, యాదయ్య తదితరులు శివప్రసాద్‌ను పూల మాలలతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు.



సీఐగా పదోన్నతి పొందిన శివప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సైలు